సామాజిక్ గత వారం రోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-8-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 189, పేజీలు : 10+6 వెల : 6.50


**కేబినెట్ విస్తరణకు షిండే నిర్ణయం**

**కొత్త ఉపరాష్ట్రపతి 11న ప్రమాణం**

5లో



ఆదివారం శ్రీహరికోట నుంచి ప్రయోగించిన ఎస్ఎస్ఎల్‌వి డీ1 రాకెట్ దూసుకెళుతున్న దృశ్యం

# దూసుకెళ్లింది.. దిశ మారింది

## ఎస్ఎస్ఎల్‌వి డి-1 ప్రయోగం విఫలం

### సిరీస్‌లో తొలి గండం తప్పలేదు

### సెన్సార్ సమస్యల వల్లే ఫెయిల్యూర్

### సరిదిద్దుకొని ఎస్ఎస్ఎల్‌వి డి-2 త్వరలో ప్రయోగిస్తాం

### ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడి

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి/ శ్రీహరికోట**

అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలకు ఇది ఎదురుదెబ్బ. బాహుబలి వంటి అతిపెద్ద రాకెట్లను అలవోకగా అంతరిక్షంలోకి పంపించిన శాస్త్రవేత్తలు ఒక స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్‌ను గురితప్పకుండా ప్రయోగించలేకపోయారు. భారత్‌కే కాకుండా విదేశీ ఉపగ్రహాలను తక్కువ ఖర్చుతో ప్రయోగించి ఎక్కువ ఆదాయం సమకూర్చుకోవచ్చన్న శాస్త్రవేత్తల కృషి మొదటి ప్రయత్నంలో విఫలమైంది. అయితే ఈ సమస్యను అతి త్వరలోనే అధిగమించి మరో రాకెట్‌ను ≫2

# రాష్ట్రంలో సాగు కీలకం

## పేదరిక నిర్మూలనలో విద్య, వైద్యానికి ప్రాధాన్యం

## ఆ రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చాం

## నీతిఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి జగన్



**విజయవాడ,ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తిగా వ్యవసాయాధారితంగా మారిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.వ్యవసాయ రంగం కీలక ఆదాయ వనరుగా గుర్తి_ంచినందునే ఆ రంగానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామని తెలిపారు.విద్యా,వైద్యం పేదరికాన్ని నిర్మూలించే దిశలో అత్యంత కీలక అంశాలుగాను గుర్తించామన్నారు.ఆ రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలను తీసుకుని వచ్చామన్నారు.వైద్యం అందక మరణించారనే ప్రశ్నలు తలెత్తకుండా గ్రామీణ స్థాయి నుంచి అత్యాధునీక వైద్యసేవలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. విద్యావ్యవస్థ పూర్వ ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద య్యవరకు మార్పులు తీసుకుని వచ్చామన్నారు.చదువును పూర్తి చేసిన వెంటనే విద్యార్థికి ఉపాధి,ఉద్యోగావకాశాలను కల్పించే దిశలో సంస్కరణలు తెచ్చామన్నారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన నీత ఆయోగ్ పాలక మండలి సమావేశానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హాజరయ్యారు.ఈ సమావేశంలో ప్రత్యామ్నాయ పంటల సాగు, నూనె,పప్పు పంటల సాగులో స్వయం సమృద్ధి,జాతీయ విద్యా విధానం అమలు, పట్టణాభివృద్ధి,వివిధ రంగాల్లో ఆత్మనిర్బర్ సాధించేందుకు కేంద్ర,రాష్ట్రాల మధ్య సహకారంపై చర్చించారు.సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన అంశాలను సీఎం జగన్ ప్రస్తావిస్తూ వ్యవసాయ రంగంలో ఉన్న రిస్క్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులను ఆదుకునేందుకు వైఎస్సార్ రైతుభరోసా-పీఎం కిసాన్, ఉచిత పంటల బీమా పథకం, సకాలంలో రుణాలు చెల్లించిన వారికి వడ్డి రాయితీ వర్తింపు, తొమ్మిదిగంటల పాటు ఉచితంగా కరెంటు తదితర పథకాలు,కార్యక్రమాలను రైతులు ఆదుకునేందుకు అమలు చేస్తున్నామన్నారు. రైతులకు మరింత అండగా నిలవడానికి వారికి భరోసా నిచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 10,778 రైతు భరోసా కేంద్రాలను కుడా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు.వ్యవసాయ అవసరాలకు ఒన్‌స్టాప్ సొల్యూషన్ కింద ఈ రైతు భరోసాకేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. నాణ్య ≫2

# దిగుమతులను తగ్గించి ఎగుమతులు పెంచాలి

## నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** దేశంలోని అన్ని రాష్ట్రాల సమిష్టికృషి, సహకార సమాఖ్య తత్వంతో భారత్‌లో కొవిడ్‌వ్యాప్తిని అరికట్టగలిగామని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. నీతి ఆయోగ్ ఏడో పాలకవర్గ మండలి సమావేశంలో మాట్లాడుతూ మహమ్మారి ఉధృతి కాలంలోప్రతి రాష్ట్రంకూడా కీలకపాత్రపోషించిందని, క్షేత్రస్థాయికి ప్రభుత్వసేవలు అందేటట్లు ప్రతి ఒక్క రాష్ట్రంలోను కృషిజరిగిందని అన్నారు. ఈక్రమంలోనే భారత్ అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఒక ఉదాహరణగా నిలిచిందని, కొవిడ్ కట్టడి కార్యాచరణలో గ్లోబల్‌లీడర్‌గా నిలిచిందన్నారు. ఈ ఏడాది పాలకమండలిలో నాలుగు కీలక అంశాలను చర్చించింది. వైవిధ్యభరితమైన పంటల సాగు, పప్పుదినుసుల్లో స్వయం సమృ ద్ధి, నూనెగింజలు, ఇతర అగ్రి ఉత్పత్తుల పరంగా స్వయంసమృద్ధిని సాధించాలన్న లక్ష్యంతో పని చేయాలన్నారు. అలాగే జాతీయ కొత్త విద్యా విధానంపాఠశాల విద్యలోకూడా అమలు చేసేందుకు కృషిచేయాలని, ఉన్నత విద్యలో కూడా జాతీయ విద్యావిధానం అమలుకు రావాలని, పట్టణసుపరిపాలన మరింత మెరుగుపర్చాలన్నారు.

# విశాఖలో భారీగా డ్రగ్స్ పట్టివేత

## ఐదుగురు నిందితుల అరెస్ట్

**విశాఖక్రైమ్,ప్రభాతవార్త:** విశాఖ నగరంలో భారీఎత్తున డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నాయి. విద్యార్థులు, యువతే లక్ష్యంగా డ్రగ్స్ ముఠా చెలరేగిపోతున్నారు. గోవా కేంద్రంగా జరుగుతున్న డ్రగ్స్ కార్యకలాపాలపై యాంటీ నార్కోటిక్ సెల్ ద్వారా నిఘా పెట్టిన పోలీసులు డ్రగ్స్ ముఠాను అరెస్ట్ చేశారు. డ్రగ్స్ కేసుకు సంబంధించిన వివరాలను ఆదివారం మధ్యాహ్నం పోలీస్ కమిషనరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో సీపీ సిహెచ్.శ్రీకాంత్ వెల్లడించారు. ఎన్ఎడి కొత్తరోడ్డు, బుచ్చిరాజుపాలెం ప్రాంతానికి చెందిన పాంగి రవికుమార్ (23) ఇక్కడి నుంచి గంజాయి తీసుకొని వెళ్ళి గోవాలో దీలిప్, అతని స్నేహితులకు అమ్ముతూ ≫2



సీఎం జగన్‌ను భుజం తట్టి అభినందిస్తున్న ప్రధాని మోడీ

# ఎపి అభివృద్ధికి పూర్తి సహకారం

## సిఎం జగన్‌కు ప్రధాని మోడీ ప్రశంస

**విజయవాడ,ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్‌ను భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసించారు.ప్రధాని మోడీ అధ్యక్షతన ఆదివారం ఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం జగన్ హాజరయ్యారు.సమావేశంలో ఆయన ప్రధాని మోడీకి అభివాదం చేసిన సందర్భంలో జగన్‌ను మోడీ దగ్గరకు తీసుకున్నారు.ఆయన భుజం తడుతూ ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న తీరుపట్ల సీఎంను అభినందించారు.మరింత మెరుగ్గా అభివృద్ధి కార్యక్రమాలను చేయాలన్నారు.ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండటం నాయకులకు మంచి లక్షణమని ప్రధాని వ్యాఖ్యానించినట్లు సమాచారం.జగన్ సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి పరిస్థితులను అధిగమించి ముందుకు సాగిపోవడం హర్షించదగిన విషయమని సీఎంతో అన్నట్లు సమాచారం ప్రచారంలోకి వచ్చింది.రాజకీయాలకతీతంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తమ ప్రభుత్వం సహకరిస్తుందని ప్రధాని సీఎంకుచెప్పినట్లు సమాచారం.తమ రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులు,ముఖ్యంగా పోలవరం,పోర్టు,విభజనసందర్భంగా రాష్ట్రానికి రావాల్సిన నిధులు,రాయితీల విషయంలో సహకరించాలని సీఎం, ప్రధానికి విజ్ఞప్తి చేసారు. పోలవరం పూర్తి చేయడానికి సహకరిస్తామని సీఎంకు ప్రధాని తెలిపారంటున్నారు.లక్ష్యాలన్ని పూర్తవుతాయని పీఎం మోడీ సీఎం జగన్‌తో అన్నట్లు సమా చారం. ప్రధాని మోడీ సీఎం జగన్‌తో హుషారుగా,ఉత్సాహంగా మాట్లాడారంటున్నారు.



# 'పసిడి' పంచ్

## బాక్సింగ్‌లో నిఖత్‌జరీన్‌కు గోల్డ్ మెడల్

**బర్మింగ్‌హామ్:**కామన్వెల్త్‌క్రీడల్లో తెలంగాణలోని నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్ స్వర్ణ పతకం సాధించింది. ఆదివారం జరిగిన స్వర్ణపతకపోరులో జరీన్ సంపూర్ణ ఆధిపత్యం చూపించింది. మెక్‌నౌల్ (నార్త్ ఐర్లాండ్)తో ఫైనల్‌లో జరీన్ విజయం సాధించి స్వర్ణపతకం అందుకుంది. బాక్సింగ్‌లో ఒకేరోజు భారత్‌కు మూడు బంగారుపతకాలు రావడం విశేషం. మూడు రౌండ్ల పాటు జరిగిన ఫైనల్‌పోరులో నిఖత్ జరీన్ ప్రత్యర్థికి ఎలాంటి ఛాన్స్ ఇవ్వలేదు. ఆరంభంనుంచే ప్రత్యర్థిపై పిడిగుద్దులవర్షంకురిపించింది. జరీన్ పంచ్‌లకు మెక్‌నౌల్ కంటికి గాయం కూడా అయిం ది. ఏదశలోనూ ఆమె నిఖత్ దూకుడును కట్టడి చేయలేకపోయింది. నిఖత్‌జరీన్ ఇటీవలేప్రపంచ బాక్సింగ్ చాంపి యన్ షిప్‌లో ఛాంపియన్‌గా నిలిచింది. అదే దూకుడు ఇక్కడకూడా ప్రదర్శించింది. హాట్‌ఫేవరేట్‌గా ఈమెగా ఈవెంట్‌లో అడుగుపెట్టిన నిఖత్‌జరీన్ అంచనాలకు మించి రాణించింది. ప్రతిభ ఉన్నప్పటికీ తాను ఎంచు కున్న కేటగిరీలో అప్పటికే భారత్‌కు మేరీకామ్ లాంటివారు కొనసాగుతుండటంతో నిఖత్‌కు తొలినాళ్లలో అవకాశాలురాలేదు.ప్రపంచఛాంపియన్‌గా నిలవడంతోపాటు కామన్వెల్త్‌లో తొలిసారి గోల్డ్ సాధించింది.

# దేశంలో తాజా కేసులు 18,738

## మరో 40 మంది మృతి

**న్యూఢిల్లీ,ఆగస్టు 7:** ప్రపంచదేశాలకు పోటీగా భారత్‌లోకూడా కేసులు పెరుగుతున్నాయి. గడచిన రెండురోజులుగా 20వేలకు చేరువగా వచ్చినకేసులు ఆదివారం ఉదయానికి 18,738 కొత్తకేసులునమోదయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. 40 మందిమృతిచెందారు. క్రియాశీలకేసులు కూడా 140 పెరిగి 1,34,933కి చేరాయి. ఒక్కరోజులోనే రికవరీలు 18,858వరకూ ఉన్నాయి. కొత్తగా సంభవించిన 40 మంది మరణాలతో 5,26,689కి మృతులు పెరిగారు. క్రియాశీలకేసులు మొత్తం వైరస్ కేసుల్లో 0.31శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.50శాతంగా ఉంటే మరణాల రేటు 1.19శాతంగా ఉన్నట్లు తేలింది. రోజువారి పాజిటివిటీరేటు 4.96 శాతంగా ఉంది. వారం ప్రాతిపదికన చూస్తే 4.63శాతంగా ఉన్నట్లు తేలింది. ఇక మరణాలసందర్భంగా మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్‌లు ఐదుగురుచొప్పున, ఛత్తీస్‌ఘర్‌లో ముగ్గురు, ఢిల్లీ, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, జమ్ముకాశ్మీర్; రాజస్థాన్, త్రిపురల్లో ఇద్దరేసి చొప్పున మృతిచెందారు. అలాగే హర్యానా, కేరళ, మధ్యప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, ఒడిశా,పంజాబ్, సిక్కిమ్, ఉత్తరాఖండ్, ≫2






కొత్త ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌కు ఇచ్చే సర్టిఫికెట్లను చూపుతున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, కమిషనం అనూప్ చంద్రపాండే

# రాష్ట్రంలో సాగు కీలకం

≫ మైన, దృవీకరించిన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు వివరించారు. విత్తనంనుంచి పంట కొనుగోలు వరకు ఆర్బీకె ల ద్వారా రైతులకు తోడుగా నిలుస్తున్నామన్నారు. డిజిటల్ టెక్నాలాజీని విస్తృతంగా వాడుకుంటూ సీఎం యాప్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. మొత్తం పంటల కొనుగోలు ప్రక్రియను రోజువారిగా ఆర్బీకెల స్థాయిలో ఈ యాప్ ద్వారా నిరంతరం పరిశీలన, పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. అవసరమైన పక్షంలో ప్రభుత్వం తరుపున పంటల కొనుగోళ్ళు చేస్తూ రైతులకు మద్దతు ధరను ఇస్తూ అండగా నిలుస్తున్నామన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు తీరును వివరించారు. గామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు. ఇతర రాష్ట్రాలను ఆదర్శంగా మన రా ష్ట్రం నిలుస్తోం దన్నారు. జగనన్న అమ్మఒడి పథకం ద్వారా సుమారు 46లక్షమందికిపైగా తల్లులకు ప్రయోజనం కలిగించామన్నారు, తద్వారా వారి బిడ్డలు మధ్యలో చదువు నిలిపివేయకుండా ఆయా బిడ్డల అమ్మలు చర్యలు తీసుకుంటారని భావిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో నూరుశాతం సాక్షరతను సాధించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. మనబడి., నాడు, నేడు కార్యక్రమంలో 45వేల పాఠశాలలు, 471 జూనియర్ కళాశాలలు, 151 డిగ్రీ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరిం చారు. జగనన్న విద్యాకానుక ద్వారా విద్యార్థులకు రూ.3700లు ఖరీదు చేసే విద్యాక్విట్లును ఇస్తున్నామన్నారు. స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం దేశవ్యాప్తంగా సంచలనాత్మక దిశ చట్టాన్ని అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు. ఈ చట్టపరిధిలో చోటు చేసుకునే నేరాలను 21రోజుల లోపు విచారించి, దర్యాప్తు చేసి, శిక్షను విధించడం జరుగుతుందన్నారు. ఇక సామాజిక మాధ్యమాల్లో వచ్చే అశ్లీంశాలపైన కేసుల నమోదవుతాయన్నారు. బాలికలపై జరిగే నేరాల విషయంలోనో పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామన్నారు. విభిన్నజాతులు, భాషలు సంస్కృతులు కలిగిన 1.3 బిలియనుల మందిని ఐక్యంగా నిలిపిందన్నారు. పటిష్టమైన రాజ్యాంగం, తనదనుగుణంగా సార్వభౌమం ఏర్పడ్డాయన్నారు. ఇంతటి ఆదర్శనీయ ప్రజస్వామిక దేశమైనందునే భారత్ ప్రపంచదేశాలకు ఆదర్శనీయంగా నిలిచిందన్నారు. ప్రతిమనిషి రాజ్యాంగం కల్పించిన పౌరవిధులను, హక్కులను, స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశం అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు. విద్యాసంస్కరణలు, మౌలికంగా చేపడుతున్న మార్పులకు సంబంధించి ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు అవసరమన్నారు. వారు ఇచ్చే ప్రతి సలహా. సూచనలు, మార్గదర్శకాలను కీలకంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులతో నిత్యం ఇంటారాక్ట్ అయ్యేది ఉపాధ్యాయులన్నారు. వారికి అన్ని అంశాలపై అవగాహన ఉంటుందన్నారు, వారిని సమన్వయ పర్చుకుంటునే నూతన విద్యా విధానం అమలులో ముందుకు వెళ్ళాలన్నారు. ఉన్నత విద్యా విధానంలోను ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుందన్నారు. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు పూర్తి స్థాయిలో ఫీజు ఎంబర్సుమెంటుద్వారా అందిస్తున్నామన్నారు. విదేశీ విద్యకోసం విదేశీవిద్యా దీవెన పథకాన్ని ప్రతిభ ఆధారంగా కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం జగన్ ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగితో సహా వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులతో సమావేశమయ్యారు.

# దూసుకెళ్లింది..దిశ మారింది

≫ తయారు చేసి ప్రయోగిస్తామని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 9.18 గంటలకు తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ థవన్ అంతరిక్ష కేంద్రం ఫస్ట్ లాంచ్ ప్యాడ్ నుంచి ఎస్ఎస్ఎల్వీ డీ-1 రాకెట్‌ను ప్రయోగించారు. ఈ ప్రయోగంలో మొదటి మూడు దశలు నిర్విఘ్నంగా కొనసాగాయి. శాస్త్రవేత్తలు నిర్దేశించిన మేరకు ఘన ఇంధన బూస్టర్లు కలిగిన మూడు దశలు సెకన్ల తేడా కూడా లేకుండా వడివడిగా రాకెట్‌ను అంతరిక్షం వైపు నడిపించాయి. ఈ రాకెట్‌లో భారత భూ పరిశీలన ఉపగ్రహం ఈవోఎస్-02తో పాటు 750 మంది విద్యార్థినులు తయారు చేసిన ఆజాది శాట్ ఉపగ్రహం కూడా ఉంది. ఈ ఆజాది శాట్ ఉపగ్రహం ప్రయోగాన్ని తిలకించేందుకు దీన్ని తయారు చేసిన పిల్లలతో పాటు వారి కుటుంబ సభ్యులు వందల సంఖ్యలో శ్రీహరికోటకు తరలివచ్చారు. దీనికితోడు కనీసం పదివేల మంది సందర్శకులు షార్‌లోని విజిటర్స్ గ్యాలరీ నుంచి రాకెట్ ప్రయాణాన్ని చప్పట్లతో తిలకించారు. వీరి ఆశలకు తగ్గట్లే మొదట సక్రమమైన దారిలోనే రాకెట్ నడిచింది. భూమికి 356 కిలోమీటర్ల దూరంలోని కక్ష్యకు చేరినప్పుడు ఇక ఉపగ్రహాలను విడిచిపెట్టడమే మిగిలింది. మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఇస్రో శాస్త్రవేత్తలు, మీడియా సెంటర్‌లో పాత్రికేయులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్న సమయాన ఉన్నట్లుండి ఉపగ్రహాల నుంచి సంకేతాలు అందడం లేదన్న సమాచారం వచ్చింది. కొద్దిసేపు అయోమయం. వీక్షకులు, బడి పిల్లలు మాత్రం రాకెట్ 13 నిమిషాల 12 సెకన్లకు తన పని విజయవంతంగా పూర్తి చేసినట్లే భావించారు. అయితే ఆఖరు సమయాన అంతా తారుమారయ్యింది.

**సెన్సార్ సమస్య వల్లనే:** రాకెట్ ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టేటప్పుడు సెన్సార్ సమస్య వల్ల ఉపగ్రహాలు సక్రమమైన కక్ష్యలో చేరలేకపోయినట్లు తెలుస్తోంది. సెన్సార్ అంటే తప్పులు ఉన్నప్పటికీ కనుక్కొని సరిచేసే సామర్థ్యం కలిది. అయితే ఉపగ్రహాలు కక్ష్యలో చేరేటప్పుడు ఆ పొరపాటును అవి గుర్తించలేక పోయాయి. దీంతో వృత్తాకార కక్ష్యలో తిరగాల్సిన ఉపగ్రహాలు దీర్ఘ వృత్యాకార కక్ష్యలోకి మళ్లడంతో ఈ ప్రయోగం వృథా అయ్యింది. అనంతరం ఇస్రో ప్రకటించిన ప్రకారం భూమికి 756 కిలోమీటర్ల దూరంలోని భూమికి దగ్గరగా ఉండే ఆర్బిట్‌లో పరిభ్రమించాల్సిన ఉపగ్రహాలు కక్ష్యను మార్చుకోవడంతోనే ప్రయోగం ఫెయిలైంది. 356/356 కిలోమీటర్ల దూరంలోని



ఎస్ఎస్ఎల్వీ డీ1 ప్రయోగ వైఫల్యం అనంతరం మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

వృత్యాకార కక్ష్యలోతిరగాల్సి ఉండగా, 356/76 కిలోమీటర్ల దీర్ఘవృత్యాకార కక్ష్యలో ఇవి తిరగడాన్ని గుర్తించారు. అయితే అప్పటికే రెండు ఉపగ్రహాలు ఒకసారి భూమిచుట్టూ తిరిగి ఉండవచ్చని కూడా భావిస్తున్నారు. రెండోసారి తిరిగేటప్పటికే కక్ష్య మారిన కారణంగా అవి పేలి పోయి ఉండొచ్చని అనుమానం. ఈ ఉపగ్రహాలను క్షేమంగా కక్ష్యకు చేర్చాల్సిన సమయంలో తలెత్తిన సాంకేతిక లోపమే దీనికి కారణంగా అనుమానిస్తున్నారు. వాస్తవానికి ఎస్ఎస్ఎల్వీ రాకెట్ మూడు ఘన ఇంధన దశలతో నిర్మించి నప్పటికీ ఉపగ్రహాలను అమర్చిన చోట వీటీఎం అనే వ్యవస్థను ఏర్పాటుచేశారు. ఈ వీటీఎం నుంచి క్షేమంగా ఉపగ్రహాలు నిర్ణీత కక్ష్యకు చేరలేదు.

**సమస్యలను అధిగమిస్తాం: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్:** ఎస్ఎస్ఎల్వీ డీ-1 రాకెట్ ప్రయోగ వైఫల్యం తర్వాత ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ నిరాశగా కనిపించారు. ప్రయోగం అనంతరం ఆయన మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి మాట్లాడుతూ ఉపగ్రహాల నుంచి సిగ్నల్స్ అందడం లేదని, త్వరలోనే కనుక్కుంటామని చెప్పారు. అయితే అనంతరం ఆయన ఒక ప్రకటన చేస్తూ ఉపగ్రహాలు సక్రమమైన కక్ష్యలో నడవకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తాయని స్పష్టం చేశారు. ఈ ప్రయోగ వైఫల్యానికి కారణాలను లోతుగా విశ్లేషిస్తామని, ఇది సెన్సార్ ఫెయిల్యూర్ వల్లే జరిగిందని ప్రాథమికంగా అనుకుంటున్నామని చెప్పారు. రాకెట్ నిర్మాణంలో చేసిన ప్రతి దశలోనూ, ఎలక్ట్రానిక్స్ వ్యవస్థలలోనూ అన్నీ సక్రమంగా పనిచేసినప్పటికీ ప్రయోగం విఫలం కావడం నిరాశ కలిగించిందని అన్నారు. చిన్న మార్పులతో ఎస్ఎస్ఎల్వీ డీ-2 రాకెట్‌ను త్వరలోనే నిర్మించి ప్రయోగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇదిలావుంటే ఇస్రోకు ఉపగ్రహ ప్రయోగ వాహక నౌకలలో మొట్టమొదటి ప్రయోగాలు కలిసి రావడం లేదు. గతంలో ఎస్ఎల్వీ-3, ఎఎస్ఎల్వీ డీ-1, పీఎస్ఎల్వీ డీ-1 రాకెట్లు మొదటిసారి విఫలమయ్యాయి. జీఎస్ఎల్వీ డీ-1 రాకెట్ సైతం ఆఖరిక్షణాల్లో మొరాయించింది. భారీ రాకెట్ జీఎస్ఎల్వీ మార్క్3 రాకెట్ ప్రయోగం ఒక్కటే తొలిసారి గురితప్పకుండా దూసుకెళ్లింది.




ఆదివారం రాకెట్ ప్రయోగాన్ని జాతీయ జెండాలు చేతబట్టి వీక్షిస్తున్న సందర్శకులు

# రాకెట్ కేంద్రంలో బుల్లి శాస్త్రవేత్తల సందడి

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 7 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రంలో ఆదివారం బుల్లి శాస్త్రవేత్తలు సందడి చేశారు. భారత ఆజాది కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా ఆజాది శాట్ పేరుతో 750 మంది విద్యార్థినులు 8 కిలోల బుల్లి ఉపగ్రహాన్ని రూపొందించిన విషయం తెలిసిందే. అంతరిక్షంలో అతివ అనే నినాదంతో మహిళా ప్రాధాన్యాన్ని కల్పిస్తూ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ, స్పేస్ కిడ్స్ సంయుక్తంగా ఈ ఆజాది శాట్ ఉపగ్రహాన్ని రూపొందించాయి. కేరళ నుంచి కన్యాకుమారి దాకా 75 ఎంపిక చేసిన పాఠశాలల నుంచి 750 మంది బాలికలు ఆజాది శాట్ ఉపగ్రహాన్ని రూపొందించారు. ఇందులో ఏకంగా 75 పేలోడ్లను అమర్చారు. స్వయంగా సోలార్ ప్యానళ్ల సాయంతో పనిచేసే కెమెరాలను ఇందులో పొందుపరిచారు. ఈ ఉపగ్రహం అంతరిక్షం నుంచి ఆరునెలల పాటు పనిచేస్తుందని ముందుగా ప్రకటించారు. ఈ ప్రయోగం వీక్షించడానికి అందరు పిల్లలను ఆహ్వానించడంతో షార్‌లో సందడి చోటుచేసుకుంది. వీరిలో సగంమంది స్థానిక బ్రహ్మప్రకాష్ హాలులోనూ, మిగిలిన వారిని విజిటర్స్ గ్యాలరీలోనూ ఉంచి రాకెట్ ప్రయోగ వీక్షణకు అవకాశం కల్పించారు. వీరిలో ఒకరిద్దరిని కీలకమైన మిషన్ కంట్రోల్ సెంటర్ వద్దకు కూడా తీసుకెళ్లినట్లు తెలిసింది. అయితే రాకెట్ ప్రయోగాన్ని ఆనందంగా వీక్షించినప్పటికీ మధ్యాహ్నం తర్వాత ప్రయోగం వైఫల్యం చెందిందని, దానితో పాటే ఆజాది శాట్ ఉపగ్రహం సైతం సంకేతాలు అందించలేదని తెలిసి ఈ బుల్లి శాస్త్రవేత్తలు నిరాశ చెందారు.

# దేశంలో తాజా కేసులు 18,738

≫ ఉత్తరప్రదేశ్‌లలో ఒక్కొక్కరుచొప్పున చనిపోయారు. కేరళలో 11 మంది చనిపోయినట్లు ప్రకటించింది. 70శాతానికి పైగా మరణాలు వైరస్‌తో పాటు ఇతత్రా దీర్ఘకాలిక వ్యాధులతో బాధప డుతు మృతిచెందినవారే అధికంగా ఉన్నట్లు ఐసిఎంఆర్‌ప్రకటించింది. ఆదివారం నాటికి మొత్తం 205.92 కోట్లమందికి కరోనా టీకాలు వేసినట్లు కేంద్రంప్రకటించింది. అలాగే దేశం మొత్తంగా 87.75 కోట్లమందికి పరీక్షలు నిర్వహించారు. దీర్ఘకాలికంగా కరోనా లక్షణాలు ప్రతి ఎనిమిది మందిలో ఒకరికి కనిపిస్తున్నట్లు లాన్‌సెట్ అధ్య యనంలో తేలింది. అత్యధికంగా కొత్తకేసులు నమోదయిన రాష్ట్రాల్లో మహారాష్ట్రలో 1931, కేరళలో 1113, కర్ణాటకలో 1694, తమిళనా డులో 1094, ఢిల్లీలో 2311, ఒడిశాలో 836, రాజస్థాన్‌లో 500, గుజరాత్‌లో 965, హర్యానాలో 907, తెలంగాణలో652, అస్సాంలో 796, జమ్ముకాశ్మీర్‌లో 796, హిమాచల్‌ప్రదేశ్‌లో686కొత్తకేసులు నమోదయ్యాయి.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 58.91 కోట్లు

మరణాలు-64.36 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 18,738

మరణాలు - 40

**తెలంగాణలో**

తాజా కేసులు- 396

మృతులు -0

## SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:07/08/22

DAY - SINGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 679821
2nd Prize Rs.7000/- 88934
3rd Prize Rs.3500/-
07311 25933 41101 46261 60673
61470 71958 72885 93325 93540
4th Prize Rs.200/-
0793 1455 1507 1838 2073 3107 4536
6714 7122 8496
5th Prize Rs.100/-
0642 1266 1438 1760 4581 6556 6938
7219 7554 7892
6th Prize Rs.50/-
0046 1471 3346 5047 6248 7680 9113
0154 1720 3374 5133 6256 7692 9176
0184 2001 3395 5300 6302 7988 9317
0289 2210 3551 5330 6313 8126 9447
0415 2239 3677 5338 6351 8235 9508
0424 2412 3719 5431 6428 8241 9561
0452 2416 3773 5450 6518 8268 9623
0517 2512 3931 5538 6629 8349 9786
0748 2551 3976 5899 6718 8466 9805
0829 2553 4230 5954 6919 8512 9899
0960 2586 4243 6008 7049 8559
1114 2595 4331 6009 7340 8652
1209 3186 4489 6112 7476 8736
1217 3318 4566 6151 7488 8896
1338 3321 4832 6212 7589 9059

DAY - KUIL SERIES Dr No:146
1st Prize Rs.100000/- 228264
2nd Prize Rs.7000/- 07135
3rd Prize Rs.3500/-
01952 05114 20341 21585 44622
54300 81777 86578 87637 94703
4th Prize Rs.200/-
0165 4021 4092 4600 6047 6256 6719
7987 9227 9288
5th Prize Rs.100/-
0888 2641 2714 2799 3975 4892 7053
7403 7726 9908
6th Prize Rs.50/-
0214 1647 3327 4073 5799 7148 9012
0275 1848 3400 4183 5819 7226 9037
0468 1918 3417 4209 5949 7258 9208
0485 2192 3513 4273 6013 7320 9335
0564 2194 3544 4405 6114 7416 9371
0687 2304 3553 4436 6180 7518 9415
0753 2665 3568 5094 6354 7555 9624
0885 2731 3594 5147 6433 7621 9835
0906 2781 3732 5326 6435 7984 9923
0953 2797 3743 5407 6710 8110 9928
0996 2810 3752 5430 6789 8166
1049 3063 3785 5444 6866 8330
1496 3269 3866 5628 6921 8761
1538 3278 3879 5730 7071 8988
1636 3308 4069 5780 7123 8997

## ROSA DEER SILVER SUNDAY
DrawDate on:07/08/22

DAY - ROSA SERIES Dr No:146
1st Prize Rs.100000/- 815973
2nd Prize Rs.7000/- 28796
3rd Prize Rs.3500/-
01399 09077 45152 55343 63463
64049 65821 67208 72663 98954
4th Prize Rs.200/-
0477 0727 2980 4151 4161 6244 6391
7044 8509 8811
5th Prize Rs.100/-
0381 1681 2803 4298 5097 5247 6604
6813 7502 9750
6th Prize Rs.50/-
0203 1495 2905 4119 5519 7180 9112
0230 1559 2973 4150 5549 7195 9190
0373 1614 3221 4241 5707 7257 9310
0421 1729 3300 4490 5898 7296 9435
0521 1901 3323 4505 6204 7634 9472
0553 2016 3373 4514 6292 7826 9567
0679 2145 3673 4679 6293 8393 9572
0831 2151 3761 4856 6328 8495 9764
0861 2228 3763 4892 6366 8746 9877
0881 2408 3817 4959 6413 8761 9888
0892 2497 3893 4963 6491 8853
1080 2607 3894 4982 6530 8909
1112 2674 3939 4988 6745 8984
1142 2685 4015 5004 6824 9075
1429 2690 4074 5167 7148 9083

DAY - DEER SERIES Dr No:146
1st Prize Rs.100000/- 784359
2nd Prize Rs.7000/- 88208
3rd Prize Rs.3500/-
00409 24743 37154 43498 47758
48131 59369 72060 78237 85637
4th Prize Rs.200/-
0494 1059 5195 6389 6764 7655 8439
8752 9184 9969
5th Prize Rs.100/-
2918 3306 3340 3756 4821 5838 6017
6243 7202 8855
6th Prize Rs.50/-
0058 0964 2822 4500 5683 7464 8738
0108 1229 2883 4574 5856 7493 8741
0129 1426 3017 4634 6019 7518 8757
0180 1427 3136 4683 6190 7588 9177
0205 1631 3228 4868 6199 7660 9246
0231 1694 3231 4965 6516 7777 9436
0249 1845 3313 4975 6555 7803 9555
0345 2185 3332 4997 6618 8031 9725
0447 2220 3370 5133 6676 8039 9888
0514 2250 3426 5205 7009 8063 9997
0527 2311 3637 5376 7014 8078
0638 2323 3700 5381 7157 8206
0725 2668 3837 5408 7324 8300
0828 2771 4231 5445 7414 8502
0921 2774 4322 5495 7433 8616

## THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:07/08/22

DAY - THANGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 625936
2nd Prize Rs.7000/- 69721
3rd Prize Rs.3500/-
28057 36164 36749 42086 54687
54704 57710 74617 75667 81549
4th Prize Rs.200/-
1201 2090 3581 3755 4080 4444 7598
8259 8430 9265
5th Prize Rs.100/-
2797 3711 4634 5587 6489 7474 7994
8009 8421 8759
6th Prize Rs.50/-
0205 1908 2979 5020 6151 7668 9327
0420 1981 3092 5063 6176 7708 9396
0424 2059 3259 5151 6244 7798 9415
0747 2077 3272 5272 6388 7820 9569
0760 2121 3292 5300 6670 7886 9575
0904 2130 3355 5371 6814 7932 9587
1136 2192 3637 5375 6929 8013 9744
1324 2308 3700 5469 6970 8214 9818
1331 2331 3750 5684 6987 8317 9830
1345 2586 3766 5746 7098 8321 9951
1402 2603 4028 5872 7186 8357
1575 2604 4042 5960 7281 8526
1695 2617 4193 5997 7303 8557
1731 2739 4446 6011 7309 8937
1856 2913 4661 6058 7400 9072

DAY - VAIRAM SERIES Dr No:5
1st Prize Rs.50000/- 487695
2nd Prize Rs.7000/- 98739
3rd Prize Rs.3500/-
11369 12357 13031 30413 41180
67443 73441 82671 87685 89506
4th Prize Rs.200/-
0103 0220 0729 2716 3495 3518 4468
8547 8857 9951
5th Prize Rs.100/-
0054 1375 1619 1725 2443 3250 4532
6457 6718 8037
6th Prize Rs.50/-
0142 1341 2279 4031 5444 7348 8923
0175 1409 2311 4051 5623 7349 9067
0192 1412 2416 4133 5655 7363 9295
0488 1416 2447 4146 5690 7447 9304
0592 1446 2547 4266 5815 7555 9546
0632 1476 3046 4593 5894 7569 9588
0835 1506 3181 4661 5923 7753 9688
0888 1561 3245 4707 6042 7827 9706
0890 1653 3465 4856 6278 8020 9813
0994 1768 3629 4985 6441 8194 9961
1148 1837 3678 5086 6707 8272
1266 1868 3774 5090 6713 8450
1269 1924 3853 5217 6892 8558
1314 2230 3925 5218 7217 8678
1337 2250 3930 5413 7321 8746

## NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:07/08/22

DAY - NALLANERAM SERIES Dr No:146
1st Prize Rs.50000/- 334331
2nd Prize Rs.7000/- 65842
3rd Prize Rs.3500/-
03052 18951 47910 56965 64212
74658 95648 99189 99242 99350
4th Prize Rs.200/-
0790 1529 1618 1769 2816 3585 4804
5702 6103 7069
5th Prize Rs.100/-
1670 2198 2484 3250 3278 5629 7771
7840 7912 8700
6th Prize Rs.50/-
0011 2046 3337 4606 5847 7323 8862
0407 2100 3505 4787 6029 7397 8921
0450 2137 3583 4812 6032 7468 9042
0572 2194 3612 4970 6342 7472 9101
0711 2202 3699 5013 6419 7795 9124
0718 2251 3750 5037 6669 7806 9629
0811 2260 3861 5048 6741 7885 9810
0862 2411 3875 5151 6742 7962 9816
1134 2487 4072 5263 6776 7974 9827
1170 2881 4093 5277 6918 8065 9985
1406 2980 4126 5555 7112 8238
1433 3022 4221 5560 7132 8393
1795 3039 4222 5722 7134 8646
1849 3225 4280 5731 7166 8728
1952 3273 4561 5793 7317 8785

DAY - MANI SERIES Dr No:5
1st Prize Rs.50000/- 669753
2nd Prize Rs.7000/- 74289
3rd Prize Rs.3500/-
02734 07340 10554 18239 28539
31123 42218 46914 80521 99800
4th Prize Rs.200/-
0046 0701 0733 1339 3449 4023 4478
6413 8311 9444
5th Prize Rs.100/-
0146 1278 1313 1828 2087 6369 6884
7114 8173 9520
6th Prize Rs.50/-
0074 1711 2964 4879 6495 7593 9254
0374 1920 2972 5132 6589 7736 9272
0458 1982 2983 5148 6607 7827 9383
0629 2021 3114 5242 6650 7931 9384
0652 2174 3195 5435 6652 8121 9404
0704 2312 3454 5454 6713 8152 9514
0790 2390 3487 5486 6848 8243 9656
0891 2394 3665 5495 7062 8399 9733
1019 2573 3865 5559 7131 8410 9913
1042 2761 3931 5981 7168 8479 9919
1268 2806 3964 6023 7173 8527
1518 2824 4009 6114 7279 8737
1657 2846 4104 6256 7328 9052
1666 2902 4655 6454 7379 9109
1674 2925 4732 6467 7452 9117

## KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:07/08/22

DAY - KUMARAN SERIES Dr No:146
1st Prize Rs.50000/- 135846
2nd Prize Rs.7000/- 27748
3rd Prize Rs.3500/-
02461 20441 21045 31631 38681
46890 58779 67935 70247 83994
4th Prize Rs.200/-
0343 1353 1997 3553 4156 4681 4773
6073 6141 6706
5th Prize Rs.100/-
0079 1482 2406 5094 5893 6242 6505
7023 8275 9011
6th Prize Rs.50/-
0349 1433 3178 5631 6600 7718 9095
0417 1751 3256 5782 6657 7792 9318
0531 1850 3645 5868 6758 8039 9356
0564 1922 3668 5875 6759 8107 9478
0634 2138 4176 5905 6866 8357 9539
0666 2173 4286 5949 6931 8380 9547
0721 2320 4315 5972 7007 8454 9590
0750 2434 4377 6069 7098 8479 9892
0776 2439 4770 6146 7136 8800 9934
0939 2473 4868 6296 7313 8816 9987
0992 2621 4880 6326 7324 8839
1160 2743 4928 6402 7415 8841
1178 2771 5239 6429 7436 8875
1189 2821 5302 6521 7594 8989
1345 3116 5516 6547 7632 9038

DAY - VISHNU SERIES Dr No:146
1st Prize Rs.50000/- 472479
2nd Prize Rs.7000/- 56339
3rd Prize Rs.3500/-
15506 17389 37687 54516 54715
54945 82317 88172 91654 96013
4th Prize Rs.200/-
0527 1430 1611 2241 4147 4720 6438
7695 7837 8036
5th Prize Rs.100/-
2384 4154 5375 5979 6846 8047 8093
9167 9383 9504
6th Prize Rs.50/-
0076 1787 2610 4761 5669 7432 8950
0136 1818 2817 4771 5712 7496 9136
0205 1855 3315 4786 6017 7637 9346
0281 1874 3346 4802 6030 7859 9358
0712 1899 3717 4883 6500 7956 9462
0724 1927 3921 4916 6609 8153 9464
0731 1945 4244 5082 6614 8215 9542
0906 2013 4292 5094 6624 8264 9615
0914 2042 4345 5125 6646 8365 9702
1069 2148 4371 5229 6685 8462 9797
1101 2249 4379 5277 6739 8521
1268 2366 4466 5282 6817 8590
1414 2395 4637 5334 6941 8703
1431 2420 4669 5357 7031 8704
1650 2562 4713 5481 7241 8821

## SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:07/08/22

SWARNALAXMI SERIES Dr No:146
1st Prize Rs.50000/- 527295
2nd Prize Rs.7000/- 73597
3rd Prize Rs.3500/-
16540 27410 38289 49129 51648
51939 62301 62807 84975 95749
4th Prize Rs.200/-
0094 0560 0669 4625 4997 5044 5204
5854 6645 7773
5th Prize Rs.100/-
0034 0059 0475 1112 3038 5782 6864
7085 8419 9829
6th Prize Rs.50/-
0022 1427 2789 4318 5845 7420 8738
0217 1597 2896 4342 5958 7640 8823
0240 1616 2921 4459 6056 7778 8837
0270 1769 2991 4477 6089 7984 8838
0491 1804 3109 4497 6203 8063 8925
0525 1807 3209 4543 6232 8143 9131
0573 1813 3310 4615 6335 8153 9272
0668 1844 3400 4632 6375 8173 9843
0721 1941 3636 4884 6509 8212 9912
0728 1980 3882 4985 6557 8244 9916
1135 2116 3987 5252 6643 8285
1188 2188 4011 5410 6859 8327
1282 2529 4124 5529 7146 8345
1359 2687 4193 5800 7261 8471
1373 2724 4272 5844 7343 8580

DAY - LION SERIES Dr No:5
1st Prize Rs.50000/- 672170
2nd Prize Rs.7000/- 48199
3rd Prize Rs.3500/-
15167 26428 37532 48729 59259
61624 72815 83320 83975 94562
4th Prize Rs.200/-
0243 1389 2804 3395 5528 6046 7120
7208 8031 8520
5th Prize Rs.100/-
0844 4436 5918 6979 8316 8511 8823
9037 9085 9885
6th Prize Rs.50/-
0035 1342 2567 4290 5889 7869 9045
0094 1390 2671 4374 6081 7923 9070
0101 1434 2931 4644 6205 7939 9199
0318 1670 3052 4683 6247 8007 9202
0330 1672 3216 5061 6288 8045 9403
0454 1674 3524 5105 6690 8246 9426
0480 1731 3551 5124 6947 8333 9515
0482 1749 3646 5363 7023 8494 9569
0550 1846 3835 5438 7044 8503 9771
0560 1898 3924 5535 7352 8540 9833
0601 1972 4024 5546 7515 8551
0609 2176 4068 5553 7532 8627
0705 2214 4124 5607 7571 8777
0909 2263 4261 5813 7826 8793
1075 2534 4273 5818 7868 8859



సీఎం జగన్‌కు రాఖీ కడుతున్న వైఎస్సార్సీ మహిళా ఎంపీలు


# సీఎం జగన్‌కు రాఖీలు కట్టిన మహిళా ఎంపీలు

విజయవాడ, ఆగస్టు7, ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి చెందిన వైకాంగ్రెస్‌పార్టీకి చెందిన మహిళా ఎంపీలు రాఖీలు కట్టారు. ఆయనకు మిఠాయిలు తిన్పించారు. ఢిల్లీలోని సీఎం జగన్ నివాస గృహానికి ఆదివారం ఉదయం రాష్ట్రానికి చెందిన అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, కాకినాడ ఎంపీ వంగా గీత, అమలాపురం ఎంపీ చింతా అనురాధలు ఉన్నారు. ఈ సందర్భంగా మహిళా ఎంపీలు సీఎం జగన్‌కు తీపిని తిన్పించారు. ఆయన నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని దీవించారు. ఒక అన్నగా మహిళా ఎంపీలు చూపించిన ఆప్యాయతకు ఆయన ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా సీఎం జగన్ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పార్లమెంటులో గట్టివాదన విన్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల అమలుకు నిధుల రాబట్టడం, విభజన చట్టాన్ని అనుసరించి రాష్ట్రానికి రావాల్సిన మిగులు నిధులు, ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్ట్ అంశాలపైన మహిళా ఎంపీలు గట్టిగా తమ వాణి విన్పించాలన్నారు. ఇప్పటికే వారు పార్లమెంటులో రాష్ట్ర పక్షాన వాదిస్తున్న తీరును సీఎం జగన్ ప్రశంసించారు. సీఎం జగన్ శనివారం రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. ఆయన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో జరిగిన నీతి ఆయోగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విశాఖలో భారీగా డ్రగ్స్‌పట్టివేత

≫ ఉంటాడు. రవికుమార్ గంజాయిని దినేష్ అనే వ్యక్తి నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ, బయటి ప్రాంతాల్లో విక్రయిస్తూ ఉంటాడు. ఈ తరుణంలో నాలుగు సార్లు గంజాయి కేసుల్లో రవికుమార్ అరెస్ట్ అయ్యాడు. ఇటీవల జైలు నుంచి విడుదలైన అతను, ఆర్థిక ఇబ్బందులు రీత్యా దిలీప్‌ను కలిశాడు. దిలీప్ నుంచి డ్రగ్స్ తీసుకొని ఎన్ఎడి పెట్రోల్ బంక్ సమీపంలో సిగరెట్ ప్యాకెట్స్ రూపంలో దిలీప్ ఫ్రెండ్స్‌కి హోలీ పండుగ రోజున విక్రయించాడు. మరలా అదేవిధంగా స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని 50 ఎల్ఎస్‌డి బ్లోట్స్‌ను విక్రయిస్తుండగా రవికుమార్‌తో పాటు వాసుదేవా కాటయ్య, మోజేష్, యాడ కిషోర్, మద్రే సందీప్‌లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి మత్తునిచ్చే 50 ఎల్ఎస్‌డి బ్లాట్స్, 4.4 గ్రాముల ఎండిఎంఏ తెల్లని పౌడర్, ఐదు మొబైల్స్, కారును స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్ పెడలర్స్ వాట్స్ యాప్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా గ్రూపులను ఏర్పాటుచేసుకొని డార్క్ వెబ్ సైట్స్ ద్వారా అమ్ముతున్నట్టు పోలీసులు గుర్తించారు. అంతా ఆన్‌లైన్ ద్వారా జరుగుతుందని, వీటి కొనుగోలుకు క్రిప్టో కరెన్సీ, యుపిఐ పెమెంట్స్ చేస్తున్నట్టు సిపి శ్రీకాంత్ తెలిపారు. డ్రగ్స్ అమ్ముతున్న, అలవాటున్న వారందరిపై యాంటీ నార్కోటిక్ సెల్ ద్వారా నిఘా ఉంచామని పేర్కొన్నారు. ఈ కేసులో దిలీప్‌ను అరెస్ట్ చేయాల్సి ఉందని సీపీ తెలిపారు. ఈ సమావేశంలో డిసిపి సుమిత్ సునీల్, స్పెషల్ బ్రాంచ్ ఏడీసీపీ ఆనందరెడ్డి, టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఏసీపీ వై.గోవిందరావు, ఈస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ హర్షిత చంద్ర, ఫోర్త్ టౌన్ సిఐ ఎన్.సాయి, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**పిల్లలపై తల్లిదండ్రులుగా నిఘా ఉండాలి :** సీపీ శ్రీకాంత్ కళాశాలలకు, ఉన్నత పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులపై తల్లిదండ్రులు నిఘా ఉండాలని సీపీ శ్రీకాంత్ సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను సేవిస్తున్నట్టు గుర్తించినట్టయితే వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే కౌన్సెలింగ్ ద్వారా వారిని సాధారణ స్థితికి తీసుకురావచ్చన్నారు. చాలా మంది తెలియక ఈ ఉచ్చులో పడిపోతున్నారని, ఈ కేసుల్లో అరెస్ట్ అయితే ఏడేళ్ల దాటి కఠిన జైలు శిక్ష ఉంటుందని, ఫలితంగా భవిష్యత్ అంధకారం అవుతుందని



హెచ్చరించారు. గత రెండేళ్లుగా వీటిపై స్పెషల్ డ్రైవ్ చేస్తున్నామని, దిగువ తరగతి వారు గంజాయికి బానిసైతే, మధ్య, ఉన్నతి తరగతికి చెందినవారు డ్రగ్స్‌కి బానిసవుతున్నారని వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వారం - వర్జ్యం

**8-8-2022 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆశ్లేష

ఏకాదశి సా.5-01; జ్యేష్ఠ ఉ.11-40

వర్జ్యం లేదు

రా.కా.ఉ.7-30 - 9-00 వ

యమగండం ఉ.10-30 ల 12-00 వ

దుర్ముహూర్తం మ.12-24 ల 1-12; మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** దుష్ట సాంగత్యం మంచిది కాదని స్వానుభవంతో తెలుసుకుంటారు.

**వృషభం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మిథునం:** సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు శుభ యోగం. చర్చలు వాయిదా.

**కర్కాటకం:** రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి సామాన్యం. శుభ వార్తలు వింటారు.

**సింహం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. అనాథాశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు.

**కన్య:** కుటుంబంలో ఐక్యత లోపిస్తుంది. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**తుల:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు చక్కబెట్టుకుంటారు. గృహ యోగం.

**వృశ్చికం:** చిరకాల వాంఛ నెరవేరుతుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**ధనుస్సు:** ఆకస్మిక ఖర్చులు వచ్చి పడతాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**మకరం:** సాహస నిర్ణయాలు తీసుకుంటారు. వ్యాపారులకు రుణాలు మంజూరు.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణం లాభిస్తుంది. శత్రువులు మిత్రులవుతారు.

**మీనం:** అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు. నూతన వస్త్రాభరణాలు కొనుగోలు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మల్లన్న చెంత కృష్ణమ్మ పరవళ్లు

## 3 రేడియల్ క్రస్ట్‌గేట్లతో కొనసాగుతున్న నీటి విడుదల



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు 7,ప్రభాతవార్త:** శ్రీశైలం మల్లన్న చెంత కృష్ణమ్మ పరవళ్ల త్రొక్కుతుంది. పాల నురుగల జలధారలతో డ్యాం నుండి రివ్వున ఎగసి పడుతు సంద ర్శకులను పులకింపజేస్తుంది. అదే విధంగా శ్రీశైలం జలశయంకు పరుగుపరుగునా కృష్ణమ్మ సందడి చేసుకుంటూ వాగులు వంకలను సైతం ఒక్కటిగా కలుపు కుంటూ వడివడిగా సాగి వస్తుంది. ఎగువ నుండి తరలి వస్తున్న జల ఉధృతితో శ్రీశైలం డ్యాం తొనికిసులా డుతుంది. ఈక్రమంలోనే రిజర్వాయర్ వద్ద కృష్ణమ్మ జల్లులతో సందడి చేస్తుం డడంతో యాత్రికుల రద్దీ పెరు గుతుంది. ఈ నేపథ్యాంలోనే ఎగువ ఉన్నా జలశయాల నుండి వచ్చిచేరుతున్న నీటిని జలవనరులశాఖ అధికారులు అంచనాలు వేస్తు అప్రమత్తంగా ఉన్నారు. ఈక్రమంలోనే జలశయం క్రస్ట్‌గేట్ల సంఖ్యాను పెంచుతూ, తగ్గిస్తు గరిష్టస్థాయి నీటినిల్వలను మొయింటినేన్స్ చేస్తున్నారు. అదే విధంగా శనివారం రాత్రి క్రస్ట్‌గేట్లను మూసివేసిన జలశయం అధికారులు తిరిగి నీటి ప్రవాహా వేగం పెరగడంతో ఆదివారం ఉధయం మరోమారు 3 రెడియల్ క్రస్ట్‌గేట్లను తేరచి దిగువ సాగర్‌కు నీటిని విడుదల చేయడం జరుగుతుంది. ఈ నేపథ్యాంలోనే శ్రీశైలం 3 రెడియల్ క్రస్ట్‌గేట్లను ఒకోక్కటి 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి స్పిల్‌వే గుండా 83,673 క్యూసేక్కుల నీరు సాగిపోతుంది. కాగా వరద నీరు అత్యదిక క్యూసేక్కులు చేరడంతో డ్యాం జలకళను సంతరించుకుంది. ఈక్రమంలోనే శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్లను మూసివేసి కేవలం విద్యుత్ ఉత్పత్తి ద్వారా 41,389 క్యూసేక్కుల నీరు, సుంకేసుల నుండి 50,904 క్యూసేక్కుల నీరు, మొత్తం 92,293క్యూసేక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది. కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వ యర్ ఆదివారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.60 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 213.4011 టియంసిలుగా నమొదు అయింది. అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రాం ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అధికారులు విద్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 31,658 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.



ప్రమాణం చేయిస్తున్న హోంమంత్రి తానేటి వనిత

## రైతుల అభివృద్ధికై సొసైటీలు పనిచేయాలి

**కొవ్వూరు (నరసాపురం) - ప్రభాతవార్త :** రైతులు ఆర్థికంగా ముందంజ వేయ డంకోసం రాష్ట్రప్రభుత్వం పలు చర్యలు చేపట్టి అమలుచేస్తుందని రాష్ట్ర హోంమంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. కొవ్వూరు మండలం, మద్దూరు గ్రామంలో వ్యవసాయ శాఖ పరపతి సంఘం త్రిసభ్య కమిటి ప్రమాణ స్వీకా రోత్సవంలో ఆమె మాట్లాడారు. త్రిమెన్ కమిటీకి నామినెట్ అయిన తోట నారాయణరావు, చైర్మన్‌గా డైరెక్టర్ వేల్పూరి సత్యనారాయణ, ఇంజేటి గణేష్ లచే మంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ వి. గంగాధర శ్రీనివాస్, జెడ్పి వైస్‌చైర్మన్ శ్రీలేఖ, మున్సిపల్ చైర్‌పర్సన్ భావన రత్నకుమారి, ఎంపిడివో పి.జగదాంబ, బండి పట్టాభిరామారావు, సుంకర సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లాలోని ఇస్కపాళెంలో దారుణం
## భార్యా, బిడ్డని హతమార్చి, భర్త ఆత్మహత్య



**అల్లూరు(నెల్లూరు), ఆగస్టు 7 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని అల్లూరు మండల పరిధిలోని ఇస్కపాళెం గ్రామంలో ఆదివారం ఉదయం భార్యా, బిడ్డని హత మార్చి భర్త ఆత్మహత్య చేసుకున్న దారుణ మైన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు ఇలావు న్నాయి. ఆవుల మురళి, ఆవుల స్వాతికి ఒకటిన్నర సంవత్సరం వివాహమైంది. వారికి ఐదు నెలల చంటి బిడ్డ వున్నాడు. అయితే స్వాతిపై భర్తకు అనుమానం ఏర్ప డింది. ఈ అనుమానంతో స్వాతిని, ఐదు నెలల చంటి బిడ్డను భర్త మురళి, ఆయన తల్లిదండ్రులు, సోదరి కలిసి హత మార్చారు. భర్త మురళికూడా ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. మృతురాలు తండ్రి తిరుపతి ఫిర్యాదు మేరకు భర్త ఆవుల మురళి, ఆయన తల్లిదండ్రులు, సోదరిపై కేసు నమోదు చేశామని తెలి పారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలిం చారు. పోస్ట్‌మార్టమ్ నివేదిక వస్తేవివరాలు తెలుస్తాయని పోలీసులు తెలిపారు.

# 10 వరకు ఘాట్ రోడ్డు మూసివేత

## అమ్మవారి నివేదనకు 4 కేజీల 390 గ్రాముల గంగాళం బహూకరణ





4 కేజీల 390 గ్రాముల వెండి గంగాళాన్ని ఇఒకు అందచేస్తున్న దాతలు, భక్తుల రద్దీ దృష్ట్యా సౌకర్యాలు పరిశీలిస్తున్న ఆలయ ఇఒ

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 7, ప్రభాతవార్త:** దేవాలయ అభివృద్ధి పనులు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం దేవస్థాన మునకు మంజూరు చేసిన రూ.70కోట్ల రూపాయల ఆలయ అభివృద్ధి పనులలో భాగముగా ఘాట్‌రోడ్డు ద్వారా దర్శనమునకు వచ్చు భక్తుల భద్రత దృష్ట్యా కొండచరియలు విరిగిపడే ప్రమాద నివారణ చర్యల తీవ్రతను తగ్గించుటకు జరుగుచున్న రాక్ మిటిగేషన్ పనులలో భాగంగా మెటీరియల్ కారణంగా పనులకు ఆటంక ఏర్పడి, ప్రస్తుతం పనులు నిర్వహించుచున్నందున ఆగష్టు 1 నుండి 3 వరకు 80% పనులు నిర్వహించగా మిగిలియున్న పనులు పూర్తిచేయుటకు ఆగష్టు 8 నుండి 10 వరకు ఘాట్ రోడ్డు నందు వాహనముల రాకపోకలు కూడా నిలుపుదల చేయడమైనది. కనకదుర్గా నగర్ నుండి లిఫ్ట్ మరియు మెట్ల మార్గములలో భక్తులను దర్శనమునకు అనుమతించడం జరుగుతున్నదని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరంబ తెలిపారు.

**అమ్మవారి నివేదనకు 4 కేజీల 390 గ్రాముల గంగాళం బహూకరణ:** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానమునకు ఆదివారం హైదరాబాద్‌కి చెందిన హ్యాపీ మొబైల్స్ వారు మరియు కుటుంబ సభ్యులు అమ్మవారి నివేదనకు సుమారు 4 కేజీల 390 గ్రాముల గంగాళం బహుకరించారు. వారికి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వారి వేదాశీర్వ చనం లడ్డూ ప్రసాదం, శేషవస్త్రం అందచేశారు.

**నిత్యాన్నదాన విరాళం:** దుర్గమ్మ సన్నిధిలోని నిత్యాన్నదాన పథకానికి విజయవాడ, అయోధ్య నగర్‌కు చెందిన తాయి కాత్యాయని, తాయి శేషగో పాల్ కుటుంబం రూ.1,00,116ల విరాళాన్ని, ఖమ్మంకు చెందిన కెవి కృష్ణ మోహన్ కుటుంబ సభ్యులు రు1,00,116ల విరాళాన్ని ఆలయ అధి కారులకు అందజేశారు. వారికి అమ్మవారి దర్శనం కల్పించి, దర్శనానంతరం అమ్మవారి ప్రసాదం, శేష వస్త్రం, మొమెంటోలను అందజేశారు. వేదపం డితులు వేదాశీర్వచనం పలికారు.

**దుర్గమ్మ సేవలో ప్రముఖులు :** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానము శ్రీ స్వామిఅమ్మవారల దర్శనార్థం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏవి రవీంద్రబాబు దంపతులు రాగా, వారికి అమ్మ వారి దర్శనం కల్పించి, దర్శనానంతరం అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మొమెంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో 16 పతకాలు సాధించిన డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్స్ స్విమ్మర్లు

## 16 పతకాలు కొల్లగొట్టిన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్లు

**జగ్గయ్యపేట, ఆగస్టు7, ప్రభాతవార్త :**ఫస్ట్ స్పోర్ట్స్ ఎంగేజెస్ వారు ఆదివారం హైదరాబాద్‌విజయనగర్ కాలనీలోని జిహెచ్‌ఎంసి స్విమ్మింగ్‌పూల్‌లో నిర్వ హించిన జాతీయస్థాయి మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్-2022 పోట ీల్లో తలపడిన ఆంధ్రప్రదేశ్ ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు 16 పతకాలు కొల్లగొట్టారు. వయసు పరిధితో నిర్వ హించిన బ్రెస్ట్‌స్ట్రోక్, బ్యాక్ స్ట్రోక్, బటర్‌ఫ్లై, ఫ్రీస్టైల్ విభాగాల్లో ఎనిమిది మంది స్విమర్లు పాల్గొని 10 స్వర్ణపతకాలు, 4 రజిత పతకాలు, 2 కాంశ్య పతకాలను సాధించి తమ ఉత్తమ ప్రతిభను ప్రదర్శించారు. ఎనిమిది మం దిలో ఇరువురు మహిళలు చెరిమూడు వంతున ఆరు బంగారు పతకాలను కైవశం చేసుకుని సత్తాచాటారు. జగ్గయ్యపేటలో స్విమ్మింగ్‌పూల్ సదుపాయం లేకపోయినా పాలేటిలోనే శిక్షణ పొంది అక్కడే సాధనచేసి జాతీయస్థాయిలో 45-55 ఏండ్ల వయసులో ఇరువురు గృహిణులు లక్ష్మి, రమాదేవి ఆరు స్వర్ణపతకాలను గెలుచుకోవటం విశేషం. కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు తెలిపిన వివరాల ప్రకారం విజేతల వివరాలు ఇలా ఉన్నాయి. పొట్టాబత్తిన లక్ష్మి (54) 50-55 ఏండ్ల వయసు కేటగిరిలో 50 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్, బటర్‌ఫ్లై, బ్యాక్‌స్ట్రోక్‌లలో మూడుస్వర్ణపతకాలు సాధించారు. అలాగే 45-50 ఏండ్ల కేటగిరిలో పరిణం రమాదేవి (47) 50 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్, బటర్‌ఫ్లై, బ్యాక్‌స్ట్రోక్‌లలో మూడు స్వర్ణపతకాలు గెలుచుకున్నారు.

## దాయాదుల మధ్య ఘర్షణ: ఒకరు మృతి, పలువురికి గాయాలు



మృతి చెందిన దేవపుత్రుడు, ఘర్షణలో గాయపడి అసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళలు, అకుమల్ల చేరుకుని కాలనీవాసులతో మాట్లాడుతున్న డిఎస్‌పి

**అకుమల్ల(కోవెలకుంట్ల) ఆగస్టు7,ప్రభాతవార్త:** ఫ్యాక్షన్ బూతం అంతం అయిన కూడా గ్రామీణ ప్రాంతాల్లో ఘర్షణలు నిత్యకృత్యమయ్యాయి. చిన్న చిన్న వివాదాలే పద్దెవి కావడంతో ఏకంగా హత్యలు చేసుకునే స్థాయికి చేరుకుంటున్నాయి. అలాంటిదే అకుమల్లలో చోటు చేసుకుంది. ఓ వ్యక్తిని హత్య చేసిన సంఘటన శనివారమ రాత్రి పొద్దు పోయిన పిదప జరిగింది. వివరాలోకి వెల్లితే సంజామల మండలంలోని అకుమల్ల గ్రామంలో ఎస్సి కాలనీలోనే దాయాదుల మధ్య చాలా కాలం నుండి ఇంటి వద్ద స్థలంల వివాదం జరుగుతుంది. ఇది చిలికి చిలికి గాలివానగా మారినట్లు శనివారం సాయంత్రం నుండి వివాదం అధికమైంది. అందులో బాగాం దేవపు త్రుడు అనే వ్యక్తి వారి దాయాదుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో దేవపుత్రుడు మృతి చెందగా మహిళలకు తీవ్ర గాయాలు అయ్యాయి. డిఎస్‌పి వెంకటరామయ్య తెలిపిన వివరాల మేరకు దేవపుత్రుడు అతిని సమీప బంధువులు రాజన్నలకు గత కొంత కాలం ఇంటి వద్ద ఉన్న స్థలం విష యంలో గొడవలు జరుగుతున్నాయి. అయితే ఉన్న పలంగా శనివారం రాత్రి మరొక మారు ఘర్షణ చోటు చేసుకుంది. దీనితో ఒకరి నొరకు తోచుకుంటు ఘర్షణ పద్దారని చెప్పారు. అనంతరం ఒకరిపై మరొకరు సంజామల పోలీసుల స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకు న్నారని చెప్పారు. అనంతరం రాత్రి చాలా ప్రొద్దు పోయిన పిదప తిరిగి ఘర్షణ పద్దారని చెప్పారు. ఈ ఘర్షణలో దేవపుత్రుడిపై, రాజన్న ఓబులేసు, తానిస్ సంపత్, స్టీఫన్‌లు కర్రలు, కత్తులతో దాడి చేశారని చెప్పారు. ఈ దాడిలో దేవపుత్రుడు(35) అక్కడిక్కడే మృతి చెందగా అతని భార్య అరుణకుమారి, కుమా రుడు సామ్సన్ వంశీ, చెల్లెలు జయమ్మకు తీవ్రగా యలు అయ్యాయని చెప్పారు. వీరిని కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని చెప్పారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్‌పి చెప్పారు.

# పట్టించుకోకుంటే..కూలడానికి సిద్ధం!

## చారిత్రక టిటిడి పురాతన భవనాన్ని కాపాడుకోరా!?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దాదాపు నూటఇరవై సంవ త్సరాలకుపైగా చరిత్ర కలిగిన భవనం కూలడానికి సిద్ధంగా ఉన్నా దానివైపు కన్నెత్తిచూసే పాలకమండలి, యాజమా న్యంగానీ, అధికారులు గానీ లేరా?అనే ప్రశ్నలు తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగుల్లోనేగాక తిరుపతి వాసుల్లో వ్యక్తమవుతున్నాయి. ఒకప్పుడు ప్రముఖ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం పరిపాలన పూర్తిగా ఈ భవనం నుంచే సాగింది. ఎందరో కార్యనిర్వహణాధి కారులు, సమర్థులైన అధికారులు, ఉద్యోగులు పలు విభాగాల్లో సేవలందించారు. అంతటి చరిత్ర ఉన్న టిటిడి ఈ భవనాన్ని ఇప్పుడు విస్మరించడం అటు టిటిడి ఉద్యో గుల్లో ఇటు శ్రీవారి భక్తుల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ భవనం తిరుపతి నగరనడిబొడ్డున శ్రీగోవిందరాజస్వామి ఆలయానికి పడమరవైపు ఉంది.

సుమారు నూట ఇరవైసంవత్సరాల చరిత్ర ఉన్న ఈ భవనాన్ని మర మ్మతులు చేయడంకంటే మళ్ళీ దానిస్థానంలో కొత్త భవనం నిర్మించడమో లేక వాహనాల పార్కింగ్ స్థలంగా వినియో గించుకున్నా టిటిడికి ఆదాయం సమకూరుతుందని పలువురు తిరుపతివాసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ భవనం వెనుకవైపు అతిపెద్ద రాగిచెట్టు కూడా ఉండటంతో బాటు భవనంపై చిన్నచిన్న చెట్లు కూడా ఉన్నాయి. ఈ చెట్లు విరిగిపడితే భవనం కూలిపోతుంది. ఇప్పటికే భవనం పై స్లాబ్ పెచ్చులూడటం, భవనం చుట్టూ బీటలు వారడం కనిపిస్తోంది. నిత్యం నగరవాసులతో రద్దీగా ఉండే ఈ పాత టిటిడి హుజూర్ కార్యాలయం(టిటిడి పాత పరిపాలనభవనం)భారీ వర్షాలు కురిస్తే భవనం కూలితే ప్రమాదం లేకపోలేదు. తాత్కాలికంగా ఈ భవనంలో ట్రాన్స్‌కో విభా గం శాఖ కూడా ఉంది. గతంలో టిటిడి హిందూ ధర్మ ప్రచారపరిషత్ కార్యాలయం కూడా నిర్వహించారు. ఎంతో విలువైన బంగారుమెరుగులు దిద్దే భవనం కూడా ఇందులోనే నిర్వహిస్తున్నారు. కోట్లరూపాయలు వ్యయంతో ప్రస్తు తం టిటిడిపరిపాలన భవనంలో ఆధునీకరణ, మర మ్మతులు, సుందరీకరణ చేస్తున్నటిటిడి అధికారులు పాత హుజూర్ కార్యాలయం మరచిపోవడం మరీ విడ్డూరంగా ఉంది.





**శ్రీవారి పంచలోహ విగ్రహాలు,బంగారుతాపడం ఇక్కడే!:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతిదేవస్థానం ధార్మిక సంస్థ కావడం, తిరుమల ఏడుకొండల వెంకన్న ఆల యంతోబాటు తిరుపతి, తిరుచానూరు, అప్పలాయగుంట, శ్రీనివాసమంగాపురం, కార్వేటినగరం, నాగలాపురం తదితర టిటిడి అనుబంధ ఆలయాలకు పంచలోహ విగ్రహాలు ,బంగారు తాపడం పనులు వంటి అవసరమైతే ఈ పాత హుజూర్ కార్యాలయంలోని భవనంలోనే జరుగుతాయి. అంతేగాక దేశం నలుమూలల వున్న పలు హిందూ ఆల యాలకు ఏదేని పంచలోహ విగ్రహాలు, బంగారుతాపడం పనులు అవసరమైతే ఆర్డర్ చేసిన వాటికి తిరుపతి నగరంలోని ఈ భవనంలోనే తయారీ పనులు చేస్తున్నారు. ఎంతో విలువైన జ్యువలరీవిభాగం కూడా ఇందులోనే ఉం డటం విశేషం.

ఎంతో చారిత్రకమైన రాతికట్టడాలుతో నిర్మి తమైన పాత హుజూర్ కార్యాలయం, ప్రాంగణంలో అభ య ఆంజనేయస్వామి ఆలయం ఉంది. జ్యువలరీ విభా గం పనులు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరంత రాయంగా కొనసాగుతున్నాయి. ఇంతటి ప్రాధాన్యత ఉన్న పురాతన భవనాన్ని టిటిడి పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని టిటిడి వర్గాలతోబాటు శ్రీవారి భక్తులు కోరుతు న్నారు. ఏటా 3వేల కోట్లరూపాయల వరకు ఆదా యం చేకూరే టిటిడికి ఈ చిన్నభవనం పునఃనిర్మించడం ఒక లెక్కకాదని అంటున్నారు. మరీ ఈ పురాతన భవనం ఇలా గేవదిలేస్తారా?లేక బాగోగులు పట్టించుకుని ఆదాయం వచ్చే లా చూస్తారా? అనేది పాలకవర్గం నిర్ణయంపై ఆధార పడనుంది.



## పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ
### నేటి నుంచి మూడురోజులు ఉత్సవాలు

**తిరుమల,ఆగస్టు 7ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగే వైదిక కార్యక్రమాలలో యాత్రికులు, సిబ్బంది వల్ల తెలిసీతెలియక చేసిన దోషాల నివృత్తికి చేపట్టే పవిత్రోత్సవాలకు ఆదివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయం నుంచి ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు తదితరులు విశ్వక్సేనుల వారితో వసంతమండపానికి వెళ్ళి అక్కడ ఆగమోక్తంగా అం కురార్పణ నిర్వహించి పుట్టమన్ను సేకరించారు. దీంతో మూడురోజుల పవిత్రోత్స వాలకు ఆరంభమైంది. సోమవారం ఉదయం నుంచి ఆలయంలోని సంపంగిప్రాకా రంలో విశేష కైంకర్యాలు, పూజలు శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామివారికి నిర్వహిస్తారు. సాధారణంగా ప్రతిఏడాది ఈ పవిత్రోత్సవాలను ఆలయంలో శాస్త్రో క్తంగా అర్చకులు జరిపిస్తారు. ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఇప్పటికే ఈ మూడురోజుల ఉత్సవాలకు సంబంధించి 600 సేవా టిక్కెట్లను గృహస్థ భక్తులు అందుకున్నారు. 1962వ సంవత్సరం నుంచి టిటిడి ఈ ఉత్సవాలను పునరుద్దరించింది. పవిత్రో త్సవాల్లో తొలిరోజు నేటి ఉదయం 9నుంచి 11గంటల వరకు ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ఆభర ణాలతో శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామి ఆలయ మాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. నేడు పవిత్రాల ప్రతిష్ట, రేపు పవిత్ర సమర్పణ, 10న పూర్ణాహుతి కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయి. ఆలయంలో మూడు రోజులు ఆర్జితసేవలను టిటిడి రద్దు చేసింది.

## తప్పని తేలితే ఎంపి మాధవ్‌పై సిఎం జగన్ చర్యలు తీసుకుంటారు: మంత్రి రోజా



**తిరుపతి,ఆగస్టు 7ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ ఎంపి గోరంట్ల మాధవ్ వీడియో ఘటనపై తప్పని నిరూ పితమైతే, ఆయనపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటా రని రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా అన్నారు. విచారణ చేయడానికి కొంత సమయం పడుతుందని తెలిపారు. అసలు ఆ వీడియో నిజమైందో?కాదో?తెలుసుకో కుండా తెలుగుదేశం నేతలు విమర్శలు చేయడాన్ని రోజా మండిపడ్డారు. ఈ ఘటనపై విచారణ జరుగుతుంటే అప్పుడే అంత తొందర దేనికని ఆమె ప్రశ్నించారు. గోరంట్ల మాధవ్ వీడియోపై తేల్చడానికి సమయం పడుతుందని, తప్పుచేస్తే జగన్ వదలిపెట్టరని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏం జరిగినా టిడిపి, జనసేన నాయకులు తన నామజపం చేస్తున్నారని, దీన్ని బట్టి తనమీద వారికి ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని రోజా కౌంటర్ ఇచ్చారు. కాయలున్న చెట్టుకే దెబ్బలు తప్పవని వ్యాఖ్యానించారు. టిడిపి ప్రభుత్వహయాంలో ఎంతోమంది మహిళలపై దారుణాలు జరిగినా పట్టించుకోలేదని మంత్రి రోజా విమర్శలు గుప్పించారు. ఆదివారం తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలుసుకున్న మంత్రి రోజా ఈ సందర్భంగా వెలుపల మీడియాతో మాట్లాడారు. ఎంపి మాధవ్ వ్యవహారంపై ముఖ్యమంత్రి కూడా సీరియస్‌గానే ఉన్నారని తెలుస్తోందన్నారు. టీవికార్యక్రమాలకు లక్షల్లో రెమ్యూనరేషన్ తీసుకునే తాను కారు కొనుగోలు చేయడంపై టిడిపి, జనసేన నాయ కులు విమర్శలుచేయడం విడ్డూరంగా వుందన్నారు. ఈ రోజుల్లో చిన్నచిన్న యాం కర్లు, నటులు కార్లు కొంటున్నారని, అయితే తాను కారు కొనడం తప్పేమీకాదన్నారు.



పోలవరం ప్రాజెక్టులో ఎగువ కాపర్ డ్యాంను పరిశీలించిన మంత్రి అంబటి రాంబాబు

## పోలవరం త్వరితగతిన పూర్తి: మంత్రి అంబటి

**పోలవరం- ప్రభాతవార్త:**పోలవరం ప్రాజెక్టును చిత్తశుద్ధితో పనిచేస్తు ఇరిగేషన్, పోలవరం ప్రాజెక్టు అధారిటీ సభ్యుల సూచనలు సలహాలు మేరకు ప్రతి ఇష్టంగా కాకుండా త్వరత గతిన పూర్తి చేస్తామని జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఆదివారం పోలవరం ప్రాజెక్టులోని ఎగువ కాపర్ డ్యాం ఎత్తుచేసిన ప్రాం తాన్ని, దిగువ కాపర్ డ్యాం, స్పిల్‌వేను చూశారు. ఈ సందర్భంగా విలేకర్లతో మా ట్లాడుతూ గొప్పలు చెప్పుకోకుండా సమయానికి పూర్తిచేస్తామని, ఇది నేషనల్ ప్రాజెక్టు అని మంత్రి అన్నారు. డయాఫ్రమ్ వాల్ 100మీటర్లు లోతున ఎక్కడా వేయడం చూడలేదని, ఎక్కడైన వేస్తె 30మీటర్లు వేయడం మాత్రం చూశామన్నారు. దివం గత నేత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కలలుకన్న ప్రాజెక్టు ఇది, దీనిని నెర వేర్చ వలిసినబాధ్యత మా భుజస్కంధాలపై ఉందని ఇది ఒక అదృష్టమన్నారు. దిగువ కాపర్‌డ్యాం ద్వారా ఎంత నీరు ప్రవహిస్తుందో చూసి దిగువ కాపర్ డ్యాం నిర్మిం చుకుంటూ వెళతామని దీనికొరకు సీడబ్ల్యూసి, పిపిఏ నిర్ణయం మేరుకు పని చేసు కుంటూ ఒక ప్లాన్ ప్రకారం ముందుకుపోతామని చెప్పారు. డయాఫ్రమ్ వాల్ ఎంత వరుకు పోయింది, నేషనల్ హైడ్రో కార్పొరేషన్ వాళ్లు చూడాలని ఆ ప్రాంతంలో వరద నీరు ఎక్కువుగా ఉండటం వల్ల సాధ్యం కావడం లేదన్నారు. పిపిఏ మెంబర్ సెక్రటరీ రఘురామ్ డైరెక్టర్ దేవేంద్రరావు, ఛీఫ్ ఇంజనీరు రాజేష్ కుమార్ ఉన్నారు.



## వెంకన్నపై భక్తివిశ్వాసాలు: హైదరాబాద్ భక్తుల గంగాళం హుండీ విరాళం

**తిరుమల,ఆగస్టు 7ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలతో దేశంలోని భక్తులు పలు రకాలుగా, విధాలుగా విరాళాలు ఇస్తుంటారు. ఆదివారం సాయంత్రం తెలంగాణా హైదరాబాద్‌కు చెందిన గంజి రమేష్ దంపతులు 14లక్షలు రూపాయలు విలువైన హుండీకి ఉపయోగించే రాగి గంగాళాలలను 11వాటిని విరా ళంగా ఇచ్చారు. ఈ విరాళాలను ఆదివారం రాత్రి తిరుమలలోని వసంతమండపంలో ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబుకు అందజేశారు. భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో సమర్పించే వాటిని హుండీల్లో వేయడం పరిపాటి. ఈ హుండీ కోసం వినియోగించే రాగి గంగాళాలను తిరుపతి సమీపంలోని రంగంపేటకు చెందిన భక్తులు సమర్పించుకోవడం ఆనవాయితీ. అయితే ఈ సారి హైదరాబాద్ భక్తులకు అవకాశం వచ్చింది.

వార్త

అన్ని సంపదలకన్నా
అమూల్యమైనది కాలం.

-జెఫర్సన్

## తైవాన్‌పై సైనికచర్యకు చైనా సంకేతాలు!

ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం నెలలుగా కొనసాగుతూ ప్రపంచదేశాలను కలవర పెడుతున్న సందర్భాలు మరవకముందే మరోయుద్ధం తెరపైకి వస్తోంది. అదే తైవాన్‌పై చైనా యుద్ధవిన్యాసాలు ఈ వాతావరణాన్ని స్పష్టంచేస్తున్నాయి. అమెరికా ప్రతినిధుల చట్టసభ స్పీకర్ నాన్సీ పెలోసీ తైవాన్ పర్యటన ఇందుకు ఆజ్యంపోసిందనే చెప్పాలి. ముందునుంచే దశాబ్దాలుగా వాణిజ్యపరంగాను, ఆర్థికం గాను ఆధిపత్యం కోసం పాకులాడుతున్న ఈరెండు దేశాల మధ్య ఇపుడు పెలోసీ పర్యటన మరింత అగ్గిని రాజేసింది. తన పర్యటనను ఎవ్వరూ ఆపలేరని చెప్పిన పెలోసీ తన ఆసియా పర్యటనలో భాగంగా మలేసియా, జపాన్‌ల నుంచి అటుగా తైవాన్‌లో పర్యటించారు. తైపీ విమానాశ్రయంలో తైవాన్‌నుంచి ఆమెకు అపూర్వ స్వాగత సత్కారాలు లభించాయి. అక్కడి పాలక ప్రతినిధులతో చర్చలు జరిపి తైవాన్ నుంచి బయలుదేరిన పెలోసీ తైవాన్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఆసియా పసిఫిక్‌ప్రాంతంలో ఉద్రిక్తతలు రెచ్చగొట్టే శక్తులను తీవ్రంగా అణిచివేయాల్సిన అవసరం ఉందని కూడా చైనాపై పరోక్ష ప్రకటనలు గుప్పించారు. మరోపక్క చైనా మరో అడుగుముందుకేసి యుద్ధ విన్యాసాలను చేపట్టింది. వాస్తవానికి తైవాన్‌ను ఆక్రమించుకోవడం చైనాకు పెద్ద సమస్యేమీ కాదు.కానీ అటుగా తైవాన్ జలసంధి గుండా జరుగుతున్న అంతర్జాతీయ జలవాణిజ్యంపరంగా ఇతర ప్రపంచదేశాలు తైవాన్‌కు మద్దతుగా నిలుస్తాయని చైనాకు ముందుగానే తెలుసు. అందుకనే తైవాన్‌చుట్టూ యుద్ధ విన్యాసాలు జరిపి తమ ఆయుధ సంపత్తి సత్తాను ప్రపంచదేశాలకు చాటిచెప్పి ఇకపై ఎలాంటి ఏకపక్ష పర్యటనలు జరపకుండా చేయాలన్నది వ్యూహంగా ఉంది. తైవాన్‌చుట్టూ సైనిక ఉద్రిక్తతలు పెంచడంద్వారా సముద్రరవాణాపై కూడా తమ పట్టును నిలుపుకోవాలన్నదే చైనా వ్యూహంగా ఉంది. వాస్తవానికి దక్షిణచైనా సముద్రజలాలు చైనాతోపాటుగా పదిదేశాలకు సరిహద్దులున్నాయి. బ్రూనై,కాంబోడియా,ఇండోనేసియా, మలేసియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, తైవాన్,థాయిలాండ్, వియత్నాం దేశాలకు ఈ దక్షిణ చైనా సముద్రజలాలపై అధికారం, హక్కులున్నాయని వాదిస్తుంటే వాటన్నింటినీ కాదని చెపుతున్న చైనా అసలు తైవాన్ తమ అంతర్భాగమని మొత్తం హక్కులు ఆధిపత్యం అంతా తమదేనన్నట్లు వ్యవహారిస్తోంది. అందుకు తగినట్లుగానే ఇపుడు నాన్సీ పెలోసీ పర్యటన ముగిసిన వెంటనే తైవాన్ చుట్టూ మొత్తం 70కిపైగా యుద్ధవిమానాలు నలుదిక్కులా విన్యాసాలు చేపట్టాయి. అలాగే తైవాన్ జలసంధి సరిహద్దుల్లోకి చైనా యుద్ధనౌకలు చొచ్చుకువచ్చి తమ ఆధిపత్య ధోరణిని ప్రదర్శించాయి. తైవాన్ విషయంలో ఎవరు జోక్యం చేసుకున్నా ఇదే పరిస్థితి ఎదురవుతుందని చెప్పే ప్రయత్నంచేసినా యుద్ధానికి మాత్రం దిగడంలేదు. దీని వల్ల చైనాకే ముప్పు ఎదురవుతుందని కూడా జిన్‌పింగ్ పాలకవర్గానికి తెలుసు. అందువల్లనే యుద్ధవిన్యాసాలతో తైవాన్‌ను తమదారికి తెచ్చుకోవడం ఒక ఎత్తు అయితే, తైవాన్ చుట్టూ సైనిక ఉద్రిక్తతలను రెచ్చగొట్టి సముద్ర రవాణాపై ప్రభావం చూపించి తమ పట్టునిరూపించుకోవాలని మరో వ్యూహంతో చైనా ముందుకువెళుతోంది. దక్షిణచైనా సముద్రజలరవాణాపై ఆధారపడిన అమెరికా మిత్రదేశాల అంతర్జాతీయ వ్యాపారాలను దెబ్బతీయాలన్నది చైనా దీర్ఘకాలిక వ్యూహంగా ఉంది. ఆ ఆటలు సాగనీయకుండా ఉండేందుకే ఇపుడు క్వాడ్‌కూటమి గట్టి ప్రయత్నాలు చేస్తోంది. వాటిలో అమెరికా,జపాన్, ఆస్ట్రేలియా, భారత్‌లు కూటమి కడితే ఇపుడు ఆ కూటమిలో తాముసైతం సిద్ధమేనని బ్రిటన్, ఫ్రాన్స్‌వంటి దేశాలు ముందుకువస్తున్నాయి. రానున్న భవిష్యత్ పరిస్థితులను పరిగణనలోనికి తీసుకునే అమెరికా ముందస్తు వ్యూహంతో వ్యవహరిస్తు నాన్సీ పెలోసీ పర్యటనకు ఆమోదం తెలిపింది. ఎప్పటినుంచో కొరకరాని కొయ్యగా మారుతున్న తైవాన్‌ను దారికితెచ్చుకోవడం చైనాకు సైతం సమస్యగానే ఉంది. పైగా అమెరికాతో అంటకాగడం ఎంతమాత్రం ఇష్టంలేదు. అలాగని దక్షిణచైనా సముద్రంలోని వ్యూహా త్మక ప్రాంతంలో ఉన్న తైవాన్‌ను ఆక్రమించుకోవడం అంటే చైనాకు అంత సులువేమీ కాదు. ఆక్రమణకు పాల్పడేందుకు ముందు తైవాన్‌కు చుట్టూ ఉన్న దేశాల మద్దతును కూడగట్టాలి. ఆదేశాలు ఇప్పటికీ సముద్ర జలాలపై హక్కులపరంగా చైనాను తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నాయి. క్వాడ్ దేశాలకు మద్దతునిస్తున్నాయి. స్వయం ప్రతిపత్తితో కొనసాగుతున్నా హాంకాంగ్ తరహా భూభాగ మేనని, తమ భూభాగంలోనిదేనని తైవాన్‌పై ప్రకటిస్తున్న చైనా తమను కాదని అమెరికా స్పీకర్‌ను ఆహ్వానించి అక్కున చేర్చుకోవడంపై కుతకుతలాడుతోంది. అందుకే యుద్ధవాతావరణం, ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకు ఈ విన్యాసాలు చేపట్టింది. అటు అమెరికా అధ్యక్షుడు బైడెన్ సైతం చైనా సైనిక చర్యకు పాల్పడితే తైవాన్‌కు అండగా నిలుస్తామని ముందే ప్రకటించారు. అలాగే అమెరికా మిత్రదేశాలు కూడా తైవాన్‌కు మద్దతిస్తున్నాయి. వీటన్నింటినీ పరిగణనలోనికి తీసుకున్న చైనా తన దూకుడు పెంచకపోతే భవిష్యత్తులో దక్షిణచైనా సముద్ర జలాలపై హక్కులు సైతం కోల్పోతామని,తద్వారా జలవాణిజ్యంలో ఇకతాము నిమిత్తమాత్రులం అవుతామన్న భావనతోనే తైవాన్‌పై తమ హక్కులు వదులుకునేందుకు సిద్ధంగాలేదని తెలుస్తోంది.అయితే యుద్ధానికి సన్నద్ధం అయితే మరో ఉక్రెయిన్ తరహాలో ఇపుడు తైవాన్ చుట్టూ ఉన్న దేశాలే కాకుండా అమెరికా మిత్రదేశాలుసైతం ముందుకు రావచ్చని తైవాన్‌స్పష్టమైన సంకేతాలు పంపిస్తోంది.ఈ వాతావరణంలో ఇపుడు చైనా వేస్తున్న అడుగులు ఆసియా పసిఫిక్‌ప్రాంతంలో అత్యంత కీలకం అవుతున్నాయి.

కష్టమేమిటో ఎరుగనివాడికి
సుఖం విలువ తెలియదు.


కె.స్టాన్ స్లావిస్కి

తొందరపడి నిర్ణయాలకు రావడం
అనే వ్యాయామాన్ని మాత్రమే
మూర్ఖులు చేస్తుంటారు.


విలియం కాంటన్

## ప్రజావాక్కు

### బిజెపి కపట నాటకాలు!

అమరావతే రాజధాని అని అందుకు బిజెపి కట్టుబడి ఉందని ఆపార్టీ రాష్ట్రనేతల ప్రకటనలు, యాత్రలు నమ్మశక్యంగా లేవు. రాష్ట్ర ప్రభుత్వం మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చినప్పుడే ప్రధాని, కేంద్ర హోంమంత్రి అది తగదని, ఆచరణ సాధ్యం కాదని ఒక మాట చెబితే రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుకు వెళ్లే పరిస్థితి లేదు. ఈ నిజం రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి తెలుసు. కేంద్ర,రాష్ట్ర నేతలుఇప్పటివరకూ మౌనంగా ఉండటం అసలు కేంద్రమే వెనుక నుండి ఈ నాటకాలు ఆడిస్తున్నదని ప్రజలు అనుకోవడంలో తప్పులేదు. ఎందుకంటే గత ప్రభుత్వం అమరావతిలో కేంద్ర, కేంద్ర సంస్థల కార్యాలయాలకు తగు భూమి కేటాయించినా, ఆయాశాఖల వారిని ఉపరాష్ట్రపతిగారు కోరినా నిర్మాణాలు ప్రారంభించలేదు. అలాగే రాష్ట్ర హైకోర్టుకు రాజధాని విషయంలో తమకు బాధ్యత, సంబంధం లేదన్నట్లు కప్పదాటు అఫిడవిట్ ఒకటి ఇచ్చి చేతులు దులుపుకున్నారు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పెడపోకడలకు పరాకాష్ఠ!

రాష్ట్రంలోఅధికారపార్టీ నేతలనుంచి వాలంటీర్ల వరకు అసభ్య, జుగుప్సాకర, అసాంఘిక కార్యకలాపాలు,అత్యాచారాల వార్తలు, వీడియోలు నిత్యం మీడియాలో వస్తున్నాయి. హత్యలు చేసి శవాలను డోర్ డెలివరీ చేస్తున్నారు. పోలీసు వ్యవస్థ కూడా వీరికి వెన్నుదన్నుగా నిలవడంతో పోలీసులపై నమ్మకం లేక బాధితులు సి.బి.ఐ విచారణ కొరకు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. ఆ సి.బి.ఐ. విచారణలను సజావుగా సాగనివ్వక అడుగడుగునా అడ్డుపడుతున్నారు. తాజాగా ఓ పార్లమెంట్ సభ్యుని వీడియో ఈ దుశ్చర్యలకు పరాకాష్ఠగా నిలిచింది! ఈ అరాచకాలకు అడ్డుకట్టపడేదెలా?

-కంభంపాటి కోటేశ్వరరావు, మురళినగర్, విశాఖపట్నం

### సత్వర న్యాయం అవశ్యం!

రాష్ట్ర హైకోర్టులో ఖాళీగా ఉన్న ఆరు జడ్జీపోస్టుల భర్తీకి కేంద్రం వెంటనే చర్యలు తీసుకోవాలి. అలాగే రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతిపాదనను ముఖ్యమంత్రి తిరస్కరించడం సరికాదు. రాష్ట్ర హైకోర్టులో ఇప్పటికే రెండు లక్షల ముప్పై అయిదువేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో 45వేల కేసులు పది సంవత్సరాలు పైబడినవే! ప్రజలు ఇప్పటికే లోపభూయిష్ట పాలనతో పెద్దయెత్తున న్యాయస్థానాల నాశ్రయిస్తున్నారు. ఆపైనకోర్టు ధిక్కరణ కేసులూ పెరిగిపోతున్నాయి కొత్త జిల్లాలు, గ్రామ సచివాలయాలతోనే పాలన మెరుగుపడలేదు. సత్వర న్యాయం కూడా అవశ్యం. పాలనకు కొలబద్ధ కూడా!

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### అప్రమత్తంగా ఉండాలి

దేశంలో మంకీపాక్స్ కేసులు ఒకటిరెండు బయటపడిన రోజుల వ్యవధిలోనే త్రిస్సూర్‌లో ఒక మరణం కూడా సంభవించిన నేపథ్యంలో మంకీపాక్స్ కలిగించే ముప్పుపై సర్వత్రా ఆందోళనలు పెరుగుతున్నాయి. అయితే మంకీపాక్స్ వల్ల మరణాలు చాలా అరుదే అయినప్పటికీ జనాభాపై ఆధారపడి కూడా ఇది మారే అవకాశముందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంటోంది. గతంలో మంకీపాక్స్‌కేసులు నమోదయిన 20 సంవత్సరాల తర్వాత మరలాఇప్పుడు తాజాగా ఈవ్యాధి విస్తరిస్తోంది. తొలుత ఆఫ్రికా ఖండానికే పరిమితం అనుకునే మంకీపాక్స్ ఇప్పుడు కొత్తగా అనేక దేశాలకు విస్తరిస్తున్నట్లు తెలుస్తోంది. బ్రిటన్, అమెరికా, స్పెయిన్, ఇజ్రాయిల్‌తోసహా 12 దేశాలలో ఈ వైరస్ వేగంగా విస్తరిస్తోందని, 100 శాతం మరణాలకు కారణమయ్యే ఈ వైరస్ భారత్‌లో కూడా అతి త్వరలోనే వచ్చే అవకాశాలు ఎక్కువ అన్న వార్తల పట్ల ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇ-పోస్టు ద్వారా ఇంటికే జెండా!

ఈపోస్ట్ ద్వారా తపాల శాఖ ఇంటి వద్దకే జాతీయజెండాను అందచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయం. దేశం 75ఏళ్ల స్వాతంత్ర్య అమృతోత్సవాలు జరుపుకుంటున్న వేళ ఆగస్టు 13 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసే హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా తపాలాశాఖ ఈ పోస్ట్ వెబ్‌సైట్‌లో కేవలం 25 రూపాయలు చెల్లిస్తే పోస్ట్‌మెన్ మనం తెలియచేసిన చిరునామాకు జాతీయ జెండాను అందచేస్తారు.అలాగే దేశవ్యాప్తంగా1.6లక్షల తపాల కార్య కలాపాల్లో కూడా జాతీయ జెండాలను విక్రయిస్తున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### క్షీణదశకు చేరిన నాటకరంగం

ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలలో నాటకరంగం అద్వితీయంగా వెలుగొంది. యావత్ దేశానికే తలమాణికంగా నిలిచింది. మన నాటకరంగం నుండి రచయితలు, నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎంతో మంది సినీరంగంలో ప్రవేశించి తమ అద్భుత పనితీరుతో ప్రపంచఖ్యాతి పొందారు. నాటకరంగానికి తెలుగు రాష్ట్రాలలో ఆదరణ బాగా ఉండేది. కాలక్రమేణా పెరిగిన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వలన కంప్యూటర్లు, మొబైల్స్‌తోపాటు టి.వి ఛానెల్స్ విరివిగా అందుబాటులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో తన ప్రభావాన్ని కోల్పోతూ క్షీణదశకు వచ్చింది.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# భావితరాల భవిష్యత్తుకు భద్రత ఏది?

*గతంలో ఒక్కొక్క రకం గురుకులంలో ఒక్కోరకంగా డైట్ విధానం అమల్లో ఉండేది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని గురుకులాలో ఒకే రకమైన డైట్‌ని విద్యార్థులకు అందిస్తున్నారు. భవిష్యత్ తరాలపట్ల బాధ్యత లేకుండానిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారించడం దేశాభివృద్ధికి విఘాతం.ఇప్పటికైనా పాలకవర్గాలు కళ్లుతెరిచి, విద్య, వైద్యరంగాలపై అత్యధిక నిధులు కేటాయించి నాణ్యమైన సమాన విద్యను, నాణ్యమైన సమాన చికిత్సలను అంతరాలు లేకుండా అందించినప్పుడే భవిష్యత్ తరాలు ఆరోగ్యకరంగా బాగుంటాయి. ఆ దిశగా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి.*


తండా సదానందం

విద్య ద్వారానే వికాసం, వికాసం ద్వారానేమేధస్సు అభివృద్ధి చెందుతుంది. తద్వారానే మనిషి మహోన్నతుడుగా తీర్చిదిద్దబడతాడు. మానవ సమూహం ఆదర్శవంతంగా తయారవుతుంది. అప్పుడే సమాజం ఆరోగ్యకరంగా పురోగామించబడుతుంది. మానవ ప్రవర్తనలో మార్పు తెచ్చేది విద్య మాత్రమే. విద్యలేని వాడు వింతపశువు అన్నారు పెద్దలు. ప్రస్తుత సమాజంలో విద్యకు అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుంది. ఏ దేశమైన, ఏరంగమైనా అభివృద్ధి చెందాలంటే విద్య మాత్రమే సాధనం. అందుకే అన్నిదేశాల్లో విద్యావిధానం పట్ల అత్యంత శ్రద్ధ వహిస్తారు. అధిక నిధులు కేటాయించి కామన్ స్కూల్ విద్య, ఉచిత విద్యను అందిస్తున్నారు. కానీ అత్యంత కీలక రంగమైన విద్యారంగాన్ని భారత పాలకులు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. అధికనిధులు కేటాయించి ప్రభుత్వవిద్యను బలోపేతం చేసి గ్రామీణ విద్యజీవితాన్ని పరిరక్షించి ఆదుకోవాల్సిన పరిస్థితులలో అశ్రద్ధ చేయడం యావత్ భారత జాతికి ద్రోహం తలపెట్టినట్లే. 75 సంవత్సరాల నుండి వందలాది కమీషన్లు వేయడం జరిగింది. కానీ భారతీయ విద్యావిధానం ఫలితాలు ఇవ్వని ప్రయోగశాలగానే మారింది. ఇప్పటికినీ వందశాతం అక్షరాస్యత రేటు సాధించబడలేదు. సాధించినదని చెబుతున్న అక్షరాస్యత శాతంకూడా వట్టి డొల్లతనమే.స్వాతంత్ర్యం వచ్చేనాటికి అక్షరాస్యత 12శాతం మాత్రమే. ప్రస్తుతం 74శాతం అక్షరాస్యులుగా ఉన్నారు. ఇంకా 26 శాతంమంది అనగా ముప్పైఐదు కోట్ల మందికిపైగా నిరక్షరాస్యులుగానే ఉన్నారు.ప్రపంచవ్యాప్తంగా 78.1కోట్లమంది నిరక్షరాస్యులుగా ఉన్నారు. అనగా ప్రపంచ నిరక్షరాస్యులలో సగం మంది మన దేశంలోనే ఉన్నారు. దేశంలో అందిస్తున్న విద్య కూడా నాణ్యమైనది కాదు. నాసిరకం విద్య అరకొర వసతులతో కొద్ది మందికి మాత్రమే అందుతుంది. విద్యగంధం లేని బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులు ఇంకానూ బడిబయటే ఉన్నారు. బాలకార్మికులుగా తమ తల్లిదండ్రులకు ఆర్థికంగా సహాయపడుతున్నారు. ప్రభుత్వరంగంలోని విద్యాలయాలు అన్ని నిర్వీర్యం చేయబడుతున్నాయి. విద్యను అందించే సామాజిక బాధ్యత నుండి ప్రభుత్వాలు పూర్తిగా వైదొలుగుతున్నాయి. విద్యావ్యాపారం మరింతగా ప్రోత్సహించబడి మూడు పువ్వులు ఆరు కాయలుగా దిన దినాభివృద్ధి జరుగుతుంది. ఇదిలా ఉండగా పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలలో బాసర ట్రిపుల్ ఐటీలో గురుకుల పాఠశాలలో, కస్తూరిబా గురుకులాలలో, ఆశ్రమ పాఠశాలలో మెడికల్ కాలేజీలలో, ప్రభుత్వ, ప్రైవేట్ హాస్టళ్లల్లో సైతం నాణ్యమైన పోషక విలువలతో కూడిన బలవర్ధకమైన భోజన సదుపాయాలు అందించడం లేదు. పెరిగేవయసులో నాణ్యమైన ఆహారాన్ని అందించి వారి పెరుగుదలకు,ఎదుగుదలకు తోడ్పడకుండా నాసిరకం బియ్యం సప్లయ్, కుళ్లిన కోడిగుడ్లు, కుళ్లిన కూరగాయలు, కల్తీ వంటనూనెలతో శుభ్రత,శుచి లేకుండా భోజన సదుపాయాలు కల్పించడం మూలంగా ఈ మధ్యకాలంలో వాటిని ఆరగించిన పలువురు విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా ఆస్పత్రుల పాలయ్యారు. దీంతో నాణ్యమైన ఆహారం పెట్టాలని డిమాండుతో గత కొద్దిరోజులుగా రాష్ట్రంలో తరుచుగా విద్యార్థులు రోడ్లు ఎక్కుతున్నారు. మంచి భోజనం, మంచి వసతుల కోసం గత జూన్‌నెలలో వారం రోజుల పాటు నిరసనదీక్ష చేపట్టిన తర్వాత కూడా బాసర ట్రిపుల్ ఐటీలో ఎటువంటి ఫలితం కానరాలేదు. ప్రభుత్వం తీరు మారలేదు. జులై 15వ తేదీన అదే బాసరలో మధ్యాహ్నం పెట్టిన ఫ్రైడ్‌రైస్ తిని 600 మంది విద్యార్థులు వాంతులు విరోచనాలతో ఆస్పత్రి పాలయ్యారు. అదే జిల్లాలో ముధోల్ ట్రైబల్ రెసిడెన్షియల్ పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని ఐదు రోజులుగా తాగేందుకు మంచినీళ్లు కూడా ఇవ్వడం లేదని ధర్నా నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లాలో ఇచ్చోడ మండలంలో మహాత్మ జ్యోతి



బాపూలే బిసి వెల్ఫేర్ హాస్టల్లో నాణ్యమైన భోజనంపెట్టడం లేదని పిల్లతోపాటు తల్లిదండ్రులు కూడా ఆందోళన చేశారు. విశ్వవిద్యాలయాలలో సైతం క్వాలిటీ ఫుడ్ అందించడం లేదని కాకతీయ, తెలంగాణ యూనివర్సిటీలో మెస్‌కు తాళంవేసి నిరసన చేపట్టారు. గద్వాల జిల్లా గట్టుసోషల్ వేల్ఫేర్ గురుకులంలో చికెన్ తిన్న 60 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో హుటాహుటిన సిబ్బంది హాస్పిటల్‌కి తరలించారు.సిఎం ఇలాకా అయినా సిద్ధిపేట పట్టణ కేంద్రంలో మైనారిటీ గురుకులంలో ఫుడ్‌పాయిజ్ అయినందున 128మందిని హాస్పిటల్లో అడ్మిట్‌చేశారు. ఇలా చెప్పుకుంటూపోతే రాష్ట్రంలో ప్రతిచోట ప్రతిప్రాంతంలో ఏదో ఒక రోజు ఇదేపరిస్థితి నెలకొని, వరుస సంఘటనలు జరుగుతున్నవిద్యార్థుల భద్రత గాలికి వదిలేయడంతో ఆందోళనకరంగా ఉంది. పాలకులకు విద్యపట్ల విద్యార్థులైన భావిభారత పౌరుల భవిష్యత్తుపట్ల బాధ్యత లేదు. గత జూన్‌లో వారంరోజులపాటు ప్రజాస్వామికంగా నిరసనలు తెలిపిన బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థులు ఆందోళనకు దిగగా సాక్షాత్తు విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి దర్శించి నాణ్యమైన భోజనంతోపాటు అక్కడ గుర్తించిన 12 సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన వారం రోజులు తిరగకముందే ఫుడ్ పాయిజన్ సంఘటన వెలుగులోకి రావడం విద్యార్థుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంజరిగింది. ఉజ్వల భవిష్యత్తుఉన్న దేశంకోసం ఎన్నోఆవిష్కరణలు పరిశోధనలు చేయనున్న,ఉన్నత మేధాశక్తి కలిగిన భావి ఇంజినీర్లు ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం పాలవడం,నాసిరకం ఆహారంవల్ల దీర్ఘకాలంలోజీర్ణకోశ సమస్యలు వస్తాయని, ప్రస్తుతం కూడా కడుపుమంట,కడుపునొప్పి వంటి సమస్యలతో కూడినగ్యాస్ట్రిక్ సమస్యలు విద్యార్థులను బాధపెడుతున్నాయని, వీటితోపాటు హైపటైటిస్ బి కూడా సోకుతుందని వైద్యనిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశాభివృద్ధికి కీలకంగా పనిచేయనున్న భవిష్యత్ తరాలకు పాయిజన్ ఇచ్చి యువ సంపదను చేతులారా నాశనం చేయడమే అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్లో గురుకులాలు అన్ని ప్రభుత్వ స్కూల్లో చదువుకునే విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నం పెడదామని గొప్పలు చెప్పింది. కొన్ని నెలలు మాత్రమే సన్న బియ్యంసరఫరా చేశారు. గత ఏడాది నవంబర్ నెల నుండి అన్ని సర్కార్ పాఠశాలలు, గురుకులాలకు, హాస్టళ్లకు దొడ్డుబియ్యం సరఫరా చేస్తున్నారు. కొన్ని నెలలుగా మండల్ లెవెల్ స్టాక్ పాయింట్ నుంచి పురుగు పట్టిన, తుట్టేలు కట్టిన, ముక్కిన బియ్యం వస్తున్నాయని ప్రిన్సిపాల్, వార్డెన్లు చెబుతున్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరవయ్యాడు. ఫలితంగా విద్యార్థులకు నాసిరకం భోజనం దిక్కవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం 2017-18 విద్యాసంవత్సరంలో ఖరారు చేసిన ఛార్జీలను గత ఐదేళ్లుగా పెంచలేదు. ప్రస్తుత మార్కెట్ ధరలతో పోల్చుకుంటే ఇవి ఏ మూలకూ సరిపోవడంలేదు. దీంతో భోజనం నాణ్యత ప్రమాణాలు పూర్తిగా తగ్గిపోయాయి. వంట వన్డే ఏజెన్సీలకు బిల్లులు సక్రమంగా అందించక నెలలతరబడి జాప్యం చేయడంతో కిరాణా దుకాణాలలో అప్పులు చేయాల్సివస్తుండడంతో నాణ్యత లేని భోజనాన్ని తయారు చేస్తున్నారు. ఇటీవల నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడం, కూరగాయల ధరలు ఆకాశాన్నంటడంతో అదే సాకుగా నాణ్యతలేని సాధారణ కూరలు, నీళ్ల సాంబార్‌ని విద్యార్థులకు అందిస్తున్నారు.విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా హాస్టల్లో వసతి సౌకర్యం, భోజనశాల, వంట చేయడానికి అనుకూలమైన కిచెన్, సిబ్బంది, నాణ్యమైన శుభ్రమైన పాత్రలు అందుబాటులో లేకపోవడం, పర్యవేక్షణ కొరవడడం, సంఘటనలు జరిగినప్పుడే ఆ పాఠశాలను సందర్శించి హడావుడి చేసి సిబ్బంది పాత్రఉన్నా లేకున్నా అక్కడున్న ఉద్యోగులను సస్పెండ్ చేసి చేతులు దులుపుకోవడం తప్పశాశ్వత పరిష్కార మార్గం కనిపెట్టకుండా పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ప్రభుత్వం ప్రకటించినట్లు తక్షణమే నాణ్యమైన సన్నబియ్యం అందించాలి. గతంలో ఒక్కొక్క రకం గురుకులంలో ఒక్కోరకంగా డైట్ విధానం అమల్లో ఉండేది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని గురుకులాలో ఒకే రకమైన డైట్‌ని విద్యార్థులకు అందిస్తున్నారు. భవిష్యత్ తరాలపట్ల బాధ్యత లేకుండానిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారించడం దేశాభివృద్ధికి విఘాతం.ఇప్పటికైనా పాలకవర్గాలు కళ్లుతెరిచి, విద్య, వైద్యరంగా లపై అత్యధిక నిధులు కేటాయించి నాణ్యమైన సమాన విద్యను, నాణ్యమైన సమాన చికిత్సలను అంతరాలు లేకుండా అందించినప్పుడే భవిష్యత్ తరాలు ఆరోగ్యకరంగా బాగుంటాయి. ఆ దిశగా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి. ●

# నాయకుల తీరులో మార్పు రావాలి!


మునిగంటి శతృఘ్నచారి

మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు దేశంలో కేంద్రంలోను, చాలా రాష్ట్రాలలోను ఎక్కువకాలం అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే. 1970 వరకు కూడా బలమైన ప్రతిపక్ష పార్టీ అంటూ ఉండేది కాదు. సి.పి.ఐ, సి.పి.ఎంలున్నా కూడా నామమాత్రంగానే ఉండేవి.అప్పుడే ఆర్‌ఎస్‌ఎస్ జనసంఘం పార్టీ ఏర్పడింది. ఆ తరువాత ఇంకా కొన్నిపార్టీలతో కలిపి జనతా పార్టీగా ఏర్పడి 1977లో కాంగ్రెస్‌ను ఓడించి అధికారంలోకి వచ్చింది. కాని ఇందిరా గాంధీకుయుక్తుల,కుతంత్రాల, కుట్రల ముందు ఎక్కువ కాలం ఉండక విచ్ఛిన్నమైంది.అందులో నుండి బయటకు వచ్చిన జనసంఘ 'భారతీయ జనతా పార్టీ'గా ఏర్పడింది. అటల్‌బిహారి వాజ్‌పేయి నాయకుడు తాను ప్రధానమంత్రి అయ్యేవరకు వాజ్‌పేయి దాదాపు 30సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడు. అధికార కాంగ్రెస్ పార్టీని, ఇందిరాగాంధిని విమర్శించేవారు. అయితే ఆయన విమర్శలన్నీ కూడా సద్విమర్శలే. అందులో రాజనీతి ఆచరణయోగ్యమైన సూచనలు, సలహాలు ఉండేవి. ఒక్కొక్కసారి చతురోక్తులు, హాస్యాస్పదమైన పదప్రయోగాలు ఉండి వినసొంపుగా ఉండేవి. అంతేకాకుండా ఒక్కొక్కసారి అధికార పార్టీని ఇందిరాగాంధీని మెచ్చుకునేవారు. 1971లో పాకిస్థాన్‌పై గెలిచినప్పుడు, 14 బ్యాంకులను జాతీయం చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీని, ఇందిరాగాంధీని మెచ్చుకున్నారు. ఒకసారివాజ్‌పేయి విమర్శలపై ఘాటుగా స్పందించి ప్రతివిమర్శ చేయడానికి ఒక కాంగ్రెస్ నాయకుడు పూనుకుంటే ఇందిరాగాంధీ వారించింది. వాజ్‌పేయి గారి విమర్శలు ఎంతో లాభదాయకమైనవి, వాటిని ఆచరిస్తే పార్టీకి, దేశానికి ఎంతో మేలుచేస్తాయని చెప్పింది. ఇది నాటిరాజకీయ నాయకుల విమర్శలస్థితిగతులు. మరి ప్రస్తుత రాజకీయ నాయకుల విమర్శలు ఎంతనీచంగా ఉంటున్నాయో. 1983 నుండి రెండు రాష్ట్రాలుగా విభజించబడే వరకు అనగా 2014 వరకు కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు పరిపాలించాయి. ఒకరు అధికారంలో ఉంటే, మరొకరు ప్రతిపక్షంలో ఉండేవారు. ఒకరికొకరు బాగానే విమర్శించుకునే వారు. కాని తిట్లు, బూతులు ప్రవేశించలేదు. 2019 నుండి వైసిపి అధికారంలోకి వచ్చింది. ప్రతిపక్షం వారు ఏచిన్న విమర్శచేసినా, అధికారపక్షానికి చెందిన కొంతమంది నాయకులు తిట్లతో, బూతులతో విమర్శించడంలో ప్రావీణ్యం పొందినవారు.'తోలుతీస్తా, తాట వలుస్తా' ఇలాంటివి ఎన్నో. ఇక రాయలసీమ ఫ్యాక్షన్ సినిమా డైలాగులు. ఇలాంటి విమర్శలు విని కూడా ముఖ్యమంత్రి నోరుతెరవరు. ఇక తెలంగాణ రాష్ట్ర విషయానికి వస్తే 2014 నుండి 2019వరకు అధికార పార్టీపై ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, బిజెపి విమర్శలు, ప్రతిపక్షాలపై అధికార పార్టీ విమర్శలు ఊపందుకున్నాయి. తీవ్రంగా ఘాటుగా ఉండేవి. రెండవసారి టి.ఆర్.ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత విమర్శలు తిట్లుగా, బూతులుగా మారాయి. బిజెపి, కాంగ్రెస్‌పార్టీలు కూడా తిట్లు, బూతులలో ఆరితేరిపోతున్నాయి.చివరకు ముఖ్యమంత్రిని కూడా తిడుతున్నారు. ఏదిఏమైనా చవకబారు విమర్శలు మాని ప్రజలకు సేవచేసే విషయంపై దృష్టిపెట్టాలి. ప్రతిపక్ష నాయకులైనా, అధికారపక్ష నాయకులైనా విమర్శలు చేసేటప్పుడు ఒకటికి నాలుగుసార్లు ఆలోచించి చేయాలి. చేసే విమర్శలు కూడా హుందాగా, గౌరవంగా ఉండాలి.ఎట్టి పరిస్థితిలోనూ విమర్శలలో వ్యక్తిగతదూషణలు, తిట్లు, బూతులు ఉండకూడదు. అనవసరంగా ఒకరిని అనడం ఎందుకు? తర్వాత అనిపించుకోవడం ఎందుకు? రాష్ట్రంలో చాలా సమస్యలున్నాయి. వాటిని పరిష్కరించవలసిన బాధ్యత నాయకులపై ఉంటుంది. వాటి మీద దృష్టిపెట్టకుండా ఒకరినొకరు తిట్టుకోవడంతోనే సరిపోతుంది. ప్రజలు అసహించుకునే పరిస్థితులు తెచ్చుకోకండి. ●

(రచయిత: కార్యదర్శి, రాష్ట్ర బి.సి.సంఘం)

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తి సజీవం


సుంకవల్లి సత్తిరాజు

ఎన్నో యుద్ధాలు, ఎన్నో తిరుగుబాట్లు విదేశీ దండయాత్రలతో భారతదేశం శతాబ్దాల తరబడి, పరాయి పాలకుల దాస్య శృంఖలాల్లో మగ్గిపోయింది. భారత దేశం ఎల్లప్పుడూ శాంతికాముక దేశమే. భారతీయ జీవన విధానంలో విలువలకు అగ్రతాంబూలమివ్వబడింది.శాంతి, సహనం, సౌభ్రాతృత్వం వంటి విశిష్టమైన గుణాలతో భారతదేశ ఖ్యాతి ఖండాంతరాలకు వ్యాపించిన మాట వాస్తవం. ఇదే సందర్భంలో మనశాంతి ప్రవచనాలు దేశానికి తీరని నష్టం తెచ్చిపెట్టిన మాట కూడా అంతే వాస్తవం. కుటిలత్వం,అమానుషత్వం కలగలిపిన పైశాచికత్వంతో భారతదేశాన్ని విదేశీ పాలకులు అణగదొక్కి మన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను హరించి, అపారమైన ఆర్థిక వనరులను, మేధాసంపత్తిని కొల్లగొట్టారు. వ్యాపార నిమిత్తం 1608వ సంవత్సరంలో సూరత్‌లోకి అడుగుపెట్టిన ఈస్ట్ ఇండియా కంపెనీ క్రమేపీ భారత్‌పై పట్టుసాధించి, అనేక దౌర్జన్యాలకు పాల్పడింది. ప్లాసీ యుద్ధం తర్వాత భారత్‌లో 1757వ సంవత్సరంలో ఈస్ట్ ఇండియా కంపెనీ పూర్తిస్థాయిలో ఆధిపత్యం సాధించింది. ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు జరిగాయి. 1857 సంవత్సరంలో జరిగిన తిరుగుబాటు భారత్‌లో ఈస్ట్ ఇండియా కంపెనీ 100 సంవత్సరాల చరిత్రకు చరమాంకం పలికింది. అయినప్పటికీ భారతీయులు మరో వంద సంవత్సరాలు ఆంగ్లేయుల అణచివేతకు గురికావడం జరిగింది. 1858వ సంవత్సరంలో భారత్‌లో బ్రిటిషు పాలన ఆరంభమై, భారతీయుల స్వేచ్ఛా స్వాతంత్రాలను హరించింది. 1857 సిపాయిల తిరుగుబాటు ఆంగ్లేయుల పతనానికి ఆరంభగీతం పలికింది. భారత ప్రథమ స్వాతంత్ర్య సమరంగా పిలవబడిన 1857 తిరుగుబాటు తర్వాత ఆంగ్ల వలసపాలకులకు వ్యతిరేకంగా అనేక ఉద్యమ సంఘాలు ఏర్పడ్డాయి. కాలక్రమంలో భారతదేశంలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం కోట్లాది మంది ప్రజలు ఎలుగెత్తి నినదించారు. 1857 సిపాయిల తిరుగుబాటు నుండి క్విట్ ఇండియా ఉద్యమం వరకు భారత్‌లో సాగిన అనేక ఉద్యమాలు స్వాతంత్ర్య సమరానికి ఊపిరిపోసాయి.ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణ, క్విట్‌ఇండియా, ఉప్పు సత్యాగ్రహం వంటి ఉద్యమాలు ప్రజల్లోకి చొచ్చుకుపోయాయి. క్విట్ ఇడియా ఉద్యమం భారత స్వతంత్రసంగ్రామ చరిత్రలో మరోమైలురాయి. దీనినే ఆగస్టు ఉద్యమం అనికూడా పిలుస్తారు. అప్పటి అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డి రూజ్వెల్ట్ అప్పటి బ్రిటిషు ప్రధాని విన్‌స్టన్ చర్చిల్‌పై ఒత్తిడి తెచ్చి, భారతీయుల న్యాయపరమైన కొన్ని కోరికలను నెరవేర్చాలని ఒత్తిడి తెచ్చాడు. అయితే రెండవ ప్రపంచ యుద్ధం తరువాత మాత్రమే భారతీయులకు స్వాతంత్ర్యం ఇచ్చే విషయం పరిశీలిస్తామని తెల్లదొరలు ప్రకటించారు. దీనికి భారత స్వాతంత్ర్య ఉద్యమ నాయకులు అంగీకరించలేదు. క్విట్ ఇండియా ఉద్యమాన్ని 1942లో ఆగస్టు 8వ తేదీన బొంబాయిలో మహాత్మాగాంధీ ప్రారంభించారు. గాంధీ ఉపన్యాసం తర్వాత స్వాతంత్ర్య పోరాట వీరులను ఎలాంటి విచారణ లేకుండా కేవలం నిమిషాల వ్యవధిలో తెల్లదొరలు అరెస్ట్‌చేశారు.గాంధీ నెహ్రూలు కూడా అరెస్టుకాబడ్డారు. క్విట్ ఇండియా ఉద్యమానికి చాలా మంది సహకరించలేదు. విద్యార్థులు సుభాష్‌చంద్రబోస్ ఉద్యమం పట్లఆకర్షితులైనారు. ఇదే సందర్భంలో కొందరిస్వార్థం అందరి ప్రయోజనాలను హరించింది. స్వార్థపరులైన వ్యక్తులు లాభాపేక్షతో రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో స్వప్రయోజనాల కోసం ప్రాకులాడారు. వేలాదిమంది నాయకులను 1945 వరకు బ్రిటిషు నిర్బంధంలో ఉంచడం జరిగింది. కొంతమంది స్వార్థశక్తుల వలన, సమన్వయం లేకపోవడం వలన క్విట్‌ఇండియా ఉద్యమం విఫలమైంది. క్విట్ ఇండియా ఉద్యమం విఫలమైనా ఈ ఉద్యమం భారతీయులకు ఒక చారిత్రక సందేశం అందించింది. క్విట్‌ఇండియా ఉద్యమం అనేక ఉద్యమాలకు దారితీసి చివరకు రవిఅస్తమించని బ్రిటిషు సామ్రాజ్య పతనానికి దారితీసింది. అయితే బోస్ మాత్రం ఇండియన్ నేషనల్ ఆర్మీ ద్వారా ఆంగ్లేయులపై పోరాటం చేశారు. గాంధీ శాంతియుత ఉద్యమాలను వ్యతిరేకిస్తూ, పంజాబ్, మహారాష్ట్ర, బెంగాల్, బీహార్ తదితర ప్రాంతాల్లో పలు విప్లవ ఉద్యమాలు చెలరేగాయి. కన్నుకు కన్ను అనే రీతిలో పలు హింసాయుత ఉద్యమాలు చెలరేగాయి. భారత దేశానికి స్వాతంత్ర్యం ఇవ్వకపోతే భారీఎత్తున బ్రిటిష్ సైనికులు చంపబడతారని వలస ప్రభుత్వం భావించి ఇండియాను వదిలిపెట్టాలని నిర్ణయించుకుంది. రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనలు జలియన్ వాలా బాగా దురంతానికి కారణమైనది. ఎట్టకేలకు భారతదేశం 1947లో స్వేచ్ఛా వాయువులు పీల్చింది. బ్రిటిషు ఆధిపత్యం నుండి 75 సంవత్స రాల కిందట విముక్తి పొందిన భారతదేశంలో క్విట్ ఇండియా ఉద్యమ పాత్ర మరువలేనిది. తెల్లవారి స్వార్థం అమాయకుల జీవితాల్లో అలజడులు రేపింది. భారతీయుల హృదయాల్లో బ్రిటిషు పాలకుల విభజన సిద్ధాంతం అనైక్యతా బీజాలను వాటింది. దేశాన్ని పాలించుకోవడం భారతీయులకు చేతకాదని హేళన చేసి, స్వేచ్ఛకోసం తిరగబడ్డకోట్లాది గొంతులను నులిమి,అమాయక ప్రజలనువేధించి, హింసించి, విప్లవ యోధుల ప్రాణాలను హరించి, తూటాలకు, ఉరికంబాలకు ఉద్యమకారులను బలిచేసి సుదీర్ఘకాలం దేశాన్ని పాలించిన ఆంగ్లే యులకు రెండవ ప్రపంచయుద్ధం ముచ్చెమటలు పట్టించింది. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో భారతీయుల సహాయం అర్థించినా, కొంతమంది ఉద్యమకారులు ఇదే అదనుగా భావించి స్వాతంత్ర్యం సమరాన్ని తీవ్రతరంచేశారు. ప్రజల్లో పెల్లుబికిన ఆగ్రహావేశాలు, మహనీయుల స్వాతంత్ర్యసమర నినాదాలు రవి అస్తమించని ఆంగ్లసామ్రాజ్యాన్ని తునాతునకలు చేసింది. నేటి తరం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు నాటితరం మహనీయుల నిస్వార్థ త్యాగాలకు ప్రతిఫలం. అయితే ఇంతటి చారిత్రాత్మక స్వాతంత్ర్యోద్యమ చరిత్ర నేటితరం యువత మస్తిష్కాలను స్పృశించకపోవడం దురదృష్టకరం. కేవలం జెండా వందనంతో దేశభక్తి పరిపూర్ణత సంతరించుకోదు. జాతీయ గీతాలాపనతో జైహింద్ నినాదాలతో మహోజ్వల స్వాతంత్ర్యసంగ్రామ చరిత్రకు అర్థం సమకూరదు. త్యాగధనుల ఘన చరిత్రను స్ఫూర్తిగా తీసుకుని నిండైన దేశభక్తిని హృదయాంతరంగంలో రంగరించుకుని దేశాన్ని అన్నిరంగాల్లో ముందుకు నడిపించి ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించి, పేదరికాన్ని నిర్మూలించి, ఆర్థిక అంతరాలు లేని భారతదేశాన్ని నిర్మించడమే నిజమైన స్వాతంత్ర్యం. ●

# కిడ్నాప్ అయిన తొమ్మిదేళ్లకు తల్లిని చేరిన బాలిక

**ముంబయి,ఆగస్టు 7:** తొమ్మిదేళ్లక్రితం కిడ్నాప్ అయిన బాలిక సుదీర్ఘకాలం తర్వాత ఒక ఆచూకీకోసం పోస్టుచేసిన డిజిటల్‌పోస్టర్ ఆయువతిని తన కుటుంబసభ్యులవద్దకు చేర్చింది. తొమ్మిదేళ్లక్రితం పూజా అనే బాలికను హెన్రీడిసౌజా ఆతని భార్యకు పిల్లలు లేకపోవడంతో పూజాను కిడ్నాప్‌చేసి తీసుకుపోయారు. 2013 జనవరి 22వ తేదీ ఏడేళ్ల వయసున్న పూజాతన సోదరుడితో స్కూలుకువెళ్లి మళ్లీ తిరిగిరాలేదు. హెన్రీజోసెఫ్ డిసైజా ఆమెకు ఐస్‌క్రీమ్ ఆఫర్ ఇచ్చి ఆమెను కిడ్నాప్‌చేసాడు. తనకు పిల్లలు లేకపోవడంతోనే తాను పూజాను



కిడ్నాప్‌చేసినట్లు నిందితుడు పోలీసులకు సైతం చెప్పాడు. హెన్రీ పూజాను కర్ణాటకలోని ఒక హాస్టల్‌కు పంపించాడు. ఆమెపేరును కూడా అన్నీ డిసైజాగా మార్చివేసాడు. ఆ తర్వాత ఆ దంపతులకు పిల్లలు కలగడంతో ఆమెను మళ్లీ వెనక్కి తీసుకువచ్చారు. అయితే ఆమెను సక్రమంగా చూసుకోకుండా ఇంటిపని మొత్తం ఆమెచేతనే చేయిస్తూ వేధింపులకు గురిచేసేవారని తేలింది. ఆబాలిక వయసు ఇపుడు 16 ఏళ్లకు వచ్చింది. ఆమె తన అసలు కుటుంబీకులగురించి పూర్తిగా మరిచిపోయినట్లే అననుకోవాల్సి నతరుణంలో హెన్రీ ఒకసారి తాగిన మత్తులో ఆమెకే తమకూతురుకాదని చెప్పేసాడు. దీనితో ఆమె తన గతం గురించి ఆరాతీయడం ప్రారంభించింది. ఆమె స్నేహితురాలితో కలిసి పూజా మిస్సింగ్ పేరిట ఇంటర్నెట్‌లో సోధించడం మొదలుపెట్టారు. దీనితో ఆమెకు 2013లో ఒక మిస్సింగ్ పోస్టర్ లభించింది. ఐదుగురు సభ్యులున్నారు. వారిలో నలుగురు ఇప్పటికీ ఎలాంటి ఉద్యోగాల్లోను లేరు. అదృష్టం కొద్దీ ఒకతను మాత్రం పూజా కుటుంబం పొరుగుననే నివసిస్తున్న రఫీక్ ఆచూకీ లభించింది. ఆబాలిక ఆతని నంబరు సంపాదించి వెంటనే కాల్‌చేసింది. ఆశ్చర్యానికి గురయిన రఫీక్ ఆమెతో విడియోకాల్‌లోమాట్లాడి ఆమెను గుర్తించాడు. పూజా ఆమె తల్లితో కూడా మాట్లాడించాడు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. 16 ఏళ్ల యువతిని ఆమె కుటుంబంతో కలిపేందుకు రఫీక్ సాయం చేసాడు. దీర్ఘకాలం తల్లితండ్రులను వదిలేసి ఉండటంతో పూజా తన తండ్రిని కోల్పోయింది. ఆమె తల్లి, సోదరుడు మాత్రమే ఉంటున్నారు. సీనియర్‌పోలీస్ అధికారి మిలింద్ కుర్దర్ మాట్లాడుతూ హెన్రీని అరెస్టుచేసామని, ఆతని భార్యను కూడా ఈకేసులో నిందితురాలిగా చేర్చినట్లు తెలిపారు.

# మహారాష్ట్రలో కేబినెట్ విస్తరణకు షిండే నిర్ణయం



## 15 మందిని కేబినెట్‌లోకి తీసుకోవాలని కసరత్తులు

## దేవేంద్ర ఫడ్నవిస్‌కు హోంశాఖ అప్పగింతకు ప్రతిపాదన

**ముంబయి,ఆగస్టు 7:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే తన మంత్రివర్గాన్ని విస్తరించనున్నారు. ఈనెల 15వ తేదీలోపే కేబినెట్ విస్తరణచేసి కనీసం 15 మంది మంత్రులను తీసుకోవాలని నిర్ణయించారు. డిప్యూటి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌కు కీలకమైన హోంపోర్టుఫోలియో ఇస్తారని అంచనా. ఒబిసి రిజర్వేషన్ల కారణంగా రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడుతున్నాయి. రిజర్వేషన్ల ఖరారయినతర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుతం ఈకేసు సుప్రీంకోర్టులో నడుస్తోంది. తీర్పు వచ్చినతర్వాత అక్టోబరులో బహుశా ఎన్నికలు జరగవచ్చని అంచనా. ఈలోపు కేబినెట్‌ను విస్తరించేందుకు ఏక్‌నాథ్‌షిండే నిర్ణయించారు. గత జూన్ 30వ తేదీన షిండే ముఖ్యమంత్రిగాను, ఫడ్నవిస్ డిప్యూటి ముఖ్యమంత్రిగాను ప్రమాణస్వీకారంచేసారు. అప్పటినుంచి వీరిద్దరే కేబినెట్‌గా నడుస్తోంది. దీనితో విపక్షాలనుంచి తీవ్రస్థాయి విమర్శలు ఎదురయ్యాయి. ఎన్‌సిపి నేత మాజీ డిప్యూటి సిఎం అజిత్‌పవార్‌నుంచి కూడా విమర్శలు వచ్చాయి. అజిత్‌పవార్‌ప్రభుత్వంలో ఉన్నపుడు కేవలం ఐదుగురు మంత్రులు మాత్రమే మొట్టమొదటి 32రోజులు పనిచేసారని ఫడ్నవిస్ ఈసందర్భంగా గుర్తుచేసారు. 2024 లోక్‌సభ ఎన్నికలనాటికి మహారాష్ట్రలో తన ఉనికిని మరింత పటిష్టంచేసుకునేదిశగా బిజెపి నడుస్తోంది. మొత్తం 16 పార్లమెంటరీ నియోజకవర్గాలను గుర్తించి వాటినిసైతం గెలుచుకునేదిశగా అడుగులువేస్తోంది. శివసేన, ఇతర విపక్షనేతలున్న నియోజకవర్గాలపైనే ఈసారి ఫోకస్‌పెడుతోంది.

ఈ 16 నియోజకవర్గాల్లోను కేంద్ర బిజెపి దృష్టిసారించి పార్టీ పనితీరును మరిం తమెరుగుపరుస్తుందని దేవేంద్ర ఫడ్నవిస్ తెలిపారు. ప్రత్యేకించి బారామతి నియోజకవర్గంలో సుప్రియా సూలే ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

గత ఎన్నికల్లో బిజెపికి గణనీయంగా ఓట్లు వచ్చినందున ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈనియోజకవర్గం ప్రత్యేక పర్యవేక్షణచేస్తున్నారని చెప్పారు. సుప్రియా సూలే ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్‌కుమార్తె. ఈ స్థానం పవార్‌కుటుంబానికి పెట్టనికోటగా కొనసాగుతున్నది.

## ప్రతి పదిలక్షల జనాభాలో

# 75,583 మందికి కరోనా

- ప్రపంచంలో 58.91 కోట్లకు పెరిగిన కరోనా కేసులు
- 64.36 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా,ఆగస్టు7:** ప్రపంచదేశాలను కరోనా మరింత భయపెడుతోంది. చిన్నచిన్నదేశాల్లో మరింతగా కేసులు నమోదవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా గత 24 గంటల్లో 4.26 లక్షలకుపైగా కేసులునమోదయ్యాయి. ప్రతి పదిలక్షలకు కరోనా కేసులు 75,583కి పెరిగాయి అలాగే మరణాలు కూడా 826కు చేరుకున్నాయి. ప్రపంచదేశాల్లో ఆదివారం నాటికి 58.91 కోట్లమందికి కరోనాసోకి 64.36 లక్షలమంది చనిపోయారు. మరో 43,825 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 56.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.25కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.72కోట్లమందిక ఇకరోనాసోకి 18.83 లక్షలమంది చనిపోయారు. మరో 9108 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.82 కోట్లకుపైగా నమోదుకాగా మరో 70.85 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో చికిత్సలుపొందుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.15 కోట్లమందికి కరోనాసోకి 15.08 లక్షలమంది చనిపోయారు. మరో 10,078 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.44 కోట్లకుపైగా నమోదుకాగా మరో 55.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.37 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా 14,51 లక్షలమంది చనిపోయారు. మరో 12,895 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 16.46 కోట్లకుపైగా నమోదుకాగా 76.33 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే చికిత్సలుపొందుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.26 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 13.18 లక్షలమంది చనిపోయారు. మరో 10,573 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.01కోట్లకుపైగా నమోదుకాగా 11.71 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు.

ఆఫ్రికా దేశాల్లో మొత్తంకరోనా కేసులు 1.25 కోట్లకుపైగా నమోదయ్యాయి. వారిలో 2,57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5.72 లక్షలమంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు. ఇక మిగిలిన 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.16 కోట్లమందిక ిపైగా కరోనా బాధితులున్నట్లు తేలింది. వారిలో 17,453 మంది చనిపోయారు. రికవరీలు 1.12 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,36,100 మంది ఇప్పటికీ వెంటిలేటర్‌సాయంతోనే చికిత్సలు పొందుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

## చెల్లెలికి కలలో వచ్చిన నంబరుకు లాటరీ

# అక్క కొనుగోలు చేసిన టికెట్‌కు రూ.20 లక్షలు గెలుపు

**ల్యాండ్(అమెరికా),ఆగస్టు 7:** అమెరికాలోని మేరీల్యాండ్‌లో 68ఏళ్ల వృద్ధురాలికి అనుకోని అదృష్టం దక్కింది. ఆమెసోదరి ఏదో చిత్రమైన నంబర్ ఉన్న బస్సులో ప్రయాణిస్తున్నట్లు చెల్లెలికి కలవచ్చింది. రూ.40 పెట్టి ఆనంబర్‌లాటరీ టికెట్ కొన్న అక్కకు 25 వేల డాలర్ల జాక్‌పాట్ తగిలింది. తన అదృష్టాన్ని పరీక్షించుకుంటూ లాటరీ టికెట్లు కొనుగోలుచేస్తూనే వచ్చింది. ఇటీవలే ఆమె చెల్లెలికి ఒక కల వచ్చింది. అక్క 23815 నంబర్‌ఉన్న బస్సులో ప్రయాణిస్తున్నట్లుగా కలలో కనిపించింది. చెల్లెలు ఆమరునాడు ఆ విషయాన్ని అక్కకు చెప్పడంతో ఆమెకు ఏదో ఆలోచన వచ్చింది. చెల్లెలికి కలలో కనిపించిన నంబర్ లాటరీ నంబర్ అయి ఉండవచ్చని భావించి తన దగ్గరిలోని ఓ లాటరీ ఏజెంట్‌దగ్గరికివెళ్లి 23815 సీరియల్ నంబర్ ఉన్న లాటరీ టికెట్‌ను, మరో రెండు లాటరీ టికెట్లను కొనుగోలుచేసింది. వాటిధర కేవలం రూ.40 మాత్రమే. అంటే అక్కడి కరెన్సీలో 50 సెంట్లు అరడాలర్.

చిత్రమేమిటంటే జులై29న జరిగిన డ్రాలో అదే నంబర్‌కు ఏకంగా 25 వేల డాలర్లు అంటే సుమారు 20 లక్షలు బహుమతి తగిలింది. దీనితో అక్క ఆనందానికి హద్దేలేకుండాపోయింది. మొదటి రెండు టికెట్లను చెక్‌చేసుకున్నా కానీ ఏమీ తేలలేదు. మాసోదరి చెప్పిన నెంబరు ఉన్న మరో టికెట్‌ను చెక్‌చేసుకోగానే ఒక్కసారిగా షాక్ వచ్చినంతపనైంది. కాసేపు నన్నునేనే నమ్మలేకపోయాను. అని సదరుమహిళ పేర్కొంది. ఇటీవలే వర్జీనియా ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి తన కలలో వచ్చిన నంబరు లాటరీ టికెట్‌ను కొనుగోలుచేస్తే ఏకంగా రూ.1.97 కోట్లు బహుమతి లభించింది.

# ఆకాశ ఎయిర్ మొట్టమొదటి విమాన సర్వీసు షురూ!

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** ఆకాశ ఎయిర్ కొత్త ఎయిర్‌లైన్స్ తన మొట్టమొదటి విమాన సర్వీసును ప్రారంబించింది. ముంబయి అహ్మదాబాదరూటులో మొదటి విమానం ఆదివారం టేకాఫ్ అయింది. కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సహాయ మంత్రి జనరల్ వికెసింగ్‌లు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. భారత్‌లోని కొత్త ఆకాశ ఎయిర్ గత శుక్రవారంనుంచే టికెట్ల బుకింగ్ ప్రారంభించింది. మొట్టమొదటి వాణిజ్య విమానాలను అహ్మదాబాద్, బెంగళూరు, ముంబయి, కోచి ప్రాంతాలకు తిప్పాలని నిర్ణయించింది. ప్రాథమిక స్థాయిలో ఆకాశ ఎయిర్‌కు కోడ్




క్యూపిగా ఇచ్చారు. ముంబయి అహ్మదాబాద్‌కు 28 వారం వారం సర్వీసులు నిర్వహించేందుకు నిర్ణయించింది. ఈనెల 13 నుంచి ఎయిర్‌లైన్స్ అదనపు 28 వారాంతపు విమానాలను బెంగళూరు, కోచి మధ్య నడుపుతుంది. ఇప్పటికే టికెట్లు కూడా జారీచేయడం ప్రారంభించింది. ఉన్నతమైన కస్టమర్‌సేవలతో ఆకాశ సిబ్బంది తమ కస్టమర్ల సేవలకు పునరంకితులవుతున్నారని, ఆకాశ ఎయిర్‌లోప్రయాణం కొత్త అనుభూతినిస్తుందని సిఇఒ వినయ్‌దూబే వెల్లడించారు. భారత్‌లో స్టాక్ గురు రాకేష్ ఝున్‌ఝున్‌వాలా ఆధ్వర్యంలోని ఎయిర్‌లైన్స్ ఎయిర్ ఆపరేటర్ సర్టిఫికేట్‌ను కూడా సాధించింది. డిజిసిఎ అనుమతులుఇచ్చింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 18,738, మృతులు 40

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,41,45,732

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 18,738 కేసులు నమోదయ్యాయి. 40 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,41, 45,732కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4, 34,84,110మంది కోలుకోగా 1,34, 933మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,689కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.50 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,57,920కి చేరగా,78,97,907మంది వరకు కోలుకున్నారు. 1,48,138మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,28,697కి చేరింది. అందులో 66,47,037మంది కోలుకున్నారు. 70,557మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,18,250కి చేరింది. అందులో 39, 66,739మంది కోలుకున్నారు. 40, 156మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,51,641కి చేరింది.అందులో 35,03,347మంది కోలుకున్నారు. 38,033మంది మరణించారు.

# కెనడాలో అందుబాటులో భారీ ఎత్తున ఉద్యోగాలు

## ఖాళీలు 10 లక్షల పైనే, వెల్లడించిన లేబర్ ఫోర్స్ సర్వే

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** కెనడాలో భారీ ఎత్తున ఉద్యోగాలు అందుబాటులో ఉన్నట్లు ఆ దేశ లేబర్ ఫోర్స్ సర్వే వివరాలు వెల్లడిస్తున్నాయి. 2022 మేతో పోలిస్తే మరో 3 లక్షల ఖాళీలు పెరిగి మొత్తం 10 లక్షలను దాటేశాయి. చాలా పరిశ్రమల్లో కార్మికుల కొరత తీవ్రంగా ఉన్నట్లు సర్వే పేర్కొంది. దీనికి తోడు కెనడాలో ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న వారిలో చాలా మంది రిటైర్మెంట్ వయసుకు దగ్గరపడటంతో విదేశీ కార్మికులకు డిమాండ్ పెరుగుతోంది. ఈ యేడాది కెనడా అత్యధికంగా 4.3 లక్షల మంది పౌరసత్వం ఇచ్చే అవకాశం ఉంది. ఈ లక్ష్యం 2024 నాటికి 4.5 లక్షలకు చేరవచ్చని అంచనా. ఈ పరిస్థితుల్లో ఉద్యోగావకాశాలు కూడా ఎక్కువగా ఉండటం వలసదారులను ఆకర్షిస్తోంది. వృత్తి నిపుణులు, సైంటిఫిక్, టెక్నికల్ సేవలు అందించేవారు, రవాణా, గోదాములు, ఫైనాన్స్, ఇన్సూరెన్స్, వినోదరంగం, రియల్ ఎస్టేట్ రంగంలో అత్యధిక ఖాళీలు ఉన్నాయి. వీటితో పాటు నిర్మాణ రంగంలో కూడా 89,900 ఖాళీలు ఉన్నాయి. విద్యారంగంలో 9,700 ఖాళీలు ఏర్పడ్డాయి. ఇక ఆహార సేవల రంగంలో ఖాళీలు ఫిబ్రవరి నుంచి 10 శాతం పెరిగాయి. రానున్న పదేళ్లలో దాదాపు 90 లక్షల మంది రిటైర్మెంట్‌కు దగ్గర కానున్నారు. వాస్తవానికి కెనడాలో చాలా చిన్న వయసులోనే రిటైర్మెంట్లు తీసుకొంటారు. ప్రతి రిటైర్మెంట్‌లో మూడు ముందుగానే తీసుకునేవే ఉంటాయి.

# గాజాపై కొనసాగుతున్న దాడులు మృతుల్లో ఆరుగురు చిన్నారులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** గాజాపట్టీపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ గ్రూప్‌కు చెందిన మిలిటెంట్ నాయకులను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుగుతున్నాయి. దీంతో ఇక్కడ మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటివరకు మొత్తం 28 మంది మరణించినట్లు సమాచారం. వీటిల్లో పిఐజె నాయకులు ఖలీద్ మన్సూర్, తైసీర్ జబారీ ఉన్నారు. మరో ఆరుగురు చిన్నారులు కూడా ఈ దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు. 400కు పైగా రాకెట్లు, మోర్టార్ షెల్స్‌ను ఇజ్రాయెల్‌పైకి గాజా నుంచి ప్రయోగించారు. పిఐజె నుంచి తీవ్ర ముప్పు పొంచి ఉండటంతో ఈ ఆపరేషన్ చేపట్టినట్లు ఇజ్రాయెల్ అధికారులు వెల్లడించారు. 2021 మే నెల తర్వాత ఇజ్రాయెల్, గాజా మధ్య చోటు చేసుకున్న అత్యంత హింసాత్మక ఘటనలు ఇవే. నాడు జరిగిన హింసలో 200 మంది పాలస్తీనా వాసులు, 12 మందికిపైగా ఇజ్రాయెల్ వాసులు ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్ దళాలు బ్రేకింగ్‌డాన్ పేరిట ఈ ఆపరేషన్ చేపట్టాయి. ఇది సుమారు వారం రోజులకు పైగా కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు.

# సిఎస్ఐఆర్‌కు మొదటి మహిళా డైరెక్టర్ జనరల్



## నల్లతంబి కలైశెల్వి బాధ్యతలు స్వీకారం

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** భారతశాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనాసంస్థ (సిఎస్ఐఆర్)కు మొట్టమొదటిసారిగా ఒక మహిళ డైరెక్టర్ జనరల్‌గా నియమితులయ్యారు. దేశంలో సిఎస్ఐఆర్‌కు అనుబంధంగా పనిచేస్తునన 38 పరిశోధనాసంస్థలను కూడా ఆమె పరిధిలోనే పర్యవేక్షిస్తారు. నల్లతంబి కలైశెల్వి శనివారం సిఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్‌గా నియమితులయినట్లు కేంద్రం ప్రకటించింది. లిథియం ఇయాన్ బ్యాటరీల్లో ఆమె చేసిన కృషికి ఆమెకు విశేష గుర్తింపు తెచ్చిపెట్టింది. ప్రస్తుతం సిఎస్ఐఆర్ సెంట్రల్ ఎలక్ట్రోకెమికల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో ఆమె డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ సంస్థ తమిళనాడులోని కరైకుడిలో ఉంది. ఏప్రిల్‌లో పదవీవిరమణచేసిన శేఖర్ మండే స్థానంలో ఆమె ఇపుడు డైరెక్టర్ జనరల్‌గా వచ్చారు. ఈమద్యకాలంలో బయోటెక్నాలజీ విభాగం కార్యదర్శి రాజేష్ గోఖలే అదనపు బాధ్యతలు నిర్వహించారు. కలైసెల్వి శాస్త్రపారిశ్రామిక పరిశోధనా శాఖకు కార్యదర్శిగా కూడా పనిచేసారు. బాధ్యతలు స్వీకరించిన నాటినుంచి ఆమె రెండేళ్ల పాటు ఈ పోస్టులో కొనసాగుతారు. లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఆమె డైరెక్టర్‌జనరల్‌గా ఉంటారని వ్యక్తిత్వ వికాస మంత్రిత్వ శాఖ ప్రకటించింది. తమిళనాడు మొదటి మహిళా డైరెక్టర్‌గా పనిచేసారు.

## ఉపరాష్ట్రపతిగా ధన్‌ఖడ్ ఎన్నిక ధృవీకరణ పత్రం జారీ

# 14వ ఉపరాష్ట్రపతిగా 11న ధన్‌ఖడ్ ప్రమాణం

**న్యూఢిల్లీ,ఆగస్టు 7:** భారత ఎన్నికల సంఘం ఆదివారం ఎన్‌డిఎ అభ్యర్థి జగదీప్ ధంకర్ దేశ 14వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైనట్లు వెల్లడించింది. ఈమేరకు ఒక అధికారిక ధృవపత్రం కూడా జారీచేసింది.



ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్, ఎలక్షన్ కమిషనర్ అనూప్‌చంద్ర పాండేలు ఈ సర్టిఫికేట్‌పై సంతకంచేసారు. అధికారిక కాపీని కేంద్ర హోంశాఖ కార్యదర్శికి సీనియర్ డిప్యూటి ఎన్నికల కమిషనర్ ధర్మేంద్ర శర్మ, నరేంద్ర ఎన్ బుటోలియా సీనియర్ ప్రిన్సిపల్‌కార్యదర్శులు అందచేసినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. 11వ తేదీ థంకర్ ఉపరాష్ట్రపతిగా ప్రమాణంచేస్తారు. ప్రస్తుత ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు పదవీకాలం ఈనెల పదవ తేదీతో ముగుస్తున్న సంగతి తెలిసిందే.కాగా పార్లమెంటు వర్షాకాల సమావేశాలుమొత్తం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలపైనే ఎక్కువ నడిచాయి. అలాగే రికార్డుసంఖ్యలో సభ్యులు కూడా సస్పెన్షన్‌కు గురయ్యారు. సభలో ప్లకార్డులుప్రదర్శించడం, నిరసన నినాదాలుచేయడం, సభలోప్రవేశపెట్టిన ప్రతులను చించి ఎగురవేయడం, అన్‌పార్లమెంటరీ పదాలు వినియోగించడం వంటి వాటితో సభా కార్యకలాపాలకు పూర్తిగా అంతరాయం జరిగింది. అధికారపక్ష సభ్యులకు విపక్ష సభ్యులకుమధ్య పెద్ద ఎత్తున వాదప్రతివాదాలుచోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈనెల 18వ తేదీవరకూ సమావేశాలుజరుగుతున్నందున కొత్త ఉపరాష్ట్రపతి జగదీప్‌థంకర్ తనదైన శైలితో సభను నడిపించగలరన్న నమ్మకం అధికార బిజెపి సభ్యుల్లో ఉంది. చట్టసభల వ్యవహారాల్లో పూర్తి అవగాహన,పరిజ్ఞానం ఉన్న నిపుణుడు కావడంతో ధంకర్ రాజ్యసభను పటిష్టంగా ముందుకు తీసుకెళ్లగలరని ప్రధానిమోడీ కూడా ఆయన అభినందన సందేశంలో పేర్కొన్నారు.



# రష్యాదాడిలో ఉక్రెయిన్‌లోని అతిపెద్ద అణు విద్యుత్ కేంద్రం ధ్వంసం

## ఐరోపా ఖండంలోనే అతిపెద్ద ప్లాంటు

**న్యూఢిల్లీ, ఆగస్టు7:** తమ దేశానికి చెందిన జపరోషియా అణు విద్యుత్తు కేంద్రం రష్యా దాడుల్లో తీవ్రంగా దెబ్బతిందని ఉక్రెయిన్ పేర్కొంది. దక్షిణ ఉక్రెయిన్‌లో ఉన్న ఈ ప్లాంట్ ఐరోపా ఖండంలోనే అతిపెద్ద అణు విద్యుత్తు కేంద్రాల్లో ఒకటి. దాడుల్లో ఈ ప్లాంట్ తీవ్రంగా దెబ్బతిన్నది. దీనిలోని నైట్రోజన్, ఆక్సిజన్ ప్లాంట్లు, ఓ సహాయక భవనం తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలుస్తున్నది. ఈ ఘటనపై కీవ్, మాస్కో పరస్పరం నిందారోపణలు చేసుకుంటున్నాయి. ఈ దాడుల్లో ఒక పవర్ కేబుల్ దెబ్బతినడంతో ఓ రియాక్టర్‌ను మూసివేయాల్సి వచ్చింది. అయినప్పటికీ హైడ్రోజన్, రేడియోధార్మిక పదార్థాలు లీకయ్యే ముప్పు పొంచి ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఎడతెరిపి లేకుండా కాల్పులు జరుగుతుండటంతో ఈ ప్లాంట్‌ను సురక్షితంగా నిర్వహించడం కత్తిమీద సాములా మారింది. ఉక్రెయిన్‌పై యుద్ధం మొదలుపెట్టగానే జపరోషియా ప్లాంట్‌ను రష్యా దళాలు ఆక్రమించాయి. ఆ తర్వాత రష్యా దళాలు అక్కడ భారీ ఆయుధాలను భద్రపరచాయని ఉక్రెయిన్ ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలను రష్యా ఖండించింది. ఉక్రెయిన్ దళాలే ప్లాంట్లపై దాడులు చేస్తున్నాయని చెబుతోంది. మరోవైపు జపరోషియా ప్లాంట్ వద్ద రష్యా సైనిక కార్యకలాపాలు చేపట్టడాన్ని ఐరోపా సమాఖ్య తీవ్రంగా ఖండించింది. ఈ విషయాన్ని సమాఖ్య దౌత్యవేత్త జోసఫ్ బొరెల్ ట్విటర్‌లో పేర్కొన్నారు. అణు భద్రతను రష్యా బాధ్యతారాహిత్యంతో ఉల్లంఘించిందని పేర్కొన్నారు. ఐఎఇఎ తమ సిబ్బందిని పంపి పరిస్థితిని అంచనావేసేందుకు గత కొన్ని వారాల నుంచి తీవ్రంగా ప్రయత్నిస్తోంది.

## ఫైర్‌సిబ్బంది ఇంట్లోనే అగ్నిప్రమాదం

# 10 మంది కుటుంబ సభ్యులు సజీవ దహనం

**పెన్సిల్వేనియా(అమెరికా),ఆగస్టు 7:** విషాదాలు ఎటునుంచి ఎటు కమ్ముకొస్తాయో చెప్పలేని పరిస్థితి నెలకొంటుంది. ఉన్నట్లుండి మనుషులను చుట్టేస్తాయి. వాటినుంచి తేరు కోవడం కూడా చాలా కష్టంగానే ఉంటుంది. అమెరికాలోని పెన్సిల్వేనియాలో జరిగిన ఈఘటన గుండెలు పిండేస్తోంది. హృదయాలను బరువెక్కించింది. నెస్కోపెక్‌లో ఓ తల్లవారు ఝామున ఒక ఇంట్లో అగ్నిప్రమాదం సంభవించినట్లు అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ వచ్చింది. ఫోన్ రిసీవ్‌చేసుకున్న ఉద్యోగి వారు చెప్పిన అడ్రస్‌ప్రకారం అది తమ సంబంధీకులు ఉండే పొరుగిల్లే అని నిర్ధారించుకుని వెంటనే సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి వెళ్లాడు. అక్కడికి వెళ్లిచూడగానే ఆయన గుండె ఆగిపోయినంత పనైంది. ప్రమాదం జరిగిన ఇల్లు తన కుటుంబ సభ్యులు, బంధువులు ఉండే ఇల్లేని గుర్తించాడు. ఏంచేయాలో పాలుపోక కన్నీళ్లు పొంగిపొర్లాయి. హరోల్డ్ బెకర్ వంలటీర్ ఫైర్‌కంపెనీ ఉద్యోగి తన ఇంట్లోజరిగిన ఘోర ఘటనపై కన్నీటి పర్యంతం అయ్యాడు. ఆయన కుటుంబ సభ్యులతో సహా మొత్తం 10 మంది ప్రాణాలు కోల్పోయాడు. వారిలో 5,6,7 ఏళ్ల వయసున్న చిన్నారులతోపాటు 79 ఏళ్ల వయసున్న వారు కూడా ఉన్నారు.

# మణిపూర్‌లో ఐదురోజులపాటు ఇంటర్నెట్‌సేవలు నిలిపివేత

**గువాహతి, ఆగస్టు 7:** మణిపూర్‌లో తలెత్తినశాంతిభద్రతల సమస్యలతో అక్కడి ప్రభుత్వం ఇంటర్నెట్‌సేవలను ఐదురోజులపాటు నిలిపివేసింది. ఆదివారం ఉదయం నుంచి రాష్ట్రం మొత్తం ఇంటర్నెట్‌సేవలునిలిచిపోయాయి. రాష్ట్ర హోంశాఖ ఇందుకు సంబంధించి ప్రకటన జారీచేస్తూ చట్టవ్యతిరేకశక్తులు కొన్ని మతపరమైన విద్వేషాలను రెచ్చగొడుతూ విద్వేషపూరిత ప్రసంగాలను సోషల్‌మీడియాలోపోస్టుచేస్తుండటంపై ఇంటర్నెట్‌సేవలు నిలిపివేసారు. అలాగే బిష్ణుపూర్‌లో సిఆర్‌పిసికింద సెక్షన్ 144ను అమలుచేస్తున్నారు. చురచంద్‌పూర్‌జిల్లాలోకూడా రెండునెలలపాటు 144వ సెక్షన్ అమలుచేస్తున్నట్లు తెలిపారు. అల్లరిమూకలు రెండు వేరువేరు సంఘటనలో రెండు వాహనాలను దగ్ధంచేసారు. ఆల్‌ట్రైబల్ స్టూడెంట్స్‌యూనియన్ మణిపూర్ (ఆట్సమ్) ఆధ్వర్యంలో నిరవధిక ఆర్థిక స్తంభనకు పిలుపునిచ్చింది. జాతీయ రహదారులపై కొండ ప్రాంతజిల్లాల్లో ఈచర్యలుచేపట్టింది. మణిపూర్ కొండప్రాంత జిల్లామండలి ఆరవ, ఏడవ సవరణబిల్లులను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అసెంబ్లీ ప్రతిపాదించిన ఈ మండళ్ల సవరణబిల్లుకు తీవ్రనిరసన వ్యక్తంచేస్తో పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగింది. ఆట్సమ్ సంఘం సుదీర్ఘకాలంగా మణిపూర్ కొండప్రాంతాల స్వయంప్రతిపత్తి జిల్లా మండలి సవరణ బిల్లు 2021ను ప్రవేశపెట్టాలని డిమాండ్‌చేస్తోంది. దీనివల్ల



కొండప్రాంతాలకు ఆర్థిక, పరిపాలనాపరంగా స్వయంప్రతిపత్తి లభిస్తుందనివాదిస్తోంది. అయితేప్రస్తుతంప్రభుత్వంప్రవేశపెట్టిన బిల్లులు గిరిజనుల ఆకాంక్షలను నెరవేర్చలేవని ఆట్సమ్ వాదిస్తోంది. ఇంఫాల్‌లోయలోకి నిత్యావసరాల సరఫరాను కూడా నిలిపివేసారు. ఈ లోయచుట్టూ గిరిజన జనాభాయే ఎక్కువ మంది ఉంటారు. ఈ విద్యార్థి సంఘానికి సంబంధించి ఐదుగురిని పోలీసులు అరెస్టులుచేసారు. ప్రస్తుతం వారు జ్యుడిషియల్‌కస్టడీలో ఉన్నారు. తమ డిమాండ్‌నెరవేర్చేంతవరకూ తాము జాతీయ రహదారులను స్తంభింపచేస్తామని ఆట్సమ్ చెపుతోంది. గిరిజనులపట్ల ప్రభుత్వం సవతిప్రేమ చూపిస్తోందని వారు వాదిస్తున్నారు. మణిపూర్‌లో సుదీర్ఘకాలంగా కొండప్రాంతాలు, మణిపూర్ లోయప్రాంతాలమధ్య విభజన కొనసాగుతోంది. కాంగ్రెస్ హయాలో అనేక పర్యాయాలు రహదారుల స్తంభన, ఆర్థిక స్తంభనలకు దారితీసింది. వీటినుంచే 2011లో యునైటెడ్ నాగా కౌన్సిల్ ఉద్భవించింది. ఆరోజుల్లోనే వందరోజులపాటునిరసన కొనసాగించారు. 2017లో మణిపూర్ ఎన్నికల తర్వాత బిజెపి ఓటర్లలోకి వచ్చింది. ఎలాంటి ప్రతిష్టంభన లేకుండా చూస్తామని హామీలిచ్చింది. పార్టీ అధికారంలోకి రాగానే వీటిని తొలగిస్తామని చెప్పింది. మొట్టమొదటిసారి ముఖ్యమంత్రి ఎన్‌బీరేన్‌సింగ్ కొండప్రాంతాలకువెళ్లండి అన్న కార్యాచరణప్రారంభించారు. గిరిజనప్రాంతాలు, లోయలోని ఇతర ప్రాంతాలమధ్య ఉన్న వ్యత్యాసాలను తగ్గించేందుకు గోటు హిల్స్ నినాదం ఇచ్చారు.

# ఎంపి మాధవ్.. న్యూడ్‌లో మహిళ నేను కాదు



గాండ్లపెంట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న అనితారెడ్డి

- తనపై సోషల్ మీడియాలో దుమారం రేపిన వారిపై చర్యలు తీసుకోవాలి
- గాండ్లపెంట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అనితారెడ్డి

**కదిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త:** హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్‌కు సంబంధించి న్యూడ్ వీడియోలో ఉన్న మహిళ తాను కాదని, తన ఫోటోలు మార్ఫింగ్ చేశారంటూ ఆదివారం గాండ్లపెంట పోలీస్‌స్టేషన్ ఎం.అనితారెడ్డి అనే వివాహిత ఫిర్యాదు ఎస్ఐ మల్లికార్జునరెడ్డికి ఫిర్యాదు చేసింది. ఇందుకు సంబంధించి ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు సదరు ఫిర్యాదు చేసిన అనితారెడ్డి తన ఫోటోలు మార్ఫింగ్ చేసి టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు తనపై దుమారం రేపి దుష్ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా ఎంపి మాధవ్ న్యూడ్ వీడియోలను మాలతిరెడ్డి అనే మహిళ ట్విట్టర్ ద్వారా ట్యాగ్ చేసి చందు, వేణు, రమణ, నవీన్‌కుమార్ అనే వ్యక్తులు అందరికీ షేర్ చేసి తన వ్యక్తిగత ప్రతిష్టలకు భంగంకలిగించారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ వెల్లడించారు. గత మూడు రోజుల క్రితం మారుతిరెడ్డి ట్వి ట్టర్ నుంచి, కరీ ముల్లా అనే వ్యక్తి ట్విట్టర్ ఖాతా నుంచి సంబంధిత వీడియోలను ట్యాగ్ చేసి రాష్ట్ర, దేశ వ్యాప్తంగా సోషియల్ మీడియాల వేదికగా పంపడం జరిగిందన్నారు. తనపై అనవసరమైన నింధలు వేయడంతోపాటు హిందూపురం పార్లమెంట్ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపిపై బురద జల్లేందుకు, ఆయనను అప్రతిష్టపాలు చేసేందుకు మీరంతా పన్నాగం పన్ని తనను పావుగా వాడుకుని బలి పశువును చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై తొలుత డిఎస్పీ వద్దకు వెళ్లగా ఆమె మీ సొంత గ్రామంలోకి వెళ్లి ఫిర్యాదు చేయమనిచెప్పగా గాండ్ల పెంటకు వచ్చి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

కాగా తాను అధికార పార్టీ వైసిపి చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పనులను తన సొంత ట్విట్టర్, ఫేస్‌బుక్ ద్వారా సోషల్ మీడియాలో పంపుతూ తాను ప్రభుత్వపథకాలను ప్రజలకు వివరించడంలో భాగంగా సొంత ట్విట్టర్‌లో పనిచేసుకుంటూ వెళ్తున్నానన్నారు. కాగా తనపై కక్ష కట్టిన ఈ నలుగురుముద్దాయిలను వెంటనే అరెస్టు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు.

అనితారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు. కాగా ఈమె స్వగ్రామం కొత్తచెరువు మండలమని అయితే ఆమె వివాహం చేసుకుంది గాండ్ల పెంట అయినందున ఇక్కడకు వచ్చి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

ఊర చెరువులు, పాలేటిలో శిక్షణ..

# జాతీయస్థాయిలో స్విమ్మింగ్ పోటీల్లో విజయదుందుభి




జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో 29 పతకాలు సాధించిన మధిర స్విమ్మర్స్ అసోసియేషన్

- 8 స్వర్ణం 9 రజితం 12 కాంస్య పతకాలు గెలిచిన మధిర స్విమ్మర్లు
- 10 స్వర్ణం 4 రజితం 2 కాంస్యం పతకాలు డ్రీమర్స్ కైవసం

**జగ్గయ్యపేట, ఆగస్టు7, ప్రభాతవార్త :** ఉభయ తెలుగు రాష్ట్రాల స్విమ్మర్లు ఫస్ట్ స్పోర్ట్ స్ఎంగేజెస్ వారు హైదరాబాద్ విజయనగర్ కాలనీలోని జిహెచ్ఎంసి స్విమ్మింగ్‌పూల్‌లో ఆదివారం నిర్వహించిన జాతీయస్థాయి మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్-2022 పోటీల్లో విజయదుందుభి మ్రోగించారు. తెలంగాణాలోని ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని స్విమ్మర్స్ ఊర చెర్వులో శిక్షణ, సాధన చేశారు. ఆంధ్రప్రదేశ్ ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు పాలేటిలో నిత్యశిక్షణ, సాధన కొనసాగిస్తున్నారు. స్విమ్మింగ్‌పూల్స్ సదుపాయానికి నోచుకోకపోయినా ప్రకృతి సిద్ధమైన జలాశయాల్లో వీరు చేసిన సాధనకు విజయలక్ష్మి వరించింది. రెండు అసోసియేషన్ల సభ్యులు సోదరభావంతో శిక్షణలు పొంది మారుమూల ప్రాంతాల నుండి కూడా జాతీయ స్థాయిలో సత్తా చాటే ప్రతిభ తమ సొంతం అంటూ నిరూపించారు. మధిర స్విమ్మర్లు 31 మంది బ్రెస్ట్‌స్ట్రోక్, బ్యాక్ స్ట్రోక్, బటర్‌ఫ్లై, ఫ్రీస్టైల్ విభాగాల్లో పోటీపడి 8 స్వర్ణం 9 రజిత రజితం 12 కాంశ్యం పతకాలు సాధించి మరోకసారి రికార్డు సృష్టించారు. జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు ఎనిమిది మంది స్విమర్లు పాల్గొని 10 స్వర్ణపతకాలు, 4 రజిత పతకాలు, 2 కాంశ్య పతకాలు గెలుచుకుని ఉత్తమ ప్రతిభను ప్రదర్శించారు. మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి, డ్రీమర్స్ అసోసియేషన్ కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు, అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, పోలీస్ స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ మోటపోతుల కిషోర్‌బాబుల ప్రోత్సాహం రెండు టీమ్‌లకు తోడ్పాటు కావటంతో పతకాల పంట పండించారు.

**మధిర స్విమ్మర్స్ విజేతలు:** మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రేగళ్ళ ఝాన్సీ 3 స్వర్ణాలు, తేల్ల గౌతమి 1 స్వర్ణం, 2 రజితాలు, ఈర్ల శ్రీశైలం 1 స్వర్ణం, 1 రజితం, 1 కాంశ్యం, చుక్కా రాంబాబు 1 స్వర్ణం, 1 రజితం, 1 కాంశ్యం, ఆదురి అబ్రహం 1 స్వర్ణం, 1 రజితం, భూక్యా హనుమా 1 స్వర్ణం, ఆవుల సంతోష్‌కుమార్ 1 రజితం, 2 కాంశ్యం, మేకల ఉపే ంద్ర 1 రజితం, 2 కాంశ్యం, దారా సుధాకర్ 1 రజితం, 2 కాంశ్యం, చలువాది రాజశేఖర్ 1 రజితం, బొడ్డుపల్లి ప్రియాంషు 2 కాంశ్యం, వట్టే సైదులు 1 కాంశ్యం, ఆవుల శాన్వి 1 కాంశ్యం, షేక్ గౌస్‌అహ్మద్ 1 కాంశ్యం సాధించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు పల్లపోతుల ప్రసాదరావు, జింకల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మైనీడి పూర్ణచంద్రరావు, ప్రచార కార్యదర్శి లింగంపల్లి అప్పారావు, కార్యవర్గ సభ్యులు షేక్ జాని, కె ఆదాము, సబ్బులు బి సాంబిరెడ్డి, యు భాస్కరరావు, అబ్దుల్ హనీఫ్, ఎల్‌వి రెడ్డి, సముద్రాల ఉపేంద్ర, నందిగామ పురుషోత్తం, ఇరుకుళ్ళ సురేష్, మార్త శ్రీనివాసరావు, జి రమేష్ తదితరులు విజేతలను అభినందించారు.

**డ్రీమర్స్ స్విమ్మర్స్ విజేతలు:** జగ్గయ్యపేట డ్రీమర్స్ కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు తెలిపిన వివరాల ప్రకారం విజేతల వివరాలు ఇలా ఉన్నాయి. పొట్టాబత్తిన లక్ష్మి 3 స్వర్ణం, పరిణం రమాదేవి 3 స్వర్ణం, పొట్టాబత్తిన పాండురంగారావు 1 రజితం, చిట్యాల మోహనరావు 2 స్వర్ణం, 1 రజితం, షేక్ సలీం 2 స్వర్ణం, 1 రజితం, రాయల సత్యనారాయణ 1 స్వర్ణం, 2 కాంశ్య పతకాలు సాధించారు. విజేతలను కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, పోలీస్ స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ మోటపోతుల కిషోర్‌బాబు, డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, స్విమ్మర్స్ కో-ఆర్డినేటర్ యలదండి శ్రీనివాసరావు, కార్యదర్శి కలాలి నరేష్, ప్రతినిధులు గడిపర్తి రామకృష్ణ, కళ్యాణ్, పలువురు పురప్రముఖులు అభినందించారు.

# వాగులో కొట్టుకుపోయిన కారు - ఒకరు మృతి

**నంద్యాల, ఆగష్టు 7, ప్రభాతవార్త:** ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులో ఒక కారు కొట్టుకుపోవడంతో ఒకరు మృతిచెందిన సంఘటన నంద్యాల జిల్లా పాణ్యం మండలం గగ్గటూరు ప్రాంతంలో జరిగింది. కుందూనదికి ఉధృతంగా వరదనీరు రావడంతో ప్రవాహానికి కారు కొట్టుకుపోయింది. సుదూర ప్రాంతానికి పోయిన కారును తాడుతో లాగే ప్రయత్నం చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కర్నూలుకు చెందిన నలుగురు స్నేహితులు స్టాఫ్‌వేరు ఇంజనీర్ కావడం విశేషం. ఒక కారుతో కొత్తూరు సుబ్రమణ్యేశ్వస్వామి దర్శనానికి బయలుదేరారు. గోస్పాడు మండలం రాయపాడు నుంచి గగ్గటూరు గ్రామానికి మార్గమధ్యలో ఉన్న బ్రిడ్జివద్దకు చేరుకోగా ఆ సమయంలో కుందూనది బ్రిడ్జిపై నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. కారులో నలుగురు వాగు దాటేందుకు ప్రయత్నించగా నీటి ప్రవాహానికి కారు కొట్టుకుపోయింది. భారీవర్షపునీరు అధిక వర్షాలు కురియడంతో ఉధృత ప్రవాహాన్ని గమ నించ కుండా వెల్లడంతో కారు అదుపు తప్పి వాగులో కొట్టుకు పోయింది. గమనించిన స్థానికులు వారిని కాపాడే ప్రయత్నం చేసి ముగ్గురిని ప్రాణాలతో రక్షించారు. దినేష్ అనే వ్యక్తిమృతి చెందారు. మృతుడు కర్నూలుకు చెందిన వ్యక్తిగా పోలీ సులు తెలిపారు. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



కారును తాడుతో బయటకు తీస్తున్న గ్రామస్తులు

# బిజెపి, టిడిపి జోడితోనే రాష్ట్రంలో అధికారం

- కార్యకర్తలు,నాయకులు సమాలోచనలు
- చంద్రబాబు ఢిల్లీ పర్యటనతో ఎపిలో భిన్నాభిప్రాయాలు

**సచివాలయం, ఆగష్టు 7, ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ,తెలుగుదేశం పార్టీ జోడితోనే ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి కూటమికి అధికారం దక్కటం ఖాయమని ఏపిలో నాయకులు,కార్యకర్తలతో పాటు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.అయితే దీనికి బలం చేకూరుస్తూ చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో దేశ ప్రధాన నరేంద్రమోడీ తోపాటు ,రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలవటం వారి ద్వారా చంద్రబాబు సీనియారిటి విషయాలు వారు ప్రస్థావించడంపై ఏపి ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి సంబంధించి 1999లో, 2014లో సైతం భాజపా,టిడిపితోనే ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టటంతోపాటు 3వంతుల మంది ఏపిలో ఎంపిలను పార్లమెంట్‌కు వెళ్ళటం ఈ రెండు పర్యాయాలు తెలుగుదేశం పార్టీ ఎంపిలకు మంత్రుల పదవులు దక్కటం రాష్ట్ర రాజకీయాల్లో తెలిసిన విషయమే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సైతం భాజపాతో పొత్తు లేకుండా ఎన్నికలకు వెళ్ళిన ప్రతిసారి కూడా టిడిపి అధికారం దక్కించుకోలేక పోయిందనే నానుడి ప్రజల్లో వ్యక్తమవుతుంది. 2014తర్వాత సీనియర్ టిడిపి నాయకుడిగా ప్రతిపక్ష నాయకుడిగా కాం గ్రెస్‌తో కొంత సాన్నిహిత్యంగా ఉంటున్న చంద్రబాబు నాయుడు ఏ విషయంలోను రాణించలేకపోయారు.దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ కూడా ఏడాది,ఏడాదికి రాజకీయాల్లో దిగజారిపోతూ అధికారాన్ని ఒకొ క్క రాష్ట్రంలో కోల్పోతూ బలహీన పడుతూనే ఉంది.దీంతో ఇటీవల జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో ముందుగా టిడిపి అధ్యక్షుడు కాంగ్రెస్ కూటమికి మద్దతు పలికినా ఎన్నికల నాటికి భాజపా బలపర్చిన అభ్యర్ధి ద్రౌపది ముర్ముకు మద్దతు పలికి ఆయన రాజకీయ సీనియారిటిని మరోసారి దేశప్రజలకు తెలియజేశారు.మరి ముఖ్యంగా ఢిల్లీ పర్యటనలో భాగంగా దేశప్రధాని,రాష్ట్రపతి,పలువురు కేంద్ర మంత్రులను కలవటంతో రాష్ట్ర రాజకీయాల్లో కీలకమార్పులకు శ్రీకారం చుట్టనున్నారనేది యదార్థం

# రాష్ట్రం మీదుగా తిరిగే షాలిమార్ - చెన్నై షాలిమార్ రైళ్ల పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 7 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీదుగా కలకత్తా షాలిమార్-చెన్నై సెంట్రల్-కలకత్తా షాలిమార్‌ల మధ్య వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 9 నుంచి పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కలకత్తా షాలిమార్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లే నెంబర్ 22825 వీక్లీ సూపర్ ఫాస్ట్‌ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 9 నుంచి ప్రతి మంగళవారం మధ్యాహ్నం 12:10 గంటలకు కలకత్తా షాలిమార్ నుంచి బయల్దేరి కలకత్తా శాంత్రగచ్చి 12:22/24, ఖరగ్‌పూర్ 2:00/05, జళేశ్వర్ 3:01/02, బళాసోర్ 3:38/40, భద్రక్ సాయంత్రం 4:35/37, జాజ్పూర్ కియోంజార్ 5:11/13, కటక్ 6:15/20, భువనేశ్వర్ 7:00/05, ఖుర్దారోడ్ 7:30/45, బరంపురం రాత్రి 9:25/30, పలస 10:53/55, విజయనగరం అర్ధరాత్రి 12:45/50, విశాఖపట్నం 1:50/02:10, సామర్లకోట తెల్లవారు జామున 04:19/20, రాజమండ్రి 04:55/57, ఏలూరు ఉదయం 6:09/10, విజయవాడ 07:45/8:05, ఒంగోలు 9:59/10:00, నెల్లూరు 11:34/35, గూడూరు మధ్యాహ్నం 12:48/50, నాయుడుపేట 1:13/15, సూళ్లూరుపేట 1:39/40, చెన్నై సెంట్రల్‌కు బుధవారం మధ్యాహ్నం 3:34 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో చెన్నై సెంట్రల్ నుంచి కలకత్తా షాలిమార్ వెళ్లే నెంబర్ 22826 వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 10 నుంచి ప్రతి బుధవారం సాయంత్రం 4:25 గంటలకు చెన్నై సెంట్రల్ నుంచి బయల్దేరి సూళ్లూరు పేట 5:38/40, నాయుడుపేట 6:03/05, గూడూరు 6:58/7:00, నెల్లూరు 7:24/25, ఒంగోలు రాత్రి 8:49/50, విజయవాడ 11:30/40, ఏలూరు అర్ధరాత్రి 12:24/25, రాజమండ్రి 01:56/58, సామర్లకోట్ల 2:41/42, విశాఖపట్నం ఉదయం 6:15/35, విజయనగరం 7:35/40, పలాస 9:48/50, బరంపురం 10:55/11:00, ఖుర్దారోడ్ మధ్యాహ్నం 1:15/35, భువనేశ్వర్ 2:03/08, కటక్ 2:33/38, జాజ్పూర్ కియోంజర్ 3:37/38, భద్రక్‌సాయంత్రం 4:38/40, బళాసోర్ 5:25/27, జళేశ్వర్ 6:02/03, ఖరగ్‌పూర్ 7:20/25, కలకత్తా శాంత్రగచ్చి రాత్రి 9:04/06, కలకత్తా షాలిమార్‌కు గురువారం రాత్రి 9:30 గంటలకు చేరుకుంటుంది.

# చంద్రబాబు దృష్టంతా సొంత లాభంపైనే

## చంద్రబాబుకు హస్తినే కాదు, అమరావతి దూరమే

వైఎస్సార్‌సిపి పార్లమెంటరీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త:** దేశ రాజధాని న్యూఢిల్లీ ఎప్పుడో పాతికేళ్ళ క్రితం చక్రం తిప్పాను' అని ఇప్పటికీ మధురస్మృతిగా చెప్పుకునే తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడుకు ఎట్టకేలకు హస్తినలో గడిపే అవకాశం వచ్చిందని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నాయకుడు, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటనపై ఆదివారం ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. భారత స్వాతంత్ర్య 75వ వార్షికోత్సవాలు చంద్రబాబుకి మహద్భాగ్యం కల్పించాయని వ్యాఖ్యానించారు. దీంతో, మళ్లీ పాత వరవడిలోకి వచ్చే ప్రయత్నం చేశారు ఈ మాజీ హైటెక్ సీఎం అని పేర్కొన్నారు. 'మీరు తరచూ ఢిల్లీకి ఎందుకు రావడం లేదు?' అని చంద్రబాబును ప్రధాని నరేంద్ర మోడి అడిగారని టీడీపీ మౌత్ పీస్‌గా ఉపకరించే ఒక తెలుగు దినపత్రిక తెలిపిందని వివరించారు. ప్రధాని మోదీ అడిగినట్లు విభజిత ఆంధ్రప్రదేశ్ 'తొలి ముఖ్యమంత్రి' చంద్రబాబు ఢిల్లీకే కాదు, అమరావతికి రావడం లేదని ఎద్దేవా చేశారు. ఆయనకు ఢిల్లీకి రమ్మని పిలిచేవారు లేరు, అమరావతిలో ఉండాలని అడిగేవారూ లేరన్నారు. టీడీపీ వ్యవస్థాపకులు ఎన్‌టి రామారావు కాలంలో మాదిరిగా ఉద్తరాది రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై కనీసం మాట్లాడే ప్రయత్నం చంద్రబాబు చేయడం లేదని, యూపీ, బీహార్‌ను గతంలో పరిపాలించిన పూర్వపు జనతా పరివార్ పార్టీలు సైతం చంద్రబాబును పట్టించుకోవడం లేదన్నారు. దీనికి కారణం ఈ పార్టీల వైఖరిలో మార్పు కాదు, చంద్రబాబు ఉష్ట్రపక్షి ధోరణే జాతీయ రాజకీయాల్లో ఆయనను ఏకాకిని చేసిందని వివరించారు. సీఎం పీఠంపై ఉంటే 'అమెరికా అధ్యక్షుడు జోసెఫ్ బైడన్‌తో సైతం మాట్లాడడానికి ప్రయత్నించే బాబు రాజకీయంగా నేడు ఒంటరి అయ్యాడని' ఎద్దేవా చేశారు. 1998న2004 మధ్య కేంద్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషించానని చెప్పుకోవడం ఆయనకు అనవాయితీగా మారడమే కాదు, మళ్లీ 'అలాంటి రోజులు ఎప్పుడొస్తాయా?' అని ఆయన ఎదురుచూస్తున్నట్టు కనిపిస్తోందన్నారు.



# తెలుగు రాష్ట్రాల నేతలను టార్గెట్ చేసిన ఇడి

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన క్యాసినో వ్యవహారం మరో మలుపు తిరిగింది. ఇప్పటి వరకు ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన వ్యాపారులు చీకోటి ప్రవీణ్, దాసరి మాధవరెడ్డి, ట్రావెల్ ఏజెంట్ సంపత్ సహా వారి అనుచరులు మరో ఐదుగురిని విచారించిన ఈడీ తాజాగా క్యాసినోలలో వీరి తో కలిసి పాల్గొన్న రాజకీయ నాయకులను టార్గెట్ చేసినట్లుగా తెలుస్తోంది. ప్రవీణ్, మాధవరెడ్డిలతో కలిసి శ్రీలంక, నేపాల్, ఇండోనేషియా, థాయ్‌లాండ్‌లలో అక్కడి క్యాసినోలకు వెళ్లిన తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ నేతలు, బడా బాబుల చిట్టాను ఇప్పటికే సేకరించిన ఈడీ వీరిని సోమవారం నుంచి విచారించేందుకు సిద్ధమవు తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో కొందరు రాజకీయ నేతలకు ఈడీ ఇప్పటికే తాఖీదులు పంపిందని వార్తలు వస్తున్నాయి. ఈడీ నుంచి తాఖీదులు అందుకున్న వారి లో తెలంగాణకు చెందిన ఇద్దరు మంత్రులతో పాటు ఐదారుగురు ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు వున్నట్లు తెలుస్తోంది. వీరితో పాటు ఎపి నుంచి ఇద్దరు ఎంఎల్‌ఎలు, ఇద్దరు ఎంఎల్‌సిలు కూడా ఈడీ నుంచి తాఖీదులు అందుకున్నట్లు సమాచారం. సోమవారం నుంచి క్యాసినో వ్యవహారంలో రాజకీయ నేతలను ఈడీ విచారిస్తే ఈ అంశం రాజ కీయ మలుపు తీసుకునే అవకాశం కనిపిస్తుంది.

క్యాసినోలు (అన్ని వసతులు కలిగిన ఖరీదైన జూద గృహాలు). వీటి గురించి రెండు వారాలుగా తెలుగు రాష్ట్రాలలో పెద్ద చర్చ జరుగుతుండడం తెలిసిందే. నగరంలోని సైదాబాద్‌కు చెందిన చీకోటి ప్రవీణ్, బోయిన్‌పల్లికి చెందిన దాసరి మాధవరెడ్డి, అదే ప్రాంతానికి చెందిన సంపత్‌లతో పాటు మరో ఐదుగురి ఇళ్లపై కేంద్ర దర్యాప్తు సంస్థ (ఈడీ) ఇటీవల దాడులు నిర్వహించి పెద్ద ఎత్తున నగదు జప్తు చేయడం, పత్రాలు స్వాధీనం చేసుకోవడం, అనంతరం ఈ ఎనిమిది మందిని విచారించడం విదితమే. మొదట ఎనిమిది మందిని ఆ తరువాత ప్రవీణ్, మాధవరెడ్డి, సంపత్‌లను నాలుగు రోజుల పాటు గంటల తరబడి విచారించి వందల సంఖ్యలో ప్రశ్నలకు సమాధానా లు సేకరించిన ఈడీ వీటి ఆధారంగా మరికొందరిని విచారించే వీలుందని వార్తలు వచ్చాయి. ప్రవీణ్, మాధవరెడ్డి, సంపత్‌ల నుంచి సేకరించిన వివరాలలో తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ నేతలు వుండడం సంచలనం రేపింది. మామూలుగా అయితే ఇది పెద్ద విషయమేమీ కాదు. క్యాసినోలపై తెలుగు రాష్ట్రాలతో పాటు అనేక రా ష్ట్రాలలో నిషేధం వున్నా గోవాలో వీటికి లైసెన్స్ వుంది. అక్కడ చట్టబద్దంగా అనేక క్యాసినోలు వుండడంతో దేశ విదేశాలకు చెందిన వందలాది మంది నిత్యం వస్తుంటారు. అక్కడి క్యాసినోలకు వ్యాపారులను, బడా బాబులను, జూద ప్రియులను రప్పించేందుకు దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో లోకల్ ఏజెంట్లు వున్నారు. తెలుగు రాష్ట్రా లలో ప్రవీణ్, మాధవరెడ్డిల తరహాలో ఇతర రాష్ట్రాలలోను గోవా క్యాసినోలకు ఏజెంట్లు వున్నారు. వీరంతా గోవా క్యాసినోలకు తమ తమ ప్రాంతాలకు చెందిన వారిని ఎరవేసి తీసుకువెళ్లాలి. ఇలా చేసినందుకు అక్కడి క్యాసినో నిర్వాహకులు దండిగా కమీషన్ ఇస్తుంటటారు. ఒక్క గోవానే కాదు శ్రీలంక, నేపాల్ సహా ఇతర దేశాలలో వు న్న క్యాసినోలకు కూడా ఇదే తరహాలో ఏజెంట్లు వుంటారు. వారికి కూడా ఇలాగే కమీషన్ అందుతుంటుంది. ఇదంతా ప్రపంచ వ్యాప్తంగా జరిగే వ్యవహారమే. భారత్‌లో కూడా చాలా కాలంగా జరుగుతోంది. అయితే ఇటీవల కాలంలో ఐటి, ఈడీ అధికారులు ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలోని నేతలు, వ్యాపారులను, రియల్టర్లు, సినిమా రం గానికి చెందిన వారిపై వరుసగా దాడులు చేస్తుండడం చేస్తున్న ఘటనలు వరుసగా జరుగుతున్నాయి.

హైదరాబాద్‌కు చెందిన క్యాసినో ఏజెంట్లు ప్రవీణ్, మాధవరెడ్డి, ట్రా వెల్ ఏజెంట్‌లపై ఈడీ దాడులు కూడా ఈ కోవలోకే వస్తాయని పలువురు చెబుతున్నారు. ఈ దాడుల సందర్భంగా మొదట తనకు ఎలాంటి రాజకీయ నేతలతో సంబం ధాలు లేవని చెప్పినా ఆ తరువాత తనకు అనేక మంది రాజకీయ నాయకులతో పరిచయం వుందని ప్రవీణ్ మీడియాకు చెప్పడం హాట్ టాఫిక్‌గా మారింది. ఇదే సమయంలో క్యాసినోలకు వెళ్లడం నేరమేమి కాదని, ఎవరికి నచ్చిన దాంట్లో వారు పాల్గొనడం తప్పేమికాదని ప్రవీణ్ చెప్పడం కలకలం రేపింది. ప్రవీణ్, మాధవరెడ్డిల సెల్ ఫోన్లలో వున్న టెలిఫోన్ నంబర్లు, వాట్సాప్ చాటింగ్, మెసేజ్‌లను ఈడీ అధికారులు పరిశీలించి ఇందులోని నేతల వివరాలు సేకరించి వారిని విచారించేందుకు సిద్ధమ వుతున్నారని తెలిసింది.

ఈ విచారణ అంతా క్యాసినోలకు వెళ్లినందుకు కాకుండా వాటికి జరిగిన నగదు చెల్లింపులు ఎలా జరిగాయనే కోణంలో రట్టు చేసేందుకేనని ఈ డీ అధికార వర్గాలు చెబుతున్నాయి. ప్రవీణ్, మాధవరెడ్డిలు తెలుగు రాష్ట్రాలకు చెందిన వందలాది మంది జూద ప్రియులను గోవాతో పాటు శ్రీలంక, నేపాల్ సహా ప లు దేశాలలో వున్న క్యాసినోలకు తీసుకువెళ్లినట్లు తేలడం తెలిసిందే. అయితే ఇందుకోసం పదుల కోట్ల రూపాయలు చేతులు మారడం కూడా విదితమే. ఈ డబ్బులు ఎ లా వెళ్లాయి...? అనేది ఇప్పటి వరకు తేలలేదు. మామూలుగా అయితే ఈ డబ్బులు హవాలా రూపంలోనే వెళుతుంటాయి. జూద ప్రియుల నుంచి హవాలా ఏజెం ట్లు నగదు తీసుకుని వాటిని ఆయా దేశాలలోని క్యాసినోల తరపు ఏజెంట్లకు పంపుతుంటారు. ఇలా చేయడం చట్ట విరుద్ధం. దీనివల్ల కేంద్రానికి రావాల్సి న పన్నుల వా టా రాదు. ఈ కోణంలోనే ప్రవీణ్, మాధవరెడ్డిలు విదేశాలలోని క్యాసినోలకు తరలించిన తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ నేతలు, ఇతర బడాబాబులను ఈడీ వి చారించాలని నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. కాగా ఈడీ విచారణలో క్యాసినోలలో పందాలు కాసిన డబ్బులు ఎలా తరలించారు...? ఇందుకోసం మీ వద్దకు వచ్చిన హ వాలా ఏజెంట్లు ఎవరు...? ఎంత మొత్తం తరలించారు...? ఎన్నిసార్లు తరలించారు...? ఇలా చేయడం చట్ట విరుద్ధమని మీకు తెలుసా...? అనే అంశాలే ఎక్కువగా వుండే అవకాశాలు వున్నాయి.

ఇదే సమయంలో ప్రవీణ్, మాధవరెడ్డిలతో ఎప్పటి నుంచి పరిచయం వుంది...? వీరితో కలిసి ఏ ఏ దేశాలలోని క్యాసినోలకు వెళ్లారు..? మీతో పాటు వచ్చిన ఇతర నేతల వివరాలు ఏమిటీ...? క్యాసినోలలో పాల్గొన్న సమయంలో మీరు గెలిచిన సొమ్ము ఎంత...? ఓడింది ఎంత...? అనే అంశాలపైనీ ఈ డీ విచారణ సాగే వీలుందని సమాచారం. క్యాసినోల వ్యవహారంలో నగదు తరలింపు హవాలా రూపంలో జరిగిందని ఇప్పటికే ఈడీ తేల్చడం తెలిసిందే. ఇందుకుగా నూ టోకెన్ల విధానం అమలయిన వైనాన్ని కూడా ఈడీ రట్టు చేయడం విదితమే. ఈ వివరాల ఆధారంగా క్యాసినోలలీకు హాజరైన రాజకీయ నేతలను ఈడీ ప్రశ్నలతో ఉ క్కిరిబిక్కిరి చేసే వీలుందని తెలుస్తోంది.

**క్యాసినో వ్యవహారం.. పలువురికి తాఖీదులు.. నేటి నుంచి విచారణ?**

## టిఆర్ఎస్‌కు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు గుడ్‌బై

### సొంత పార్టీలోనే నా అనుచరులపై కేసులు పెట్టారు

**కాశిబుగ్గ, ఆగస్టు 7, ప్రభాతవార్త:** టీఆర్ఎస్ పార్టీకి మంత్రి ఎర్రబెల్లి దయా కర్ రావు సోదరుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు రాజీనామా చేశారు. ఆదివారం టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదివసంతాలు టిఆర్ఎస్ పార్టీలో సేవ చేసిన తనకు మోసాలతో కూడిన మర్యాద అవమానాలతో కూడిన ఆత్మగౌరవం మిగిలిందన్నారు.

రెండు దశాబ్దాల సామాజిక రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లను, కష్ట నష్టాలను చూశానని తెలిపారు. తొమ్మిదేళ్ల టీఆర్ఎస్ అనుభవంలో గౌరవ మర్యాదలతో పాటు ఆత్మాభిమానం కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీలో ఉంటూ సొంత పార్టీ నాయ కులే తన కార్యకర్తలపై కేసులు పెట్టినా భరించానన్నారు. అయినా తనను నమ్ముకున్న కార్యకర్తలకు సముచిత న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ రాజకీయం కోసం ఇంకా నిర్ణయం తీసుకోలేదని, తన అనుచరులతో అభిమానులతో మాట్లాడి ఆదరించే పార్టీ వైపు వెళ్లానన్నారు. ఏ పార్టీలో చేరేదనే విషయం త్వరలో వెల్లడిస్తానని అన్నారు.

# ఢిల్లీలో ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఎంపీ ఎంవివి



అల్లిపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త

ఢిల్లీ చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ న్‌రెడ్డికి విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఎం జగన్మోహన్‌రెడ్డికి శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ప్రసాదాన్ని వారికి అందజేశారు.



# చేనేత రంగానికి మంచి గుర్తింపు



## -జాతీయ చేనేత దినోత్సవ సభలు
## -మంత్రి అమర్‌నాథ్ వెల్లడి



అల్లిపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఆప్కో మెగా షోరూంలు ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలియజేశారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా స్థానిక జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అమర్‌నాథ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆప్కో షోరూమ్‌లను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే ఢిల్లీ, కోల్‌కటా, హైదరాబాద్ వంటి ప్రధాన నగరాలలో ఆప్కో షోరూమ్‌లను అధునాతన రీతిలో ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. వచ్చే ఏడాదిలోగా రాష్ట్ర వ్యాప ్తంగా వంద కోట్ల రూపాయల చేనేత వస్త్రాలను విక్రయించాలని లక్ష ్యంగా నిర్ణయించుకున్నామని మంత్రి అమర్‌నాథ్ తెలియజేశారు. మరే ఇతర రాష్ట్రంలో లేనివిధంగా మన రాష్ట్రంలో చేనేత కార్మికులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెద్దఎత్తున చేయూతను అందిస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో అత్యధికులు పనిచేస్తుండగా, కార్మికులకు ఉపాది కలి ్పంచే విషయంలో చేనేత రంగం రెండో స్థానంలో ఉందని ఆయన తెలియజేశారు. దేశంలో ఉత్పత్తి అవుతున్న వస్త్రాల్లో 19 శాతం చేనేత ఉత్పత్తులు ఉండడం గమనార్హం అని మంత్రి అమర్‌నాథ్ వివరించాలని విదేశీ వస్తువులను బహిష్కరించాలని గాంధీమహాత్ముడు పిలుపునిచ్చిన నేపథ్యంలో చేనేత వస్త్రాలు అందుబాటులోకి వచ్చాయని దాని ప్రాముఖ్యత ఇప్పటికీ చెప్పనలవి కాదని ఆయన అన్నారు. రాష్ట్రంలో లక్షా 30వేల మంది ఈ రంగంపై ఆధారపడి పనిచేస్తున్నారని ఆయన తెలియజేశారు. జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు తన సుదీర్ఘ పాదయాత్రలో అనేక ప్రాంతాతలు మిగతా11లో

# చంద్రబాబు దృష్టంతా సొంత లాభంపైనే

## చంద్రబాబుకు హస్తినే కాదు, అమరావతి దూరమే
## వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నాయకుడు, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

దేశ రాజధాని న్యూఢిల్లీ ఎప్పుడో పాతికేళ్ల క్రితం 'చక్రం తిప్పాను' అని ఇప్పటికీ మధురస్మృతిగా చెప్పుకునే తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడుకు ఎట్టకేలకు హస్తినలో గడిపే అవకాశం వచ్చిందని వైఎస్సారసీపీ పార్ల మెంటరీ నాయకుడు, రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డి ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటనపై ఆది వారం ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. భారత స్వాతంత్ర్య 75వ వార్షికోత్సవాలు చంద్రబాబుకి మహద్భాగ్యం కల్పించాయని వ్యాఖ్యానిం చారు. దీంతో, మళ్లీ పాత వరవడిలోకి వచ్చే ప్రయత్నం చేశారు ఈ మాజీ హైటెక్ సీఎం అని పేర్కొన్నారు. 'మీరు తరచూ ఢిల్లీకి ఎందుకు రావడం లేదు?' అని చంద్రబాబును ప్రధాని నరేంద్ర మోడి అడిగారని టీడీపీ మౌత్ పీస్‌గా ఉపకరించే ఒక తెలుగు దినపత్రిక తెలిపిందని వివరించారు. ప్రధాని మోదీ అడిగినట్లు విభజిత ఆంధ్రప్రదేశ్ 'తొలి ముఖ్యమంత్రి' చంద్రబాబు ఢిల్లీకే కాదు, అమరావతికి రావడం లేదని ఎద్దేవా చేశారు. ఆయనకు ఢిల్లీకి రమ్మని పిలిచేవారు లేరు, అమరావతిలో ఉండాలని అడిగేవారూ లేరన్నారు. టీడీపీ వ్యవస్థాపకులు ఎన్‌టి రామారావు కాలంలో మాదిరిగా ఉత్తరాది రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై కనీసం మాట్లాడే ప్రయత్నం చంద్రబాబు చేయడం లేదని, యూపీ, బీహార్‌ను గతంలో పరిపాలిం చిన పూర్వపు జనతా పరివార్ పార్టీలు సైతం చంద్రబాబును పట్టించుకోవడం లేదన్నారు. దీనికి కారణం ఈ పార్టీల వైఖరిలో మార్పు కాదు, చంద్రబాబు ఉష్ట్రపక్షి ధోరణే జాతీయ రాజకీయాల్లో ఆయనను ఏకాకిని చేసిందని వివరించారు. సీఎం పీఠంపై ఉంటే 'అమెరికా అధ్యక్షుడు జోసెఫ్ బైడన్‌తో సైతం మాట్లాడడానికి ప్రయత్నించే బాబు రాజకీయంగా నేడు ఒంటరి అయ్యాడని' ఎద్దేవా చేశారు. 1998న2004 మధ్య కేంద్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషించానని చెప్పుకోవడం ఆయనకు అనవాయితీగా మారడమే కాదు, మళ్లీ 'అలాంటి రోజులు ఎప్పుడొస్తాయా?' అని ఆయన ఎదురుచూస్తున్నట్టు కనిపిస్తోం దన్నారు. విభజిత ఏపీలో సుపరిపాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీపై మిగతా11లో

# వి-శాఖలో డ్రగ్స్ కిక్కు..!!

- గోవా కేంద్రంగా డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠా గుట్టురట్టు - సోషల్ మీడియా గ్రూపుల ఏర్పాటు ఆపై డార్క్ వెబ్ సైట్స్ ద్వారా అమ్మకాలు - క్రిప్టో కరెన్సీ, యుపిఐ పెమెంట్స్ ద్వారా కొనుగోలు
- ఐదుగురు నిందితుల అరెస్ట్ - 50 ఎల్ఎస్‌డి బోల్ట్స్, 4.4 గ్రాముల ఎండిఎం ఏవైట్ పౌడర్, 5 మొబైల్స్, కారు స్వాధీనం - యాంటీ నార్కోటిక్ సెల్ ద్వారా మత్తు కార్యకలాపాలపై నిఘా





(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

విశాఖ నగరంలో భారీఎత్తున డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నాయి. విద్యార్థులు, యువతే లక్ష్యంగా డ్రగ్స్ ముఠా చెలరేగిపోతున్నారు. గోవా కేంద్రం గా జరుగుతున్న డ్రగ్స్ కార్యకలా పాలపై యాంటీ నార్కోటిక్ సెల్ ద్వారా నిఘా పెట్టిన పోలీసులు డ్రగ్స్ ముఠాను అరెస్ట్ చేశారు. డ్రగ్స్ కేసుకు సంబంధించిన వివరాలను ఆదివారం మధ్యాహ్నం పోలీస్ కమిషనరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో సీపీ సిహెచ్.శ్రీకాంత్ వెల్లడించారు. ఎన్ఎడి కొత్తరో డ్డు, బుచ్చిరాజుపాలెం ప్రాంతానికి చెందిన పాంగి రవికుమార్ (23) ఇక్కడి నుంచి గంజాయి తీసుకొని వెళ్ళి గోవాలో దిలీప్, అతని స్నేహితులకు అమ్ముతూ ఉంటాడు. రవికుమార్ గం జాయిని దినేష్ అనే వ్యక్తి నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ, బయటి ప్రాంతాల్లో విక్రయిస్తూ ఉంటాడు. ఈ తరుణంలో నాలుగు సార్లు గంజాయి కేసుల్లో రవికుమార్ అరెస్ట్ అయ్యాడు. ఇటీవల జైలు నుంచి విడుదలైన అతను, ఆర్థిక ఇబ్బందులు రీత్యా దిలీప్‌ను కలిశాడు. దిలీప్ నుంచి డ్రగ్స్ తీసుకొని ఎన్ఎడి పెట్రోల్ బంక్ సమీపంలో సిగరెట్ ప్యాకెట్స్ రూపంలో దిలీప్ ఫ్రెండ్స్‌కి హోలీ పండుగ రోజున విక్రయించాడు. మరలా అదేవిధంగా స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని 50 ఎల్ఎస్‌డి బ్లోట్స్‌ను విక్రయిస్తుండగా రవికుమార్‌తో పాటు వాసుదేవా కాటయ్య, మోజేష్, యాడ కిషోర్, మద్రే సందీప్‌లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి మత్తునిచ్చే 50 ఎల్ఎస్‌డి బ్లాట్స్, 4.4 గ్రాముల ఎండిఎంఏ తెల్లని పౌడర్, ఐదు మొబైల్స్, కారును స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్ పెడలర్స్ వాట్స్ యాప్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా గ్రూపులను ఏర్పాటు చేసుకొని డార్క్ వెబ్ సైట్స్ ద్వారా అమ్ముతున్నట్టు పోలీసులు గుర్తించారు. అంతా ఆన్‌లైన్ ద్వారా జరుగుతుందని, వీటి కొనుగోలుకు క్రిప్టో కరెన్సీ, యుపిఐ పెమెంట్స్ చేస్తున్నట్టు సిపి శ్రీకాంత్ తెలిపారు. డ్రగ్స్ అమ్ముతున్న, అలవాటున్న వారందరిపై యాంటీ నార్కోటిక్ సెల్ ద్వారా నిఘా ఉంచామని పేర్కొన్నారు. ఈ కేసులో దిలీప్‌ను అరెస్ట్ చేయాల్సి ఉందని సీపీ తెలిపారు. ఈ సమావేశంలో డిసిపి సుమిత్ సునీల్, స్పెషల్ బ్రాంచ్ ఏడీసీపీ ఆనందరెడ్డి, టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఏసీపీ మిగతా11లో

**విశాఖలో**

**డ్రగ్ మహమ్మారి వికటాట్టహాసం చేస్తూ నాట్యం చేస్తుంది. విద్యార్థులు, యువతనే లక్ష్యంగా చేసుకొని భావిభారత పౌరులుగా ఎదగాల్సిన వారిని మత్తులో ముంచుతూ తేల్చుతుంది. దీంతో విశాఖలో డ్రగ్స్ కల్చర్ పూర్తిగా విస్తరించింది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్‌కే పరిమితమైన డ్రగ్స్ సంస్కృతి ఇప్పుడు విశాఖలో తన ఉనికిని చాటుకొంటుంది. తాజాగా ఆన్లైన్ వేదికగా డార్క్ వెబ్ సైట్స్ ద్వారా మత్తు పదార్థాలను యువతకు సరఫరా చేస్తున్నారు. దీంతో యువత భవిత మత్తులో చిక్కుకొని అల్లాడుతోంది. ఈ నేపథ్యంలో పోలీసులు డ్రగ్స్ దిగుమతులు, విక్రయాలపై నిఘా పెట్టి గోవా కేంద్రంగా విశాఖలో డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠాను అరెస్ట్ చేశారు.**

# 300 మీటర్ల జాతీయ జెండాతో మానవహారం



## - బీచ్ రోడ్‌లో ర్యాలీ- జాతీయ సమైక్యత పెంపొందించేలా వేడుకలు

అల్లిపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త

ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా ఏడవ రోజు ఆదివారం ఉదయం జిల్లా కలెక ్టర్ డాక ్టర్ ఎ.మల్లిఖార్జున ఆదేశాల మేరకు బీచ్‌రోడ్డులో 300 మీటర్ల జాతీయ జెండాతో భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఆర్డిఓ హుస్సేన్ సాహెబ్ ఆధ్వర్యంలో విక్టరీ ఎట్ సీ స్తూప ం నుంచి అధికారులు విద్యార్థులు, ప్రజలు భారీ ర్యాలీగా పార్క్ హోటల్ సర్కిల్ వరకు చేరుకున్నారు. అనంతరం పార్క్ హోటల్ సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 75 సంవత్సరాల స్వాతంత్ర వేడుకలను నిర్వహిస్తున్నామని అన్నారు. దానిలో భాగంగా ఏడవ రోజు ఈ భారీ ర్యాలీ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈనెల ఒకటవ తేదీ నుంచి ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని, 15వ తేదీ వరకు జరిగే అన్ని కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులు, అధికారులు, మిగతా11లో





# వర్షం కారణంగా..పాడేరు సీఎం వైఎస్ జగన్ పర్యటన రద్దు



## - రెండవ సారి రద్దయిన సిఎం వైఎస్ జగన్ పాడేరు పర్యటన- సందిగ్ధంలో ఆదివాసీ దినోత్సవ సభావేదిక ఏర్పాటు..?

పాడేరు, ఆగస్టు 7,ప్రభాతవార్త

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలకు ఈనెల 9వ తేదీన పాడేరు రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటన వర్షం కారణంగా రద్దు అయింది. పాడేరులో జరగనున్న ప్రపంచ ఆదివాసీదినోత్సవం వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని అధికారికంగా సమాచారం రావడంతో అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సిఎం పర్యటనా ఏర్పాట్లుపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. అంతేకాకుండా వివిధ కార్యక్రమాలకు సంబందించిన ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులకు అప్పగిండం కూడా జరిగింది.ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు వేలాది మంది ఆదివాసీ ప్రజలు వచ్చేఅవకాశాలు ఉన్నందున పాడేరు ప్రభుత్వ మిగతా11లో



# జానకయ్యపేటలో విద్యార్థులకు ధ్యానం

### ప్రాణాయామంపై శిక్షణ

నక్కపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం జానకయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో చదువుకుం టున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆదివారం యోగాశిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రాణాయామంధ్యానం వంటి వాటిపై ప్రత్యేకశిక్షణ ఇచ్చారు. వేంపాడు ఆయుర్వేద డిస్పెన్సర్ హెల్త్ అండ్‌వెల్‌నెస్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కెసిహెచ్ రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినఈఉచితయోగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. వేంపాడు ఆయుర్వేద డిస్పెన్సర్ యోగాట్రైనర్‌దవరశింగిరాంబాబు పిల్లలకు ప్రాణాయామం ఏకాగ్రతకోసం ధ్యానం చేయడంపై శిక్షణఇచ్చారు. సూర్యనమస్కారాలతో పాటు పలుయోగాసనాలలో శిక్షణ ఇచ్చారు. బాల్యంనుంచియోగానేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి రాంబాబు వివరించారు. ఆజాద్ కా అమృతోత్సవం హెల్తుఅండ్ వెల్‌నెస్ కార్యక్రమంలో భాగంగా ఆయుష్‌శాఖకల్పిస్తున్న ఉచితయోగా శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రాంబాబుసూచించారు. ఇందుకు సహకరించిన హెచ్‌ఎం కృష్ణారావు పిడిశ్యాంకు కృతజ్ఞతలు తెలిపారు.

# చినదొడ్డిగల్లులో జాతీయపతాకంతో ప్రదర్శన

నక్కపల్లి, ఆగష్టు 7 ప్రభాతవార్త



జిల్లాగ్రంధాలయసంస్థ కార్యదర్శి ఉత్తర్వులు అనుసరించి ఆజాద్ కా అమృత్‌మహోత్సవం సంధర్భంగా నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంధాలయంలో గ్రంధాల యాధికారికెజనార్థన్ ఆదివారం పాఠశాల విద్యార్థులతో జాతీయపతాకం ర్యాలీ నిర్వహించారు. ఈకార్య క్రమంలో గ్రంధాలయ ఆవరణలో విద్యార్థులు జెండాతో మానవహారం గ్రంధాలయంనుండి ర్యాలీ ప్రారంభమై సంతబయలు వరకూ కొనసాగించారు. విద్యార్థులు జాతీయజెండాకుజై అంటూ నినాదాలు చేసారు. ఈకార ్యక్రమంలో గ్రంధాలయ అభివృద్ధికమిటీ చైర్మన్‌అప్పలరాజు, సిబ్బంది రమణమ్మ, యూత్‌సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 9వతేదీన పేటలోయువసంఘర్షణయాత్రర్యాలీ

### పోస్టర్ విడుదలచేసిన తోటనగేష్

పాయకరావుపేట, ఆగష్టు 7 ప్రభాతవార్త



యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రయువ మోర్చా అధ్యక్షుడు సురేంద్ర మోహన్ న్యాయకత్వంలో యువసంఘర్షణ యాత్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 4వతేదీన శ్రీకాకుళంనుండి బైకుర్యాలీ ప్రా రంభించినట్లు బీజేపీరాష్ట్రనేత తోటనగేష్ తెలిపారు. ఆదివారం ఈసంధర్భంగా జరి గిన కార్య క్రమంలో తోటనగేష్ యువ సంఘర్షణ యాత్రకు సంభందించిన పోస్టర్‌లను విడుదలచేసారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలపై ఈర్యాలీ యొక్క ముఖ్యోద్దేశంగా చెప్పారు. మహిళలపై అగత్యాలు నిరుద్యోగయువతకు ఉద్యోగాలు కల్పించకపోవడం అలాగే రాష్ట్రఅభివృద్ధి కుంటుపడటం, వెనకబడటం ఈవిషయంపై చేపట్టిన యువసంఘర్షణయాత్ర ఈనెల 9వతేదీన సాయంత్రం 4గంటలకు పాయకరావు పేట వస్తున్నట్లు తెలిపారు. 75సంవత్సరాల సంధర్భంగా చిత్రమందిర్‌నుంచి లక్ష్మీదియేటర్ వరకూ ర్యాలీగా వచ్చి బృందావనం ప్రాంతంలో ఉంటున్న స్వాతంత్రసమరయోదులు గెడ్డంసన్యాశిరావు సతీమ ణికి సన్మానకార్యక్రమం చేయనున్నట్లునగేష్ చెప్పారు. ఎమ్మెల్సీ మాధవ్, మాజీఎమ్మెల్యే విష్ణుకు మార్‌రాజు, ప్రకాష్‌రెడ్డి, జిల్లాఅధ్యక్షులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమాన్ని ప్రజలు అభిమా నులు జయప్రదం చేయాల్సిందిగా తోటనగేష్ కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మంచానాగమల్లేశ్వరి, యువమోర్చా జిల్లాఅధ్యక్షుడు స్వరూప్,పాకలపాటిరవిరాజు, పాయకరావుపేట, నక్కపల్లి పార్టీమండలఅధ్యక్షులు పాల్గొన్నారు.

# వెంకటనగరం గ్రామంలో పొగతో దోమలనివారణ

పాయకరావుపేటరూరల్, ఆగష్టు 7 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం శ్రీరామపురం పిహెచ్‌సి పరిధిలో గల గ్రామాల్లో ముందుజాగ్రత్తచర్యగా దోమలనివారణ కొరకు పాగింగ్ అలాగే యాంటీలార్వా సర్వేచేయడం ఉత్తమమని జిల్లామలేరియా అధికారి కెవరహాలదొర సూచించినట్లు మెడికల్ ఆఫీసర్ పికావ్య తెలిపారు. దపదపాలుగా పంచాయితీ సెక్రటరీలు గ్రామ సర్పంచ్‌ల సహకారంతో హెల్తుసెక్రటరీపాగింగ్ చేయిస్తున్నట్లు కావ్య చెప్పారు. ఈకార్యక్రమంలో భాగంగా వెంకటనగరం సచివాలయంలో మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ పిజెఎం నాయుడు సూచనలమేరకుఆరోగ్యపర్యవేక్షణ అధికారి ఆర్‌జె బాలాజీసింగ్ పర్యవేక్షణలో మలేరియా ఇంచార్జి నోడల్‌ఆఫీసర్ పిఎన్‌విఎస్ ప్రసాద్ పంచాయితీసెక్రటరీ వైసత్యనారాయణ ఆధ్వర్యంలోవెంకటనగరం, రాజానగరం గ్రామాల్లో పాగింగ్ చేసినట్లు సచివాలయం హెల్తుసెక్రటరీగంపలజ్యోతి తెలిపారు. ఈసంధర్భంగా మలేరియా ఇంచార్జి నోడల్‌ఆఫీసర్ పిఎన్‌విఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దోమలు వృద్ధిచెందకుండాఉండాలంటే మురికిగుంతలు లేకుండా పాత్రలలో నీరునిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. వీరితోపాటు గ్రామసర్పంచ్ వంకారమణ ఆశాకార్యకర్తలు వాలంటీర్సుపాల్గొన్నారు. దోమతెరలు వాడుకోవాలని ఇంటికిటికీలకు మెస్‌లు ఉండేలా జాగ్రత్తపడాలని తద్వారాదోమకాటుకు గురికాకుండా దాని ద్వారా డెంగీ చికెన్‌గున్యా మలేరియా ఫైలేరియామెదడువ్యాపు జ్వరాలు రాకుండా చూసుకోవాలని ప్రసాద్ ఈసంధర్భంగాతెలియచేసారు.

# దళితులంటే ఎందుకంత చిన్నచూపు

చోడవరం, ఆగస్టు 7, ప్రభాతవార్త



ద్వారకానగర్ దళితులపై ప్రభుత్వానికి ఇంత చిన్న చూపా అని దళిత మహిళశక్తి జిల్లా అధ్యక్షరాలు మరియమ్మ మండి పడ్డారు. ద్వారకానగర్‌లో గత 35సంవత్సరాలు నుంచి జీవనోపాది సాగిస్తూ దళితులు జీవిస్తున్నారు. వర్షాలు వరదలు వచ్చినా పటించుకునే నాధులు కరువయ్యారు. బురదలో ఈగలు దోమల మధ్య దుర్భర జీవితం గడుపుతున్నారు. వీరికి శాశ్వత గృహాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది ఇది ప్రభుత్వ స్థలమని కొంతమంది భూస్వాములు స్థలమని రకరకాలుగా చెబుతున్నారు. ప్రభుత్వాలు మారినా తలరాతలు మారలేదని స్థానికులు మండిపడుతున్నారు. మా ఓట్లతో నా పని అని ఎద్దేవా చేశారు. ఇకనైనా వీరిని మనుషులుగా గుర్తించి ప్రభుత్వ ఆదుకోవాలని మరియమ్మ తెలిపారు. వీరికి పట్టాలు మంజూరు చేసి శాశ్వత గృహ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నులక దేముడు, నులక అర్జున, మలిశెట్టి సికిలా చిన్న, నులక చిరంజీవి, శిఖలా రాజా దళిత శక్తి సహాయ కార్యదర్శి యోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

# చోడవరం చిత్రకళ వ్యవస్థాపకులు సూర్యనారాయణకు సత్కారం

చోడవరం, ఆగస్టు 7, ప్రభాతవార్త



అమలాపురం కోనసీమ చిత్రకళా పితామహుడు ఉండ్రు ఆశీర్వాదం 75వ వసంతాలు పూర్తి చేసుకుని వజ్రోత్సవ మహోత్సం స్థానిక హోటర్ గ్రాండ్ పార్కు కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేశారు. ఆ సందర్భంగా ప్రముఖ చిత్రకళాకారులను అటు తెలంగాణా, ఇటు ఏపీ ప్రముఖ చిత్రకారులను గుర్తించి ఒక పుస్తక రూపంలో ముద్రన చేశారు. ఆ పుస్ _కంలో ఎంపిక చేసిన చిత్రకారులు వేసిన చిత్రాలను వారి యొక్క ఫొటోను వారి యొక్క జీవిత చరిత్రను క్లుప్తంగా ముద్రించి ఆ పుస్తకంతో సహా సాలువతో వుండ్రు ఆశీరా ్వదం సత్కరించారు. అందులో భాగంగా చోడవరం చిత్రకళా నిలయంకు చెందిన సూర్యనారాయణ కలను గుర్తించి ఆ పుస్తకంలో ముద్రించి ఆ పుస్తకాన్ని సూర్యనారాయన్ని ఆశీర్వాదం సన్మానించారు. అందుకు ప్రేమసమాజం ప్రసాద్‌రాజు తిరుపతిరావు, కృష్ణ, కొండలరావు తదితరులు అభినందించారు.

# స్వాతంత్ర్య సంగ్రామ చాయా చిత్రప్రదర్శన

చోడవరం, ఆగస్టు 7, ప్రభాతవార్త



ఆజాదీకి అమృత్ మహోత్సవంలో భాగంగా ఆరవ రోజైన జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల లక్కవరం లో స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న వివిధ జాతీయ నాయకుల చిత్రాలు మరియు పండి సత్యాగ్రాహం క్విట్ ఇంటియా మరియు స్వాతంత్ర్య సిద్ధించిన వేళ ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య మహోత్సవం ఘట్టాల ఛాయా చిత్రప్రదర్శన జరిగింది. విద్యార్థులు సేకరించిన ఛాయా చిత్రాల ప్రదర ్శనను తిలకించిన గ్రామ పెద్దలు సచివాలయ సిబ్బంది విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శి మరియు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు. సభాధ్యక్షత వహించిన హెచ్‌ఎం జిజెసుందర్‌సింగ్ మాట్లాడుతూ ఆనాటి పోరాట సన్నివేశాల ఛాయా చిత్రాల సకరణ చేసిన చిన్నారులను కొనియాడుతూ ప్రతి విద్యార్థి తమ బాధ్యతను నిర్వర్తించాలని అదే దేశభక్తికి నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సమన్వయ పరిచిన సైన్స్ ఉపాధ్యాయులు త్రినాధ్ మరియు అప్పన్నలను అభినందించారు. అనంతరం దేశభక్తి ఉప్పొంగేలా గ్రామస్తులకు అవగాహన కలిగించేలా విద్యార్థులు జాతీయ జెండాలను చేతబూని గ్రామంలో రహదారుల్లో ర్యాలీ నిర్వహించారు.

# లారీ ఢీకొన్న ప్రమాదంలో మహిళకు గాయాలు

చోడవరం, ఆగస్టు 7, ప్రభాతవార్త

మండలంలోని గజపతినగరం గ్రామానికి చెందిన కాళ్ల సత్యవతిని లారీ ఢీకొనడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం మెయిన్‌రోడ్డు పక్కనే వున్న ఆమె నివాసం నుంచి రోడ్డు దాటుతుండగా చోడవరం వైపు నుంచి వస్తున్న లారీ ఢీకొనడంతో ఆమె ఎదమ చెయి లారీ టైర్ కింద పడి పూర్తి నలిగిపోవడంతో పాటు తలకి గాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108అంబులెన్స్‌కు సమాచారం అందించారు. హుటాహుటీన అక్కడ చేరుకున్న అంబులెన్స్ అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి వైద్యానికి తరలించారు. అంబులెన్స్‌లో ప్రాథమిక చికిత్స అందచేయడంతో ప్రమాదం తప్పవచ్చునని భావిస్తున్నారు. ఆమెకు భర్త శంకరరావు, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

# సృష్టిలో చిరకాలం నిలిచేది స్నేహమే

జగదాంబ, ఆగస్టు 7, ప్రభాతవార్త

సాంస్కృతిక సంగీత సంస్థ మెలోడిక్రియేటర్స్ ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్‌లో గల సంస్థ కార్యా లయ ప్రాంగణంలోఘనంగా స్నేహితుల దినోత్స వంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిధిగా శ్రీకనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు ప్రసం గిస్తు సృష్టిలో ఈ భూమిపై చిరకాలం దాప రికం, అరమరికలు , స్వార్థం లేకుండా నిలిచేది స్నేహం మాత్రమేనన్నారు. నిస్వార్థమైన ప్రేమకు విడదీ యలేని బంధానికి ప్రతీకగా స్నేహం నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సిహెచ్. వి.సత్యనారాయణ, కన్వీనర్ కదలివీరాస్వామి, కార్యదర్శి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# భారత్‌మాతాకి జై-ఉప్పొంగిన దేశభక్తి



### -ఘనంగా స్నేహితుల దినోత్సవం

జగదాంబ, ఆగస్టు 7, ప్రభాతవార్త

దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా విశాఖ వన్‌టౌన్‌లో ల శ్రీస్వామి వివేకానంద సంస్తలో జాతీయపతాక ప్రదర్శన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భారత్ మాతాకి జై అంటూ విద్యార్థులు, సంస్థ సభ్యులు పెద్దపెట్టున నినదించారు. అనంతరం దేశభక్తి గీతాలను విద్యార్థులు ఆలపించారు. అనంతరం స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి ఒకరినొకరు ఆలింగనంచేసుకుని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ అగర్వాల్, సూరాడ అప్పారావు, సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సేవలకు గుర్తింపుగా మాజీ రోటరీ గవర్నర్ వరదారెడ్డికి ఘన సన్మానం

జగదాంబ, ఆగస్టు 7, ప్రభాతవార్త



పూర్వరోటరీ గవర్నర్ దొడ్ల వరదారెడ్డి గత 50 ఏళ్ళుగా రోటరీలో అందించిన సేవలకు గుర్తింపుగా రోటరీక్లబ్ విశాఖ వ్యాలీ ఆధ్వర్యంలోఘనంగా సన్మానించారు. ఆదివారంనగరంలోని ఒ హోటల్లో రోటరీ క్లబ్ విశాఖవ్యాలీ అధ్యక్షులు ధర్మసాయి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రోటరీ క్లబ్‌లకు చెందిన ప్రతినిధులు వరదారెడ్డి,అమృత దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిధిగా పాల్గొన్న పూర్వ రోటరీ రోటరీ గవర్నర్ రవి వడ్లమానీ మాట్లాడుతూ రోటరీ ఆధ్వర్యంలో జరిగిన పోలియో నిర్మూలనా కార్యక్రమాల్లో వరదారెడ్డి కీలకంగా వ ్యవహరించారని కొనియాడారు. 1972లో రోటరీలో చేరిన వరదారెడ్డి వివిధ హోదాల్లో పనిచేసి ఆదర్శంగా నిలిచారన్నారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న భాస్కర్‌రామ్ మాట్లాడుతూ వరదారెడ్డి రోటరీ తరుపున ప్రతిష్టాత్మక సదస్సులలో పాల్గొని రోటరీ సేవలు విస్తృతమయ్యేలా కృషి చేశారన్నారు. ఈ కార ్యక్రమంలో పూర్వ రోటరీ గవర్నర్‌లు ఆర్‌కే జైన్,సిహెచ్.కిషోర్‌కుమార్,ఎల్.సత్యనారాయణరావు, కె.రామబ్రహ్మం, డి.విశ్వనాథ్, కె.ఛాయాదేవి,డి.సుబ్బారావు, డి.వి.రాజు ఎస్.వివిఎస్.రావు వెంకటేశ్వరరావు, పిఆర్‌ఒ హరనాధ్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ యోజన వెల్ఫేర్ సొసైటీపై ఆరోపణలను ఖండన

జగదాంబ, ఆగస్టు 7, ప్రభాతవార్త



స్మార్ట్ యోజన వెల్ఫేర్ సొసైటీ సంస్థ పై కొంతమంది కావాలనిఅసత్యప్రచారాలు చేస్తున్నారని రీజినల్ మేనేజర ఇందుపూడి సుధాకర్‌తన ఎంప్లాయిస్‌తో కలసి మీడియా సమావేశం నిర్వహించి తప్పుడు ఆరోపణలను ఖండించారు. ఈ మద్య కొంతమంది తమ కార్యాలయాన్ని మూసివేశిసనట్టు ఎంప్లాయిస్ జీతాలు చెల్లిచండం లేదని కొంతమంది ప్రచారం చేస్తున్నారని అటువంటివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తమ కార్యాలయాలు ఏమి మూసివేయలేదని , ఈనెలలో కొన్ని అనివార్యకారాణాల వల్ల జీతాలు చెల్లించడం ఇన్‌టైంలో ఇవ్వలేకపోయామన్నారు. తమసంస్థలో పనిచేస్తున్న సిబ్బందికి ఈనెల 11, 12 తేదీ నుండి నెలాఖరులోపల జీతాలు చెల్లిస్తామని తెలిపారు. ఎవ్వరూ ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని తెలిపారు.ఈ కార ్యక్రమంలో మట్ట ప్రసాద్,రజాక్,సుధీర్; శేఖర్, కరణ్, యూసఫ్, ప్రసాద్, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 30 లక్షల విలువ గల డిజిటల్ గ్రంథాలయం విద్యార్థులకు అంకితం

నర్సీపట్నం, ఆగస్టు 7 ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద బొడ్డేపల్లిలో గల ఏపీ బాలుర గురుకులపాఠశాలల్లో ఆదివారం పూర్వ విద్యార్థుల సంఘం ఆర్థిక సహాయంతో సుమారు 30 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన గురుకుల విజ్ఞాన వాహిని (డిజిటల్ గ్రంథాలయం)ను ప్రస్తుత విద్యార్థులకు పూర్వ విద్యార్థులు అంకితం చేశారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు ఏపీ బాలుర గురుకుల పాఠశాల అని ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన తామంతా ప్రస్తుతం జీవితంలో స్థిరపడ్డామన్నారు. అదే విధంగా ప్రస్తుతం ఈ విద్యాలయాల్లో చదువుతున్న వారంతా క్రమశిక్షణతో మెలిగి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. అనంతరం గత పద్దెనిమిది సంవత్సరాలుగా పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ప్రతీ ఏటా పాఠశాలలో నిర్వహిస్తున్న అనుభూతులను డిజిటల్ తెరపై విద్యార్థులకు చూపించారు. అలాగే విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ప్రస్తుతం పదవ తరగతిలో మంచి మార్కులు సాధిస్తున్న విద్యార్థులకు ప్రథమ బహుమతిగా ఐదువేలు ద్వితీయ బహుమతిగా మూడువేలు, తృతీయ బహుమతిగా రెండు వేలు చొప్పున నగదును ప్రతిభా పురస్కారం క్రింద అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు డా.బండారు రామచంద్రరావు కోశాధికారి కె.వి.అప్పారావు, కార్యదర్శి చిన నూకరాజు (చంటి), బి.సూర్యనారాయణ, సాంబశివరావు, ఏపీ బాలుర గురుకుల పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శివప్రసాదురావు, ఎంజెపి బీసీ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.వెంకటరెడ్డిలతో పాటు పలువురు పూర్వవిద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు పాల్గొన్నారు.

# 257వ రోజుకు చేరిన మత్స్యకారుల దీక్షలు

నక్కపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త



ఔషధ పరిశ్రమ వ్యర్థ జలాలు విడిచిపెట్టేందుకు సముద్రంలోకి వేసే పైపులైన్లు పూర్తిగా నిర్మూలించాలని కోరుతూ ఏపీ మత్స్యకార జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన శాంతియుత ధర్నా 257వ రోజులకు ఆదివారం నాటికి చేరింది. నేటికి 257వ రోజులుగా శాంతియుత ధర్నా చేపట్టినా అటు జిల్లా అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి స్పందించకపోవడం దారుణమని నాయకులు గోసల స్వామి, వాసపల్లి స్వామి, కోడ కాశీరావు, పిక్కి రమణ, కొత్తవలస కాశి, పిక్కి సత్తిరాజు, చోడిపల్లి అప్పలరాజు, వాసపల్లి ఆదిరాజులు ఉన్నారు.

# జన విజ్ఞాన వేదిక నూతన కార్యవర్గ ఎన్నిక

నక్కపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త



జన విజ్ఞాన వేదిక నక్కపల్లి మండలం నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం సిఐటియు కార్యాలయంలో ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులుగా గంధం అరవిందస్వామి, ప్రధాన కార్యదర్శిగా గరికిన శామ్యూల్ కోశాధికారిగా కుండల అశోక్, ఉపాధ్యక్షులుగా చొక్కా భవానీ శంకర్, సహాయ కార్యదర్శి బి.సార్జన్‌లతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కమిటీలో జిల్లా కార్యవర్గ సభ్యులు బర్నికల రాము అధ్యక్షతన ఎన్నిక జరిగింది. మండల సీపీఎం కార్యదర్శి ఎం.రాజేష్‌లు ఉన్నారు.

# ఆశయ సాధనే మన లక్ష్యం : గొడుగుల

### ఘనంగా చేనేత దినోత్సవం - పలు చోట్ల ర్యాలీలు






నక్కపల్లి, ఆగస్లు 7 ప్రభాతవార్త

చేనేత రంగానికి వన్నెతెచ్చిన జాతీయ జెండా రూపకల్పన చేసిన పింగళి వెంకయ్య ఆశయ సాధనే ధ్యేయంగా చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి పథంలోకి నడిపిద్దామని, అదే మనందరి లక్ష్యమని చేనేత సొసైటీ నాయకులు గొడుగుల బంగార్రాజు, చైర్మన్ నాగబాబులు పిలులపు నిచ్చారు. చేనేత దినోత్సవం సందర్భంగా నక్కపల్లి సొసైటీ ఆవరణలో ఘనంగా చేనేత దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా పింగళి వెంకయ్య 146వ జయంతి వేడుకల్లో భాగంగా ఆయన చిత్రపటానికి పువ్వుల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం పట్టణంలో చేనేత కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఇదిలా ఉండగా మండలంలోని నెల్లిపూడి గ్రామంలో చేనేత కార్మికులు చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మ కేక్ కట్ చేశారు. ఈ మేరకు ర్యాలీ నిర్వహించి పండుగ చేసుకున్నారు. చేనేత రంగం యొక్క విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంటి, నారాయణరావు, సత్తిబాబు, వరహాలు, సత్తిబాబు, అప్పలరాజు, భోగారావు, సూరిబాబు, మాడెంరాజు, గుతకాల బాబ్జీ, ఎల్లేటి సత్యనారాయణ, నెల్లిపూడి చేనేత నాయకులు అప్పారావు, పెద్ద అబ్బులు, జి.అర్జున్‌రావు, కొల్లు శ్రీను, నక్కా వెంకటస్వామి, మాజీ సర్పంచ్ సిరిశెట్టి సన్యాసిరావుతో పాటు పలువురు ఉన్నారు.

# వేంపాడులో ఆజాద్‌కా అమృత్ మహోత్సవ ర్యాలీ

నక్కపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త




మండలంలో వేంపాడులో ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ మర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఏడవ రోజు సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతిని ధులు ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జరిగిన ర్యాలీలో ఇంటింటా మువ్వన్నెల జెండా ఎగరాలంటూ ర్యాలీలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ జాతీయ జెండా విశిష్టత గుర్తించాలని, ఈనాడు స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే ఆనాడు స్వాతంత్ర్య ఫలితమేనని పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జి.శ్రీను, ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, వైకాపా నాయకులు అయినంపూడి సురేష్‌రాజు, సచివాలయ సిబ్బంది నవ్య, ఎఎన్‌ఎంలు, స్కూల్ చైర్మన్ మొల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటా : వీసం





నక్కపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త

మండలంలోని అభివృద్ధిలో నడుస్తున్న వేంపాడు, నక్కపల్లి గొడిచెర్ల సొసైటీల రైతులకు ఎప్పుడు, ఎన్నడూ అండగా ఉంటామని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, నక్కపల్లి సొసైటీని నెంబర్‌వన్‌గా ఉంచి అవార్డు అందుకున్న వీసం రామకృష్ణ అన్నారు. మండలంలోని వేంపాడు పిఎసిఎస్ ఆవరణలో ఆదివారం సాయంత్రం జరిగిన సొసైటీ రైతుల సమావేశంలో వీసం రామకృష్ణ మాట్లాడుతూ రైతుల అండదండలు, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ప్రోత్సాహంతో మళ్లీ సొసైటీలో రైతులందరికి మేలు చేసే విధంగా మణిరాజు, పొడగట్ల పాపారావు, తనకు అవకాశం ఇచ్చారని, వారికి రుణపడి ఉంటామన్నారు. సొసైటీ వ్యవస్థ అంటే ఎంతో ఇష్టమని అందుకే ఎటువంటి అవకాశం వచ్చినా సొసైటీని వదులుకోలేదని, ఈనాడు రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నడిపించుకోగలిగామన్నారు. వేంపాడు సొసైటీలో మణిరాజు కొన్ని సంవత్సరాలుగా అధ్య క్షులుగా కొనసాగుతున్నారంటే ఈ ప్రాంతంలో వారికి రైతులతో ఉన్న సంబంధం రైతులకు వారి పట్ల ఉన్న గౌరవమేనన్నారు. దొడ్డిదారిన ఎవరు ఎన్ని చేయాలని చూసినా అది సాధ్యముకాదని, మన ఐక్యత ముఖ్యమన్నారు. గొడిచెర్ల సొసైటీ కోటి ఆదాయంతో ఉండేదని అటువంటిది ఈనాడు పొడగట్ల పాపారావు చైర్మన్‌గా లాభాలబాటలో నడిపించారని అన్నారు. సొసైటీలను ఏ విధంగా నడిపించాలో ఆనాడు బలిరెడ్డి సత్యారావు, ఈనాడు వర్మరాజు, ప్రస్తుతం చింతకాయల అనితలు అవకాశాలు ఇస్తున్నారని వీసం గుర్తు చేశారు. ఐక్యతగా ఉంటే మన ఆస్థి, మన సొసైటీలు ఎప్పుడూ రక్షించుకుంటామన్నారు. సొసైటీ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రైతులందరూ కుటుంబ సభ్యులు లాంటివారని అటువంటి రైతులు దొరకడం ఆనందంగా ఉందని, వారికి అండగా ఉంటానని అన్నారు. సొసైటీ అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా పని చేస్తానని పిలుపు నిచ్చారు. అనంతరం రైతులు వీసం రామకృష్ణ, పొడగట్ల పాపారావు, అయినంపూడి మణిరాజులను ఘనంగా అధ్యక్షులుగా స్వయంకృషితో ఎన్నికైనందుకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు సర్పంచ్ సురేష్ వర్మ, ఎంపీటీసీలు గంటా తిరుపతిరావు, కొండ్రకాసులు, పోతంశెట్టి రాజేష్, మాజీ సర్పంచ్ గింజాల లక్ష్మణరావు, ఉపసర్పంచ్‌లు అయినంపూడి అప్పలరాజు, గంటా నర్సింగరావు, డైరక్టరు దివాణం, కురాకుల అప్పారావు, మాజీ ఎంపిటీసీ గింజాల వెంకటరమణ, తళ్లా భార్గవ్, సర్పంచ్ అయినంపూడి పేర్రాజు (బాబు), రైతు నాయకులు గింజాల శ్రీను, అయినంపూడి మైనేరురాజు, కళ్లేపల్లి వెంకటపతి, బాబీలు శ్రీను, పల్లా రాంబాబు, రవిరాజు, అయినంపూడి సురేష్‌రాజు, రోకళ్ల శ్రీను, తూము అప్పారావు, జంబోరాజు, కళ్లేపల్లి నాగులరాజు, గునుపూడి నర్సింగరావు, బుద్ధ రాజు దశరథరాజు, అయినంపూడి తాతరాజు, సాము నగేష్, మొల్లి శ్రీను, గింజాల చినవెంకటరమణలు ఉన్నారు.

# ఎపిలో ఇంటర్‌సిటి రవాణా బలోపేతం

జగదాంబ, ఆగస్టు 7, ప్రభాతవార్త

పండుగ సీజన్ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్‌సిటీ రవాణాను బలోపేతం చేసుకున్న అమెజాన్ ఇండియా. గత రెండేళ్ళలో దేశవ్యాంగా భారతీయ రైల్వేవినియోగదారుల ప్యాకేజ్‌ల తరలింపును ఐదు రెట్టు వృద్ధి చేసుకోగా, ఒకరోజు, రెండు రోజుల్లో చిత్తూరు, విజయవాడలకు ప్యాకేజ్‌ల తరలింపు సాధ్యం అందుతుంది. భారతీయ రైల్వేలో తన కార్యాచరణ క్రియాశీలతను మరింత బలోపేతం చేసుకున్నట్టు ప్రకటించింది. వినియోగదారుల ప్యాకేజ్‌ల తరలింపునకు 325కు పైగా ఇంటర్‌సిటీ రవాణా మార్గాలను ప్రారంభించింది. భారతీయ రైల్వేతో 2019 నుంచి కలిసి సేవలు అందిస్తుండగా, అప్పటితో పోల్చితే సేవలు ఐదు రెట్లు ఎక్కువ వృద్ధి చెందాయి.

## తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వరస్వామి వారి సేవలో ఎమ్మెల్సీ దంపతులు

అల్లిపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త



విఐపి ప్రోటోకాల్ ప్రారంభ దర్శన సమయంలో తిరుమలలో శ్రీ వారిని విశాఖపట్నం ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ కుటుంబ సమేతంగా శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో ఆలయ సంప్రదాయం ప్రకారం ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ దంపతులకు వేదాశీర్వచనం పలికి స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు. అనంతరం శ్రీస్వామివారి తీర్ధ ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి అన్నదానానికి విరాళం



అల్లిపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త

విశాఖపట్నం వాస్తవ్యులైన కె.వరలక్ష్మి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నందు నిత్య అన్నదానానికి రూ. లక్ష రూపాయలు విరాళం నగదు రూపంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి వెంపలి రాంబాబు, ఆలయ పర్యవేక్షకులు టి.తిరపతిరావులకు అందజేయడం జరిగింది. వీరికి శ్రీ అమ్మవారి దర్శనం చేయించి అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది, పురోహితులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బాలల కోసం స్వాతంత్ర్య అమృతోత్సవ కథల పుస్తకావిష్కరణ



అల్లిపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త

భారత స్వతంత్ర్య వజ్రోత్సవాలు బాల బాట బాలల సంస్థ 15వ వార్షికోత్సవాలు సంద ర్భంగా ఆదివారం డాబాగార్డెన్స్‌లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో 75మంది కవులు రాసిన 75 కవితలతో రూపొందించిన బాలల కోసం స్వతంత్ర్య అమృతోత్సవ కథలు పుస్తకాన్ని విజయ్ నిర్మాణ్ అధినేత డా.సూరపనేని విజయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్నారులు కవితలు, ఏకపాత్రాభినయం, నృత్యప్రదర్శనలు చేశారు. ఇందులో భాగంగా చల్లపిల్ల శ్యామల రాసిన మోడు చిగురించింది, కళ్ళేపల్లి స్వర్ణలలిత రాసిన చంద్రలేఖ పిల్లల కథలు ప్రతాపగిరి సూర్య శ్రీకళ రాసిన నయా మూడ్ డా.సుగుణారావు రాసిన ఆకాశంలో ఒక నక్షత్రం వంటి శంకలనాలను అతిధులు విడుదల చేశారు. బాల బాట బాలల సంస్థ అధినేత్రి కాళ్లూరి వెంకటరమణమ్మ అధ్యక్షత వహించిన సభలో కథా రచయితలు డా.ఎం సుగుణారావు, మంగు శివరామకృష్ణ, సినీ దర్శకులు జివి త్రినాధరావు, ఫాక్ట్ అధ్యక్షుల పివీఆర్ కుమార్‌రావు, గాయిని అంట్యాకుల సత్యమాధవి, ఛాయా గ్రహకుడు బి శ్రీనివాస్, వ్యాఖ్యాతలు కె.రామజగన్నాద్, కె.జోషిత తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభనగర్‌లో నూకాంబిక ఆలయం ప్రారంభం

### విశేష పూజాది కార్యక్రమాల నిర్వహణ

గోపాలపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త



జీవీఎంసీ 92వ వార్డు పద్మనాభనగర్ బంటా కాలనీ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన నూకాంబిక ఆలయాన్ని ఆదివారం శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు విశేష పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజామున అమ్మవారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి ఆరాధన గావించారు. అనంతరం భక్తులను దర్శనం భాగ్యం కల్పించారు. పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు, జీవీఎంసీ కార్పొరేటర్ బెహరా భాస్కరరావు దంపతులు, అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు,



పలువురు పార్టీలకు చెందిన నేతలు పాల్గొని శ్రీ అమ్మ వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు భారీగా హాజరయ్యారు.

## 13వ వార్డులో తెదేపా సభ్యత్వ నమోదు

ఆరిలోవ, ఆగస్టు 7, ప్రభాతవార్త



జీవీయంసీ 13వ వార్డు పరిధిలోగల ఆరిలోవ ఎర్నిదుర్గనగర్ రామాలయం వద్ద వార్డు అధ్యక్షులు పాత్రికొండ ధర్మరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పార్టీ శ్రేణులందరూ తప్పనిసరిగా సభ్యత్వ నమోదు చేసుకోవాలని పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి యల్లమిల్లి సురేష్, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, తెలుగు యువత అధ్యక్షులు తురకపూడి బాలస్వామి, జిల్లా మహిళా నాయకురాలు సూరి, షరీఫ్, వెంకటేష్, విత్తనాలు సురేష్, గురుమూర్తి, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## చింతాలమ్మ ఘాట్‌లో నిలిచిపోయిన ఆర్టీసి బస్సు




కొయ్యూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త

మండలంలోని చింతాలమ్మ తల్లిఘాట్ రోడ్డులో ఆదివారం ఓ ఆర్టీసిబస్సు సాంకేతిక లోపంతో నిలిచిపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏలేశ్వరం ఆర్టీసిడిపోకు చెందిన ఓ ఆర్టీసిసర్వీసు నర్సీపట్నం వచ్చి, మరలా రాజమహేంద్రవరం వెళ్లే క్రమంలో చింతాలమ్మతల్లి ఘాట్‌రోడ్డు మధ్యలో సాంకేతికలోపంతో నిలిచిపోయింది. దీనితో ఈ ఘాట్‌రోడ్డుగుండా రాకపోకలు కొంతసేపు పూర్తిగా నిలిచిపోయాయి. ఇదేసమయంలో ఇటువైపు వస్తున్న మండల టిడిపినేతలు అనిశెట్టిచిరంజీవి, బి.శివరామరాజు తదితరులు పరిస్థితిగమనించి బస్సును రోడ్డుప్రక్కగా జరిపించడానికి కృషిచేసారు. ఆర్టీసి సిబ్బంది ప్రయాణీకులను మరోబస్సులో ఎక్కించారు. మొత్తంమీద ఆర్టీసిబస్సు సాంకేతికలోపంతో నిలిచిపోవడంపై ప్రయాణీకులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## నగరంలో వాడే వీడు సినిమా 50 రోజుల సంబరాలు

అల్లిపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త



రవి వెన్నెల హీరో హీరోయిన్లుగా అవంతి, తారా క్రియేషన్స్ పతాకంపై కెఒరుకొండ, గోపికృష్ణ దర్శకత్వంలో ఇటీవలే ఓటి టి ద్వారా విడుదలై అఖండ విజయం సాధించింది. 25లోల వీవర్స్‌తో నేటికి 50 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా భారీఎత్తున సక్సెస్ వేడుకలు జరిగాయి. గావాకలో డివిఎస్ఎన్ ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగాయి. యూనిట్ సభ్యులు కళాకారులు ఈ చిత్రంలో నటించిన సీలా రమణ గణేష్, బాబుదేవ్, రమణ గణేష్ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా కోరుకొండ గోపి కృష్ణ మాట్లాడుతూ స్త్రీ నేపధ్యంలో కథను అల్లుకుని తారాగణం ఎంచుకుని మంచి లోకేషన్లో చిత్రం తీయడం జరిగిందన్నారు. ఈ చిత్రంలోని పోలీస్ కమిషనర్ పాత్రధారి బాబుదేవ్ మాట్లాడుతూ దర్శకుడు శ్రమకు పరిశ్రమకు లభించిన తొలి విజయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అల్లు శ్రీరామనాయుడు, కిరణ్, సుబ్రహమణ్యం, మేడి కిరణ్, ఈశ్వరరావు, రాంబాబు, ఇతర సాంకేతిక నిపుణులు ఈ చిత్రంలో నటించిన నటీనటులు సాంకేతిక నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

## 16కోట్ల రామకోటి రాసిన ఘనత పానంగిపల్లి జగన్నాథరావు



అల్లిపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త

నగరంలోని స్థానిక పానంగిపల్లి జగన్నాధరావు 16కోట్ల రామకోటి రాసిన ఘనత ఆయనదేనని అన్నారు. రామకోటి రాసిన శుభ సందర్భంగా ఉచిత రామకోటి పుస్తకాలను వితరణ చేశానని తెలిపారు. పానంగిపల్లి జగన్నాధరావు 95ఏళ్లు పూర్తి చేసుకొన్నారు. ఆగస్టు ఆరవ తేదీన ఉచిత రామకోటి పుస్తక వితరణ జరిగిందని తెలిపారు.మధురవాడలోని ఆయన పెద్ద కుమారుడు ఆయన 96వ జన్మదిన సందర్భంగా పి.సత్యనారాయణమూర్తి ఇంట్లో కలియుగ రామ నామ లేఖనం వాల్లు జరిగే అద్భుతంగా రమణను లికితం చేశారు. 10కోట్లు రామనామం అందరిచేత రాయించానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మూడవ కుమారుడు స్పందించారు. ఆయన మాఇంట్లో వుండటం వలన మాకు అన్ని మంచి కార్యక్రమాలు జరిగాయని భాగవతం పదిసార్లు చదివారని తెలిపారు. భగవద్గగీతం రోజు పఠిస్తాను అని అన్నారు. రాముడు అంటే తనకు ఇష్టమని అన్నారు. ఆహార విషయాలలో తనకు ఎటువంటి అభ్యంతరాలు లేవని తనకు ఎటువంటి అనారోగ్య సమస్యలు లేవని అన్నారు. ఎల్లవేళాల దేవుని సర్మణతో వుంటానని తెలిపారు. కుటుంబ సభ్యుల ప్రోత్సహంతో దేవుని ఆశీసు ్సలతో 16కోట్ల రామకోటి రాసిన జగన్నాధరావు అని అన్నారు. ఇటువంటి శక్తిని తనకు ప్రసాదించిన దేవునికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు మరింత ఆరోగ్యాన్ని శక్తిని ప్రసాదించి మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని కుటుంబ సభ్యులు కోరారు.

## కొండల్లో విత్తనాలు చల్లిన గ్రీన్ క్లైమేట్ బృందం

జగదాంబ, ఆగస్టు 7, ప్రభాతవార్త



ప్రకృతి వనరులు కాపాడేందుకు కొండల్లో విత్తనాలు చల్లినట్టు గ్రీన్‌క్లైమేట్ టీం మధురవాడ కొండల్లో విభిన్న రకాల విత్తనాలు చల్లారని, విశ్రాంత డిప్యూటీ తహశీల్దార్ తిరునగరిసాయి ప్రకాష్ పేర్కొన్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం విత్తనాలు చల్లే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలాకాలంగా ప్రతి సంవత్సరం స్నేహితుల దినోత్సవాన్ని కొండలమీద విత్తనాలు, విత్తన బంతులు చల్లడం ద్వారా అధినేత నిర్వహిస్తున్నామని, అదేవిధంగా ఈ ఏడాది కూడా విద్యార్థుల ద్వారా విత్తనాలు తరలించామన్నారు. విత్తనాలు చల్లడం జరిగిందన్నారు. ప్రధానంగా పక్షులు గూళ్ళు పెట్టుకునే, పక్షులకు ఆహారాన్ని ఇచ్చే చెట్ల విత్తనాలు చల్లామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 24 మంది విద్యార్థులు పాల్గొన్నారని ఆయన వివరించారు. ప్రకృతి వనరులు మన స్నేహితులు అని విద్యార్థులు నినదించారని ఆయన తెలిపారు.

## ఫిలడెల్ఫియా కన్వెన్షన్ సెంటర్ సందర్శించిన తానా బృందం

జగదాంబ, ఆగస్టు 7, ప్రభాతవార్త




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 23వ మహాసభల వేదిక ఫిలడెల్ఫియా నగరంలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్‌సెంటర్‌ను తానా నాయకత్వం, కమిటీ సభ్యులు సందర్శించారు. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి, మహాసభల సమన్వయకర్త రవి నాయకత్వంలోని తానా బృందం కన్వెన్షన్‌సెంటర్ ్రతినిధులు రస్సెల్‌కైస్, ఆంథోనీ నెలసణ్‌తో సంప్రదింపులు జరిపారు. ఈ సమావేశం అనంతరం మహాసభలు జరిగే కనెవ్షణ్ సెంటర్‌ను తానా నాయకులు సందర్శించారు. కన్వెన్షన్‌సెంటర్లో ఉన్న సదుపాయాలు, సౌకర్యాలను అడిగి తెల్సుకున్నారు. అమెరికా తూర్పుతీరంలో (ఈస్ట్‌కోస్ట్)లో అన్ని సౌకర్యాలతో అందరికీ అందుబాటులో ఉన్న పన్సిల్వేనియా కన్వెనషన్‌సెంట్‌లో జూలై 7 నుంచి 9 వరకు నిర్వహించే 23వ తానా మహాసభలను తానా నాయకత్వం, స్థానిక తెలుగు ్రజలు, దాతల హకారంతో అంగరంగ వైభవంగా నిర్వమించడానికి ప్రణాళికాబద్దంగా ముందుకు తెళ్తున్నామని తతానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి వెల్లడించారు. తానా మహాసభల కో ఆర్డినేటర్ పొట్లూరిరవి పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో ఉన్న ఏర్పాట్లను తానా నాయకుల బృందానికి వివరించారు. కార్యక్రమానికి హాజరైన తానా ప్రతినిధులకు తానా మిడ్ అట్లాంటిక్‌రాజినల్ కో ఆర్డినేటర్ సునీల కోగంటి ధన్యవాదాలు తెలిపారు. తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్, తానా బోర్డు ఆఫ్ డైరెక్టర్లు శ్రీనివాసరావు, లక్ష్మి దేవినేని, జనార్ధన్ నిమ్మలపూడి తానా కమ్యూనిటీ సర్వీస్‌కో ఆర్డినేటర్ రాజాకసుకుర్తి, తానా ఫౌండేషన్ ట్రస్టీ్టలు‌ాటి,శ్రీనివాస్ ఒరుగంటి, తానా న్యూజెర్సీ రీజినల్ కో ఆర్డినేటర్ వంశీరెడ్డి, టిటిఎ ఉపాధ్యక్షులు, సరేష్‌రెడ్డి వెంకన్నగారి, తానా నాయకులు హరీష్‌కోయ, రవిమందలపు, సతీష్‌తుమ్మల, శ్రీఅట్లూరి, శ్రీచౌదరిన, స్వాతి అట్లూరి రాహుల్‌ఎర్రా, హరిమోటుపల్లి, వెంకట్ చిమ్మిలి, శశిధర్‌జాస్తి, లక్ష్మిఅద్దంకి, శ్రీలక్ష్మి కులకర్ణి, వెంకట్‌సింగు, వెంకట్ ధనియాల,శ్రీనివాస్, భరతవరపు, శ్రీనివాస్ కాశీమహంతు, హరనాథ్, దొడ్డపనేని నాయుడు మోటుపల్లి, గుంటూరు మాజీ జడ్పీచెర్మన్ పాతూరి నాగభూషణం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేస్తం సేవలు అభినందనీయం

### అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు ఆర్‌విఎస్ఎన్ మూర్తి

ఆరిలోవ, ఆగస్టు 7, ప్రభాతవార్త



గత ఐదేళ్లగా నేస్తం అసోసియేషన్ సభ్యులు చేస్తున్న రక్తదాన శిబిరాలు అందరికి ఆదర్శంగా నిలుస్తుందని, యువత ఆదర్శ భావాలతో ఇలాంటి సేవ కార్యక్ర మాలు చేయడం అభినంద నీయని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు ఆర్‌విఎస్ఎన్ మూర్తి అన్నారు. ఈమేరకు ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్థానిక 9వ వార్డు హనుమంతవాక సంజీవిని క్లినిక్ వద్ద నేస్తం అసోసియేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఏసీపీ మూర్తితో కలిసి



ఆరిలోవ సీ.ఐ. ఇమ్మాన్యుయేల్ రాజు హాజరై ఆయన చేతుల మీదుగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 50 మందికి పైగా రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం సభ్యులు సేవలను గుర్తించి లయన్స్ క్లబ్ బ్లడ్ బ్యాంక్ సీఈఓ డా॥ దుర్గాప్రసాద్ మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ సభ్యులు ఎల్. చిరంజీవి, కోడిబోయిన అప్పలరాజు, కోడిబోయిన బంగార్రాజు, బోని శ్రీనివాసరావు, వై. గణేష్, ఎస్.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మధురవాడలో లక్ష్మి సిరామిక్స్ షోరూం ప్రారంభం



అల్లిపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త

విశాఖ నగరంలో మధురవాడ ప్రాంతం ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతోందని లక్ష్మి సిరామిక్స్ పేరుతో టైల్స్ వ్యాపార షో రూమ్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందని ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ పైడా కృష్ణప్రసాద్ అన్నారు. మధురవాడ ఉజ్వల హాస్పిటల్ పక్కనే నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మి సిరామిక్స్ షోరూంను ఆదివారం పైడా కృష్ణ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ నేపధ్యంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణాలు, వ్యాపార రంగంల ఎంతో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఇక్కడ అనుముల రామకృష్ణ ఐదవ బ్రాంచ్ లక్ష్మి సిరామిక్స్ షోరూంను స్థాపించడం ఆనందంగా ఉందన్నారరు. టైల్స్, వానిటరీ వేర్ అత్యాధునిక మోడళ్లుతో ఉన్నాయిని ఇక్కడ పరిసర ప్రాంత ప్రజలు వీటిని కొనుగోలు చేసి సి సపోర్ట్ చేయాలని కోరారు. షోరూం వ్యవస్థాపకులు అనుముల రామకృష్ణారావు మాట్లాడుతూ టైల్స్ వ్యాపారం చేస్తూ కస్టమర్ల విశ్వాసం చురగొన్నాం అన్నారు. ఏపీతో పాటు గుజరాత్ నుంచి అత్యాధునిక డిజైన్‌లతో కూడిన టైల్స్ శానిటరీ వేర్ తమ షోరూంలో ఉన్నాయి అన్నారు. ఫ్లోర్ టైల్స్, ఇండోర్, ఔట్‌డోర్, బాల్కనీ, పార్కింగ్, వాకింగ్ టైల్స్, గార్డెన్ టైల్స్ అత్యాధునిక హంగులతో కూడిన టైల్స్ అండ్ శానిటరీ వేరు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో క్రిడాయ్ చైర్మన్ బయాన శ్రీనివాసరావు, విశాఖ పట్టణం టైల్స్ అండ్ శానిటరీ వేర్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీనివాసరావు, ఏపీ ఖజారియా డివిజన్ రీజనల్ మేనేజర్ ఉమా మహేష్, డి.చంద్రశేఖర్, లక్ష్మిసిరామిక్స్ సంస్థ పార్టనర్ ఫణికుమార్, ఇతర ప్రతినిధులు అనుముల లక్ష్మణరావు, కుమార్‌రాజా, తులసి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## శిష్టకరణం వివాహ సంచిక ఆవిష్కరణ



అల్లిపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త

ఆల్ ఇండియా శిష్టకరణం మ్యారేజ్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, విశాఖ శిష్టకరణం సేవా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో శిష్టకరణ వివాహ పరిచయ సంచిక ఆవిష్కరించారు. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన శిష్టకరణం కులస్తుల ప్రత్యేక వివాహ పరిచయ వేదిక ఈ సందర్భంగా నిర్వహించారు. బలివాడ అప్పలనరసయ్య, హరిబాబు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక సంచిక ఆవిష్కరణకు ముఖ్యఅతిధులుగా డబ్బీరు వెంకట్రావు, సన్ మూర్తి, సిఏ డి గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రతులను పరిచయ కార్యక్రమానికి విచ్చేసిన వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రమా, సూర్యకుమార్, పావని, బాసురి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. సుమారు 500 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని తమ వివరాలను ప్రకటించారు.

## గౌరీ సేవా సంఘం నేతృత్వంలో చదరంగం పోటీలు

అల్లిపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త



నగరంలోని గౌరీ సేవా సంఘం నేతృత్వంలో వెంకటేశ్వరమెట్ట వద్ద గల శ్రీ వెంకటగౌరీ శంకర గ్రంధాలయంలో చదరంగం పోటీలు ఆదివారం జరిగాయి. 75 సంవత్సరాల ఆజాద్ అమృత్సోవం వేడుకలు, గ్రంధాలయం స్థాపించి 75 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా తొలిసారిగా జిల్లాస్థాయి చెస్ పోటీలను నిర్వహిస్తున్నట్టు గౌరీ సేవాసంఘం అధ్యక్ష కార్యదర్శులు బీసెట్టి శ్రీనివాసరావు, శరగడం మోహన్ తెలిపారు. జిల్లా స్థాయిలో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని, సుమారు 500 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. చెస్ పోటీలకు సహాయ సహకారాలు అందించిన విశాఖ జిల్లా చెస్ అసోసియేషన్‌కు, చెస్ పోటీలకు దాతగా ముందుకు వచ్చిన బుద్ధ సన్యాసిరావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 13న స్థానిక మహిళలకు ముగ్గుల పోటీలు, 14న జూనియర్ సీనియర్ రన్నింగ్, ఇతర ఆటలు పోటీలను నిర్వహిస్తామని వెల్లడించారు. ఆగస్టు 15న డ్రాయింగ్, సింగింగ్, వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు అదేరోజు బహుమతులను ముఖ్యఅతిధుల చేతుల మీదుగా అందజేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరీ సేవా సంఘం ఉపాధ్యక్షులు పొలమరశెట్టి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ కె ఆదినారాయణ, కోశాధికారి కె త్రినాధ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుక్కెడు తాగునీరు కరువాయె.. కాలిబాట లేకపోయే..!

### మోకాళ్లపై నిల్చుని నిరసన తెలిపిన జాజులబంద గిరిజనులు



కొయ్యూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త



దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లు గడుస్తున్నా, తమ గ్రామానికింకా స్వాతంత్ర్యం రాలేదని, గుక్కెడు తాగునీరు కరువైందని, కనీసకాలిబాట లేకపోయిందంటూ మండలంలోని మూలపేట పంచాయితీ శివారు జాజులబంద గ్రామ గిరిజన మహిళలు విచారం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 170 మంది వరకు జనాభా ఉన్న ఈ గ్రామంలో ఇప్పటికీ ఎటువంటి తాగునీటి సౌకర్యం లేక కిలోమీటర్ల దూరంమేర మహిళలంతా నడుచుకుంటూవెళ్లి ఊటగెడ్డల నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు. ఈ ఊటగెడ్డల్లో నీరుతాగడం వలన గ్రామంలో అనేకమంది అనారోగ్యపాలవుతున్నా తప్పక తాగుతున్నామని గ్రామస్థులు తెలిపారు. రోడ్డుపాయింట్‌కు రావడానికి రోడ్డులేక కాలిబాటపైనే ఆధారపడుతూ, అనారోగ్యంతో ఉన్నవారిని ఆసుపత్రికి తరలించడానికి డోలీమోతలపైనే ఆధారపడు తున్నారు. ఎన్నోసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు తమ గోడు వినిపించినా ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన చెందిన గ్రామ మహిళలు ఆదివారం ఖాళీబిందెలతో మోకాళ్లప్రదర్శన చేసి నిరసన వ్యక్తం చేశారు. జిల్లాకలెక్టర్, పాడేరు ఐటిడిఎపిఓ తమ గోడును విని తమకు తాగునీరు, రోడ్డు సౌకర్యాలు అందించాలని చేతులెత్తి మొక్కుతున్నారు.

## చిన్నారుల మృతి బాధితులకు జాతీయ గిరిజన సంఘం ఉపాధ్యక్షుడి పరామర్శ

పెదబయలు, ఆగస్టు 7 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం రూఢకోట గ్రామ కేంద్రంలో రెండేళ్లుగా సున్నా నుండి 4 ఏళ్ల లోపు చిన్నారులు అంతు చిక్కని వ్యాధులు సోకి మృతి చెందుతుండటంతో జాతీయ గిరిజన సంఘము, అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రతినిధులు ఆదివారం రూఢకోట కేంద్రంలో పాడేరు పెదబయలు విలేకరుల బృందం ఇంటింటికి వెళ్లి బాధిత కుటుంబాలను ఓదార్చారు. అనంతరం వారు మాట్లాడుతూ 2018 నుండి 2022 వరకు 22 మంది చిన్నారులు మృతి చెందినట్లు తెలిపారు. చిన్నారుల మృతిపట్ల రాష్ట్ర గవర్నరు దృష్టికి రాష్ట్ర గిరిజన సంఘం తీసుకెళ్లగా స్పందించిన గవర్నరు తక్షణమే పాడేరు ఐటిడిపి ప్రాజెక్ట్ అధికారిని, విశాఖపట్నం కెజిహెచ్ వైద్యాధికారులను, పాడేరు జిల్లా అధికారులను ఆదేశించగా హడావుడిగా పర్యటించి మృతికి కారణాలను నేటికీ కూడా వెల్లడించక పోవడంతో గ్రామస్తులు భయందోళనకు గురవుతున్నారన్నారు. ఒక్కొక్క ఇంటికి ముగ్గురేసి చిన్నారుల 11 కుటుంబాల నుండి మృతి చెందినట్లు బాధితులు కిముడు సింహాద్రి వ్యవసాయ దారుడు కొర్ర రామలింగం గిరిజన సంఘానికి ఫిర్యాదు చేశారు. జాతీయ గిరిజన సంఘం ఉపాధ్యక్షుడు పి.అప్పలనర్స మాట్లాడుతూ రెండేళ్లలో ముక్కుపచ్చలారని చిన్నారులు మృతి చెందుతుంటే ప్రభుత్వ యంత్రాంగానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. చిన్నారుల మృతి ప్రభుత్వ హత్యగా భావించవలసి వస్తుందన్నారు. చిన్నారులు మృతి చెందు టుండటంతో గ్రామంలో గల కుటుంబాలు ముంచింగిపుట్టు, హుకుంపేట విశాఖపట్నం పాడేరు వలసవెళ్లారని అన్నారు. రూఢకోట పీహెచ్‌సీ 24 గంటల ఆసుపత్రని ఇద్దరు వైద్యులకు ఒక్కరు కూడ విధులలో ఉండడం లేదని ఆసుపత్రి మొత్తం గందరగోళంగా ఉందని దీనికి ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమని కానీ ప్రతీ నెలా జీతాలుఎలా మంజూరవుతున్నాయో అర్థం కావడం లేదన్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై ఉన్నత న్యాయస్థానానికి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. చిన్నారులు మృతి చెందుతుంటే గ్రామాలు ఖాళీ అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక వైద్యాధికారులను, నిపుణులను పంపించి వాస్తవాలను బహిర్గతం చేయాలనీ రూఢకోట ప్రజల భయాలను పోగొట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రూఢకోటలో కొన్నాళ్ళ పాటు ప్రత్యేక వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి మహిళలు, గర్భవతులు, బాలింతలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్ము పృద్విరాజ్ మాజీ అధ్యక్షులు బోండా సన్నిబాబు మండల కేమిటి నాయకులు బుజ్జిబాబు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం చేయాలి : మాజీ మంత్రి కిడారి

పెదబయలు, ఆగస్టు 7 ప్రభాతవార్త



అరకు నియోజకవర్గం పెదబయలు మండలం మారుమూల కుంతుర్ల పంచాయితీ పరిధిలో గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సుమారు 16 గ్రామ ప్రజలతో కలిసి బంగ్రోతుపుట్టు నుండి కుంతుర్ల వరకు ప్రజలతో కలిసి భారీ వర్షంలో వెంటనే రోడ్డు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నాను నిర్వహించారు. అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ బంగ్రోతుపుట్టు నుండి కుంతుర్ల వరకు తెలుగుదేశం పార్టీ హయాంలో రోడ్డు, బ్రిడ్జిని మంజూరు చేశారని కొంత వరకు రోడ్డు నిర్మాణం చేసి ఆపేశారని అలాగే స్కూల్, పంచాయితీ భవనం, మంచినీటి సౌకర్యం త్రీఫేస్ విద్యుత్తు లైన్ కల్పించాలని కనీసం మౌళిక సదుపాయాలు కల్పించలేని పరిస్థితిలో రాష్ట్ర వైసిపి ప్రభుత్వం ఉందని, మారుమూల గిరిజన ప్రాంతంలో రోడ్డులేక గిరిజనులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ప్రజలను గాల్లో వదిలేశారని వెంటనే సమస్యలను పరిష్కరించాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ సీనియర్ నాయకులు తైసబు త్రినాథ్, మండల జనరల్ సెక్రటరి కొర్ర నాగేశ్వరరావు, బాకురు సర్పంచ్ బాకురు వెంకటరమణ రాజు, అరకు పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షుడు కూడ భూషణం రావు, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి కుంతుర్ల మాజీ ఎంపీటీసీ అప్పారావు, మాజీ వార్డు మెంబర్ రామచంద్రుడు, కుంతుర్ల మణి కుమారీ, అనిల్, సూరిబాబు, మూర్తి టీడిపి సీనియర్ నాయకులు బత్తిరి రామారావు, కిముడు తిరుపతిరావు, తాంగుల మహేష్, బాలకృష్ణ, త్రినాథ్, మురళి ఐటీడిపి కో-కన్వీనర్ శివసాగర్ తదితరులు టీడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంచినీటి సదుపాయం కల్పించాలి : బీజేపీ

పెదబయలు, ఆగస్టు 7 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండల కుంతురాల పంచాయితీలోని 28 గ్రామాలకు తారు రోడ్డు, విద్యుత్, మంచి నీటి సదుపాయల కల్పించాలని భట్రోపుట్టు గ్రామ నుండి కుంతురాల గ్రామం వరకు 600 మంది చేసిన ర్యాలీకి బీజేపీ పార్టీ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వర రావు, రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు, ఎఎస్సార్ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, జిల్లా ఉపాధ్యక్షులు శరభ వేమనబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్రరావు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య, మండల అధ్యక్షులు సింహాచలం, మండల నాయకులు రాంబాబు, నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూర్యనారాయణ ఉద్యమ స్ఫూర్తి కొనసాగిస్తాం : సిఐటియు

అరకులోయ, ఆగస్టు 7 ప్రభాతవార్త



గిరిజన ప్రాంతంలో ఎర్రజెండా ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన ఎం.సూర్యనారాయణ వర్ధంతి సందర్భంగా సిఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం గిరిజన సంఘం కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి ఘన నివాళి అర్పించడం జరిగిందని తెలిపారు. గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర, సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పి.బాలదేవ్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో గిరిజన హక్కులు, చట్టాలు అమలు చేయాలని, ఆదివాసుల బాగుండాలని, బాక్సైట్, చైనాక్లే వంటి పోరాటాల్లో కీలకపాత్ర పోషించారని, కాఫీ కార్మికులు, అంగన్వాడీ, ఆశ, మిడ్డే మిల్స్, అసంఘటిత కార్మికుల పోరాటంలో సూర్యనారాయణ కృషి మారువలేనిదని ఆదివాసీ హక్కులకోసం, కార్మిక చట్టాల కోసం పోరాటం కొనసాగిస్తామని అన్నారు. యూటీఫ్ జిల్లా కార్యదర్శి వి.మహేశ్వర రావు గిరిజన సంఘం మండల కార్యదర్శి పి.రామన్న, రామారావు, హరి, సద్దు పాల్గొన్నారు.

## జీకేవీధి ప్రధాన రహదారిపై నేలకొరిగిన భారీ వృక్షం

### సీఐ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వృక్షాన్ని తొలగించిన సిబ్బంది

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 7 ప్రభాతవార్త





మండలంలో జీకేవీధి ప్రధాన రహదారిలో కురు స్తున్న భారీ వర్షాలకు ఆదివారం ఉదయం భారీ వృక్షం రోడ్డుకు అడ్డంగా కూలిపోయింది. వివరా ల్లోకి వెళితే చింతపల్లి నుండి జీకే వీధి వయా దారకొండ సీలేరు ప్రధాన రహదారిలో ఏకధాటి గా కురుస్తున్న వర్షాలకు భారీ వృక్షం రహదారికి అడ్డంగా కూలి పోయింది. సుమారు 4 గంటల పాటు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో వాహనాలు ఎక్కడి కక్కడే నిలిచిపోయాయి. స్థానికుల సమాచారం మేరకు జీకేవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ హుటాహుటిన సిబ్బందితో అక్కడికి చేరుకుని సంబంధిత ఆర్ అండ్ బి అధికారులకు సమాచారాన్ని చేరవేసి, ఎర్రవరం గ్రామంలో ఉన్న ముగ్గురు కార్పెంటర్లను రప్పించి కటింగ్ మిషన్ సహాయంతో సుమారు మూడు గంటల పాటు శ్రమించి ఆ వృక్షాన్ని రోడ్డుకు ఇరువైపులా జెసిబి సహాయంతో నెట్టడం జరిగింది. ఆ తర్వాత రోడ్డు క్లియర్ కావ డంతో వాహన రాకపోకలు యధావిధిగా కొన సాగాయి. ప్రయాణీకులకు అంతరాయం ఏర్పడకుండా చాకచక్యంగా వృక్షాన్ని తొలగించే కార్యక్రమం చేపట్టిన సీఐ అశోక్ కుమార్‌ని, సిబ్బందిని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి హెడ్ కానిస్టేబుల్స్ వాసుబాబు, గంగారం, కానిస్టేబుల్ శ్రీధర్, స్థానిక విఆర్వో రామారావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆర్ఐఎన్ఎల్ ఉన్నతాధికారికి ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు

విశాఖపట్నం, ఆగస్టు 7 ప్రభాతవార్త



పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పిఆర్ఎస్ఐ), హైదరాబాద్ చాప్టర్ సివిఎన్ పబ్లిక్ రిలేషన్స్ ఫౌండేషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో జరిగిన 15 పబ్లిక్ రిలేషన్స్ ఎడ్యుకేషన్ డే ఉత్సవాల్లో విశాఖ ఉక్కు కర్మాగారం జీఎం (కార్పొరేట్ కమ్యూనికేషన్స్) ఇన్‌చార్జ్ అండ్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ విభాగం అధిపతి ఆర్‌పి శర్మకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి ప్రతిష్టాత్మకమైన జాతీయ అవార్డు డాక్టర్ సివిఎన్ పిఆర్ఎస్ఐ బెస్ట్ పిఆర్ మేనేజర్ ఆఫ్ ది ఇయర్-2022 జాతీయ అవార్డును అందజేశారు. తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ సమాచార కమిషనర్ కట్టా శేఖర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ఎమ్మెల్సీ సయ్యద్ అనిముల్ హసన్ జాఫ్రీ, వై.బాబ్జీ, సెక్రటరీ జనరల్, పిఆర్ఎస్ఐ సి.రమాదేవి, సివిఎన్ పిఆర్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, యుఎస్ శర్మ, జాతీయ ఉపాధ్యక్షులు (దక్షిణం), పిఆర్ఎస్ఐ డా.పి.వేణుగోపాల్ రెడ్డి, పిఆర్ఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్, అనేక మంది పబ్లిక్ రిలేషన్స్ ప్రొఫెషనల్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ అవార్డు డా.సివిఎన్ పిఆర్ఎస్ఐ బెస్ట్ పబ్లిక్ రిలేషన్స్ మేనేజర్ ఆఫ్ ది ఇయర్ 1994లో సివిఎన్ పిఆర్ ఫౌండేషన్ ద్వారా స్థాపించబడిందని ఈ అవార్డును 2019 వరకు రాష్ట్ర స్థాయిలో అందించారన్నారు. 2021 నుండి పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ద్వారా దేశం నలుమూలల నుండి అవార్డు కోసం నామినేషన్‌లను జాతీయ స్థాయి అవార్డు కొరకు అప్లికేషన్స్ ఆహ్వానిస్తున్నారన్నారు. పబ్లిక్ రిలేషన్స్ రంగంలో దిగ్గజం, ఐ అండ్ పిఆర్ విభాగం మాజీ డైరెక్టర్, ఏపీ ప్రభుత్వం పిఆర్ వాయిస్ వ్యవస్థాపక సంపాదకుడు డా.సి.వి.నరసింహారెడ్డి జ్ఞాపకార్థం పిఆర్ఎస్ఐ ద్వారా ఈ అవార్డును ప్రతి ఏటా అందచేస్తున్నారన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం, దాని వాటాదారుల మధ్య ముఖ్యమైన లింక్ అయిన కార్పొరేట్ కమ్యూనికేషన్ హెడ్‌గా తన ప్రభావవంతమైన, డైనమిక్, ప్రో-యాక్టివ్ విధానాన్ని గుర్తించి 2022 సంవత్సరపు ఉత్తమ పబ్లిక్ రిలేషన్స్ మేనేజర్‌గా ఆర్‌పి శర్మ ఎంపికయ్యారు. కార్పొరేట్ కమ్యూనికేషన్స్, ఆర్ఐఎన్ఎల్ అధిపతిగా, ఆర్‌పి శర్మ విశాఖ ఉక్కు కర్మాగారం కార్పొరేట్ ఇమేజ్ బిల్డింగ్, బ్రాండ్ ఇమేజ్‌ని మెరుగుపరచడం, అంతర్గత, బాహ్య పబ్లిక్, మీడియా సంబంధాలు, క్రైసిస్ మేనేజ్‌మెంట్‌తో కమ్యూనికేషన్‌లను బలోపేతం చేయడంలో గణనీయంగా పాల్గొన్నారు. ప్రత్యేక శ్రద్ధతో, ఆర్‌పి శర్మ, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, దాని గనులు, మార్కెటింగ్ కార్యాలయాలలో కూడా కరోనా వైరస్ నివారణ కోసం వివిధ కమ్యూనికేషన్ ప్రచారాలను సమన్వయం చేశారు.ఈ ప్రత్యేక కృషికి గుర్తింపుగా ఈ జాతీయ అవార్డును నేడు అందచేశారని తెలిపారు.

## చేపల మార్కెట్లో మున్సిపల్ అధికారుల తనిఖీలు

నర్సీపట్నం, ఆగస్టు 7 ప్రభాతవార్త



మున్సిపాలిటీలో ఆదివారం ఉదయం చేపల విక్రయ దుకాణాలపై మున్సిపల్ శానిటరీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మార్కెట్లో కుళ్ళిన చేపలు అమ్ముతున్నారని స్థానికులు సమాచారం మేరకు ప్రతి చేపల దుకాణం దగ్గరికి వెళ్లి పరిశీలించి కుళ్ళిన చేపల అమ్మకాలను అరికట్టారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు మాట్లాడుతూ తిరిగి అమ్మకాలు పునరావృత్తమైతే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్లాస్టిక్ కవర్ల విని యోగం ఉండకూడదని వ్యాపారులకు ఆదేశాలు జారీ చేశారు.

## కౌన్సిలర్‌కు స్థానికుల అభినందనలు

నర్సీపట్నం, ఆగస్టు 7 ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ 15వ వార్డు కొటవురట్ల రోడ్డు నుంచి చికెన్ షాప్ పక్కనున్న రోడ్డు అధ్వానంగా ఉందని స్థానికులు కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లి దొరకు తెలియజేయడంతో వెంటనే స్పందించి వెళ్లి రోడ్డును పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌ను సంప్రదించి తన సొంత డబ్బులతో మట్టి రోడ్డు వేయించడం జరిగిందని తెలిపారు. స్థానికులు మట్టి రోడ్డు వేయడంతో కౌన్సిలర్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొరతో పాటు ఆయన పిఎ మురళి, పలువురు పాల్గొన్నారు.

## స్పందనకు వందనం

### వార్తా పత్రికతో స్పందించి రేషన్ సరుకులు పంపిణీ చేసిన సేల్స్‌మెన్

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 7 ప్రభాతవార్త




జీకే వీధి మండలం కేంద్రంలో నిన్నటి రోజున ప్రచురితమైన మూతపడి ఉన్న జిసిసి డిపోకు స్పందించి సేల్స్ మెన్ విజయ్ కుమార్ ఆదివారం ఉదయం నుండి ఉచిత రేషన్ బియ్యం, సరుకులను పంపిణీ చేయడం జరిగింది. మిషనరీ సాంకేతిక సమస్యతో ఇన్ని రోజులు ఉచిత రేషన్ బియ్యం సరఫరా చేయలేదని నేటి నుంచి యధావిధిగా ఉచిత బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని వివరణ ఇచ్చారు. ఈ ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమంలో స్థానిక విఆర్ఓ రామారావు పాల్గొన్నారు.

## జిఓ నెంబర్ 3 అమలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి: ముక్కలి మహేష్



గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 7 ప్రభాతవార్త

ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 3 అమలుకు చర్యలు తీసుకోవాలని, గిరిజన ప్రాంతాలలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని, అలాగే భాష వాలంటీర్లను పునరుద్ధరించి, ఆదివాసులకు 45 ఏళ్లకే వృద్ధాప్య వితంతు పించన్లను అందించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టి, ఆదివాసీల చట్టాలను చిత్తశుద్ధితో సక్రమంగా అమలు చేసి గిరిజనుల మనుగడకు సహాయ సహకారాలు అందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను టిడిపి మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్ కోరారు.

## నక్కపల్లిలో ఘనంగా స్నేహితుల దినోత్సవం

నక్కపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలో పలు గ్రామాలలో ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలు ఎంత ఘనంగా జరిగాయి. 1986-87 నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల టెన్త్ పూర్వ విద్యార్థుల బృందం ఈ మండలంలోని రాజయ్యపేట, ఉపమాక గ్రామంలో సమావేశమై స్నేహితుల దినోత్సవం వేడుకలు జరుపుకు న్నారు. ఒకరికొకరు ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, ఉల్లాసంగా ఉత్సాహంగా రాజయ్యపేట సరదాగా గడిపారు. పోలీస్, వైద్యశాఖ, పలు వృత్తి, వ్యాపారాలు, ఇతర రంగాల్లో స్థిరపడ్డ నాటి పూర్వ విద్యార్థులంతా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఇందులో సీకోలు కొండబాబు, కేడీఎన్ కే రాజు, యజ్జల తాతారావు, పాట్నూరి రాముడు, వైరాల అప్పారావు, యాసిన్ బాబా,యద్దు నర్సింహం, భాస్కరరావు, దవరసింగి రాంబాబు, నున్న శ్రీను, పొన్నాడ శ్రీను, పోలవరపు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## లాసెట్‌లో రాష్ట్రంలో 145 ర్యాంకు సాధించిన విద్యార్థి



గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 7 ప్రభాతవార్త

జీకే వీధి మండలం పెదవలస కేంద్రంలో 9వ వార్డుకు చెందిన దేశెట్టి రాంబాబు కుమారుడైన దేశెట్టి సంజయ్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించాడు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన లా సెట్ పరీక్షలకు హాజరై పరీక్ష రాసి రాష్ట్రంలో 145 ర్యాంకు సాధించి తన ప్రతిభను కనబరిచి సత్తాచాటాడు. చిన్నప్పటి నుంచి పేదరికంతో కష్టపడి విద్యను అభ్యసించిన తనకు అందుకు లా సెట్ ఫలితాలు మరింత దృఢత్వాన్ని నింపాయని, కష్టపడి చదివి పేద ప్రజలకు సేవ చేయాలని దృక్పథంతో ముందుకు సాగాలనే ఆలోచనతో ఉన్నానని సంజయ్ తెలిపారు. రాష్ట్రంలో 145 ర్యాంకు సాధించిన తనని తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## నిస్వార్ధ సేవతో సంతృప్తి లభ్యం

మాధవధార, ఆగస్టు 7 ప్రభాతవార్త



సమాజానికి చేతనైన రీతిలో నిస్వార్ధ సేవలను అందించటం వలన ఆత్మ సంతృప్తి కలగడంతో పాటు సంఘానికి మేలు చేకూరుతుందని సెవెన్ హిల్స్ హాస్పటల్ జనరల్ ఫిజీషియన్ డా.సిహెచ్ వరప్రసాద్ ప్రబోధించారు. తాటిచెట్లపాలెంలోని మాస్టర్ ఇ.కె సంస్కృతి సదన్‌లో ది వరల్డ్ టీచర్ ట్రస్టు (జగద్గురు పీఠం) సెవెన్ హిల్స్ హాస్పటల్స్ సంయుక్తంగా ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన పిమ్మట ఆయన మాట్లాడారు. వైద్యానికి పరమావధి సేవ చేయడమేనన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా వివిధ రంగాలద్వారా సేవలనందిస్తున్న జగద్గురుపీఠం వంటి ఆధ్యాత్మిక సంస్థలతో కలిసి సేవ చేయడానికి తామెప్పుడూ సిద్ధమేని డా.వరప్రసాద్ చెప్పారు. సామాన్య జనులకు సేవలనందించాలనే మాస్టర్ పార్వతీకుమార్‌కి కలిగిన సత్సంకల్పానికి నిదర్శనమే మాస్టర్ ఇ.కె సంస్కృతి సదన్ అని చింతలపాటి సత్యదేవ్ పేర్కొన్నారు. ఇ.ఎన్.టి. కన్సల్టెంట్ డా.డి.దిలీప్ మాట్లాడుతూ క్రమశిక్షణ, శ్రద్ధలతోఈ వైద్య శిబిరాన్ని నిర్వహించడం తమకు ఆనందం కలిగించిందన్నారు. ట్రస్ట్ కార్యదర్శి బి.ఆర్.కె.రాజు మాట్లాడుతూ 1995 నుండి ఈ ప్రాంతంలో జగద్గురుపీఠం ఉచిత విద్య, హోమియో వైద్యం ద్వారా సేవలను అందిస్తుందన్నారు. ట్రస్ట్ తరపున సంస్థ నిర్వాహక సభ్యులు చింతలపాటి సత్యదేవ్, బి.ఆర్.కె.రాజు డా.దిలీప్ దుంగల, డా.సిహెచ్. వరప్రసాద్‌లకు మాస్టర్ ఇ.కె కె.పార్వతీకుమార్ వ్రాసిన గ్రంథాలను బహుకరించారు. వైద్యశిబిరంలో 145 మంది పాల్గొనగా చెవి, ముక్కు, గొంతు, బిపి, హైట్, వెయిట్ సహా మధుమేహ రక్త పరీక్షలు నిర్వహించి తదుపరి వైద్యం కొరకు వైద్యులు పలు సలహాలను అందించారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఈ శిబిరంలో పాల్గొన్న వారిలో పదిమందికి ఉచితంగా శస్త్ర చికిత్సలు సెవెన్ హిల్స్‌లో చేయిస్తామని వైద్యులు తెలిపారు. విశేష స్పందన లభించిన వైద్యశిబిర నిర్వహణలో సెవెన్ హిల్స్ మార్కెటింగ్ మేనేజర్ మిందిలోకేష్ నేతృత్వంలో వైద్య బృందం పి.నాగేంద్ర, ఎం.సత్యవతి, బిదీశాదాస్, రాజేశ్వరి, జనకులం ఫౌండేషన్ ధర్మకర్త సిహెచ్. శ్రీనివాసరాజు, ఎ.ఎస్.రాజా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జగదీశ్, బి.రమణరావు, సిహెచ్.వంశీ కృష్ణవర్మ, బాలకృష్ణ గ్రామ వాలంటీర్లు పాల్గొని తమ సహకారమందించారు. మాస్టర్ ఇ.కె. సదన్‌లో నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాల ద్వారా మేలు పొందుతున్న ఈ ప్రాంతవాసులు మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని కోరుతున్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులైజేషన్ చేయాలి



పాడేరు, ఆగస్టు7, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులైజేషన్‌పై స్పందించాల్సిన అవసరం ఉందని, ఆదివాసులపై జగన్మోహన్ రెడ్డి చూపిస్తున్న ప్రేమ నిజమైనదే అయితే ఆదివాసి ప్రాంతంలోని కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌పై స్పందించాల్సిన అవసరం ఉందని, అప్పుడే ఆదివాసి దినోత్సవానికి సార్థకత ఉంటుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కాంట్రాక్టు ఉద్యోగుల ఫెడరేషన్ నాయకులు శెట్టి నాగరాజు కోరారు. ఆదివాసులను అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇస్తున్నా నేటి ప్రభుత్వం ఆదివాసి ప్రాంతంలో పుట్టి, ఆదివాసి ప్రాంతంలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఆదివాసి కాంట్రాక్టు ఉద్యోగులను నిర్లక్ష్యం చేయడం తగదని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీలో ఇచ్చిన హామీ మేరకు, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, మేనిఫెస్టో, నవరత్నాల్లో పొందుపరిచిన విధంగా కాంట్రాక్టు ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేసి ఇచ్చిన హామీని నెరవేర్చాలని పత్రికాముఖంగా సీఎంని కోరుతున్నామన్నారు. ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీల ద్వారా, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారా, ప్రభుత్వ శాంక్షన్ పోస్టుల్లో నియమితులై గత 20 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ప్రభుత్వం యొక్క పథకాలను ప్రజల వద్దకు క్షేత్రస్థాయిలో తీసుకెళ్తూ ఆదివాసి కాంట్రాక్టు ఉద్యోగులు పని చేస్తున్నారని, రెగ్యులర్ అవుతుందనే ఆశతో, అతి తక్కువ జీతాలు ఇస్తున్నప్పటికి వేరే ఉద్యోగాలకు పోకుండా అతి మారుమూల గ్రామాలకు రోడ్డు, రవాణా సౌకర్యం లేని గ్రామాలకు వెళ్లి గిరిజన ప్రజానీకానికి క్షేత్ర స్థాయిలో సేవలు అందిస్తున్నారని, కొన్ని వేల కుటుంబాలు ఈ ఉద్యోగులపై ఆధారపడి జీవిస్తున్నాయని, ప్రస్తుతం గిరిజన ప్రాంతంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో 70 శాతం మంది కాంట్రాక్టు ఉద్యోగుల విధులు నిర్వహిస్తున్నారని వీరందరికీ రెగ్యులర్ అవ్వడానికి అన్ని అర్హతలు ఉన్నాయని కావున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తక్షణమే స్పందించి అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రాంతంలోని కాంట్రాక్టు ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేస్తామని హామీ ఇవ్వాల్సి ఉందని, 20 సంవత్సరాలుగా ఉద్యోగుల రెగ్యులర్ కోసం ఎదురు చూస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల యొక్క ఆశలు నెరవేర్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వారి కుటుంబాల్లో వెలుగులు నింపాల్సి ఉందని, సంవత్సరాల కాలం పాటు, గిరిజన ప్రాంతంలో గిరిజనులకు సేవలందించి అకాల మరణం చెందిన కాంట్రాక్ట్ ఉద్యోగస్తుల కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకుంటూ, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఉపాధి కల్పించాలని, కాంట్రాక్టు ఉద్యోగులను ఆదుకోవాలని ఆయన కోరారు.

## జి.ఓ నెం.3 రిజర్వేషన్ పునరుద్ధరణపై సీఎం ప్రకటన చేయాలి

### రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాలు

పాడేరు, ఆగస్టు7, ప్రభాతవార్త




ఏజెన్సీ ఏరియాలో స్థానిక గిరిజనులకు నూరు శాతం రిజర్వేషన్ పునరుద్ధరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదివాసీ దినోత్సవం నాడు ప్రకటన చేయాలని గిరిజన సంఘం, గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో గిరిజన ప్రజా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.నర్సయ్య అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొమ్ము పృద్విరాజు రౌండేబుల్లో జి.ఓ నెం 3 రద్దుచేసి రెండున్నర ఏళ్లు అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టబద్ధత కల్పించకుండా గిరిజనులకు మోసం చేస్తున్నారని, గిరిజన సలహా మండలిలో తీర్మానం చేసినా రాష్ట్ర ప్రభుత్వం పరిగణనల్లోకి తీసుకోకపోవడం అన్యాయమని సుప్రీంకోర్టులో గిరిజన సంఘం దాఖలు చేసిన రివ్యూ పిటిషన్ విచారణ పెండింగ్లో వుండగా గిరిజనేతరులకు విద్యాశాఖ, ఇతర శాఖలో బదిలీలు ప్రమోషన్ చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని ఒకపక్క రివ్యూ పిటిషన్ దాఖలు చేసి మరోపక్క దొడ్డిదారిన గిరిజనేతరులకు ప్రమోషన్లు ఇవ్వడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి ఆదివాసీ దినోత్సవం నాడు జి.ఓ నెం.3 రిజర్వేషన్ పునరుద్ధరణకు ప్రకటన చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసిందని తెలిపారు. గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కూడా రాధాక్రిష్ణ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు ఇళ్ళు స్థలాలు ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు టిఏసి ఆమోదం లేకుండా సిఎంఓ ఆఫీస్ జారీచేసిన మెమోను తక్షణమే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నవరత్నాల్లో భాగంగా జగనన్న శాశ్వత గృహ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు జగనన్న గృహ శాశ్వత పథకం సమర్ధవంతంగా అమలు చేయడానికి గిరిజనేతరులకు కూడా సెంటున్నర స్థలాన్ని ఇళ్ళు స్థలం కేటాయించి నివాస ధృవపత్రం (ఎల్పిసి) జారీ చేయాలని ఎమ్మెల్యేలు కోరినట్లు ఉత్తర్వులో పేర్కొన్నారని ఇది సరికాదన్నారు. సిఐటియు జిల్లా కోశాధికారి ఎస్.నాగరాజు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన సలహా మండలి ఆమోదం లేకుండా గిరిజనేతరులకు ఇళ్ళు స్థలం కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం జారీచేసిన ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు ఇళ్ళ స్థలాలు కేటాయించి, ఎల్పిసి, పోడు పట్టాలను మంజూరు చేయాలని, గిరిజన హక్కులు, చట్టాలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే సిఎంఓ ఆఫీస్ జారీచేసిన మెమోను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం, గిరిజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్టిక సత్యనారాయణ, ఎస్ఎఫ్ఎస్ఐ జిల్లా కార్యదర్శి ప్రభుదాస్, చిన్నారావు, ఎఐవైఫ్ నాయకులు మువ్వల లక్ష్మణరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్. సుందరరావు, టిఎన్ఎస్ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేడే క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం 80వ వార్షికోత్సవం

**- క్విట్ ఇండియా ఉద్యమాన్ని ఆగస్టు క్రాంతి అనికూడా పిలుస్తారు**
**- ఈ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఆగస్టు 8న నిర్వహించుకుంటాం**
**- క్విట్‌ఇండియా ఉద్యమాన్ని ఒక ముఖ్యమైన ఉద్యమంగా చరిత్రకారులు పేర్కొంటారు**

మధురవాడ రూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త



క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం 80వ వార్షికోత్సవం సందర్భంగా దాని ప్రాముఖ్యతను తెలుసుకుందాం. దీనిని ఆగస్టు క్రాంతి అనికూడా పిలుస్తారు. ఈ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఆగస్టు 8న నిర్వహించుకుంటారు. ఈ ఉద్యమం స్వాతంత్ర్య పోరాటాలలో ఒక ముఖ్యమైన ఉద్యమంగా చరిత్రకారులు పేర్కొంటారు. ఈ ఉద్యమం ద్వారా ప్రజలు కూడా ఒక బాధ్యతను తీసుకుని స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొవడం చెప్పుకోదగ్గ విషయం. క్విట్ ఇండియా డే సందర్భంగా ఒక్కసారి ఈ ఉద్యమం గురించి తెలుసుకుందాం.

### క్విట్ ఇండియా ఉద్యమం ఎందుకు ప్రారంభమైంది :

ఏప్రిల్ 1942లో క్రిప్స్ మిషన్ విఫలమైంది. దీనితో నాలుగు నెలలోపు స్వేచ్ఛను సాధించాలనే పట్టుదల భారతీయులలో మొదలైంది. దీనితో స్వేచ్ఛకోసం భారత ప్రజలు మూడవ గొప్ప సామూహిక పోరాటాన్ని ప్రారంభించారు. దీనికి క్విట్ ఇండియా ఉద్యమంగా నామకరణం చేశారు. రెండవ ప్రపంచ యుద్ధంలో మహాత్మాగాంధీ 1942 ఆగస్టు 8న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బాంబే సమావేశంలో క్విట్ ఇండియా ఉద్యమం తీర్మానాన్ని ఆమోదించారు.

### క్విట్ ఇండియా తీర్మాణంలో ఏముంది:



క్విట్ ఇండియా తీర్మానంలో భారతదేశంలో బ్రిటిష్ పాలనను వెంటనే ముగించాలని, ఈ ఉద్యమం భారతదేశం కొరకు స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం విజయానికి అత్యవసరమని తీర్మానించారు. దీనికోసం ఐక్యరాజ్య సమితి దేశాలు ఫాసిస్ట్ జర్మనీ, ఇటలీ జపాన్‌లు భారతదేశం నుంచి బ్రిటిష్ అధికారాన్ని ఉపసంహరించుకోవాలని ఒక తీర్మానం చేస్తూ పిలుపునిచ్చాయి. స్వేచ్ఛగా ఒకసారి ఫిసిస్టు సామ్రాజ్యవాద దురాక్రమణకు వ్యతిరేకంగా పోరాడుతున్న దేశాల పక్షాన భారతదేశం తన వనరుతో యుద్ధంలో పాల్గొంటుంది.

### క్విట్ ఇండియా ఉద్యమ తీర్మాణం:

దేశం స్వాతంత్ర్యంకోసం సాధ్యమైనంత విస్తృతమైన స్థాయిలో అహింసామార్గాల ద్వారా సామూహిక పోరాటం ప్రారంభించడానికి ఈ తీర్మానం ఆమోదం తెలిపింది. తీర్మానం ఆమోదించిన తర్వాత గాంధీ తన ప్రసంగంలో ఇలా అన్నారు. ఒక మంత్రం ఉంది. నేను మీకు ఇచ్చే చిన్న ఉపదేశమది. దానిని మీ హృదయంలో ముద్రించండి. మీ ప్రతిశ్వాస దానికి వ్యక్తీకరణను ఇవ్వనివ్వండి. దానిని నిత్యం స్మరించుకోండి. లేకపోతే అది నిర్జీవమైపోయి, దాని మహిమ పోతోంది. మీరు అవిధంగా చేయడంవలన స్వాతంత్ర్య సముపార్జన ప్రయత్నంలో మేము స్వేచ్ఛగా పోరాడగలము, విజయాన్ని సాధించగలము. మీరు స్మరించకపోతే మేము విఫలమైతాము, చనిపోతాం. దీనితో ప్రతిఒక్కరు క్విట్ ఇండియా ఉద్యమ మంత్రాన్ని నిత్యం స్మరించుకుంటూ క్విట్ ఇండియా డు అర్ డై అనే నినాదాలతో భారతదేశాన్ని ఒక్కసారిగా నింపివేసారు. అవే భారతదేశ ప్రజల యుద్ధ కేకలు అయ్యాయి. 1942 ఆగస్టు 8 తెల్లవారుజామున కాంగ్రెస్ నాయకులలో ఎక్కువమందిని అరెస్టుచేశారు. వారిని దేశంలోని వివిధ ప్రాంతాల్లోని జైళ్ళలో ఉంచారు. కాంగ్రెస్ నిషేధించబడింది. దేశంలోని ప్రతిప్రాంతంలో హర్తాళ్‌లు, ఊరేగింపులు జరిగాయి. ప్రభుత్వం ఉగ్రవాద పాలనను వదులుకుంది దేశవ్యాప్తంగా కాల్పులు, లాఠీ ఆరోపణలు అరెస్టులు జరిగాయి. వారి కోపంలో ఉన్న ప్రజలు కూడా హింసాత్మక కార్యకలాపాలుకు పాల్పడ్డారు. ప్రజలు ప్రభుత్వ అస్తులపై దాడి చేశారు. రైల్వేలైన్లు దెబ్బతిన్నాయి. పోస్టులు టెలిగ్రాఫ్ సేవలకు అంతరాయం కలిగించారు. చాలాచోట్ల పోలీసులతో ఘర్షణలు జరిగాయి. ఉద్యమం గురించి వార్తల ప్రచురణపై ప్రభుత్వం ఆంక్షలు విధించింది. చాలా వార్తాపత్రికలు ఆంక్షలకు లొంగకుండా మూపివేయాలని నిర్ణయించుకున్నాయి. 1942 చివరినాటికి సుమారు 60వేల మంది జైలుపాలయ్యారు. వందలాదిమంది మరణించారు. చంపబడినవారిలో చాలామంది చిన్నపిల్లలు, వృద్ధమహిళలు ఉన్నారు. బెంగాల్‌లోని తమ్లుక్‌లో, అస్సాంలోని గోహపూర్‌లోని 73 ఏళ్ళ మాతంగస్ హజా, బీహార్‌లోని పాట్నాలోని 13ఏళ్ళ కనక్షతాబారువా ఊరేగింపులో పాల్గొంటున్న సమయంలో ఏడుగురు యువ విద్యార్థులు, వందలాదిమంది కాల్చి చంపబడ్డారు.

### క్విట్ ఇండియా ఉద్యమంతో ఏకమైన ఇండియా:

క్విట్ ఇండియా ఉద్యమం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకంచేసింది అనడంలో అతిశయోక్తిలేదు. 1944 నాటికి చాలా ప్రదర్శనలు అణచివేయబడినప్పటికీ, గాంధీజీ 1944లో జైలు నుంచి విడుదలైన తర్వాత అతను నిరసనను కొనసాగించాడు. 21 రోజుల ఉపవాసానికి వెళ్లాడు. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసేనాటికి ప్రపంచంలో బ్రిటిష్ స్థానం ఒక్కసారిగా మారిపోయింది. స్వాతంత్ర్య డిమాండ్లను విస్మరించలేము.

# విశాఖలో డ్రగ్స్ కిక్కు..!!

7వ పేజీ తరువాయి

వై.గోవిందరావు, ఈస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ హర్షిత చంద్ర, ఫోర్త్ టౌన్ సిఐ ఎస్.సాయి, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### పిల్లలపై తల్లిదండ్రులుగా నిఘా ఉండాలి : సీపీ శ్రీకాంత్

కళాశాలలు, ఉన్నత పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులపై తల్లిదండ్రులు నిఘా ఉండాలని సీపీ శ్రీకాంత్ సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను సేవిస్తున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే కౌన్సెలింగ్ ద్వారా వారిని సాధారణ స్థితికి తీసుకు రావచ్చన్నారు. చాలామంది తెలియక ఈ ఉచ్చులో పడిపోతున్నారని, ఈ కేసుల్లో అరెస్ట్ అయితే ఏడేళ్ల దాటి కఠిన జైలు శిక్ష ఉంటుందని, ఫలితంగా భవిష్యత్తు అంధకారం అవుతుందని హెచ్చరించారు. గత రెండేళ్లుగా వీటిపై స్పెషల్ డ్రైవ్ చేస్తున్నామని, దిగువ తరగతి వారు గంజాయికి బానిసైతే, మధ్య, ఉన్నత తరగతికి చెందినవారు డ్రగ్స్‌కి బానిసవుతున్నారని వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# భారతదేశంలో ఆదివాసులకు స్వయంపాలన ప్రకటన చేయాలి

**దండకారణ్య రాష్ట్ర అధ్యక్షులు మాణిక్యం**



పాడేరు, ఆగస్టు 7 ప్రభాతవార్త

ప్రభుత్వాలు భారత దేశంలోని ఉన్నా ఆదివాసీలకు స్వయం పాలన ప్రకటను విడుదల చేయాలని దండకారణ్య రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మాణిక్యం డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని విద్యార్థి విద్యార్థులతో భారీ ర్యాలీ కార్యక్రమం చేసి ఆదివాసీల హక్కులు చట్టాలు నూరుశాతం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న ఆదివాసీ దినోత్సవం రోజున స్వయం పాలన ఆదివాసులకు కల్పిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటన చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక మెయిన్‌రోడ్డు వద్ద ఉన్న మన్య కమయ్య విగ్రహానికి పూలమాలలు వేసి స్వాతంత్ర్య పోరాట వీరుల పేర్లతో జోహార్లు చేసి భారతదేశ ఆదివాసుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం గిరిజన ఆశ్రమ పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న ఆదివాసుల వేడుకలు పురస్కరించుకుని ప్రభుత్వం జీవో నెంబర్ 3ను రద్దు చేసినందున 5 షెడ్యూల్ ప్రాంతంలో 100 శాతం రిజర్వేషన్ కల్పించి, నూతన షెడ్యూల్ చేర్చాలన్నారు. అడవి నుంచి ఆదివాసీలను గెంటి వేయాలనే భారత అత్యున్నత న్యాయస్థానం కోర్టు తీర్పును పునసమీక్షించాలని ఫారెస్ట్ కన్జర్వేషన్ -2022 ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు జీవో రద్దు చేసిన తర్వాత నూతన జీవోలు ఎందుకు సర్దిచంచని లేదని ప్రశ్నించారు. విద్యార్థులు తమ హక్కులు చట్టాలపై పూర్తిగా అవగాహన కలిగి విద్యతో పాటు ఉద్యమాలు చేసి అవగాహన కల్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి దండకారణ్య నేతలు శేకరావు, కామేశ్వరరావు, రంజితకుమార్, రేణేష్, సుబ్బారావు, జానీబాబు, దండకారణ్య విద్యా సమితి కె.సావిత్రి రమేష్‌కుమార్, సమన్‌బాబు, తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ ప్రయాణం ప్రాణాలతో చెలగాటం

కొయ్యూరు, ప్రభాతవార్త

ఆ కల్వర్టుపై ప్రమాణం నిజంగా ప్రాణాలతో చెలగాటమే. కల్వర్టు శిథిలావస్థకు చేరుకుని ఏళ్ల గడుస్తున్నా అధికారులుగాని, ప్రజాప్రతినిధులుగాని పట్టించుకోకపోవడంపై ఈ మార్గ ప్రయాణీకులు ఫైర్ అవుతున్నారు. మండలంలోని చింతలపూడి పంచాయితీ, చింతలపూడి-గింజర్తి మధ్యగల కాలువపైఉన్న కల్వర్టు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో ఈ రోడ్డుగుండా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి ప్రయాణికులు లోపాకలు, సింగరాజ్ పూడి మీదుగా ప్రత్యామ్నాయమార్గాన్ని ఎన్నుకున్నారు. ఫోర్‌వీలర్ వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయినప్పటికీ కేవలం ద్విచక్రవాహనాలు వెళ్లేమార్గం ఉన్నప్పటికీ ఈ ప్రమాణం భైకిస్టులకు భయాందోళనకు గురిచేస్తుంది. మండలకేంద్రానికి రాకపోకలు సాగించడానికి గింజర్తి, బొర్రంపేట, కొమ్మిక, తదితర 20 గ్రామాలకు ఈ రోడ్డు ప్రధాన ఆధారమైనప్పటికీ ఈ కల్వర్టు నిర్మాణానికి అధికారులు ఏమాత్రం దొరవ చూపకపోవడంతో ప్రయాణీకులు ఇక్కట్లు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# చేనేత రంగానికి మంచి గుర్తింపు

7వ పేజీ తరువాయి

ఉన్నప్పుడు తన సుదీర్ఘ పాదయాత్రలో అనేక ప్రాంతాతలు పర్యటించినప్పుడు చేనేతల కష్టసుఖాలను తెలుసుకున్నారని ఆయన ముఖ్యమంత్రి అయిన వెంటనే వారిని ఆదుకునేందుకు నేతన్న నేస్తం పథకాన్ని పెట్టారని మంత్రి గుర్తుచేశారు. గడిచిన మూడు సంవత్సరాల్లో చేనేత కార్మికులకు పెట్టుబడి కోసం 570 కోట్ల రూపాయలు ప్రభుత్వం నేతన్న నేస్తం కింద అందజేసిందని ఆయన తెలియజేశారు. త్వరలోనే ఈ ఏడాది రావాల్సిన మొత్తం కూడా విడుదల చేస్తారని దీంతో చేనేతలకు ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం 775 కోట్ల రూపాయలు పెట్టుబడి సాయం కింద అందజేస్తుందని చేసినట్టు అవుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప ంగా లక్ష మంది చేనేత కార్మికులకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం 2,500 రూపాయలు చొప్పున పింఛను అందజేస్తుందని తెలిపారు. ఈ-కామర్స్ ద్వారా చేనేత వస్త్రాలు మరింతగా అమ్ముడయ్యేందుకు ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కామర్స్ ద్వారా 49లక్ష రూపాయల చేనేత వస్త్రాలు అమ్ముడైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి పాల్గొని మాట్లాడుతూ చేనేత కార్మికులు తమ రక్తాన్ని ధారపోసి అందమైన వస్త్రాలను తయారు చేస్తున్నారని వారికి ప్రభుత్వ అండ ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. రాష్ట్ర చేనేత జౌళి శాఖ సంచాలకులు నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప ంగా జాతీయ చేనేత అభివృద్ధి పథకం కింద ఇప్పటివరకు 54బ్లాక్ లెవెల్ క్లస్టర్ లను 47.94 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని ప్రస్తుతం మరో 12 క్లస్టర్‌లను 17,86 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని ఆమె తెలిపారు. చేనేత క్లస్టర్లలో నైపుణ్య శిక్షణ కార్యక్రమం ద్వారా పదివే రెండు వందల మందికి 12.42 కోట్ల రూపాయలతో నూతన నేత పద్ధతులలో శిక్షణ ఇచ్చామని ఆమె తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 18 చేనేత క్లస్టర్ల మంజూరుకు 21.62 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు కేంద్రానికి పంపామని నాగరాణి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పప్పు రాజారావు సంఘం డైరెక్టర్ రామలక్ష్మణరావు, జిల్లా వ్యవసాయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చిక్కాల రామారావు తదితరులు పాల్గొన్నారు. చేనేత రంగంలో విశిష్ట సేవలు అందించిన ఇద్దరిని మంత్రి అమర్‌నాథ్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తదితరులు సన్మానించారు.

# చంద్రబాబు దృష్టంతా సొంత లాభంపైనే

7వ పేజీ తరువాయి

నిరంతర అడ్డుగోలు విమర్శలు, పాలకపక్ష నేతలపైవ్యక్తిగత దాడులు చేయడంపైనే దృష్టిపెట్టడం వల్ల చంద్రబాబుకు మ ఎడ తిప్పుకునే తీరిక కూడా లేకపోయిందట.. అని అన్నారు.

### ప్రధానితో చెప్పాల్సినవి చాలా వున్నాయట!

చంద్రబాబుతో చాలా విషయాలు మాట్లాడాలని ఉందని ప్రధాని అన్నట్టు కూడా పై మీడియా సంస్థ తెలిపిందని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నాయకుడు, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి చెప్పారు. ప్రధాని పిలిస్తే రెక్కలు కట్టుకుని ఢిల్లీ వచ్చి వాలిపోవడానికి సదా సిద్ధంగా ఉండే చంద్రబాబుతో ప్రధాని ఎలాంటి విషయాలు చర్చిస్తారో చూద్దాం అంటూ... వ్యంగ్య వ్యాఖ్యానాలు సంధించారు. హైదరాబాదు జూబ్లీ హిల్స్ నివాసంలో ఒంటరి జీవితం గడుపుతూనే,జగన్ సర్కార్‌పై వికృత దుష్ప్రచారానికి మార్గదర్శకం చేసే చంద్రబాబుపై ప్రధాని మోదీ జాలిపడడం నిజంగా వార్తే అని చెప్పారు. చంద్రబాబు తొందర్లోనే ప్రధానితో భేటీకి అపాయింట్‌మెంట్ తెచ్చుకుని జాతిహితం కోసం ఎలాంటి సలహాలు ఇస్తారో మరి! అని పేర్కొన్నారు. బిల్ క్లింటన్, బిల్‌గేట్స్ పేర్లు చెప్పుకుని పదేళ్ళు గడిపిన బాబుకు దేశ ప్రధాని అవసరం, భారత ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దే అవసరం ఇన్నాళ్ళకు కనిపిస్తున్నాయని ఎద్దేవా చేశారు. 1996లో బాగా పరిచయమైన ఢిల్లీ వీధులను మర్చిపోకుండా ఉండాలంటే ఇలా హస్తినకు కేంద్ర సర్కార్ ఆహ్వానంపై రెండేళ్ళకు ఒకసారైనా చంద్రబాబుకు వచ్చే అవకాశం ఉంటే మచిదేమో! అని విజయసాయిరెడ్డి అన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబుకు ఎన్ని ఎలివేషన్స్ ఇస్తారు? ఎన్ని అబద్ధాలు చెప్పి జాకీలేసి లేపుతారు? అని టీడీపీ అనుకూల మీడియాను విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. ప్రధాని బతిమిలాడు తున్నట్టు... బాబుకే టైం లేక ఢిల్లీ వెళ్ళనట్లు పచ్చ మీడియా ప్రచారం సాగిస్తుందని మండిపడ్డారు. చంద్రబాబు విషయంలో 'అక్క' ఆరాటమే తప్ప 'బావ' బతకడన్నట్లుంది పచ్చ మీడియా పరిస్థితి వుందని ఆయన ఎద్దేవా చేశారు.

# 300 మీటర్ల జాతీయ జెండాతో మానవహారం






7వ పేజీ తరువాయి

అంటూ సాగర తీరం మార్మోగేలా నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ర్యాలీలో భాగంగా పోలీస్ బ్యాండ్ వాయిద్యాన్ని అందించింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో విజయ్‌కుమార్, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ మణిరామ్, స్పోర్ట్స్ అథారిటీ యూత్ సర్వీసెస్ నాగేశ్వరరావు, చీఫ్ కోచ్ సూర్యారావు, ఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ బుచ్చిరాజు, ఆంధ్ర మెడికల్ కాలేజ విద్యార్థులు, గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు, ప్రియాంక విద్యోదయ స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షం కారణంగా సీఎం వైఎస్ జగన్ పర్యటన రద్దు

7వపేజీ తరువాయి

జూనియర్ కళాశాల మైదానంలో భారీ టెంట్‌ను ఏర్పాటు చేయడమే కుండా కుర్చీలు, బారికేండ్లు ఏర్పాట్లు చేసే ందుకు నిగమ్న మౌతున్న సమయంలో తుపాన్ ప్రభావంతో పాడేరులో గత కొన్నిరోజులుగా వర్షాలు పడుతూ ఉన్నాయి. వర్షంపడుతున్నా పాడేరు జూనియర్ కాలేజీగ్రౌండ్‌లో భారీ టెంట్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పయణించే హెలీకాప్టర్ దిగేందుకు వీలుగా వర్షం పడుతున్నా ఆర్‌అండ్‌బి అధికారులు వర్తానాపల్లి గ్రామ సమీపంలో ఉన్న పంట పొలాల్లో హెలీప్యాడ్ నిర్మాణం యుద్ధప్రాతిపధికన పనులు చేపడుతున్న సమయంలో ఆదివారం ఉదయం సిఎం జగన్ పర్యటన వర్షం కారణంగా రద్దు అయిందనే సమాచారం జిల్లా అధికారులకు రావడంతో ఎక్కడ పనులు అక్కడే నిలిపివేసి బారికేండ్లను తీసుకువెళ్లిపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాడేరు పర్యటన రెండవసారి వర్షం కారణంగా రద్దు అయింది. ఈ ఏడాది మే నెలలో పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పుట్టిన రోజు సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వస్తున్నట్టు అధికారికంగా సిఎం పర్యటన ఖరారు అయింది. ఆ నెలలో కూడాపాడేరులో భారీ వర్షాలు పడటంతో సిఎం పర్యటన పాడేరు రద్దు అయింది. రెండవ సారి పాడేరులో జరగనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలకు సిఎం జగన్ పర్యటించనున్నట్టు అధికారికంగా సమాచారం అందటంతో సిఎం పర్యటనకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుండగా వర్షం కారణంగా సిఎం పర్యటన రద్దు అయింది.సిఎం జగన్ పర్యటన రద్దు కావడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో తీవ్ర నిరాశకు గురైయ్యారు.

### సంగ్ధిధంలో సభావేదిక

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా పాడేరులో నిర్వహించేందుకు అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా హాజరుకున్నారనే సమాచారంతో పాడేరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో భారీ సభావేదికను ఏర్పాటు చేసేందుకు పెద్ద టెంట్‌ను ఏర్పాటు చేశారు. కుర్చీలు, టార్పాలిన్‌లు, డెకరేషన్ తదితర పనులు చేయాల్సి ఉన్న సమయంలో వర్షం కారణంగా రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటన రద్దు అయిందని సమాచారం అధికార యంత్రాంగానికి అందటంతో ఒక్కసారిగా పనులన్నీ స్థంభించుకుపోయాయి. సిఎం రాక కోసం ఏర్పాటు చేస్తున్న సభావేధిక ఏర్పాట్లు కొనసాగించాలా? లేదా సభావేధిక మారుతుందా?అనేది సంగ్దిదంలో పడింది.ప్రపంచ ఆదివాసీ దినోత్సవవేడుకలు పాడేరులో నిర్వహించాలా? లేదా అల్లూరి జిల్లా స్థాయి లో ప్రపంచఆదివాసీ దినోత్సవ వేడుకలు నిర్వహించాలా అనేదానిపై గిరిజన సంక్షేమశాఖ డైరెక్టరేట్‌నుంచి ఆదివారం రాత్రి వరకూ స్పష్టమైన ఆదేశాలు రాకపోవడంతో పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ రోణంకి సైతం సంగ్ధిధంలో ఉన్నారు. ఆదివాసీ దినోత్సవాన్ని రాష్ట్ర దినోత్సవంగా పాడేరులో నిర్వహిస్తారాలేదా జిల్లా స్థాయిలో పాడేరులో నిర్వహిస్తారా అనేది తేలేవరకూ సభా వేధిక ఎక్కడ అనేది ఎవరికీ తెలియకపోవడంతో అయోమయంగా ఉంది. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఒక్క రోజు వ్యవధిమాత్రమే ఉండటంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పాడేరులో నిర్వహించాలని ఆదేశాలు వస్తే ఈ వేడుకలకు డిప్యూటీ సిఎం రాజన్నదొర, అల్లూరి జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యే అవకాశాలు ఉన్నట్టు సమాచారం.వర్షం దెబ్బతో సిఎం పర్యటన రద్దు కావడమే కాకుండా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు అయోమయంలోకి నెట్టిందనే చెప్పాలి.

# తల్లిపాల విశిష్టతపై అవగాహన ర్యాలీ

విశాఖపట్నం, ఆగస్టు 7 ప్రభాతవార్త



తల్లిపాల విశిష్టత, తల్లి పాలివ్వడాన్ని ఎంచుకునే తల్లులకు మద్దతుగా అవగాహనను ఆగస్టు 1-7 వరకు ప్రపంచ వ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 2022 ప్రపంచ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్ థీమ్ తల్లిపాలు కోసం స్టెప్ అప్ ఎడ్యుకేట్ అండ్ సపోర్ట్‌ను ఉద్దేశించి ఓమ్ని అర్.కే (గిగిల్స్) తల్లి పిల్లల ఆసుపత్రి వారము పొడుగునా పలు అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి ఆదివారం విశాఖ బీచ్‌రోడ్‌లో మెగా ర్యాలీని నిర్వహించారు. దీనికి విశిష్ట స్పందన లభించింది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో కనీసం సంవత్సరము పాటు తల్లిపాలు శిశువులపై పోషించే పాత్రను గూర్చి ఈ కార్యక్రమంలో పలు వురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓమ్ని అర్.కె ఆసుపత్రి సిబ్బంది సామాన్య ప్రజలు, వాలం టీర్లు పెద్ద ఎత్తున విశాఖపట్నం కాళీమాత గుడి నుంచి వై.ఎం.సి.ఏ వరకు తల్లిపాల విశిష్టతను ప్రోత్స హిస్తూ ఎన్నో స్లోగన్లతో ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.

# నక్కపల్లిలో హాకీ క్రీడాకారుల 2కే రన్



నక్కపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త

ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ డిస్టిక్ స్పోర్ట్స్ ఆధారిటీ ఆఫ్ అనకాపల్లి వారి ఆధ్వర్యంలో, నక్కపల్లి బియే హాకీ క్లబ్ ఆధ్వర్యంలో హాకీ క్రీడాకారులు 2కే రన్, ర్యాలీని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు సందర్భంగా 13, 14, 15 తేదీల్లో ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగుర వేయాలని జాతీయ జెండా ప్రాముఖ్యత గురించి ఫౌండర్ సూరిబాబు కార్యదర్శి కొల్నాటి తాతాజీ, కోచ్ రాంబాబు, కొల్నాటి నానాజీ క్రీడాకారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు క్రీడాకారులు తల్లిదండ్రులు, రమేష్, రామచంద్ర రావు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ శ్రీనివాస్‌కు ప్రత్యేక అవార్డు



మాడుగుల ఆగస్టు 7 ప్రభాతవార్త

అంతర్జాతీయ వాసవి క్లబ్ విశాఖ జిల్లా గవర్నర్ ఎస్.శ్రీనివాస్‌కు ప్రత్యేక ఉత్తమ అవార్డు లభించింది. ఆదివారం విజయవాడ హైలాండ్లో జరిగిన అంతర్జాతీయ మధ్యంతర వాసవి క్లబ్ అధ్యక్షుల సమావేశంలో అంతర్జాతీయ అధ్యక్షులు పాత సుదర్శన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. మొత్తం 850 మంది క్లబ్ అధ్యక్షులు పాల్గొన్న ఈ సమావేశంలో వాసవి క్లబ్ కుటుంబ సురక్ష పథకానికి సంబంధించి బకాయి పడ్డ నిధులు 32 లక్షల రూపాయలు రికవరీ చేసినందుకుగాను గవర్నర్ శ్రీనివాస్‌కు అవార్డు లభించింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ రామాను అభినందిస్తూ శాలువతో సత్కరించారు. విశాఖ జిల్లా నుంచి మొత్తం 50 మంది క్లబ్ అధ్యక్షులు హాజరయ్యారు. వారిలో వికేఎస్‌పికి సహకరించిన ముగ్గురు క్లబ్ అధ్యక్షులకు ఒకరికి రెండు గ్రాములు చొప్పున బంగారు పథకాలు అందజేయగా, నూతన క్లబ్బులు ఏర్పాటుకు కృషి చేసిన ఆరుగురు క్లబ్ అధ్యక్షులకు వెండి కప్పులు అందజేయగా, క్లబ్బులు సక్రమ నిర్వహణకు కృషి చేసిన 56 మంది క్లబ్ అధ్యక్షులకు అంతర్జాతీయ అధ్యక్షుడు పాత సుదర్శన్ సిల్వర్ మెడల్స్ అందజేసి అభినందించినట్టు గవర్నర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశానికి విశాఖ జిల్లా ఉప గవర్నర్ ఎస్.మధు తదితరులు హాజరయ్యారని చెప్పారు.

# కోనసీమ చిత్రకళ పరిషత్ ఆధ్వర్యంలో బాబు మాస్టర్‌కి సత్కారం

చోడవరం ఆగస్టు 7 ప్రభాతవార్త



అమలాపురం కేంద్రంగా నిర్వహిస్తున్న కోనసీమ చిత్రకళ నిలయం పితామహుడు ఉంద్రా ఆశీర్వాదం వజ్రోత్సవాల జయంతి సందర్భంగా చోడవరం చిత్రకళ నిలయం వ్యవస్థాపకుడు బి.సూర్యనారా యణ (బాబు మాస్టర్)ని ఘనంగా సత్కరించారు. ఆదివారం అమలాపురంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆశీర్వాదం వజ్రోత్సవ జయంతి సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పేరుపొందిన చిత్ర కళాకారులు తయారు చేసిన వివిధ చిత్రాలను పుస్తక రూపంలో తెలియజేయడంతో పాటు ఆ పుస్తకంలో కళాకారుని ఫోటో వివరాలు కూడా పొందుపరిచారు. అలాంటి వారిలో చోడవరం చిత్రకళ నిలయం వ్యవస్థాపకుడు సూర్య మాస్టర్ కూడా ఉండడంతో ఆయన్ని ఆదివారం అమలాపురంలో కోనసీమ చిత్రకళ నిలయం వారు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా బాబు మాస్టారు వారికి ధన్యవాదాలు తెలిపారు. చూడాలని చెందిన చిత్రకళ నిలయం వ్యవస్థాపకుడు సూర్యనారాయణ మాస్టర్‌కు అమలాపురంలో ఘన సత్కారం జరిగినందుకు చోడవరం ప్రేమ సమాజంలో ఆదివారం సాయంత్రం జరిగిన సమావేశంలో పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. ప్రేమ సమాజం మేనేజర్ ప్రసాద్ రాజు ఆర్క్ సంస్థ ఈడిడి ఎస్ ప్రసాద్, ఫారం ఫర్ బెటర్ సభ్యులు తిరుపతిరావు, కృష్ణ, కొండలరావు మాస్టారు తదితరులు అభినందనలు తెలియజేశారు.

# అనారోగ్య బాధితునికి ఆర్థిక సాయం



చోడవరం ఆగస్టు 7 ప్రభాతవార్త

చోడవరం మండలం లక్కవరం గ్రామానికి చెందిన సుంకర గంగాధర్ గత కొన్నాళ్లుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతని పరిస్థితి చూసి చలించిన లక్కవరం క్రికెట్ క్రీడాకారులు ఆదివారం 25 వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు. గ్రామ సర్పంచ్ ఎస్.వి రమణ చేతుల మీదుగా ఈ మొత్తాన్ని అందజేయగా సర్పంచ్ క్రికెట్ క్రీడాకారులను అభినందించారు.

# లక్కవరంలో విజయవంతమైన వైద్య శిబిరం

చోడవరం ఆగస్టు 7, ప్రభాతవార్త

చోడవరం మండలం లక్కవరం గ్రామంలో ఆదివారం ఫ్రెండ్స్ ఫరెవర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎస్.వి.రమణ శిబిరాన్ని ప్రారంభిస్తూ ఫ్రెండ్స్ ఫరెవర్ యువకులు చేపట్టిన వైద్య శిబిరం గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా 380 మంది రోగులను పరీక్షించి వారికి కావలసిన మందులను ఉచితంగా అందజేశారు. కిమ్స్, ఐకాన్ ఆసుపత్రుల సహకారంతో శిబిరాన్ని నిర్వహించగా ఆయా ఆసుపత్రుల వైద్యులు సిబ్బంది రోగులకు సేవలు అందించారు.



## ఏదీ ఇవ్వకుండా ఎగిరెగిరి పడుతున్న ప్రధాని మోడీ

**వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి**



**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ఏ పథకం ఇవ్వకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎగిరెగిరి పడుతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో అమలు చేస్తున్నట్లు రైతు బంధు, కల్యాణలక్ష్మి, రైతు బీమా, కేసీఆర్ కిట్ వంటి పథకాలు మోదీ ఒక్కదాన్ని కూడా తీసుకురాలేదన్నారు. మహారాష్ట్ర లోని ధానే కేపీఆర్ డిగ్రీ కళాశాల, బోరేవళి నలంద అకాడమీలో ఆదివారం నిర్వహించిన వనపర్తి నియోజకవర్గ గిరిజన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాకతో తండాలలో గిరిజనుల ఆర్థిక శక్తి పెరిగిందన్నారు. అమ్మవడి తదితర పథకాలు గిరిజనులకు అండగా ఉన్నాయని చెప్పారు. నేడు తండాలలో చదువు లేని విద్యార్థి ఎవరూ లేరని స్పష్టం చేశారు. తండాల్లో అన్ని వసతులూ కల్పిస్తున్నామన్నారు. వచ్చే రెండు, మూడేళ్లలో తండాల్లో నిరుపేదలను గుర్తించి వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని పేర్కొన్నారు. కరోనాతో ఆర్థిక సమస్యలు ఏర్పడి కొన్ని పథకాలు జాప్యం అయ్యాయని తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 70 శాతం పూర్తి చేశామని తెలిపారు.

# కెసిఆర్ సర్కార్ ఏ క్షణమైనా కూలిపోక తప్పదు

- ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ముఖ్యమంత్రి
- ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు



సమావేశంలో ప్రసంగిస్తున్న హుజూరాబాద్ శాసనసభ్యుడు ఈటల రాజేందర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 7, ప్రభాతవార్త:** కెసిఆర్ ప్రభుత్వం పేకమేడ అని, ఏ క్షణమైనా కూలిపోక తప్పదని హుజూరాబాద్ శాసనసభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. ఇక ఆ బ్రహ్మదేవుడు కూడా కాపాడ లేడు అని అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ రెవెన్యూ మాసపత్రిక ఆధ్వర్యంలో 'రెవెన్యూ ఉద్యోగుల మనోధైర్యం- భవిష్యత్తు కార్యా చరణ' సభ తెలంగాణ తహాశీల్దార్స్ అసోసియేషన్(టిజీటిఏ) వ్యవ స్థాపక అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. చైతన్య వంతమైన సమాజం గల రాష్ట్రం తెలంగాణ అని, కానీ ఆ చైతన్యాన్ని కెసిఆర్ చంపేశారని అన్నారు. 'ధరణి పోర్టల్ ఒక అష్టదరిద్రం అని, వేల ఎకరాల భూములు బినామీ, లెక్కలు తేలని భూములు చెరబట్టేందుకే ధరణి,అడ్డుగా ఉంటారనే విఆర్ఓ వ్యవస్థను రద్దు చేశారని అన్నారు. కష్టకాలలో తీసివేయడం వల్ల రైతుల కళ్ళలో మట్టికొట్టిన వ్యక్తి సిఎం కెసిఆర్ అని అన్నారు. ధరణిలో తప్పుబడితే సరిచేసుకోవడానికి ఎక్కడికి వెళ్లాలో తెలియడం లేదని, కోర్టుల చుట్టూ తిరిగే డబ్బులు రైతుల దగ్గర ఉంటాయా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని సిఎం కెసిఆర్ కోల్పోయారని, ఇక ఎటువంటి టక్కుటమారా విద్యలు ఉపయోగించినా ఫలితం లేదని, ఎప్పుడెప్పుడు ఎన్నికలొస్తాయా, ఏ విధంగా వందల ఏండ్లుగా దున్నుకుంటున్న భూములు వారికి కాకుండా పోయాయని, అతిపేద కెసిఆర్‌ను ఇంటికి పింపించేందుకు ఓటర్లం దరు సిద్దంగా ఉన్నారని అన్నారు. భూరికార్డులు కరెక్ట్‌గా ఉంటే ఆ రాష్ట్ర జీఎస్‌డిపి, ఆ దేశ జీడీపీ రెండు శాఖ ఎక్కువ ఉంటుందని చెప్పిన వ్యక్తి కెసిఆర్ అని, భూమి ఒక భరోసా, ఒక భద్రత, ఒక సోషల్ స్టేటస్ అని అన్నారు. అన్ని శాఖలను సమన్వయపరిచే శాఖ రెవెన్యూ శాఖ, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్‌డిఓ, ఎమ్మార్వో, ఆర్ఐ, విఆర్ఓ, విఆర్ఏ ఇంత పెద్ద వ్యవస్థను కెసిఆర్ నిర్వీర్యంచేశారని అన్నారు. యదారాజా తద ప్రజా అని, కెసిఆర్ ఉన్నట్టే స్కీం అంతా ఉందని, ఎలకల బాధకు ఇళ్ళు తగులబెట్టే రకం కెసిఆర్ నైజం అని, సిఎం ఆగ్రహానికి గురైన మొదటి శాఖ హౌజింగ్ శాఖ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ సంఘాలే లేకుండా చేశారన,ఇ ఆర్టీసిలో సంఘం లేకుండా చేశారని, 2015లో మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తే 1700 మందిని తీసివేశారని, మంత్రిగా ఉండి వారి సమ్మెకు మద్దతుగా నిలిచానని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు ఇందిరా శోభన్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు గోవర్దన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం పూర్వ అధ్యక్షుడు లక్ష్మయ్య, రిటైర్డ్ డిఆర్ఓ రాజారావు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఈశ్వరయ్య, రిటర్డ్ తహాశీల్దార్ రమేశ్‌గౌడ్, తెలంగాణ సోషల్ మీడియా పోరం అధ్యక్షుడు దేశాయ్ కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టమాటా కిలో 5 రూపాయలే

## రోడ్లపై పారబోస్తున్న రైతులు

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** వర్షాలతో పంటలు నాశనం అవుతుంటే, మిగిలిన పంటకు సైతం ధర లేక మరింతగా రైతులు నష్టపోతున్నారు. నెలల తరబడి శ్రమించి సాగు చేసిన పంట చేతికొచ్చిన తర్వాత ధర లేకపోవడంతో రోడ్లపై వాటిని పారబోసే పరిస్థితి దాపురించింది. ఈ విధంగానే ప్రస్తుతం రాష్ట్రంలో టమాటా ధరలు ఢామంటూ ఒక్కసారిగా పడిపోయాయి. కనీసం తోటల నుండి మార్కెట్‌కు తీసుకువచ్చేందుకు ఉపయోగించే ఆటో కిరాయి కూడా రాకపోవడంతో రైతులు టమాటాలను రోడ్లపై పారబోస్తున్నారు. ఇటీవల కాలం వరకూ టమాటా ధరలు స్థిరంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం ధర కిలో 5 రూపాయలు పలుకుతోంది. దీంతో కొందరు రైతులు మార్కెట్లకు తీసుకువస్తే కనీసం కూలీ, కిరాయి ఖర్చులు కూడా రాకపోవడంతో పశువులకు మేతగా వదలివేస్తున్నారు. ఇక మార్కెట్లకు తీసుకవచ్చి ధరలు లేకపోవడంతో అక్కడే రోడ్లపై పారబోస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో అత్యధిక మంది రైతులు ప్రధానంగా కూరగాయల పంటలను సాగు చేస్తున్నారు. షాబాద్ మండలంలోని మల్లారెడ్డిగూడ గ్రామానికి చెందిన సుదర్శన్ అనే రైతు తన రెండు ఎకరాల్లో టమాటా తోటలు వేశారు. వచ్చిన దిగుబడిని చేవెళ్ల మార్కెట్‌కు అమ్ముకోవడానికి 100 బాక్సుల టమాటాలను తీసుకొచ్చారు. అయితే టమాటాకు ధర లేదని మార్కెట్‌లో కిలో 5 రూపాయలకు కొనుగోలు చేస్తామని వ్యాపారులు చెప్పడంతో ఆయన అక్కడే పారబోసి వెళ్లిపోవడం రైతుల దుస్థితికి అద్దం పడుతోంది. కొంత కాలంగా ఇతర రాష్ట్రాల నుండి హైదరబాద్, రంగారెడ్డి తదితర జిల్లాలకు ఇబ్బడిముబ్బడిగా టమాటాలు దిగుమతి అవుతుండడంతో రాష్ట్రంలో పండిన వాటికి ధరలు పడిపోయాయని వ్యాపారులు చెబుతున్నారు.

# కొలిక్కి రాని సినీసమస్యలు

16న మరోసారి డిస్ట్రిబ్యూటర్లతో ఫిల్మ్ ఛాంబర్ భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** తెలుగు చలనచిత్ర పరిశ్రమలో థియేటర్ల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలు ఒక కొలిక్కి రాలేదు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డిస్ట్రిబ్యూటర్లతో హైదరాబాద్‌లో ఆదివారం తెలుగు ఫిల్మ్ ఛాంబర్ సమావేశమైంది. ఈ సమావేశంలో ప్రధానంగా థియేటర్ల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలు, టికెట్ రేట్లు, రెవెన్యూ వాటాలు, వీపీఎఫ్ చార్జీలు తదితర అంశాలపై చర్చ జరిగింది. తెలుగు రాష్ట్రాలలోని కీలకమైన డిస్ట్రిబ్యూటర్లు తమ సమస్యలన్నింటినీ ఫిల్మ్ ఛాంబర్ ముందుంచారు. అయితే నేటి చర్చల్లో ఆయా అంశాలకు సంబంధించి పరిష్కారం దొరక్కపోవడంతో ఈ నెల 16వ తేదీన మరోసారి డిస్ట్రిబ్యూటర్లతో సమావేశం జరపాలని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ నిర్ణయించింది.

# ప్రజల కష్టాలు, కన్నీళ్లను వెలుగులోకి తెచ్చిందే ప్రజా నాట్యమండలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 7, ప్రభాతవార్త:** ప్రజల కష్టాలను, కన్నీళ్ళను పాటలుగా వివిధ కళారూపాల్లో ప్రదర్శించి, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందిస్తున్నది తెలంగాణ ప్రజా నాట్యమండలి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన ప్రజా నాట్యమండలి రాష్ట్ర 3వ మహా సభలలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. మన దేశానికి స్వాతంత్ర్య సాధించడానికి ముందే 1943లో ఇండియన్ పీపుల్స్ థియేటర్స్ అసోసియేషన్ (ఇఫ్టా) అవిర్భవించిందని నాటి నుంచి ప్రజల పక్షా న నిలబడి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నదని తెలిపారు.అంతకు ముందు ఇఫ్టా జాతీయ ఉపాధ్యక్షుడు కందిమల్ల ప్రతాప్‌రెడ్డి ప్రజా నాట్య మండలి పతాకాన్ని ఆవిష్కరించారు. కళాకారులకు దిశ నిర్దేశించారు.

'పల్లె ప్రకృతి' పేరిట భూమి లాక్కున్నారంటూ

# యువ రైతు ఆత్మహత్యాయత్నం

రూ.50 వేల విలువైన మిర్చి పంట ధ్వంసం చేసిన అటవీఅధికారులు



జింక శ్రీశైలం (ఫైల్)

**కౌడిపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త:** తాతల నాటి నుండి వ్యవసాయ చేసు కుంటున్న ప్రభుత్వ ఆసైన్డు భూమిని పల్లె ప్రకృతి వనం పేరుతో 5 ఎకరాల భూమిని లాకుంటున్నారని తీవ్ర ఆవేదనకు గురై సెల్‌ఫోన్‌లో సెల్ఫీతో ఆత్మహత్యకు కారణాలు తెలుపుతూ యువరైతు జింక శ్రీశైలం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం దేవులపల్లిలో ఆదివారం జరిగింది. కుటుంబ వివరాల ప్రకారం.. దేవులపల్లికి చెందిన వితంతువు జింక కంసమ్మ ఒక్కగానొక్క కుమా రుడు శ్రీశైలం గ్రామ శివారులో సర్వే నం. 117లో ప్రభుత్వ ఆసైన్డు భూమిని తాతల నాటి నుండి వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం తలపెట్టిన పల్లె ప్రకృతి వనం ఏర్పాటుకు తన వ్యవసాయ భూమిని ఇవ్వాలన్న సర్పంచ్ కోరిక మేరకు శనివారం అటవీశాఖాధికారులు తన భూమిలో సాగు చేసుకుంటున్న మిర్చిపంటను బలవంతంగా జెసిబితో ధ్వంసం చేయసారని వారు తెలిపారు. జింక శ్రీశైలం, తన భార్య అటవీ అధికారుల కాళ్లు మొక్కిన కరుణించకపోగా ఇష్టం వచ్చిన వారికి చెప్పుకోండి అంటూ పంటంతా ధ్వంసం చేశారని ఆరోపించారు. తన కుటుంబాన్ని పోషించుకోవడానికి ఉన్న కాస్తంత ఆసైన్డు భూమిని అటవీ శాఖ అధికారులు బలవంతంగా లాక్కోవడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నాడని కుటుంబీకులు తెలిపారు. కుటుంబీకులు హుటాహుటిన శ్రీశైలంను మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చగా, వైద్యులు పురుగుల మందును కడుపులో నుండి తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. కౌడిపల్లి రేంజ్ అటవీ శాఖ ఎఆర్వో అధికారి రాజమణిని వివరణ కోరగా జింక శ్రీశైలం తనకున్న నాల్గు గుంటల భూమిలో మిర్చిపంట వేయడంతోపాటు పక్కనే ఉన్న ప్రభుత్వ అటవీ భూమిని చదునుచేసి మిర్చి పంటను సాగు చేస్తుండగా అడ్డుకొని, అధారాలు చూపించాలని కోరామని, అయితే మిర్చినారును తొలంగించి, జెసిబి తో భూమిని చదును చేసింది నిజమని తెలిపారు.

# కామన్వెల్త్ క్రీడల్లో నిక్కత్ జరీన్‌కు స్వర్ణం

అభినందించిన మంత్రి శ్రీనివాసగౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హాంలో జరుగుతున్న కామన్వెల్త్ క్రీడల్లో మహిళల బాక్సింగ్ ఫైనల్లో తెలంగాణకు చెందిన నిక్కత్ జరీన్ స్వర్ణ పతకం సాధించడం పట్ల రాష్ట్ర అబ్కారీ, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాసగౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిక్కత్ జరీన్ గెలుపుతో తెలంగాణ కీర్తి పతాక మరోసారి విశ్వవ్యాప్తమైందన్నారు. తెలంగాణ బిడ్డ దేశానికి కీర్తి ప్రతిష్టలు, గౌరవాన్ని తెచ్చినందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసగౌడ్ బాక్సర్ నిక్కత్ జరీన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# సిఎంకు నీతి ఆయోగ్ ప్రాధాన్యత తెలియదు: ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు నీతి అయోగ్ ప్రాధాన్యత తెలియదని బిజెపి నేత ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ మండిపడ్డారు. ఆదివారం బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రులు మమతాబెనర్జీ, అరవింద్‌కేజ్రీవాల్ రాజకీయంగా వ్యతిరేకించినా నీతి అయోగ్ సమావేశంలో పాల్గొన్నారన్నారు. నితీష్‌కుమార్ లాంటి ముఖ్యమంత్రులు పాల్గొన్ని దేశా అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణ కేబినెట్ సమావేశంలో మంత్రులు పాలసీ నిర్ణయాలు మాట్లాడారా? అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి అన్ని మాట్లాడతారు, సిఎస్ ఎజెండా చదువుతారు, మంత్రులు ఎప్పుడైనా మాట్లాడారా? అన్నారు.

# తెలంగాణ క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతాం

మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** త్వరలో తెలంగాణ సమగ్ర క్రీడా విధానం ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు రాష్ట్ర ఆబ్కారీ, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాసగౌడ్ చెప్పారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హామ్‌లో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్‌ను పరిశీలించి రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి కోసం పలు క్రీడా సంఘాల ప్రతినిధులతో చర్చలు నిర్వహించి హైదరాబాద్ చేరు కున్నారు. ఆయనతో పాటు హైదరాబాద్‌కు చేరుకున్న జాతీయ హాండ్‌బాల్ ఫెడరేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ రావు, నవీన్‌లకు రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో క్రీడాభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన క్రీడాకారులకు అత్యుత్తమ స్థాయిలో శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఇందులో భాగంగానే బర్మింగ్‌హామ్‌లో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్‌ను అక్కడి క్రీడా విధానాన్ని పరిశీలించినట్లు చెప్పారు.

# ఎస్‌బిఐకి 6.70 శాతం తగ్గిన లాభం

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలోని తొలి త్రైమాసికానికిగాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)కు లాభం గతం కంటే 6.70 తగ్గింది. మొదటి మూడు నెలలకు ఎస్‌బిఐ స్టాండ్‌ఎలోన్ లాభం 6,068 కోట్ల రూపాయలుగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలానికి ఆర్జించిన 6,504 కోట్ల రూపాయల లాభంతో పోలిస్తే 436 కోట్ల రూపాయలు తక్కువ కావడం విశేషం. అయితే బాండ్లలో పెట్టుబడులపై ఏర్పడిన మార్క్ టు మార్కెట్ కారణంగా నష్టాలు వచ్చి లాభంలో తగ్గిందని ఎస్‌బిఐ వెల్లడించింది. గడచిన మూడు నెలల్లో బ్యాంక్ వ్యాపారం, లాభదాయకత, ఆస్తుల నాణ్యత పరంగా సముచిత పనితీరునడు కనపర్చిందని ఎస్‌బిఐ ఛైర్మన్ దినేశ్‌ఖారా ఈ సందర్భంగా తెలిపారు.

అయితే బాండ్ల రిటర్నుల రేట్లు గణనీయంగా పెరగడంతో ఏర్పడిన మార్క్ టు మార్కెట్ నష్టాలు బ్యాంక్ నికర, నిర్వహణ లాభాలపై ప్రభావం చూపాయన్నారు. గత మూడు నెలలకు బ్యాంక్ మార్క్ టు మార్కెట్ నష్టాలు 6,549 కోట్ల రూపాయలుగా నమోదయ్యాయని వెల్లడించారు.

# ఎస్ఐ పరీక్షరాసి ఇంటికెళుతుండగా లారీ ఢీకొని యువకుడి మృతి



ఆంజనేయులు (ఫైల్)

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), ఆగస్టు 7, ప్రభాతవార్త:** ఎస్ఐ కావాలనే ఆశతో తమ్ముడి పెళ్లికిసైతం వెళ్లకుండా పరీక్ష రాసి ఊరికి తిరుగు ప్రయాణమైన ఓ యువకుడిని మృత్యువు ఓ ట్యాంకర్ రూపంలో కబలించింది. ఎస్ఐ పరీక్షరాసి నల్లకుంటలోని తన ఇంటికి వెళుతున్న యువకుడిని వెనకనుండి వచ్చిన నీటి ట్యాంకర్ బలంలో ఢీకొట్టడంతో కిందపడిపోయిన యువకుడి తలపైనుండి ట్యాంకర్ వెళ్లడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన ప్రకారం.. నల్లకుంటకు చెందిన ఆంజనేయులు ఆలియాస్ అంజయ్య నగరశివారు దుండిగల్ పరిధిలోని ఎంఎల్ ఆర్ఐటిలో ఆదివారం ఉదయం జరిగిన సబ్‌ఇన్‌స్పెక్టర్ ప్రవేశపరీక్షకు హాజరై బైక్‌పై తిరిగి వెళతున్నాడు. షాపూర్‌నగర్ సమీపంలోని టిఎస్ఐఐసి కాలనీ నుండి వెళుతుండగా ఆదేదారితో అతివేగంగా వచ్చిన వాటర్‌ట్యాంకర్ అదుపుతప్పి ఆంజనేయులు (32)ను ఢీకొనడంతో కిందపడిపోయాడు. అయితే అదే వేగంతో వాటర్‌ట్యాంకర్ అతని తలపై నుండి వెళ్లిపోయింది. దీనితో తీవ్రంగా గాయపడిన ఘటనాస్థలంలోనే మృత్యువాత పడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ పరారయ్యాడు. స్థానికుల సమాచారంలో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని పోస్టుమాస్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడు ఆంజనేయులు తమ్ముడి పెళ్లి కూడా ఆదివారమే కావటంతో కుటుంబసభ్యుల్లో విషాదం చోటుచేసుకుంది. నిజామాబాద్‌లో తన తమ్ముడి పెళ్లి ఉన్నా ఎస్ఐ కావాలనే ఆశ ఆంజనేయులును కానరాని దూరతీరాలకు తీసుకువెళ్లింది. జీడిమెట్ల సిఐ పవన్ నాయకత్వంలో ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# న్యాయవాది హత్య కేసు నిందితుల అరెస్టు

## హత్యానేరాన్ని వారం రోజుల్లో ఛేదించిన పోలీసులు

## విచారణ అధికారులను అభినందించిన ఎస్పీ

**ములుగు, ఆగస్టు 7, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన న్యాయవాది మూలగుండ్ల హత్యా కేసును ములుగు పోలీసులు వారం రోజుల్లోనే ఛేధించారు. నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. న్యాయవాది హత్యకు రూ. 18 లక్షలు కిరాయి హంతకులకు ఇచ్చి హత్య చేసేందుకు సుఫారి ఒప్పందం కుదుర్చుకున్నట్లు ములుగు ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ వివరించారు. జిల్లా కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టరలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఎస్పీ హత్య వివరాలను వెల్లడించారు. ప్రధాన నిందితులైన నర్సంపేట ప్రాంతం గాంధీ నగర్ గ్రామానికి చెందిన గోనెల రవీందర్, హన్మకొండ ప్రాంతానికి చెందిన పిండి రవి యాదవ్, కొడిశల కుంట గ్రామానికి చెందిన వంచ రామ్మోహన్ రెడ్డి భూ వివాదంలో న్యాయవాది మల్లారెడ్డిని హత్య చేసేందుకు కుట్ర పన్నినట్లు ఎస్పీ తెలిపారు. ప్రధాన నింది తులైన ముగ్గురి పథకం అమలు చేసేందుకు నారక్కపేట గ్రామానికి చెందిన తడక రమేష్ సంప్రదించి హత్య చేసేందుకు పథకం రచించినట్లు పేర్కొన్నారు. వీరు నలుగురు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా కొక్కరంచ గ్రామానికి చెందిన ఈడిగ జయరాం, ఈడిగ వేణు, నంద్యాల జిల్లా పాములపాడు గ్రామానికి చెందిన బుక్క వెంకటరమణలతో పాటు హన్మకొండ జిల్లా గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన పెరుమాండ్ల రాజు, పెరుమాండ్ల రాకేష్, నారక్కపేట గ్రామానికి చెందిన వైనాల శివలతో సంప్రదించిన 2020 సంవత్సరంలోనే హత్యకు కుట్ర చేసినట్లు ఆయన వివరించారు. మల్లారెడ్డి హత్య కోసం పద్దెనిది లక్షలు సుఫారీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఒప్పందం ప్రకారం కాకుండా అదనపు డబ్బులు వసూలు చేసి ఆగస్టు ఒకటవ తేదీన మల్లారెడ్డి కదలికలపై రెక్కీ నిర్వహించడంతో పాటు పథకం అమలు చేసేందుకు నలుగురు వ్యక్తులు పందికుంట క్రాస్ వద్ద కాపు కాయగా మరో ఇద్దరు మల్లారెడ్డిని అనుసరిస్తూ పందికుంట వద్దకు రాగానే వాహనం వేగం తగ్గగానే వెనుక వాహనంలో ఉన్న నిందితులు మల్లారెడ్డి వాహనాన్ని ఢీకొట్టి అనుమానం రాకుండా గొడవ పడటంతో పాటు మల్లారెడ్డి కారు దిగి రాగానే కాపు కాసిన నలుగురు మల్లారెడ్డిని చెట్ల పొదల్లోకి లాక్కొని వెళ్లి కత్తులతో పొడిచి హత్య చేసినట్లు ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తెలిపారు. హత్య సమయంలో మల్లారెడ్డి ప్రతిఘటించడంతో జరిగన పెనుగులాటలో జయరాం గాయపడినట్లు ఎస్పీ వివరించారు. సంచలనం సృష్టించిన ఈ హత్య చేదించేందుకు ములుగు ఏఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకాన్, ములుగు ఓ ఎస్డీ గౌస్ ఆలం, ములుగు సిఐ శ్రీధర్, ఎస్సై ఓంకార్ యాదవ్ నిందితులను అదుపులోకి తీసుకొని విచారించి కేసును త్వరితగతిన పూర్తి చేసినందుకు ఎస్పీ అభినందించారు.

# టిఎస్ బి-పాస్‌తో 1,34,327 అనుమతులు

రాష్ట్ర ప్రభుత్వం వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** తెలంగాణలో నిర్మాణదారుల ఆదరణ పొందుతున్న టిఎస్ బిపాస్ ద్వారా ఇప్పటి వరకూ రాష్ట్రంలోని 142 పురపాలక సంస్థల్లో 1,34,327 నిర్మాణ అనుమతులు ఇచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో పురపాలక శాఖ ఆధ్వర్యంలో జారీ అవుతున్న అనుమతుల్లో జాప్యం కాకుండా ఉండేందుకు చర్యలు చేపట్టడం జరిగింది. బిల్డింగ్ ప్లాన్, లేఅవుట్, ఆక్యుపెన్సీ, భూ వినియోగం మార్పు తదితర నిర్మాణపరమైన అనుమతులను సులభతరం, పారదర్శకం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక చర్యల్లో టిఎస్ బిపాస్ ఒకటని వెల్లడించింది. పలు శాఖల నుండి నిర్మాణ తదితర అనుమతుల కోసం ప్రజలు ఇంటి నుండి ఆన్‌లైన్‌లో సంబంధిత పత్రాలను టిఎస్ బిపాస్‌కు అప్‌లోడ్ చేస్తే నిర్దేశిత సమయం లోపు ఆయా ధృవీకరణలు జారీ అవుతాయి. 75 చదరపు గజాల పైన, 600 చదరపు గజాలు, 10 మీటర్ల ఎత్తు వరకూ ఉన్న ప్లాట్ ఏరియా వ్యక్తిగత నివాస భవనానికి తక్షణం ఆమోదం లభిస్తుంది. అలాగే 500 చదరపు మీటర్ల కంటటే ఎక్కువ, లేదా 10 మీటర్ల కంటటే ఎక్కువ ఎత్తు ఉన్న అన్ని నివాస భవనాలు, నివాసేతర భవనాలకు సంబంధించి లేఅవుట్లు సింగిల్ విండో పద్ధతిన ఆమోదం ఇస్తారని వివరించింది.

# ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం: జి.చెన్నయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 7, ప్రభాతవార్త:** ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేపడితే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి మాలలు తగిన గుణపాఠం చెపుతారని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఛైర్మన్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య హెచ్చరించారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో లేని వర్గీకరణ ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే ఎందుకు చేయాలని ఆయన ప్రశ్నించారు. వర్గీకరణకు వ్యతిరేకంగా సమితి ఆధ్వర్యంలో 'హలో మాల- చలో ఢిల్లీ' వందలాది మంది కార్యకర్తలు ఆదివారం న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన మహా ధర్నాలో ఆయన ప్రసంగిం చారు. దేశంలోని 28 రాష్ట్రాలు వర్గీకరణను వ్యతిరేకి స్తున్నాయని కాని తెలుగు రాష్ట్రాలలో వర్గీకరణ చేసి మాల, మాదిగల మధ్య మరింతగా చిచ్చుపెట్టాలని బిజెపి ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఇటీవల కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, నారాయణస్వామి, మురుగన్ వర్గీకరణ చేస్తామని ఎంఆర్‌పిఎస్ సభలో ప్రసంగించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. వర్గీకరణ సాధ్యం కాదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, సుప్రీంకోర్టు, జాతీయ ఎస్సీ కమిషన్, పలు కమిషన్‌లు ప్రకటించాయని, చివరికి పార్లమెంట్‌ల సాంఘీక సంక్షేమ, సాధికారత శాఖ మంత్రి కూడా వర్గీకరణ సాధ్యం కాదని ప్రకటించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

# ఆధునిక మైనింగ్‌ను మరింత పరిపుష్టం చేయాలి

- ఎన్ఎండిసి సిఎండి సుమిత్




మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ఎండిసి సిఎండి సుమిత్

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా మైనింగ్ రంగాన్ని మరింత పరిపుష్టి చేయాల్సిన అవసరం ఉందని నేషనల్ మినరల్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండిసి) సిఎండి, ఎమ్ఇఎ హైదరాబాద్ చాప్టర్ ఛైర్మన్ సుమిత్‌దేబ్ అన్నారు. ఆధునిక సాంకేతికత, మారిన ప్రభుత్వ విధానాలపై అవగాహన పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని ఎన్ఎండిసి సమావేశ మందిరంలో మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలో మునుపెన్నడూ లేని విధంగా మైనింగ్ రంగం పురోభివృద్ధి చెందుతోందన్నారు. మరోపక్క అందుబాటులోకి వస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, మారుతున్న ప్రభుత్వ విధానాలపై సరైన అవగాహనను, దృక్పధాన్ని కలిగించే బాధ్యత మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్‌లపైనే ఉందని స్పష్టం చేశారు. మైనింగ్ పరిశ్రమలో అనేక ఆధునిక పద్ధతులు అమలవుతున్నాయని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ వంటి వినియోగం బాగా పెరుగుతోందన్నారు. ఇదే సమయంలో ప్రభుత్వాలు మైనింగ్ లీజులు, కేటాయింపులు తదితర అంశాలపై కొత్త విధానాలను అమలు చేస్తున్నాయని చెప్పారు. ఈ రెండు ప్రధాన అంశాలపై సదవగాహన కలిగిస్తూ, దేశాభివృద్ధికి మైనింగ్ రంగం చేయాల్సిన కృషిపై దిశా నిర్దేశం చేయాల్సిన బాధ్యత ఇంజనీర్స్ అసోసియేషన్ వంటి సంస్థలపై ఉందని పేర్కొన్నారు. ఆయా అంశాలపై పరిశోధనలు జరిపి అటు ప్రభుత్వానికి, ఇటు పరిశ్రమలకు సూచనలు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అలాగే మైనింగ్ రంగంలోకి వస్తున్న యువతకు కూడా సరైన అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. సమావేశాన్ని పురస్కరించుకుని పలు తీర్మానాలను సమావేశం ఆమోదించింది. ప్రధానంగా ఫస్ట్ ఎయిడ్ టెస్టింగ్ సెంటర్‌ను మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు అనుబంధంగా నిర్వహించడానికి అనుమతించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. ఈ సందర్భంగా ఇటీవల బెంగుళూరులో జరిగిన జాతీయ స్థాయి సదస్సులో విశిష్ట సేవలకు గుర్తింపుగా జీవన సాఫల్య అవార్డులు అందుకున్న ప్రముఖ మైనింగ్ మేధావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డైరక్టర్ బిఆర్‌వి సుశీల్‌కుమార్, అసోసియేషన్ జాతీయ కార్యదర్శి నరసయ్య, హైదరాబాద్ చాప్టర్ జనరల్ సెక్రటరీ బి మహేష్, మాజీ అధ్యక్షులు విఎస్ రావు, ఎండి షఫియుద్దీన్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎంఎస్ వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25
సోమవారం 08 ఆగస్టు 2022

# అధికారులు ఎక్కడ? ఎవరిని ప్రశ్నించాలి?

**- మండల సమావేశంలో ప్రజాప్రతినిధుల ప్రశ్న**
**- సమావేశానికి పలువురు అధికారులు డుమ్మా**



**మెళియాపుట్టి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** అధికారులు ఎక్కడ? ఎవరిని ప్రశ్నించాలని మండల పరిషత్ సభ్యులు సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు రాణా ఈశ్వరమ్మ ఉదయ్ ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ నేపథ్యంలో పెద్దపద్మాపురం ఎంపిటిసి సభ్యులు హంసమ్మ రుషి సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు హాజరవుతున్నప్పటికి మండలంలోని విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖలకు చెందిన పలువురు అధికారులు మాత్రం డుమ్మా కొడుతున్నారని సర్వసభ్య సమావేశం మరి ఎందుకు జరపాలని ప్రశ్నించగా మిగిలిన సభ్యులు సైతం అసహనాన్ని వ్యక్తపర్చి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో తక్షణమే గైర్హాజరు అయిన అధికారులందరికీ మండల పరిషత్ కార్యాలయం నుంచి మెమో జారీ చేయడం జరుగుతుందని ఎంపిపి రాణా ఈశ్వరమ్మ ఉదయ్ అన్నారు. దీంతో అధికార యంత్రాంగం పాలనా యంత్రాంగానికి అగౌరవ పరిచేలా ప్రవర్తిస్తున్నారని ఇరువురు సక్రమంగా సమన్వయం చేసుకున్నట్లయితే అభివృద్ధిలో మరింత ముందుకు దూసుకుపోగలమని సభ్యులు పేర్కొన్నారు. జెడ్పీటిసి గూడ ఎండయ్య మాట్లాడుతూనేడు చేనేత కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ఐటిడిఎ అధికారులు ఏ కార్యక్రమానికి హాజరు కావడం లేదని నిప్పులు చెరిగారు. పలు శాఖలకు సంబంధించిన అధికారులతో సమీక్షించడం జరిగింది. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతోకలిసి భారత్‌మాతాకి జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాణా ఈశ్వరమ్మ ఉదయ్, జెడ్పీటిసి గూడ ఎండయ్య, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అసోసియేషన్ డివిజన్ కార్యవర్గం ఎన్నిక



**పాలకొండ, ఆగస్టు 7 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని రెవెన్యూ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెవెన్యూ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులుగా ఎం.సావిత్రి (ఎఒ, ఆర్‌డిఒ కార్యాలయం) ప్రధాన కార్యదర్శిగా బి.బుచ్చిబాబు (డిప్యూటీ తహశిల్దార్, పాలకొండ)లు ఏకగ్రీవంగా ఎన్నికకాబడ్డారు. స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నికల ప్రక్రియకు ఎన్నికల పరిశీలకులు బలిజిపేట తహశిల్దార్ వివిఎస్.శర్మ, సహాయ ఎన్నికల అధికారిగా గరుగుబిల్లి మండల డిప్యూటీ తహశిల్దార్ పిఎల్ఎస్.కుమార్, ఎన్నికల పరిశీలకులుగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ సూపటింటిండెంట్ డి.శ్రీరామ్మూర్తిలు వ్యవహరించారు. ఈ నూతన కార్యవర్గంలో అసోసియేట్ అధ్యక్షులుగా ఎం.ఎన్.ప్రసాద్, ఉపాధ్యక్షులుగా డి.శేఖర్(ఎలక్షన్, డిటి) వి.విజయ్ గణేష్‌బాబు(టైపిస్ట్) కె.శ్రీవిద్యలు (సీనియర్ అసిస్టెంట్) ఎన్నికకాగా, జాయింట్ డైరెక్టర్‌గా జి.ప్రసాద్(మండల రెవెన్యూ పరిశీలకులు) జె.రమేష్ (మండల రెవెన్యూ పరిశీలకులు) పి.క్రిష్ణవేణిలు ఎన్నికయ్యారు. అలాగే కోశాధికారిగా పి.సన్యాశిరావు(సీనియర్ అసిస్టెంట్, ఎలక్షన్) కార్యవర్గసభ్యులుగా ఎస్.రాములు, జి.క్రిష్ణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక పట్ల పాలకొండ, సీతంపేట తహశిల్దార్లు పి.సోమేశ్వరరావు, ఎస్.నరసింహమూర్తి, ఎన్‌జిఒ సంఘం డివిజన్ గౌరవాధ్యక్షులు లిల్లీపుష్పనాథం, పలువురు అధికారులు అభినం దించారు. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన ఎం.సావిత్రి, బుచ్చిబాబులు మాట్లాడుతూ రెవెన్యూ అసోసియేషన్ అభివృద్ధికి సహకరిస్తామని, సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషిచేస్తామని తెలిపారు.

# డిల్లీరావు కుటుంబానికి అండగా యువత



**కవిటి, ఆగష్టు 7ప్రభాతవార్త :** మండలం బల్లిపుట్టుగ పంచాయితీ బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన జన్ని డిల్లీరావు ఇటీవల కిడ్నీ వ్యాధితో మృతి చెందాడు. వీరికి ఆరేళ్ళలోపు ముగ్గురు చిన్నారులు. దాతలారా...ఆదుకోండి అన్న వార్తకు స్పందించిన పలువురు యువత ఈ కుటుంబానికి అనేక రకాలుగా ఆదుకుంటున్నారు.అందులో బాగంగా ఆదివారం డిల్లీరావు బార్య బాసంతికి కొందరు యువత 10,650రూపాయిల ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో బార్ల ప్రదీప్, మణికంఠ, యోగి, హేమంత్, చింతామణి, నాని, హేమరాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పోటీతత్వంతో విద్యార్ధుల భవిష్యత్తు

**ఎంపిపి నిమ్మాన దాసు**



**కంచిలి,సోంపేట ఆగష్టు 7ప్రభాతవార్త:** పోటీతత్వంలో విధ్యార్థుల బావి భవిష్యత్తు ఆదారపడి ఉంటుందని సోంపేట ఎంపిపి నిమ్మాన దాసుతో పాటు సర్పంచ్ నగిరి ప్రభావతి అన్నారు. ఈమేరకు ఆదివారం సోంపేటలో రామక్రిష్ణ చారిటబుల్ ట్రస్టు మామిడిపల్లి కోదండ క్రిష్ణవారి సౌజన్యంతో శ్రీకంచి కామాక్షి సంఘం వారి అద్వర్యంలో అజాద్‌కా అమృత మహోత్సవం కార్యక్రమములో బాగంగా నియోజకవర్గ స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించబడ్డాయి.ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సులేషన్ బహుమతులను వరుసగా జెడ్‌పిహెచ్ బి గొనపపుట్టుగ, జెడ్‌పిహెచ్ బొరివంక, శ్రీగాయిత్రి పబ్లిక్ హైస్కూల్ బొయితిపుట్టుగ అలానే జెడ్‌పిహెచ్ బొరివంక, ఎపి మోడల్‌స్కూల్ సోంపేట విధ్యార్థులు కైవసం చేసుకున్నారు.ఈ సందర్బంగా ఎంపిపి నిమ్మాన దాసు మాట్లాడుతూ నేటి ప్రపంచంలో పోటీతత్వం పెరిగిందని ఇటువంటి తరుణంలో విధ్యార్థులు క్రమశిక్షణతో కూడిన విధ్యను అలవర్చుకోవాలని అన్నారు.అలానే అగ్నికుల క్షత్రియ ప్రతినిధులు జుత్తు నీలకంఠం,గొరకల వసంతకుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి పులకల శ్రీరాములు,దున్న ప్రసాదరావు,తెప్పల రవిలు మాట్లాడుతూ ప్రతి విధ్యార్థి క్రమశిక్షణతోకూడిన విధ్యను అభ్యసించాలని అలానే దేశభక్తిని కలిగి తల్లిదండ్రులకు అలానే గురువులను గౌరవించాలన్నారు.తెప్పల రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో సోంపేటకు చెందిన ముప్పన ఈశ్వరరావు,దున్న బాలక్రిష్ణ,కాళ్ళ రాజేశ్వరరావు,తెలుకల క్రిష్ణారావు,గార రాజేష్,తెలుకల రుక్మాంగధరావులతో పాటు పలువురు పెద్దలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సముదాయాన్ని పరిశీలించిన డిపో అసిస్టెంట్ మేనేజర్



**కొత్తూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త :** కొత్తూరు ఆర్టీసీ సముదాయాన్ని పాలకొండ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ ఎస్.లక్ష్మణరావు ఆదివారం సందర్శించారు. ఈ మేరకు కాంప్లెక్స్ పరిధిలో ఉన్న 16 షాపులను ఆయన తనిఖీలు చేపట్టరు. అనుమతులు లేని వస్తువులను కాలం చెల్లిన వస్తువులను కాంప్లెక్స్ పరిధిలో అమ్మకాలు జరపకూడదని షాపు యజమానులకు ఆయన పలు సూచనలు చేశారు. షాపుల్లో అమ్మకాలు జరుపుతున్న ప్రతి వస్తువును ఆయన పరిశీలించారు. కాలం చెల్లిన వస్తువుల అమ్మకాలు జరిపితే చర్యలు, పెనాల్టీలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు. అలాగే కంట్రోల్‌పాయింట్ సిబ్బంది పనితీరు పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట కొత్తూరు కంట్రోల్ పాయింట్ సిబ్బంది జె.వెంకటరావు, పి.శ్రీనులు కూడా ఉన్నారు.

# ఇంటరాక్ట్ క్లబ్‌ల బాధ్యతలు స్వీకరణ



**ఇచ్ఛాపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త :** రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో ఇంటరాక్ట్ క్లబ్‌ల నియామకం జరిగింది. ఆరు పాఠశాలల నుంచి 90 మందిని కార్యవర్గంగా నియమించి ప్రమాణస్వీకారం చేయించారు. స్థానిక రోటరీహాలులో రోటరీ అధ్యక్షులు ఎం.నవీన్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శాంతినికేతన్ స్కూల్ అధ్యక్షురాలుగా త్రిష, కార్యదర్శి లక్ష్మినర్సింహారెడ్డి, జ్ఞానభారతి స్కూల్ నుంచి సంజీవ్‌కుమార్, సిద్ధార్ధ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ధీరజ్‌కుమార్,లక్ష్మి, సత్యసాయి స్కూల్ నుంచి కావ్య, జానకిరావు, వినాయక విద్యానికేతన్ నుంచి చందన, శైలు, రవీంద్రభారతి నుంచి కావ్య బాధ్యతలు స్వీకరించారు. మొదటి విడతలో పాఠశాలలో పూలమొక్కలు నాటే కార్యక్రమం చేయించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ శ్రీనాథరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ కృష్ణమూర్తిరెడ్డి, చైర్మన్ రామకోటి, కార్యదర్శి మధుకుమార్, ఎంజి.రామన్, దినేష్‌కుమార్, కెసి పూరి, ప్రీతీశర్మ, గణేష్, లక్ష్మికాంత్, బాబూరావు, యోగేష్, డాక్టర్ డి.త్రినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**హైవేపై సూచిక బోర్డు ఏర్పాటు :**

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో లొద్దపుట్టి జాతీయ రహదారి వద్ద సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. ఫ్లైఓవర్‌నిర్మాణంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో బరంపురం, ఇచ్ఛాపురం దారులను సూచిస్తూ ఏర్పాటు చేసిన బోర్డును అసిస్టెంట్ గవర్నర్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రోటరీఅధ్యక్షులు నవీన్‌కుమార్, మధుకుమార్, పూరి, గోపీచౌదరి, జోగారావు పాల్గొన్నారు.

# తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేయోదాయకం

**బాలల హక్కుల కమిషన్ సభ్యులు సీతారాం**



**ఆమదాలవలస, ఆగస్టు 7 ప్రభాతవార్త** తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేయోదాయకమని వివిధ జాతీయ, అంతర్జాతీయ సర్వేలు వెల్లడిస్తున్నట్లుగా ఈ సంస్కృతిని ప్రోత్సహించాల్సిన గురుతర బాధ్యత అంగన్వాడీల సిబ్బందిపై ఎంతో ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ గొండు సీతారాం అన్నారు. కొర్లకోట గ్రామం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీతారాం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన పిల్లల నుంచి కనీసం ఆరు నెలల వరకు దాదాపు రెండేళ్ల పైబడిన పిల్లల వరకు తల్లిపాలు అందివ్వడం వల్ల శతశాతం ఆరోగ్యవంతులుగా ఉజ్వల భవితకు పునాదులు వేయవచ్చని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య మంత్రిత్వ శాఖ, యునిసెఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థల సర్వేలు వెల్లడిస్తున్నాయని అన్నారు. దేశంలో పిల్లలకు తల్లిపాలు అందివ్వని కారణంగా ప్రతీ ఏటా నిమోనియా, నీళ్ల విరోచనాల కారణంగా లక్ష మంది వరకు పిల్లలు మరణిస్తున్నారని అధికారిక లెక్కలు చెబుతున్నాయని అన్నారు. మన దేశంలో తల్లిపాలు పిల్లలకు ఇచ్చే వారి సంఖ్యను ఎంత ఎక్కువ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు,ప్రచార ఉధృతిని పెంచగలిగితే అంత ఆరోగ్యవంతమైన బాలల నవసమాజాన్ని స్థాపించవచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి అన్నెపు భాస్కరరావు, గ్రామ సర్పంచ్ ప్రతినిధి సనపల ఢిల్లేశ్వరరావు, తిర్లంగి రామారావు, మాజీ సర్పంచ్ సువ్వారి నేతాజీ, సిడిపిఒ బాలామణి, సూపర్‌వైజర్ లక్ష్మిభాయి, సిఆర్‌పిఎఫ్ జిల్లా కన్వీనర్ కొత్తకోట శ్రీనివాస్, కె.ఎల్లయ్య, వార్డు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత అంబేద్కర్ స్ఫూర్తితో చైతన్యవంతులు కావాలి



**వీరఘట్టం, ఆగస్టు 7 ప్రభాతవార్త :** డాక్టర్ అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరుగుతున్న పార్వతీపురం మన్యం జిల్లా జైభీమ్ రథాయాత్ర ఆదివారం వీర ఘట్టం చేరుకుంది. స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్ద జరిగిన సమావేశంలో ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట రామకృష్ణ మరియు రాష్ట్ర కన్వీనర్ బైపా అరుణ్‌కుమార్‌లు మాట్లాడుతూ యుత అబేద్కర్ ఆలోచనా స్ఫూర్తితో చైతన్యం కావాలని సమాజం కోసం క్రమశిక్షణ కలిగి బాధ్యతతో మెలగాలని, రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగు లందరూ ఏకతాటిపై నిలబడాలని మన హక్కులు మనమే సాధించుకోవాలని అన్నారు. నిజాయితీ గల రాజకీయ నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి విద్యావంతులైన యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. వీరఘట్టం మండలానికి చెందిన ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు డి.ప్రకాశరావు, ఎ.రామ్‌కుమార్, డి.తిరుపతిరావు, మన్యం జిల్లా ఎస్‌సి,ఎస్టీ, టిఎఫ్ అధ్యక్షులు అన్ను, వెంకటరావు, మండల అధ్యక్షులు అన్ను వెంకటరావు, మండల అధ్యక్షులు అంపోలు సూర్యనారాయణ, గునాన దుర్గాప్రసాద్, అరసాడ చంద్రమోహన్, ఎ.కృష్ణారావు, ఎస్.ఎర్రయ్య, ఆర్.చంటి, పి.పుష్పనాదం, ఎ.ప్రేమ్‌కుమార్, వై.దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.


# మౌళిక సౌకర్యాల కల్పనకు పెద్దపీట

**ఎంపిపి కడియాల పద్మప్రకాష్**



**కవిటి, ఆగష్టు7 ప్రభాతవార్త :** మౌళికసౌకర్యాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు కవిటి ఎంపిపి కడి యాల పద్మప్రకాష్‌లు అన్నారు. ఈమేరకు ఆదివారం మండలం శిలగాం గ్రామములో మండల పరిషత్ నిధులతో బోర్‌వెల్ నిర్మాణానికి శంఖుస్థాపన చేపట్టారు. ఈ సందర్భముగా ఎంపిపి కడియాల పద్మప్రకాష్ మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు సైతం మెరుగైన త్రాగు నీరు అందించాలనే ధ్యేయంతో మండలంలో పలుచోట్ల బోర్‌వెల్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ కడియాల హేమలత బాబురావు,నర్తు శివాజీ, ఎంపిటిసి ప్రతినిధి బడ్డాయి మురళీ,గొనయా రవి,కరగాన వల్లయ్య,కార్యదర్శి మన్మధరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సంతబొమ్మాళి ఎస్ఐగా మధుసూదనరావు



**సంతబొమ్మాళి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** సంతబొమ్మాళి ఎస్సైగా మధుసూదనరావు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా పని చేసిన గోవింద్ కొత్తూరు పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. విశాఖపట్నం టూటౌన్ పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ విభాగం నుంచి మధుసూదనరావు సంతబొమ్మాళి ఎస్సైగా పూర్తి బాధ్యతలు చేపట్టారు. ఆయనకు స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు.

# పూర్వ విద్యార్థులు సాధించిన ఘట్టాలు

**సారవకోట, ఆగస్టు 7 ప్రభాతవార్త**

సారవకోట జెడ్పీ హైస్కూల్‌లో 1987-88 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఇదే పాఠశాలలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కలయిక సభను ఏర్పాటు చేశారు. అప్పటి తీపి చేదు జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అప్పటి గురువులను సన్మానించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడిపారు.

# హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- ఎంపిడిఒ త్రినాధులు**




**పాలకొండ, ఆగస్టు 7 ప్రభాతవార్త :** పాలకొండ అజాదీకా అమృత మహోత్సవ్‌లో భాగంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఒ డి.త్రినాధులు పిలుపునిచ్చారు. ఈనెల 13,14,15 తేదీల్లో ప్రతి ఇల్లు, కార్యాలయం ఇలా అంతటా త్రివర్ణ పతాకం ఎగురవేయాలన్నారు. ఆదివారం పాలకొండ మండలం సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఇతర సంఘాల టీచర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీను వైస్ ఎంపిపి కనపాక సూర్యప్రకాష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ వరకు రోజుకో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం మానవహారం నిర్వహించారు. కార్యక్రమానికి తెలుగు ఉపాధ్యాయులు యోగా గురువు జనార్ధన్‌రావు, అధ్యాపకులు రమేష్‌సాహు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# గురువే ప్రత్యక్ష దైవ్యం : ఎమ్మెల్యే డాక్టరు బెందాళం అశోక్



**కవిటి, ఆగష్టు7 ప్రభాతవార్త :** గురువే ప్రత్యక్య దైవం అంటూ స్థానిక ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్ అన్నారు.ఈమేరకు ఆదివారం కవిటి శ్రీలోళ్ళ నారాయణమూర్తి కళ్యాణమండపంలో 1972-73 సంవత్సరాలకు సంబదించి విధ్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది.ఈ సందర్భముగా అలనాటి ఉపాధ్యాయులు చక్రపాణి, బాలయ్య అలానే పలువురు ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించే కార్యక్రమము చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఆశోక్ మాట్లాడుతూ చిన్ననాటి విధ్యార్థి జీవితంలో శృతులు ఎన్నడూ మరువలేమని అలనాటి ఉపాధ్యాయులు చేపట్టిన కృత్యాలు నేటి మన జీవితానికి పునాదిరాళ్ళుగా అభివర్ణించారు.నాడు మనపట్ల ఉపాధ్యాయులు చేపట్టిన శిక్షణ నేడు మనమంతా గొప్పజీవితాన్ని అనుభవిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్నేహితులంతా తమ తమ జీవిత విశేషాలను అభివర్ణించారు.

# నగరపంచాయతీ గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన



**పాలకొండ, ఆగస్టు 7 ప్రభాతవార్త** పాలకొండ నగరపంచాయతీ శాఖాగ్రంధాలయంలో గ్రంధాలయశాఖ సంచాలకుల ఆదేశం మేరకు అందుబాటులో ఉన్న పుస్తకాలను ప్రదర్శించారు. ఆదివారం గ్రంధాలయాధికారి బి.గణేష్‌బాబు పుస్తకప్రదర్శన చేసి ప్రతి నెలా అందుబాటులో ఉన్న పుస్తకాల వివరాలను తెలియజేస్తున్నామని, సంపాదకులు వాటిని వినియోగించుకోవాలని కోరారు. తెలుగు అకాడమీ పుస్తకాలతో పాటు ప్రజాశక్తి, విశాలాంధ్ర పబ్లిషింగ్ చేసిన పుస్తకాలను అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆయనతో పాటు సహాయకుడు ఈశ్వర్ పాల్గొన్నారు.

# నౌపడ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన




**సంతబొమ్మాళి, ఆగస్టు 7 ప్రభాతవార్త** సంతబొమ్మాళి మండలం నౌపడలోని శాఖా గ్రంథాలయంలో ఆదివారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఇండియన్ ఎకానమీ, జాగ్రఫీ, ఆంధ్ర ప్రదేశ్ చరిత్ర, రీజనింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, జనరల్ ఇంగ్లీష్ తదితర పుస్తకాలతో పాటు అన్ని పోటీ పరీక్షలకు సంబంధించిన కొత్త పుస్తకాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి బి.రూపావతి మాట్లాడుతూ గ్రంథాలయాల్లో పోటీ పరీక్షల పుస్తకాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే చిన్న పిల్లల కథల పుస్తకాలు, పెద్దలకు పురాణ పుస్తకాలు తదితర పుస్తకాలతో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ పుస్తక ప్రదర్శనలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని ఆటో డ్రైవర్ ఆత్మహత్య

**కోటబొమ్మాళి, ఆగస్టు 7 ప్రభాతవార్త :**

మండలం కురుడు గ్రామంలోని కాలనీకి చెందిన ధర్మాన రామారావు (43) ఆటో డ్రైవర్ ఆదివారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు మృతుడు శనివారం గార మండలం గొర్రెలవానిపేట బంధువుల ఇంటికి వివాహానికి వెళ్లి వారితో గొడవపడి మనస్థాపానికి గురై రాత్రి అక్కడ నుంచి ఇంటికి చేరుకుని తెల్లవారుజామున తన ఇంటి ముందు ఉన్న షెడ్‌లో ఉరి వేసుకుని మృతి చెందాడని పోలీసులు తెలిపారు. మృతుని భార్య లక్ష్మి రిమ్స్ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ ఎఎన్ఎంగా విధులు నిర్వహిస్తోంది. ఈయనకు కుమారుడు ముఖేష్, కుమార్తె వందనలు ఉన్నారు. శవపంచనామా జరిపి అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నటు ఎస్సై ఖాదర్‌భాషా తెలిపారు.

# 45 వసంతాల మధుర స్మృతిలో...



**ఇచ్ఛాపురం,ఆగస్టు 7 ప్రభాతవార్త** వారంతా 45 ఏళ్ల కిందట చదువులు పూర్తి చేసుకుని ప్రస్తుతం అందరు పదవీ విరమణ పొంది స్నేహితుల దినోత్సవం సందర్భంగా పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 1974-79 మధ్య కాలంలో పదవ తరగతి, ఇంటర్మీడియెట్, డిగ్రీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు స్థానిక కోదండ రామస్వామి ఆలయంలో కలుసుకున్నారు. సుమారు 23 మంది వారి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. త్వరలోనే ఓల్డ్ స్టూడెంట్‌పేరుతో సొసైటీ రిజిస్ట్రేషన్ చేసి ఓల్డేజ్ హోం ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. వీరిలో మాజీ ఐఎఫ్ అధికారి ఎం.ఢిల్లీరావు, స్టీల్‌ప్లాంట్ ఉద్యోగి రామలింగేశ్వరరావు, పూర్వపు ఎయుపి స్కూల్ ఉపా ధ్యాయుడు కె.రామస్వామి, రిటైర్డ్ హెచ్‌ఎంలు శంకరరావు, ఢిల్లీరావు, తులసీరావు, స్థానిక జ్యూయలరీ షాపు యజమాని కోదండరావు, డోకి శంకరరావు, బర్రి సూర్యారావు, తదితరులు ఉన్నారు.

# 'బ్రహ్మాస్త్ర' ఆసక్తికర విశేషాలు

ప్రస్తుతం పాన్ఇండియా స్థాయిలో సౌత్ నుంచి వస్తున్న సినిమాలు ఎంత భారీ విజయాలను సొంతం చేసుకుంటున్నాయో విషయం తెలిసిందే.. దీంతో బాలీవుడ్ ఆడియెన్స్ కూడ తమ మార్క్ భారీ హిట్స్ కోసం వెయిట్ చేస్తున్నారు.. ఆ కోవకు చెందిన చిత్రం 'బ్రహ్మాస్త్ర' కూడ ఉంది.. రణబీర్ కపూర్, ఆలియాభట్ జోడీగా ఈచిత్రంలో నటించారు.. ఆయాన్ ముఖర్జీ దర్శకత్వంలో



రూపొందింది.. మూడు భాగాలుగా ఈచిత్రాన్ని ప్లాన్చేశారు... దీనికి సంబంధించిన విషయాలను దర్శకుడు తాజాగా రివీల్ చేశారు.. అసలు ఈసినిమాకు బీజం పడింద 2011 హిమాలయాల్లో అని తాను కెరీర్స్టార్ట్ చేసిన ఆ సమయంలో హిమాలయాస్లో షూటింగ్ జరిపే సమయంలో అక్కడున్నపుడు తనకు చాలా ఆలోచనలు ఆధ్యాత్మికంగా వచ్చాయని తెలిపారు.అవి మన పురాణాలు, ఇతిహాసాల కథనే ప్రస్తుతం టెక్నాలజీని వినియోగించి చూపిస్తే ఎలా ఉంటుందో అని అన్పించిందట.. అపుడు స్టార్ట్ అయిన ఈ సినిమా వర్క్ ఇప్పటికీ భారీస్థాయిలో వచ్చిందని తెలిపారు. ఈసినిమాలో భారీస్థాయిలో గ్రాఫిక్స్ ఉపయోగించామి, విజువల్స్ను కూడ ఆయన చూపించారు.. తన పదేళ్ల కష్టం ఇపుడు ఫైనల్గా రాబోతోందని తెలిపారు.. ఈ విధమైన సినిమా తప్పకుండా మనదేశ సినిమాను మరోస్థాయికి తీసుకెళ్తుందని ఆయన తెలిపారు.. సెప్టెంబర్ 9న ఈచిత్రం ఇంగ్లీషులో కూడ విడుదల అవుతోంది.

# ఘనంగా 'పూర్ణ' మూవీ ప్రారంభం

వరుణ్ హీరోగా సోనాక్షి వర్మ, చైతన్య ప్రియ హీరోయిన్లుగా ఎంఆర్డీ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ఎంఆర్ దీపక్ దర్శక, నిర్మాతగా రూపొందుతున్నచిత్రం పూర్ణ.. లవ్స్టోరీతోపాటు సస్పెన్స్ థ్రిల్లర్గా తెరకెక్కబోతోంది.. ఈసందర్భంగా దర్శక, నిర్మాత దీపక్ మాట్లాడారు.. ప్రస్తుతం



సమాజంలో అమ్మాయిలపై అత్యాచారాలు జరుగుతున్నాయని,వాటి నుంచి అమ్మాయిలు తమకి తాము ఎలా కాపాడుకోవాలనేద ఈచిత్ర కథాంశమన్నారు. ఆదివారం హైదరాబాద్ ఫిలిం ఛాంబర్ లో సినీ ప్రముఖల సమక్షంలో ఈచిత్రం ప్రారంభం జరుపుకుంది.. పూజా కార్యక్రమాల అనంతరం హీరో, హీరోయిన్లపై తొలి సన్నివేశానికి ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ క్లాప్ ఇచ్చారు. నిర్మాతల మండలి కార్యదర్శి టి. ప్రసన్నకుమార్ కెమెరా స్విచ్చాన్ చేశారు..చక్కటి లవ్స్టోరీతోపాటు సస్పెన్స్ థ్రిల్లర్గా ఈ మూవీ ఉంటుందని మేకర్స్ తెలిపారు. కార్యక్రమంలో హీరో వరుణ్, హీరోయిన్ సోనాక్షి వర్మ, మరో హీరోయిన్ చైతన్య ప్రియ, నటుడు విజయ్ భాస్కెర్, మరో నటుడు అజాద్ తదితరులు మాట్లాడారు.

# 'దసరా' మూవీ నుంచి ఫ్రెండ్షిప్డే పోస్టర్..



నాని హీరోగా , నూతన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రాబోతున్న చిత్రం దసరా.. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ పతాకంపై నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో నాని మునుపెన్నడూ చేయని మాస్ రోల్లోకన్పిస్తున్నారు. ఈచిత్రం కోసం మాస్, రగ్డ్గా ఆయన మేకోవర్ అయ్యా రు.. తెలంగాణ యాసలో డైలాగులు చెప్పనున్నారు. షూట్లో ఎక్కువ భాగంగా హ్యుమిడిటీతోకూడిన పరిస్థితుల్లో జరుగుతోంది.. నాని కెరీర్లో ఫస్ట్పాన్ ఇండియా మూవీగా రాబోతోంది.. ఫ్రెండ్ షిప్ డే సందర్భంగా ఆదివారం నాని, అతని గ్యాంగ్తో కలిసి ఉన్న ప్రత్యేక పోస్టర్ను విడుదల చేశారు.. ఈ పోస్టర్లో నాని అండ్ కో రెండు రైల్వేట్రాక్ల మధ్య కూర్చొని అందరూ నవ్వుతూ కన్పించారు.ఫుల్లెంగ్త్ మాస్, యాక్షన్ ప్యాక్డ్ పాత్రలతో కన్పిస్తున్న ఈచిత్రం గోదావరిఖనిలోని సింగరేణి కాలరీస్ వద్ద ఉన్న ఒక గ్రామం నేపథ్యంలో జరుగుతుంది.. కీర్తిసురేష్ హీరోయిన్గా నటిస్తోంది.. ఇప్పటికే విడుదలైన స్పార్క్ ఆఫ్ దసరా గ్లింప్స్కు భారీ స్పందన వచ్చింది. నాని మాస్ గెటప్, టెర్రిఫిక్ అవతార్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది.. సముద్రఖని, సాయికుమార్, కరీనా వహాబ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. తెలుగు, కన్నడ, తమిళ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది..

# లైగర్ ప్రమోషన్స్ వేగవంతం



స్టార్హీరో విజయ్ దేవరకొండ హీరోగా రూపొందుతున్న తాజా చిత్రం 'లైగర్' పాన్ఇండియా స్థాయిలో డాషింగ్ డైరెక్టరన పూరీ జగన్నాధ్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈచిత్రం త్వరలో రిలీజ్ కాబోతోంది.. ప్రమోషన్స్ జోరును పెం చేసింది యూనిట్.. ఇప్పటికే విడుదలైన పాటలు ఆకట్టుకుంటున్నాయి. ఈసినిమా కోసం వినూత్నంగా ప్రమోషన్స్ చేపడుతున్నారు. పాట్నాలో ఒక ఫేమస్ గ్రాడ్యు యేషన్ చాయ్ వాలా.. వారిని కలిసి వారితో ముచ్చటించి టీ తాగి తమ సినిమా ప్రమో షన్స్లో విజయ్ దేవర కొండ పాల్గొన్నారు.. దీనికి సంబంధించి ఫొటోలు సోషల్ మీడి యాలో ఇపుడు వైరల్ అయ్యాయి.. రమ్య కృష్ణ , మైక్ టైసన్ కీలకపాత్రల్లో నటిస్తుం డగా, విజయ్ దేవరకొండకు జోడీగా అనన్యాపాండే హీరోయిన్గా కనువిందు చేయనుంది..

# ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉంది

## -'లాల్ సింగ్ చడ్డా' ప్రీమియర్షోలో చిరంజీవి

మెగాస్టార్ చిరంజీవి సమర్పణ(తెలుగు)లో వయాకామ్ స్టూడియోస్, పారామౌంట్ పిక్చర్స్, అమీర్ఖాన్ ప్రొడక్షన్స్ పతాకంపై అమీర్ఖాన్ , కరీనాకపూర్, అక్కినేని నాగచైతన్య నటీనటులుగా అద్వైత్ చందన్ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం లాల్సింగ్ చడ్డా.. అమీర్ఖాన్, కిరణ్రావు, జోయతి దేశ్ పాండే , అజిత్



అంధారే సంయుక్తంగా నిర్మిస్తున్నారు. హాలీవుడ్లో సూపర్హిట్ అయిన ఫారెస్ట్ గంప్ అనే సినిమాకు అధికారిక రీమేక్గా రాబోతోంది.. ఈచిత్రంలో నాగచైతన్య బాలరాజుగా కీలకపాత్రలో



కన్పించనున్నారు. అమీర్ఖాన్తో కలిసి సైనికుడిగా ఆయన నటిస్తున్నారు. విడుదలైన ట్రైలర్, పాటలకు మంచి స్పందన వస్తోంది. తెలుగులో ఈసినిమాను గీతా ఆర్ట్స్ సంస్థ డిస్ట్రిబ్యూషన్ చేస్తుండటం విశేష:.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈచిత్రం తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబతోంఒది.. ఈచిత్రం ప్రమోషన్స్లోభాంగా హైదరాబాద్ ఎఎంబి స్క్రీన్స్లో జరిగిన సెలబ్రిటీ స్పెషల్ ప్రీమియర్ షో ను ఆట్టహాసంగా నిర్వహించారు.. అమీర్ఖాన్, మెగాస్టార్ చిరంజీవి, అక్కినేని నాగార్జున-అమల దంపతులు, అక్కినేని నాగచైతన్య, మెగా నిర్మాత అల్లు అరవింద్, యువ హీరోలు, సాయితేజ్, అల్లు శిరీష్,కార్తికేయ,దర్శకుడు మారుతి, హరీశ్శంకర్, నిర్మాతలు సురేష్బాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మెగాస్టార్ చిరంజీవి మాట్లాడారు. గతంలో తను చెప్పనట్టుగానే అమీర్ఖాన్ అంటే తనకు చాలా ఇష్టం అన్నారు. అమీర్ ఇండస్ట్రీకి ఒక ఖజానా లాంటి వ్యక్తి అన్నారు.. దేశంలో గర్వించదగ్గ నటుల్లో ఆయనొకరు అని అన్నారు.. ఈచిత్రాన్ని తెలుగులో సగౌరవంగా సమర్పిస్తున్నట్టు తెలిపారు. ఇది ఓ బాధ్యతగా ఫీలవుతున్నానని చిరంజీవి తెలిపారు. ఈచిత్రంలో నాగచైతన్యపాత్ర అద్భుతంగా ఉంటుందన్నారు.. ఈ పాత్రలకు తెలుగు ప్రేక్షకులు బాగా ఎమోషనల్గా కనెక్ట్ అవుతారని అన్నారు. ఆగస్టు 11న విడుదల అవుతోందని , ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.



**వైరల్ పిక్:** ఇద్దరు ప్రముఖులు ఒకే చోట కలవటం సినీ,రాజకీయ వర్గాల్లో ఇపుడు హాట్ టాపిక్గా మారింది వివరాల్లోకి వెళ్లితే తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ సిఎం చంద్రబాబునాయుడు, సౌత్ సూపర్స్టార్ రజనీకాంత్ ఒకరికొకరు తాజాగా దేశ రాజధాని ఢిల్లీలో కలుసుకున్నారు.. ఈ సమ యంలో ఇద్దరూ కూడ ఒకరికొకరు చాలా ఆప్యాయంగా మాట్లాడుకోవటం కన్పించింది.. దీంతో సినీ, రాజకీయవర్గాల్లో వైరల్గా మారింది.

# అంతులేని ఆనందం




'అతిలోకసుందరి' దివంగత శ్రీదేవి కూతురుగా బాలీ వుడ్లో ఎంట్రీ ఇచ్చిన జాన్వీకపూర్.. తాజాగా నటించిన చిత్రం గుడ్ లక్ జెర్రీ... ఈచిత్రం అప్పట్లో నాలుగేళ్ల క్రితం నాయన తార నటించిన 'కోకో కోకిల'మూవీకి రీమేక్గా తెరకెక్కిం ది.. కాగా గత నెల 29న ప్రముఖ ఓటిటి డిస్నీ హాట్స్టార్లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. ఈ మూవీ సక్సెస్ పై జాన్వీ తాజాగా మీడియాతో మాట్లాడింది.. మూవీ కోసం తనతోసహా టీం మొత్తం ఎంతో కష్టపడ్డాం అని పేర్కొంది. ఈ మూవీపై లేడీ సూపర్స్టార్ నయన తార పాజిటివ్గా స్పందించారనే వార్త ఇటీవల తను వినటం జరిగిందని తెలిపింది.. ఆమె ఫోన్ నెంబర్ తీసుకుని ఆమెకు సంతోషం వ్యక్తం చేస్తూ మెసేజ్ పెట్టానని తెలిపింది. ఆమె రిప్లై ఇచ్చిందని జాన్వీ తెలిపింది.. కెరీర్ బిగినింగ్లోనే ఇలాంటి నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్ర ఎంచుకున్నందుకు గర్విస్తునాన..నీకు అభినందనలు అని నయనతార మెసేజ్ పెట్టటం మర్చిపోలేనని , అంతులేని ఆనందాన్నిచ్చిందని తెలిపింది.

# ట్రైలర్కు అనూహ్య స్పందన...



టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా నటించిన చిత్రం కార్తికేయ2 . చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు.. కార్తికేయకు ఇది సీక్వెల్గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ ఇంట్రెస్టింగ్ సీక్వెల్ను అనౌన్స్చేసిన నాటినుంచి అంచనాలు భారీ పెరిగాయి.. రిలీజ్ డేట్లో వాయిదాల అనంతరం ఎట్టకేలకు ఈ చిత్రం రెడీ అయ్యింది.. ఈ గ్యాప్లో మేకర్స్ మరో ట్రైలర్ను విడుదల చేశారు.. కాలభైవర సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. ఈచిత్రం కోసం దర్శకుడు చాలా కష్టపడతున్నారు.. ఈసినిమా అత్యద్భుతమైన విజువల్ ఫీస్ట్గా ఉండబోతోందని ట్రైలర్ను చూస్తే తెలుసోతనంది.. ఈ చిత్రంలో ముగ్ధ పాత్రలో అనుపమ పరమేశ్వరన్ కన్పించనుంది.. నిఖిల్కు జోడీగా నటిసోతనంది.. ప్రముఖ బాలీవుడ్ నటుడు అనుపమ్ఖేరన ఇందులో కీలకపాత్రలో నటిస్తున్నారు. ఆసక్తికరమనఐన విషయం డాక్టర్ కార్తికేయ ప్రయాణం, శ్రీకృష్ణుడుచరిత్రలోకి ఎంటరవుతూ కన్పిస్తున్నారు ఈయన.. ఈచిత్రంలోని భావాన్ని ట్రైలర్ రూపంలో చందు మొండేటి ప్రేక్షకల కళ్లకు కట్టినట్టు చూపించారు. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని ఆగస్టు 13న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రేక్షకుల చెంతకు రాబోతోంది..


# బేబీ బంప్లో ఆలియాభట్

బాలీవుడ్ స్టార్ జోడీ రణబీర్ కపూర్, ఆలియాభట్ వివాహ బంధంతో ఒకటైన సంగతి తెలిసిందే. రీసెంట్గా ఆలియా ప్రెగ్నెన్సీన అయిన సంగతి కూడ తెలిసిందే.. ఆలియా గర్భం దాల్చినప్పటికీ, షూటింగ్స్కు మాత్రం బ్రేక్ ఇవ్వకుండా ఉండటం, ప్రమోషన్స్లో కూడ పాల్గొంటోంది.. ఈ క్రమంలో తన భర్త రణబీర్కపూర్ 'బ్రహ్మాస్త్ర' సినిమా ప్రమోషన్స్లో పాల్గొందీ భామ... బ్రహ్మాలో ఓ సాంగ్ ప్రివ్యూ లాంచ్ కోసం ఆలియా తన బేబీ బంప్తో కన్పించింది. ఆలియా బేబీ బంప్ హైలెట్ కావటంతో ప్రస్తుతం ఈ ఈవెంట్కు సంబంధించిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి.. ఈ జంటకు నెటిజన్లు శుభాకాంక్షలు తెలిపారు.. కాగా సెప్టెంబర్ 9న 'బ్రహ్మాస్త్ర' మూవీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.




# మాలాశ్రీ కుమార్తె హీరోయిన్గా..

ప్రముఖ నిర్మాత దివంగత రాము, సీనియర్ నటి మాలాశ్రీ కుమార్తె రాధనా రామ్ పాన్ ఇండియా చిత్రంతో హీరోయిన్గా పరిచయం కాబోతోంది.. ఛాలెంజింగ్ స్టార్' మూవీ దర్శన్తో కలిసి డి56 వర్కింగ్ టైటిల్తో ఈచిత్రం రూపొందుతోంది.. బెంగళూరులోని శ్రీ రవిశంకర్ గురూజీ ఆశ్రమంలో తాజాగా వరమహాలక్ష్మి పర్వదినం సందర్భంగా ఈచిత్రం ప్రారంభమైంది.. శ్రీ




రవిశంకర్ గురూజీస్వయంగా హాజరై సినిమా తొలి సన్నివేశానికి కెమెరా స్విచ్చాన్ చేశారు.. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత రాక్లైన్ వెంకటేష్ తన రాక్లైన్ ప్రొడక్షన్స్ బ్యానర్పై నిర్మిస్తు న్నారు. తెలుగు,కన్నడ, మలయాళం, తమిళ, హిందీ భాషల్లో తెరకెక్కుతున్న ఈచిత్రానికి తరుణ్ సుధీర రచన, దర్శకత్వం వహిస్తు న్నారు.. తెలుగులో అనేక సూపర్హిట్ చిత్రాల్లో హీరోయిన్గా నటించిన మాలాశ్రీ అందం అభినయంతో అశేష అభిమానులను సంపాదిం చుకున్న సంగతి తెలిసిందే.. ఇపు డు మాలాశ్రీ కూతురు రాధనా రామ్ హీరోయిన్గా పరిచ యం కానుండటంతో అందరిలోనూ ఆసక్తి నెలకొంది.. ఈసందర్భంగా మాలాశ్రీ మాట్లా డారు.. తన కూతురు హీరోయిన్గా ఎంట్రీ కాబో తోందని తనకు అందరి ఆశీస్సులు అందజేయాలని కోరారు..మంచి టీమ్తో ఆమె సినీరంగ ప్రవేశంచేయటం ఆనందంగా ఉందన్నారు. తనకు చిన్నతనం నుంచి నటిని కావాలనే కోరిక ఉందని, ముంబైలో నటన, డాన్స్ నేర్చుకుందన్నారు.. కార్యక్రమంలో రాధనా తదితరులు మాట్లాడారు. డి56 సోషల్ మెసేజ్ తో కూడిన యాక్షన్ ఎంటర్ టైనర్గా తెరకెక్కబోతోంది.. అధికశాతం బెంగళూరులో ప్రత్యేకంగా వేసిన సెట్స్లో షూటింగ్ జరగనుంది..





**ఈవెంట్ పిక్:** ప్రముఖ హీరోయిన్ మాళవికా మోహనన్ తన పుట్టినరోజు వేడుకను ఘనంగా జరుపు కున్నారు. స్నేహితుల మధ్య జరిగిన వేడుకక సంబంధించిన ఫొటోలు వైరల్ అయ్యాయి..



# ఫీడర్ అంబులెన్స్ వరంలాంటిది




**శృంగవరపుకోట, ఆగస్టు 7 ప్రభాతవార్త :** మండలంలోని పక్క కొండ ప్రాంతంలో ఉన్న దారపర్తి, మూల బొడ్డవర గిరిజన పంచాయతీలకు అలాగే మండల పరిధిలో ఉన్న విశాఖ ఏజెన్సీకి సంబంధించి పలు గిరిజన గ్రామాల గిరిజనులకు ఫీడర్ అంబులెన్స్ (108) ప్రభుత్వం అందిస్తున్న ఉచితసేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. కొండ ప్రాంతాలలో ఉన్న గిరిజనులు అనారోగ్యానికి గురైతే వారికి మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తారు. అయితే కొండ ప్రాంతాలలో ఉన్న గిరిజనులు అనారోగ్యానికి గురైతే ముందుగా ఫీడర్ అంబులెన్స్ (108)కు సమాచారం అందించి తరువాత కొండ ప్రాంతం నుంచి ఆయా కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురైన వ్యక్తులను డోలి సహయంతో కొండ దిగువ ప్రాంతానికి తీసుకొచ్చి అనంతరం అక్కడ అందుబాటులో ఉన్న ఫీడర్ అంబులెన్స్‌లో ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తారు. ఎస్.కోట మండలానికి కొండ ప్రాంతాలలో గిరిజనుల కోసం ఒకేఒక ఫీడర్ అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ అంబులెన్స్ మూలబొడ్డవర పంచాయతీ మెట్టపాలెం (కొండదిగువ ప్రాంతం) గ్రామంలో 24 గంటలు అందుబాటులో ఉంటుంది. ఈ ఫీడర్ అంబులెన్స్ కొండ ప్రాంతాలలో ఉన్న ముఖ్యంగా గర్భిణీలకు మరింత అందుబాటులో ఉండటం విశేషం. నెలకు వందకు పైగా అనారోగ్యానికి గురవుతున్న గిరిజనులను ఫీడర్ అంబులెన్స్ ద్వారా ఎస్.కోట ప్రభుత్వాసుపత్రికి వివిధ వైద్య చికిత్సల కోసం తరలిస్తున్నట్లు సమాచారం. మొత్తం మీద కొండ ప్రాంత గిరిజనుల కుటుంబాలకు ఈ పీడర్ అంబులెన్స్ కొంత వరకు వైద్యసేవలకు అందుబాటులో ఉండటం ఒకరకంగా విశేషమే. ఈ ఫీడర్ అంబులెన్స్ గిరిజనులకు మరో రకంగా వరం లాంటిదే.

# కలెక్టర్ చేతుల మీదుగా నందినికి ప్రశంసాపత్రం



**సాలూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త :** హ్యాండ్‌రైటింగ్ ట్రైనర్స్ అసోసియేషన్ ఇండియా వారు నిర్వహించిన హ్యాండ్ రైటింగ్ పోటీలలో సాలూరు పట్టణంలోని రవీంద్రభారతి పాఠశాల ఏడోతరగతి విద్యార్థిని కొల్లి నందిని పార్వతీపురం మన్యం జిల్లా బెస్ట్ స్టూడెంట్ ర్యాంకును సాదించారు. శనివారం విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ప్రముఖ కాలిగ్రఫీ, హ్యాండ్ రైటింగ్ శిక్షకులు భువనచంద్ర ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నందినికి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు, అలాగే జాయింట్ కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని అందజేసి, అబినందించారు. ఆన్‌లైన్ శిక్షణ అనంతరం నిర్వహించిన పోటీల్లో కొల్లి నందిని జిల్లా తరపున ప్రదమ స్థానంలో నిలవడంతో ఆమెను ప్రత్యేకంగా అబినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మఒడి హ్యాండ్ రైటింగ్ కాలిగ్రఫీ ఇనిస్టిట్యూట్ చైర్మన్ శేఖర్, హ్యాండ్ రైటింగ్ ట్రైనర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులను అబినందించారు.

# ఎంపిపి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**రామభద్రపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మండలాధ్యక్షులు చొక్కాపు లక్ష్మణరావు అన్నయ్య చొక్కాపు తిరుపతి నాయుడు మరణించగా మొత్తం కుటుంబం శోకసంద్రంలో ఉన్న సందర్భంలో బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావును కలిసి కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపం తెలియజేశారు.

# వృద్ధులకు ఓల్డేజ్ హోం కట్టడమే ట్రస్ట్ ధ్యేయం



**కొత్తవలస, ఆగస్టు 7 ప్రబాతవార్త :** మండలంలోని తుమ్మికాపల్లి గ్రామంలో పర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో 32 మంది ఒంటరి వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్‌కోట జనసేన నాయకులు ఒబ్బిన సత్యనారాయణ, సేవాదళ్ సభ్యులు, దందెరు జడ్పీ హైస్కూల్ హెచ్ఎం కృష్ణంరాజు ఆర్థిక సహయంతో కార్యక్రమం జరిగిందిని ట్రస్టు చైర్మన్ హరికుమార్ అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ ట్రస్టు చైర్మన చేస్తున్న సేవా కార్యక్రమాలు చాలా అబినందనీయంగా ఉన్నాయని అదేవిధంగా ఓల్డేజ్‌హోం కట్టడం అనేది చాలా పెద్ద విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు గొరపల్లి రవి, రామ దుర్గా, నక్కరాజు సతీష్, శ్రీను, సేవాదళ్ సభ్యులు పర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు శ్రావణ్‌కుమార్, డాక్టర్ రవి సాయి, దర్మ, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# పసిబిడ్డల ఎదుగుదలకు తల్లిపాలే శ్రేయస్కరం




**గరివిడి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** పసిబిడ్డలకు తల్లిలాలనకు తోడు మాతృమూర్తి పాలు అమృతంలా పనిచేస్తాయి. తల్లి ఒడిలో సేదతీరే చిన్నారులకు అమ్మ పాలు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి. ప్రతీ తల్లి నవ మాసాలు మోసి కనిపెంచే క్రమంలో తమపాలు పిల్లలకు అందివ్వడంలో శ్రద్ద కనబరచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే తల్లులు తమ సౌందర్యపరమైన, ఆరోగ్య పరమైన అంశాలను సాకుగా చూపించి పిల్లలకు పాలు ఆశించిన స్థాయిలో అందివ్వక పోవడం విచారకరం. ప్రదానంగా పట్టణాల్లో కొందరు తల్లులు పిల్లలకు పాలు అందివ్వడంలో పూర్తిస్థాయి శ్రద్ద కనబరచడం లేదనేది పలు సర్వేల్లో వెల్లడైంది. పిల్లలకు పాలిస్తే సౌందర్యం తగ్గిపోతుందన్న కారణంగా కొందరు కొద్ది రోజులకే పాలు అందివ్వకపోవడం గర్హనీయం. పుట్టినప్పటి నుంచి రెండేళ్ళ వయస్సు వచ్చేంతవరకు తల్లిపాలను బిడ్డలకు అందివ్వాలి. శిశువుకు బలవర్ధకమైన ఆహారం తల్లిపాలే. బిడ్డ ఎదుగుదలకు అవసరమైన ప్రొటీన్లు, పోషకాలు, మాంసకృత్తులు, పిండి పదార్థాలు సమతుల్యంగా తల్లిపాలలో లభ్యమవుతాయి. తల్లిపాలలో రోగనిరోధకశక్తి ఉంటుంది. బిడ్డకు వచ్చే పలురకాల వ్యాధుల నుంచి బయటపడేందుకు ఎంతగానో దోహదం చేస్తాయి. శిశువు ఆరోగ్యాన్ని రక్షణ కవచంలా నిలుస్తుంది. తల్లిపాల సేవించే బిడ్డకు పోతపాలు సేవించే శిశువుకి పలు ఆరోగ్యపరమైన తేడాలు ఉంటాయి. తల్లిపాలు తాగే పిల్లల్లో ఊబకాయం, గుండెజబ్బులు, అధిక రక్తపోటు, సుగరు వంటి వ్యాధులు తక్కువని ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిశోధనల్లో తేలిందని వైద్య వర్గాలు పేర్కొంటున్నాయి. పిల్లల్లో ఎదుగుదలతోడు మానసిక స్థితి కూడా ఉంటుంది. బిడ్డకు పాలివ్వడం వలన తల్లి మానసిక స్థితి కూడా ఉన్నతంగా ఉంటుందని వైద్యులు పేర్కొంటున్నారు. పాలిచ్చే తల్లులకు రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ ముప్పు తక్కువ. డబ్బాపాలు వలన పిల్లలకు కొన్ని రకాల ఇన్‌ఫెక్షన్లతో పాటు డయేరియా వంటి జబ్బులకు గురయ్యే అవకాశం ఉంటుంది. వంద మిల్లిమీటర్ల తల్లిపాలలో 1.5 గ్రాముల ప్రొటీన్లు, 650 మిల్లి లీటర్ల పాలలో 300 మైక్రో గ్రాముల రె.ఎ.విటమిన్, 650మిల్లిలీటర్ల పాలలో 0.25 నుంచి 0.3మైక్రోగ్రాముల బి విటిమిన్, 700 మిల్లిలీటర్ల పాలలో మూడు మిల్లి గ్రాముల ఐరన్ ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. తల్లి ప్రసవానంతరం 600 గ్రాముల అన్నం, 200 గ్రాముల పప్పు, 150 గ్రాముల కూరలు, గుడ్లు, పండ్లు, పాలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. కాగా తల్లుల అపోహలుకి తావివ్వకుండా పాలు పిల్లలకు అందించి రేపటి బావి తరాల ఉజ్వల భవిష్యత్‌కి, ఆరోగ్య సమాజానికి అవకాశం కల్పించాల్సిన అవశ్యం ఎంతైనా ఉంది. తల్లిపాలే శ్రేయస్కరం, అపోహలకు ఆస్కారం లేకుండా మాతృమూర్తులు శిశువులకు పాలిస్తారని ఆశిద్దాం ఆకాంక్షిద్దాం.

# పది అడుగుల కొండచిలువ హతం



**పాచిపెంట, ఆగస్టు 7 ప్రభాతవార్త :** మండలంలో కర్రివలస గ్రామానికి చెందిన ఇద్దరు రైతులకు తమ పంట పొలాలకు వెళ్ళే జాతీయ రహదారిలో ఆదివారం కొండచెలువ కనిపించడంతో రైతులు అప్రమత్తమై చేతి కర్రలతో హతమార్చారు. ఇద్దరు రైతు యువకులు ప్రమాదాన్ని లెక్క చేయకుండా తమ ధైర్య సాహసాలతో కొండ చిలువను కొట్టి హతమార్చారు. నిత్యం రద్దీగా ఉండే పాచిపెంట, సాలూరు రహదారి అనేక వాహనాలతో ప్రయాణీకులు ప్రయాణం చేస్తుంటారు. హతమార్చిన కొండచెలువను పలువురు ప్రయాణీకులు చూసి భయాందోలన చెందారు. పత్తి మొక్కజొన్న పంటలకు క్రిమిసంహారక మందులు పిచికారి చేయడం వలన పంట పొలాల్లో పాములు ఉండలేక రహదారులపై వీర విహారం చేస్తున్నాయి. ఈ సీజన్లో రైతులు ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అని భయాందోళనకు గురవుతున్నారు.

# తలసేమియా రోగికి రూ.1.10 లక్షల ఆర్థిక సాయం

## – టిడిపి నాయకుడు ఆనంద్‌కుమార్ ఉదారత



**నెల్లిమర్ల, ఆగస్టు 7 ప్రభాతవార్త :** మండలంలోని కొండగుంపాం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు పతివాడ శంకరరావు కుమారుడు హర్షిత్ నాయుడు వైద్య ఖర్చుల నిమిత్తం పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ ఒక లక్షా పది వేల రూపాయిల ఆర్థిక సాయం అందజేశారు. ఈ మొత్తాన్ని పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ చేతుల మీదుగా రోగి తండ్రి శంకరరావుకు ఆదివారం అందజేశారు. హర్షిత్ నాయుడు గత కొద్ది కాలంగా తలసీమియా వ్యాధితో బాధపడుతున్నాడు. ఆయనకు తమిళనాడులోని వెల్లూరు ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించాల్సి ఉందని తండ్రి శంకరరావు చెప్పారు. ఇందుకు స్పందించిన ఆనంద్‌కుమార్ ఒక లక్ష పది వేల రూపాయిలను ఉదారంగా అందజేశారు. ఇందుకు శంకరరావు కుటుంబీకులు ఆనంద్‌కుమార్‌కు, సువ్వాడ రవిశేఖర్‌కు, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రెడ్డి సత్యం, బెల్లాన రాజినాయుడు, పతివాడ పోతినాయుడు, చందక గోవిందరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# నీటికుంటలో పడి వృద్దుడు మృతి



**బొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** మండలంలోని బి.రాజేరు గ్రామ సచివాలయంకు సమీపంలో గల నీటి కుంటలో పడి గుర్తు తెలియని వృద్దుడు ప్రమాదవశాత్తూ మృతి చెందిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. సంఘటనకు సంబందించిన ఎస్.ఐ ఎస్.రవి తెలిపిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. గ్రామంలో గత 20 రోజులుగా కళ్ళు కనబడని 65 ఏళ్ల వయస్సు ఉండే వృద్దుడు బిక్షాటన చేస్తూ గ్రామంలో సంచరించేవాడని గ్రామస్తులు తెలిపారని చెప్పారు. నీటికుంటలో ప్రమాదవశాత్తూ మృతి చెందిన విషయాన్ని గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. మృతదేహాన్ని విజయనగరం మహరాజ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, మృతుని వద్ద ఎటువంటి ఆదారాలు లేవని చెప్పారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు 9121109462 ఫోన్ నెంబర్ సంప్రదించి వివరాలను తెలియజేయాలని సూచించారు.

# ముగిసిన గడపగడపకు కార్యక్రమం



**వేపాడ, ఆగస్టు 7 ప్రబాతవార్త :** మండలంలోని వావిలపాడు పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నాలుగు రోజులపాటు జరుగగా ఆదివారం మద్యాహ్నం ముగిసింది. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఎండవాలను సైతం లెక్క చేయకుండా ఇంటింటికి తిరిగి ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సర్పంచ్ బీల రాజేశ్వరి, సతీష్, గోగాడ జగన్నాథనాయుడు, గండి శ్రీరామ్మూర్తి, బోనిబాబు, బాదిరెడ్డి శంకరరావు, తదితరులు సారథ్యంలో మూడురోజుల పాటు గడపగడపకు కార్యక్రమం జరగగా నాలుగోరోజు మాజీ సర్పంచ్ గండి వెంకటరావు కూడా పాల్గొనడంతో దాదాపుగా పార్టీ అంతా ఒక తాటిపైకి వచ్చినట్లయింది. అలాగే ఆదివారం గ్రామంలో మిగిలిన ఉన్న ఇళ్లను కూడా సందర్శించి ప్రజా సమస్యలపై స్పందించారు. ఈ సందర్భంగా సిఎం జగన్మోహన్ రెడ్డి పాలనపై ప్రజాభిప్రాయ సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలి నాయుడుబాబు, డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, ఎంపిపి దొగ్గసత్యవంతుడు, జిల్లా బి.సి సెల్ అధ్యక్షులు మెరపల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

## – పట్టణంలో ర్యాలీ, శిల్పారామంలో స్టాల్స్ ఏర్పాటు




**విజయనగరం (ప్రభాత వార్త) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు విజయనగరంలో 8వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 8.30 గంటలకు పట్టణంలోని గంటస్థంభం నుండి కోట జంక్షన్ వరకు ఆప్కో ఉద్యోగులు, చేనేత జౌళిశాఖ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు ర్యాలీ నిర్వహించారు. చేనేత పరిశ్రమకు చేయూతనివ్వాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం స్థానిక బాబామెట్ట నల్ల చెరువు వద్దనున్న శిల్పారామంలో స్టాల్స్ ఏర్పాటు చేసి, ఆప్కోవారి వస్త్ర ప్రదర్శనను జిల్లా ధికారులు ప్రారంభించారు. ప్రత్యేకంగా 30 శాతం డిస్కౌంట్‌తో వస్త్రాలను విక్రయించారు. చేనేత దినోత్సవం సందర్భంగా నేత కార్మికులు కాలెపు వీరభద్రరావు (కోట గంద్రేడు), నక్కిన బసవరాజు (కుమిలి), పేరిశెట్టి సీతారాం (కోటక్కి), దొంతం సీతమ్మ (బొప్పడాం)ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆప్కో విజయనగరం డివిజన్ మార్కెటింగ్ ఆఫీసర్ పతంగి సోమేశ్వరరావు మాట్లాడుతూ చేనేత దినోత్సవ వేడుకల్లో భాగంగా 8వ తేదీ సోమవారం నుండి ఈనెల 18వ తేదీ వరకు పది రోజుల పాటు ప్రజల సౌకర్యార్థం గంట స్తంభం దగ్గరలోని (ఎస్.కె.ఎం.ఎల్ హోటల్ ప్రక్కన) ఆప్కో హ్యాండ్లూమ్ హౌస్ నెం-1 (ఫోన్ నెం.08922-272180)లో ప్రదర్శనను కొనసాగిస్తామని తెలిపారు. ఈ విక్రయశాలలో తెలుగు రాష్ట్రాలలోని చేనేత కళాకారులచే చేనేత మగ్గంపై నేసిన పోచంపల్లి, ఇక్కత్ పట్టు చీరలు, ధర్మవరం, ఉప్పాడ, సిల్క్ చీరాల, మాధవరం, చీరాల, వెంకటగిరి జరీ చీరలు, రాజమండ్రి, బందరు, పోచంపల్లి, మంగళగిరి కాటన్ చీరలు, డ్రెస్మెటీరియల్స్, దోవతలు, లుంగీలు, దుప్పట్లు, నవ్వార్లు, రెడీమేడ్ షర్ట్‌లు, పొందూరు కాటన్ మరియు పట్టు షర్టింగ్, డోర్‌మెట్లు, కార్పెట్లు మొదలగు సరికొత్త వస్త్ర రకాలు తగ్గింపు ధరలలో లభిస్తాయని చెప్పారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత పరిశ్రమకు చేయూత అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘ ప్రతినిధులు, ఆప్కో సిబ్బంది, చేనేత జౌళిశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం 25 వార్త
సోమవారం, 08 ఆగస్టు 2022 పార్వతీపురం మన్యం

# తెరపైకి బీసీ నినాదం..!

## – అసమ్మతి వెనుక అసలు కథ అదేనా?
## – సూత్రధారి ఎవరు?
## – ఒక దెబ్బకి రెండు పిట్టలు?



**విజయనగరం (ప్రభాత వార్త) :** అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండడంతో జిల్లాలో రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. బీసీ నినాదం తెరపైకి మళ్లీ వచ్చింది. ఈ బీసీ నినాదం నియోజకవర్గం రిజర్వేషన్ పరిస్థితిని ప్రభావితం చేస్తుందా? లేదంటే ఆయా పార్టీలలో అభ్యర్థి ఎంపికకే పరిమితమవుతుందా? అన్నది ఇంకా తేలాల్సి ఉంది. ఏది ఎలా ఉన్నా బీసీ నినాదం ఇటీవల కాలంలో మళ్లీ ఊపందుకుంది. బీసీలు అత్యధికంగా ఉండడంతో వారికి ప్రాతినిధ్యం పెంచాలన్న డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది. ముఖ్యంగా విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం విషయంలో అధికారపక్షానికి చెందిన ఒక వర్గం నేతలు దీనిపై గట్టి పట్టుతోనే ఉన్నారు. అమితుమీ తేల్చుకునేందుకే వారు సిద్ధమయ్యారు.

**బీసీ నినాదం!**

విజయనగరం నియోజకర్గం నిజానికి ఓసీలకు కేటాయించినది. విజయనగరం పేరు చెప్పగానే ఏ పార్టీ అయినప్పటికీ అభ్యర్థిలు ఓసీకి చెందినవారే కనిపిస్తారు. రాజావారి కుటుంబ సభ్యులు ఒక వైపు పోటీ పడితే మరోవైపు కోలగట్ల వీరభద్రస్వామి పోటీలో కనిపిస్తారు. 2014 ఎన్నికల్లో మాత్రం తెలుగుదేశం పార్టీ తరపున బీసీ అభ్యర్థిగా మీసాల గీత బరిలోకి దిగి విజయం సాధించారు. ఆ తరువాత మళ్లీ ఓసీ అభ్యర్థుల మధ్యే పోటీ జరిగింది. తదుపరి ఎన్నికలు దగ్గర పడడంతో మళ్లీ బీసీ నినాదం నియోజకవర్గంలో ఊపందుకుంది. ఇందులో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మంత్రి బొత్స వర్గీయులుగా కొనసాగుతున్న ఒక వర్గం నేతలు బీసీ నినాదాన్ని తెరపైకి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే కోలగట్లపై అసంతృప్తిని వ్యక్తం చేసిన ఆ వర్గం నాయకులు పార్టీలో తమకి సముచిత స్థానం కల్పించాలంటూ నిరసన గళం వినిపించారు. పనిలో పనిగా బీసీలకు అవకాశంపై చర్చను లేవనెత్తారు. బీసీ నినాదం ప్రస్తుతం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ నినాదం వెనుక ఎవరైనా ఉన్నారా? పనిగట్టుకుని కావాలనే ప్రస్తుతం తెరపైకి తీసుకువచ్చారా? అన్నది ప్రత్యేక విషయంగా మారింది. ఒక పధకం ప్రకారమే బీసీ నినాదాన్ని తెరపైకి తెచ్చినట్లు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. నిన్న మొన్నటి వరకు మౌనంగా ఉన్న బొత్స వర్గీయులు ఇప్పుడెందుకు ఒక్కసారిగా నిరసన గళం వినిపించారన్నది పరిస్థితిని చెప్పకనే చెబుతున్నట్లయింది.

**ఒక దెబ్బకు రెండు పిట్టలు..!**

కాగా బీసీ నినాదం అభ్యర్థులకే పరిమితమైతే పరిస్థితి ఒకలా ఉంటుంది. అలా కాకుండా నియోజకవర్గాన్నే బీసీలకు కేటాయించాలన్న రాజకీయ దుమారం రేగితే పరిస్థితులు ఇంకోలా ఉంటాయి. అదే జరిగితే అటు అశోక్ గజపతిరాజు వర్గీయులకు ఇటు కోలగట్ల వర్గీయులకు చెక్ పెట్టినట్లే. వీరెవరికీ పోటీ చేసే అవకాశం ఉండదు. అప్పుడు బీసీ అభ్యర్థులనే ఇరు పార్టీలు రంగంలోకి దించాలి. నియోజకవర్గం ఓసీలకు కేటాయిస్తే మళ్లీ బీసీ అభ్యర్థులకు అవకాశం రాదు. అలా కాకుండా నియోజకవర్గానే బీసీగా మార్చేస్తే ఏ సమస్య ఉండదు. ఈ ప్రక్రియలో భాగంగానే బీసీ నినాదం తెరపైకి వచ్చినట్లుగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

**బీసీ నాయకులు ఏరీ?**

ఒక వేళ నియోకవర్గాన్ని బీసీ రిజర్వేషన్ చేస్తే ప్రధానపక్షాలైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలకు గడ్డుకాలమే. ఎందుకంటే ఇరుపార్టీలలో కూడా పేరెన్నికగన్న బీసీ నాయకులు లేరు. తెలుగుదేశం పార్టీ పరంగా ఇప్పటికే ఒకసారి పోటీ చేసి గెలిచిన మీసాల గత ఉన్నప్పటికీ ప్రస్తుతం ఆ పార్టీలో ఆమెకు సఖ్యత అంతగా ఉన్నట్లు కనిపించడం లేదు. ఈ లెక్కన తెలుగుదేశం పార్టీలో బీసీ నాయకులు లేనట్లే. అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కూడా అదే పరిస్థితి నెలకొంది. అక్కడ కూడా సరైన బీసీ నాయకులు లేరు. ఒకవేళ నియోజకవర్గం బీసీలకు కేటాయిస్తే ఇరు పార్టీలు కూడా బీసీ నాయకులను సిద్ధం చేసుకోవాలి. అదే జరిగితే రాజకీయ సమీకరణలు పూర్తిగా మారిపోతాయి. ఈ రెండు పార్టీలలో కూడా భారీగా మార్పులు, చేర్పులు అనివార్యమవుతుంది.


**లోగుట్టు పెరుమాళ్లకెరుక?**

ఎన్నికలు దగ్గరపడుతున్న ప్రస్తుత పరిస్థితులలో బీసీ నినాదం వెనుక లోగుట్టు ఏమిటన్నదానిపై విసృతంగా చర్చ జరుగుతోంది. ముఖ్యంగా కోలగట్ల అభ్యర్థిత్వానికి చెక్ పెట్టే ఆలోచనతో పాటు రాజు కుటుంబీలకు కూడా అవకాశం లేకుండా చేయాలన్న మర్మం కనిపిస్తోంది. దీని వెనుక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత ఒకరు ఉన్నట్లుగా రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే ఉన్నఫళంగా బొత్స వర్గీయులు బీసీ నినాదం అందుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆ విషయాన్ని నేరుగా చెప్పకుండా తమకి సముచిత స్థానం కల్పించాలంటూ అసమ్మతిగళం వినిపించడం వెనుక అసలు ఉద్దేశ్యం ఇదేనని చెప్పక తప్పదు. ఎందుకంటే అసమ్మతి గళం వినిపించినవారు బీసీ వర్గానికి చెందినవారు కావడం గమనార్హం. బహుశ ముమ్మందు ప్రత్యక్షంగా బీసీ నినాదంతో నియోజకవర్గం రాజకీయ పరిస్థితులను మార్చివేసినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు.

**వైకాపాకి తలనొప్పే..!**

ఇప్పటికే అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సమస్యలున్నాయి. ప్రభుత్వ వ్యతిరేకత ఒకపక్క వెంటాడుతోంది. మరోవైపు అన్ని వర్గాల్లో అసంతృప్తి రాజుకుంది. దీనికి తోడు బీసీ నినాదం ఆ పార్టీపై ప్రత్యేక్ష ప్రభావాన్ని చూపిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే బీసీ నినాదం ఆ పార్టీకి కలిసివస్తుందా? లేదా అనేది సందిగ్ధమే. ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి మళ్లీ పోటీ చేసేందుకు నిర్ణయించుకున్నది మొదలు ఒక వర్గం నేతలు వ్యూహాత్మకంగా ముందుకు అడుగువేస్తున్నారు. ఇందులో భాగమే బీసీ నినాదం. దీనికి మొదటి అడుగే అసమ్మతి గళం. ఈ నేపథ్యంలో విజయనగరం నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు ఎలా మారనున్నయన్నది వేచి చూడాల్సిందే.

# హోటల్ వ్యాపార రంగంలో రాణించాలి



**విజయనగరం (ప్రభాత వార్త) :** హోటల్ వ్యాపార రంగ అభివృద్ధిలో రాణించాలని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం నియోజకవర్గ శాసన సభ్యులు కోలగట్ల వీరభద్రస్వామిలు అభిలషించారు. ఆదివారం నగరంలో రైల్వే స్టేషన్‌కు సమీపంలో సీఎంఆర్ జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హోటల్ విఆర్ గ్రాండ్‌ను ప్రారంభించారు. ముఖ్య అతిధులకు హోటల్ నిర్వాహకులు కేదారశెట్టి వీర వెంకట సత్యనారాయణ (వీరబాబు), కేదారిశెట్టి సీతారామ్మూర్తి (రాంపండు)లు సాదర స్వాగతం పలికారు. అనంతరం విఆర్ గ్రాండ్ లోగోను వీరు ఆవిష్కరించారు. శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి క్యాష్ కౌంటర్ ప్రారంభకులుగా వ్యవహరించి నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, శాసన సభ్యులు కోలగట్ల వీరభద్రస్వామిలు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్, జ్యూయలరీ వ్యాపార రంగాలలో అనుభవం ఉన్న నిర్వాహకులు, హోటల్ రంగంలో కూడా అడుగుపెట్టడం అభినందనీయమన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం, అధికార యంత్రాంగం కోసం ఆధునాతన వసతులతో కూడిన హోటల్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు ఇందుకూరి రఘురాజు, డీసీఎంఎస్ మాజీ అధ్యక్షులు కె.వి.సూర్యనారాయణరాజు, నగర మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతిదేవి, వైసీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు, నగర పాలక వర్గ ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్, నగరానికి చెందిన ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు తరలివచ్చి నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.

# ఆట




## పెనాల్టీ షూటౌట్‌తో నెగ్గిన భారత్ మహిళల హాకీజట్టు

### న్యూజిలాండ్‌పై గెలిచి కాంస్యం సొంతం

### కెప్టెన్ సవితా పూనియా అద్భుత గోల్‌కీపింగ్

**బర్మింగ్‌హామ్:** భారత్ ఖాతాలో కామన్వెల్త్‌క్రీడల్లో మరోపతకం చేరింది. భారత మహిళల హాకీ జట్టు కాంస్యపతకం సాధించింది. న్యూజిలాండ్‌తో జరిగినపోరులో పెనాల్టీ షైటౌట్‌లో 2:1తేడాతో భారత మహిళలు విజయం సాధించారు. మ్యాచ్‌ముగియడానికి కొద్దిసెకన్లముందు న్యూజిలాండ్‌స్కోరును సమంచేసింది. దీనితో ఆట పెనాల్టీ షూటౌట్‌కు దారితీసింది. ఇందులోభారత్ అద్భుతమైన ప్రదర్శనచేసింది. పెనాల్టీ షూటౌట్‌లో న్యూజిలాండ్ ఒకే గోల్‌సాధించగా టీమిండియా రెండు గోల్స్‌తో కాంస్యపతకం చేజిక్కించుకుంది. ముందురోజు అర్ధరాత్రిజరిగిన తర్వాత ఆస్ట్రేలియాతోజరిగిన సెమీస్‌లో భారత్ మహిళల హాకీజట్టును రిఫరీ తప్పిదం దెబ్బతీసిన సంగతి తెలిసిందే. ఈమ్యాచ్‌లో భారత్ పెనాల్టీ షూటౌట్‌తో ఓడింది. సుదీర్ఘకాలం తర్వాత భారత మహిళల హాకీ జట్టు కామన్వెల్త్‌గేమ్స్‌లో కాంస్యం సాధించింది. కెప్టెన్ సవితా పూనియా అద్భుత గోల్‌కీపింగ్‌తోనే భారత్‌పతకం సొంతంచేసుకుంది.

తీవ్ర ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో సవితా పూనియా మరోసారి తన కీపింగ్ నైపుణ్యాలుప్రదర్శించి భారత మహిళల హాకీ జట్టు కలలను తీర్చింది. కాంస్యంపోరులో ఇరుజట్లు కూడా గోల్స్‌కు తీవ్రంగా కృషిచేసాయి. రెండో అర్ధభాగంలో సలీమా గోల్‌చేయడంతో భారత్ 1:0తో ఆధిక్యంలోకివెళ్లింది. ఆతర్వాతకూడా భారత్ దూకుడు చూపింది. కివీస్‌కు గోల్‌చేసే ఛాన్స్‌లురాలేదు. చివరి క్వార్టర్ అదికూడా ఆట మరో30 సెకన్లలోముగుస్తుందనగా న్యూజిలాండ్‌కు పెనాల్టీ కార్‌నర్ లభించింది. పెనాల్టీకార్నర్‌ను క్లియర్‌చేసేక్రమంలో నవ్‌నీత్‌కౌర్‌బంతిని కాలితో తన్నింది. దాంతో రిఫరీ కివీస్‌కు స్ట్రోక్ ఇచ్చాడు. పెనాల్టీస్ట్రోక్ వినియోగించుకున్న ఒలీవియా స్కోరును సమంచేసింది. దాంతోమ్యాచ్ పెనాల్టీ షూటౌట్‌కు చేరింది. అయినా కివీస్ ఐదో ప్రయత్నాన్ని సవితా అడ్డుకుంటే భారత్‌కు కాంస్య ఖాయం అవుతుందనే క్రమంలో సవితా చేసి చూపించింది. భారత్ పెనాల్టీ షూటౌట్‌లో 2:1తో నెగ్గింది. టోర్నీమొత్తం కెప్టెన్ మంచి ఆటను ప్రదర్శించింది.

## జావెలిన్‌లో అన్నూరాణికి కాంస్యం



**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌క్రీడల్లో భారత్ పతకాల జాతరను కొనసాగిస్తోంది. ఇప్పటికే భారత్ ఖాతాలో 46 పతకాలు ఉండగా తాజాగా మరో మెడల్ వచ్చిచేరింది. ప్రస్తుత క్రీడల్లో జావెలిన్‌త్రోలో భారత్ తొలిపతకం సాధించింది. మహిళల కేటగిరీలో అన్నూరాణి జావెలిన్‌ను 60జ.03 మీటర్ల దూరం విసిరి కాంస్యపతకం గెలిచింది. కామన్‌వెల్త్‌క్రీడల చరిత్రలో మహిళల విభాగంలో భారత్‌కు ఇదే తొలిపతకం కాగా ఓవరాల్‌గా (మహిళలు,పురుషులు) మూడవది. అన్నూ మెడల్‌తో భారత్ పతకాలసంఖ్య 47కి చేరింది. కామన్‌వెల్త్‌క్రీడల పదోరోజుభారత్‌పతకాల సంఖ్య ఏడుకు పెరిగింది. మహిళల 48 కిలోల వెయిట్‌లో నీతూ గంగాస్, పురుషుల 48:51 కిలోల విభాగంలో అమిత్‌పంగాల్, ట్రిపుల్‌జంప్‌లో ఎల్డోస్‌పాల్ పసిడిపతకాలు సాధించగా పురుషులు ట్రిపుల్‌జంప్ ఈవెంట్‌లో అబ్దుల్లా అబూబాకర్ రజతం, మహిళల హాకీ పురుషులు పదివేల మీటర్లరేస్‌వాక్‌లో సందీప్‌కుమార్, మహిళల జావెలిన్‌త్రోలో అన్నూరాణి కాంస్యపతకాలుసాధించారు.

## విండీస్ బౌలర్లను ఆటాడుకున్న భారత్ బ్యాటర్లు

### చివరి టి20 మ్యాచ్‌లో 88 పరుగుల తేడాతో భారత్ విజయం

### 15.4 ఓవర్లలోనే విండీస్ ఆలౌట్



**బర్మింగ్‌హామ్:** భారత్ వెస్టిండీస్‌మధ్య జరుగుతున్న చివరి టి20 మ్యాచ్‌లో భారత్ బ్యాటర్లు వీరవిహారంచేసి విండీస్ బౌలర్లను ఉతికి ఆరేసారు.అంతేకాకుడా బౌలింగ్‌లోనూ విండీస్ బ్యాటర్లను కట్టడిచేసారు. 88 పరుగుల తేడాతో ఐదో టి20 మ్యాచ్‌ను కైవసంచేసుకుని సిరీస్‌ను స్వీప్‌చేసి భారత్ జట్టు విజయపరంపరకొనసాగించింది. తాత్కాలిక కెప్టెన్‌గా వచ్చిన హార్ధిక్ పాండ్యా చివరిమ్యాచ్‌లో తన సత్తాను చూపించాడు. లక్ష్యఛేదనలో బ్యాటింగ్‌చేపట్టిన వెస్టిండీస్ జట్టు 15.4 ఓవర్లలోనే 100 పరుగులుమాత్రమే చేయగలిగింది. దీనితో 88 పరుగులు తేడాతో భారత్ విజయం నమోదయింది. ఐదుమ్యాచ్‌ల టి20 సిరీస్‌ను భారత్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సొంతంచేసుకున్న సంగతి తెలిసిందే. ఇక చివరిదైన ఐదో టి20లో భారత్‌ప్రయోగాలుచేస్తోంది. టాస్‌గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత్ వెస్టిండీస్ బౌలర్లను ఓ ఆటాడుకుంది. 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికిగాను 188 పరుగులుచేసింది. రోహిత్‌శర్మ సూర్యకుమార్‌యాదవ్‌లకు విశ్రాంతి కల్పించడంతో ఈమ్యాచ్‌లో ఇషాన్‌కిషన్ 11, శ్రేయస్ అయ్యర్ 40 బంతుల్లో 64 పరుగులుచేసాడు. అయ్యర్‌ఖాతాలో ఎనిమిది ఫోర్లు, రెండు సిక్సర్లుకూడా వచ్చాయి. ఇషాన్‌కిషన్ విఫలమైనా శ్రేయస్ అయ్యర్ సూపర్‌షోతో అదరగొట్టాడు. ఆతడికి దీపక్ హుడా 25 బంతుల్లో 38 పరుగులు చేసి సహకారం అందించాడు. దీపక్ కూడా మూడుఫోర్లు, రెండుసిక్సర్లుసాధించాడు. దాంతో భారత్ చివరి టి20లో ప్రత్యర్థి విండీస్ ముందు భారీ స్కోరును లక్ష్యంగా నిర్దేశించింది. ఈమ్యాచ్‌లో ఇక శ్రేయస్ అయ్యర్‌కు వ్యక్తిగతంగా చావోరేవో లాంటి మ్యాచ్. ఆసియాకప్, టి20 ప్రపంచకప్ ఆడాలంటే ఆతడు తననుతాను నిరూపించుకోవాల్సి వచ్చింది. తొలిమూడు మ్యాచ్‌లోను శ్రేయస్ ఆశించినస్థాయిలో రాణించలేదు. దాంతో నాలుగో టి20లో శ్రేయస్‌కు ఆడే అవకాశం రాలేదు. అయితే ఈమ్యాచ్‌లో రోహిత్ సూర్యకుమార్,భువనేశ్వర్‌కుమార్, రిషబ్‌పంత్‌లకు విశ్రాంతి కల్పించడంతో తుదిజట్టులో ఆడే అవకాశం వచ్చింది. ఈమ్యాచ్‌ను శ్రేయస్ అయ్యర్ చక్కగా ఉపయోగించుకున్నాడు. ఓపెనర్‌గా వచ్చిన ఆతడు సూపర్‌బ్యాటింగ్‌తో చెలరేగిపోయాడు. ఇషాన్‌కిషన్ విఫలం అయినా దీపక్‌హుడాతోకలిసి రెండో వికెట్‌కు కీలకమైన 76 పరుగుల భాగస్వామ్యం తెచ్చాడు. ఈక్రమంలోనే శ్రేయస్ అర్ధసెంచరీపూర్తిచేసాడు. సంజుశాంసన్ 15,దినేశ్‌కార్తీక్ 12 పరుగులతో విఫలం అయ్యారు. చివరిలో తాత్కాలిక కెప్టెన్‌గా వచ్చిన హార్ధిక్ పాండ్యా 28 పరుగులుచేసాడు. రెండుఫోర్లు, రెండు సిక్సులు కూడా సాధించాడు. అక్షర్‌పటేల్ తొమ్మిదిపరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఆయన తొమ్మిదిపరుగుల్లోనే ఒక సిక్స్‌కూడా ఉంది. భారీ షాట్లు ఆడటంతో భారత్ 188 పరుగులు సాధించింది. వెస్టిండీస్ బోలర్లలో ఓడియన్‌స్మిత్ మూడు వికెట్లుతీసాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ 13.2 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 89 పరుగులుమాత్రమే చేయగలిగింది. చివరి వికెట్లు పుంజుకుంటే 39 బంతుల్లో విండీస్ వందపరుగులు సాధిస్తేనే గెలిచే సత్తా ఉంటుంది. ప్రస్తుతం షిమ్రాన్ హెట్మెయిర్, హైడెన్ వాల్ష్‌లు బ్యాటింగ్‌చేస్తున్నారు.




## పక్కటెముకల గాయంతో హార్షల్ పటేల్ ఔట్!



**పోర్టాఫ్‌ప్రిన్స్:** వెస్టిండీస్ టూర్‌లో ఉన్న స్పెషలిస్టు బౌలర్ పక్కటెముకల గాయం బారినపడటంతో టి20 స్పెషలిస్టు పక్కకు తప్పుకున్నట్లు తేలింది. గాయం తీవ్రత అధికంగానే ఉంది. అందుకే విండీస్‌తో జరుగుతున్న టి20 సిరీస్‌లో ఆతడు ఇప్పటివరకూ ఒక్కమ్యాచ్‌కూడా ఆడలేదు. ఆసియా కప్ 2022 యుఎఇ వేదికగా ఈనెల 27న ప్రారంభం అవుతోంది. భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో ఈటోర్నీలో ఆడుతోంది. భారత్‌కు ఈమెగా టోర్నీ ముంగిట ఊహించని షాక్ తగిలింది. వెస్టిండీస్ పర్యటనలో ఉన్న పటేల్‌కు గాయం కారణంగా ఆసియా కప్‌కు హాజరు కాలేకపోవచ్చన్న వార్తలు వెలువడ్డాయి. ఆవేశ్‌ఖాన్ భారీ పరుగులు సమర్పించుకుంటున్నా ఆతడి స్థానంలో హార్షల్‌పటేల్‌ను తీసుకోకపోవడానికి ఇదేకారణమని తెలుస్తోంది. హార్షల్ గాయంనుంచి కోలుకోడానికి కనీసం మూడునెలలు పడుతుందని అంచనా. దీనివల్ల ఆసియాకప్‌తోపాటు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలతో జరిగే టి20 సిరీస్‌లకు కూడా దూరం అవుతున్నాడు. అంతేకాకుండా అక్టోబరులో ఆస్ట్రేలియా వేదికగా జరిగే టి20 ప్రపంచకప్‌లో ఆడటంకూడా అనుమానమే. టి20 స్పెషలిస్టు బౌలర్‌గా పటేల్ ఉన్నాడు. డెత్‌ఓవర్లలో వైవిధ్యమైన బంతులువేస్తూ ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టడంలో పటేల్ దిట్ట. హార్షల్‌పటేల్‌ను మరో భారత బౌలర్ దీపక్‌చాహార్‌తో భర్తీచేసే ఛాన్స్ ఉంది.

## బాక్సింగ్‌లో మరో రెండు పసిడి పతకాలు!



**బర్మింగ్‌హామ్:** కామన్‌వెల్త్‌గేమ్స్‌లో భారత బాక్సర్లు ఆదివారంమరో రెండు బంగారుపతకాలు సాధించారు. మహిళల 48 కిలోల విభాగంలో పోటీపడిన నీతు గంగాస్, పురుషుల 51 కిలోల విభాగంలో పోటీపడిన అమిత్ పంగాల్‌లు పసిడిపతకాల్ని భారత్‌కి అందించారు. ఈరోజు ఫైనల్‌లో ఇంగ్లండ్‌కి చెందిన కిరణ్ మెక్‌డొనాల్డ్‌ని 5:0తేడాతో అమిత్ ఓడించేయగా ఇంగ్లండ్‌కే చెందిన డేమీ జడేని 5:0తో నీతూ ఓడించి పసిడిని కైవసం చేసుకుంది. పదివే లమీటర్ల రేస్‌వాక్‌లోనూ సందీప్ కాంస్యపతకం గెలుపొందాడు. పురుషుల ట్రిపుల్‌జంప్‌లో ఎల్డోస్ పాల్ బంగారుపతకం సాధించాడు. ఇక వివాదాస్పద రీతిలో ఫైనల్‌కి చేరే అవకాశాన్ని చేజార్చుకున్న భారత మహిళల హాకీ టీమ్ ఆదివారం కాంస్యపతకంపోరులో న్యూజిలాండ్‌ని 2:1తో ఓడించేసింది. 2006 తర్వాత కామన్వెల్త్‌గేమ్స్‌లోభారత మహిళల హాకీ టీమ్ పతకం గెలవడం ఇదే తొలిసారి. కామన్వెల్త్‌గేమ్స్‌లోభారత్ పతకాల సంఖ్య 46కి చేరింది. ఇందులో 16 గోల్డ్ మెడల్స్ ఉండగా 12 రజతాలు 18 కాంస్యపతకాలున్నాయి. మొత్తంగా పతకాల పట్టికలో భారత్‌ప్రస్తుతం ఐదోస్థానంలో ఉంది. జాబితాలో ఆస్ట్రేలియా 158 పతకాలతో టాప్‌లో ఉంది. ఆ తర్వాత ఇంగ్లండ్ 155 పతకాలతోకొనసాగుతోంది.

## వర్క్ ఫ్రమ్ హోమ్‌కే ఐటి ఉద్యోగుల ఆసక్తి !

**ముంబై, ఆగస్టు 7:** కరోనా కేసులు గణనీయంగా తగ్గడంతో అత్యధికంగా టెలికం, కన్సల్టింగ్ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తిరిగి కార్యాలయం నుంచి విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ విషయంలో ఐటి కంపెనీల ఉద్యోగుల్లో



అత్యధికులు ఇంటి నుంచే పని చేస్తున్నారని ప్రాపర్టీ కన్సల్టెంట్ కొలియర్స్ ఇండియా, కో-వర్కింగ్ ఆపరేటర్ ఆఫీస్ సంయుక్తంగా మే-జూన్‌లో చేపట్టిన సర్వేలో తేలింది. సర్వే ప్రకారం, ఫిబ్రవరి నుంచి కొవిడ్ కేసులు క్షీణించడంతో కార్యాలయాలకు ఉద్యోగుల రాక పెరిగింది. ఫలితంగా 34 శాతం కంపెనీలకు చెందిన ఉద్యోగుల్లో 75-100 శాతం మంది ఆఫీసులకు వచ్చి విధులు నిర్వర్తిస్తున్నారు. 25శాతం మంది మాత్రమే కార్యాలయానికి వచ్చి పనిచేస్తున్నట్లు 41శాతం కంపెనీలు వెల్లడించాయి. టెలికం, కన్సల్టింగ్ రంగాల్లో 75-100 శాతం, ఐటి, నూతన తరం సాంకేతిక రంగాల్లో 25 శాతం వరకు ఉద్యోగులు కార్యాలయాలకు తిరిగి వచ్చి విధులు చేపడుతున్నారు. హైబ్రిడ్ విధానానికి 53 శాతం కంపెనీలు సై అంటున్నాయి. కార్యాలయాల వికేంద్రీకరణ విధానాన్ని స్వీకరించనున్నట్లు 74 శాతం కంపెనీలు వెల్లడించాయి. వికేంద్రీకరణలో భాగంగా వివిధ ప్రాంతాల్లో ఫ్లెక్స్ సెంటర్లను అద్దెకు తీసుకోవాలని భావిస్తున్నట్లు 49శాతం కంపెనీలు తెలిపాయి. పనిచేయడానికి అనువుగా ఉండే ఫ్లెక్సిబుల్ స్థలం మెట్రోయేతర నగరాల్లో 2022 డిసెంబర్ నాటికి రెండింతలకుపైగా అధికమై 55 లక్షల చదరపు అడుగులకు చేరుకుంటుందని అంచనా. వర్క్‌స్పేస్ వ్యూహం కింద 77 శాతం కంపెనీలు ఫ్లెక్స్ స్పేస్‌ను భాగంగా చేసుకుంటాయని కొలియర్స్, ఆఫీస్ వెల్లడించాయి. 2022 జనవరి-జూన్‌లో 2.75 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో స్థలాన్ని వివిధ కార్యాలయాలు అద్దెకు తీసుకున్నాయి. గతేడాది జనవరి-జూన్‌లో ఇది 1.03 కోట్ల చదరపు అడుగులు మాత్రమే. ఫ్లెక్సిబుల్ వర్క్ స్పేస్ వాటా 13శాతంగా ఉంది.

## బిజినెస్ ఇన్వెస్ట్ గ్రూపులతో జాగ్రత్త..

**ముంబై, ఆగస్టు 7:** పెట్టుబడి, సలహాలు ఇచ్చే వ్యక్తులతో సోషల్ మీడియా మొత్తం నిండిపోయింది. ముఖ్యంగా ఈ ప్లాట్‌ఫాంలలో పెద్ద సంఖ్యలో వ్యక్తులు చురుకుగా ఉన్నారు. వారు నిపుణులైనట్లుగా ప్రజలకు ఏవేంటో సలహాలు, సూచనలు ఇస్తారు. ఫలానా స్టాక్‌లో డబ్బు పెట్టుబడి పెట్టమంటూ వారికి సూచిస్తుంటారు. ప్రారంభంలో ఈ వ్యక్తులు ఉచితంగా చిట్కాలను ఇస్తారు. తర్వాత వారు రుసుము వసూలు చేయడం ప్రారంభిస్తారు. కొందరు వచ్చిన లాభంలో 40శాతం వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. కానీ నష్టం జరిగితే మాత్రం కన్నెత్తి కూడా చూడరు. వెంటనే అదృశ్యమవుతారు. భారతదేశంలోని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లపై ది గ్లోబల్‌స్టాటిస్టిక్స్ డాట్ కామ్ నివేదిక ప్రకారం దేశంలో 53 మిలియన్ల మంది వాట్సాప్ వినియోగదారులు, 370 మిలియన్ల మంది టెలిగ్రామ్ వినియోగదారులు ఉన్నారు. ఈ ఫోరమ్‌లలో పెద్ద సంఖ్యలో వ్యక్తులు చురుకుగా ఉన్నారు. ఈ కన్సల్టెంట్లలో ఎక్కువ మంది వినియోగదారుల నుంచి డబ్బు వసూలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాంటి వారిపై మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి క్రమం తప్ప కుండా చర్యలు తీసుకుంటోంది. కొంతమంది వ్యక్తులు 1-2 విలువైన పెన్నీ స్టాక్‌లను పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి, ధరలను తారుమారు చేసి, బుకింగ్ ప్రాఫిట్‌ల తర్వాత నిష్క్రమిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. అటువంటి పరిస్థితిలో కొత్త పెట్టుబడిదారులు, నష్టాల ఊబిలో చిక్కుకుపోతారు. ఇంకా మరింత గందర గోళానికి కూడా గురయ్యే అవకాశం ఉంది.



## టూ వీలర్ సేల్స్ రివర్స్ గేర్



**ముంబై, ఆగస్టు 7:** దేశవ్యాప్తంగా రిటైల్‌లో వాహన అమ్మకాలు జులైలో 14,36,927 యూనిట్లు నమోదయ్యాయి. 2021 జులైతో పోలిస్తే ఇది 8శాతం తగ్గుదల. ఫెడరేషన్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ (ఎఫ్ఎడిఎ) ప్రకారం, క్రితం యేడాదితో పోలిస్తే గత నెలలో ప్యాసింజర్ వాహనాల విక్రయాలు 5శాతం తగ్గి 2,50,972 యూనిట్లకు వచ్చి చేరాయి. ద్విచక్రవాహనాలు 11 శాతం తగ్గి 10,09,574 యూనిట్లుగా ఉంది. ట్రాక్టర్ల అమ్మకాలు 28శాతం పడిపోయి 59,573 యూనిట్లకు చేరాయి. త్రిచక్ర వాహనాలు 80శాతం అధికమై 50,349 యూనిట్లకు, వాణిజ్య వాహనాలు 27శాతం పెరిగి 66,459 యూనిట్లకు పెరిగాయి.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 95 |
| డ్రెస్డ్ | (Dressed) | 117 |
| విత్ స్కిన్ | (with skin) | 170 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 193 |

## యూనికార్న్‌ల ఐపిఒ కసరత్తు

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** ఐపిఒకు రావాలనుకుంటున్న 10 యూనికార్న్‌లతో జెపి మోర్గాన్, జపాన్‌కు చెందిన సాఫ్ట్ బ్యాంకు ఇటీవల సమావేశాన్ని నిర్వహించాయి. బెంగళూరులో ఈ నెల 3, 4 తేదీల్లో ఇది జరిగింది. వచ్చే మూడేళ్లలో ఐపిఒకు వచ్చే సన్నాహాలతో ఉన్న స్విగ్గీ, అన్‌అకాడమీ తదితర యూనికార్న్‌లతోపాటు మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు కూడా ఇందులో పాల్గొన్నాయి. మామాఎర్త్, లెన్స్‌కార్ట్, అకో, మీషో, ఎలాక్టిక్‌రన్, ఇన్‌మొబి కూడా ఇందులో పాల్గొన్నాయి. హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్, యాక్సిస్ మ్యూచువల్ ఫండ్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్, యూటిఐ తదితర 14 దేశాలు మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు కూడా పాలుపంచుకున్నాయి. పబ్లిక్ మార్కెట్ ఇన్వెస్టర్లను యూనికార్న్‌లు మెరుగ్గా అర్థం చేసుకునేందుకు, మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు, యూనికార్న్‌ల మధ్య మెరుగైన సమాచార సంప్రదింపులకు వీలుగా ఈ సమావేశం నిర్వహించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గతేడాది వచ్చిన పేటిఎం, జొమాటో సెకండరీ మార్కెట్లో గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్న తరుణంలో జరిగిన ఈ భేటీకి ప్రాధాన్యం నెలకొంది.




# వాణిజ్యం

## ఫండ్స్‌లో పెరిగిన సిప్ ఇన్వెస్టర్ల ఖాతాలు

**ముంబై, ఆగస్టు 7:** జూన్ 2022 నాటికి సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) ఖాతాల సంఖ్య ఆల్ టైమ్ హై 5.54 కోట్లకు పెరిగిందని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా తన నెలవారీ పరిశ్రమ డేటాలో పేర్కొంది. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ అనేది ఒక పెట్టుబడి ఎంపిక, ఇది పెట్టుబడి దారుడికి ఒకే సమయంలో ఒకేసారి పెట్టుబడి పెట్టడానికి బదులుగా రోజువారీ, నెలవారీ లేదా త్రైమాసిక ప్రాతిపదికన మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడి పెట్టే అవకాశాన్ని కల్పిస్తుంది. ఆమ్ఫీ డేటా ప్రకారం జూన్ 2022 చివరి నాటికి నిర్వహణలో ఉన్న సిప్ ఆస్తులు రూ.5.51 లక్షల కోట్లు కాగా, జూన్ 2022 లో కొత్త సిప్‌లు 17.92 లక్షలకు చేరుకున్నాయి. జులై 31, 2019 నుంచి జూన్30 2022 వరకు నెలవారీగా ఇన్వెస్ట్ చేసిన రూ.1000 సిప్ అంచనా ఆధారంగా టాప్ మ్యూచువల్ ఫండ్ స్కీములు, ఎక్స్‌టెండెడ్ ఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్‌లో వాటి పనితీరు తెలుసుకుందాం.

ఈ ఫండ్ జనవరి 1, 2013న ప్రారంభమైంది. ప్రస్తుతం ఇది ఎయుఎంగా రూ.1,711.78కోట్లు కలిగి ఉంది. ఆగస్టు 3, 2022 నాటికి ఫండ్ ఎన్ఎవి రూ.133.11గా ఉంది. ఈ ఫండ్ జనవరి 1, 2013న ప్రారంభమైంది. ప్రస్తుతం దీనివద్ద ఎయుఎంగా 539.75కోట్లు ఉన్నాయి. ఎన్ఎవి ఆగస్టు 3, 2022 నాటికి రూ.22.75గా ఉంది.




## ఝున్‌ఝున్‌వాలా జాక్‌పాట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** ఆభరణాలు, వాచీలు, కళ్లద్దాలు తదితర వేరబుల్ ఉత్పత్తుల విక్రయంలోని ప్రముఖ కంపెనీ టైటాన్ జూన్ త్రైమాసికంలో పనితీరు పరంగా మెప్పించింది. దేశంలోని అతిపెద్ద బ్రాండెడ్ ఆభరణాల తయారీదారు అంతకుముందు యేడాది ఇదే కాలంతో పోలిస్తే లాభం 13 రెట్లు పెరిగి 790 కోట్ల రూపాయలుగా నమోదైంది. ఆదాయం కూడా మూడు రెట్లు పెరిగి 9,487 కోట్ల రూపాయలకు చేరింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో లాభం 18 కోట్ల రూపాయలు, ఆదాయం రూ.3,519 కోట్ల చొప్పున ఉన్నాయి. జ్యుయెల్లరీ విభాగం ఆదాయం 8,351 కోట్ల రూపాయలుగా ఉంది. ఇది అంతకుముందు యేడాది ఇదే కాలానికి 3,050 కోట్ల రూపాయలుగా ఉంది. వాచ్‌లు, వేరబుల్ కేటగిరీ ఆదాయం 293 కోట్ల రూపాయల నుంచి 786 కోట్ల రూపాయలకు వృద్ధి చెందింది. కళ్లద్దాల విభాగం నుంచి ఆదాయం 183 కోట్ల రూపాయలకు పెరిగింది. అంతకుముందు రెండు ఆర్థిక సంవత్సరాల్లోనూ మొదటి త్రైమాసికంపై కరోనా మహమ్మారి ప్రభావం ఉందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌లో సాధారణ వ్యాపార కార్యకలాపాలు ఉండడం మెరుగైన పనితీరుకు దోహదపడినట్లు కంపెనీ తెలిపింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.